

జ్యోతి

అక్టోబర్ '74

రు: 2




పండిన వెన్నెలగా మిగిలిన
చక్రవాకం....
ఆ వెన్నెలనే తిని బ్రతికే
చకోరం....
చక్రవాకం
నిర్మాత: డి.రామానాయుడు దర్శకత్వం: వి.మధుసూధనరావు

అక్టోబర్ 1974

సచిత్ర మాసపత్రిక సంపుటి 12 సంచిక 9

విషయసూచిక

ముఖచిత్రం జగపతి ఎక్చర్స్ మంచి మనుషులు లో శోభన్‌బాబు మంజుల

సంస్థాపకులు
కీ శే వి వి రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్:
శ్రీమతి వి లీలావతి రాఘవయ్య

... 7 A ... టి నగర్ మద్రాసు 600017 ఫోన్ 440548

తొలిమాట

ఒక 'సుందరి' కథా, మరో సుందరి సైకో ఎనాలిసిస్సూ ఉన్నాయి ఈ సంచికలో

గిరిగీసి ఆడదంటూ వేరుగా చూస్తున్నారన్న కసి సమాజంపై పెంచుకొన్న విప్లవాత్మకభావాలున్న ఒక రాధ వున్నదీ సంచికలో

అర్హతలన్నీ వున్నప్పటికీ, అర్థంలేని రూల్స్ కారణంగా, 'అర్థ'మున్న వత్తిడుల కారణంగా ఆ ఉద్యోగం పొందలేని ఒక 'ఫారిన్‌రిటరన్డ్' అభ్యర్థి వున్నదీ సంచికలో

ఒక 'పిచ్చివాడి' జీవితాన్ని బాగు చేయించాలనుకొంటూనే ఆ పని ఎందుకు చేయించలేకపోతున్నారో ఆ పరిస్థితులను ఏకరువుపెట్టిన పెద్ద మనుషులూ వున్నారీ సంచికలో

డబ్బున్న, వ్యసనాల జబ్బులున్న - కొంతమంది యువకుల చేతిలో బలిపశువైపోయిన యువతి కూడా వుందీ సంచికలో

తన స్నేహితుడు ప్రేమించిన యువతినెలాగైనా సరే వప్పించి తన స్నేహితుడికి దగ్గర చేసేందుకు బయలుదేరిన "దయార్ద్ర" హృదయుడైన వ్యక్తొకడున్నాడీ సంచికలో

ఈ సంచికలో

మీరు మెచ్చే కథలేగాక, కథలుగాని ఇతర ఆకర్షణలూ వున్నాయి. వాటితోపాటు మనందరికీ ఒక ఛాలెంజ్ కూడా వున్నది.

సచిత్ర మాసపత్రిక

అక్టోబరు 1 నుంచీ

చిరునామా మార్పు

అక్టోబరు 1, 1974 నుంచీ

జ్యోతి కార్యాలయం ఈ క్రింది చిరునామాకు మారుతోంది.

దయచేసి గమనించ ప్రార్థన.

జ్యోతి

సచిత్ర మాసపత్రిక

40/1, మూసాసెయిట్ స్ట్రీట్

టి. నగర్

మద్రాసు-600 017

ఉత్తరాలు

నా అభిమాన నటుడు హీరో కృష్ణ
ంద్రకళ ముఖచిత్రముతో వెలువడిన మీ
హా) సెప్టెంబర్ మాసపు జ్యోతి నయ
నందకరముగా వుంది సమాధుఖ(కవిత)
మ్మ సంతోషించింది, మాధుర్యంలేని
ధురానుభూతి, రాగాగ్ని కథలు చాలా
గవున్నాయి ఏన్ ఐ ఆన్ ప్రజెంట్
నరేషన్ ఈనాటి యువతరానికి కను
ప్పు భావితరానికి మేలుకొల్పు ముష్టి,
ాల్స్. ఇవి కథలుకావు యదార్ధ గాథలు
న సమాజములో అలాంటి సంఘటనలు
ందార్ధంగా జరుతున్నాయి ఇలాంటి కథలు
ాసిన రచయితలకు నా ధన్యవాదాలు
సిరెడ్డి సీతాదేవి నవల తొణికినస్వప్నం
న చాలా బాగుంది. ప్రమరిస్తున్న జ్యోతి
ంపాదకులకు నా హృదయపూర్వక
ృతజ్ఞతలు

—మురళి, నంద్యాల

కామేశ్వరిగారి 'పీకటి పొద్దున వెలుగు
ు' సీరియల్ చదివిన తర్వాత 'ఆనంద్'
నున్న కోపంతగ్గి అదే స్థానంలో జాలి
పుడుతుంది. నిజం చెప్పాలంటే ఈసారి చదివినంతసేపు కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. వాసిరెడ్డిగారి తొణికిన స్వప్నం మొదటి భాగం చాలా బాగుంది.

—లతీఫొద్దీన్ అహమద్, సుల్తానాబాద్.

చంద్రకళ, కృష్ణ ముఖచిత్రంతో వెలువడిన ఈనెల జ్యోతి చూడముచ్చటగా నున్నది వాసిరెడ్డి సీతాదేవిగారి 'తొణికిన స్వప్నం' (నవల)మొదటి భాగం చదివాను కథాగమనం బాలాబాగుంది. 'రాగాగ్ని' ఈనెల జ్యోతికి హైలైట్ ఈ నెల కథలన్నీ బాగున్నాయి సినిమా అను శీర్షికలో కొత్తదనము కనుపించుటలేదు

—యిమ్మిడి సాంబమూర్తి గుప్త,
వెలిశెట్టినారాయణ, విజయవాడ-2.

సెప్టెంబరు నెల జ్యోతి మాసపత్రిక కృష్ణ, చంద్రకళ ముఖచిత్రముతో ముచ్చటగా వున్నది ఇదివరకోకన్నా ఈమధ్య జ్యోతి చాలా మంచి కథలతో. మంచి సీరియల్స్‌తో నవలానుబంధంతో చాలా చక్కగా వున్నది. వాసిరెడ్డి సీతాదేవిగారి నవల మొదటి భాగం చాలాబాగా వున్నది. డి కామేశ్వరిగారి సీరియల్ ఈనెల కళ్యాణి చిన్నతనం నుంచి సుజాతకు తెలియపర్చడము చాలా చక్కగా వ్రాసినారు ఈ సీరియల్ చాలాబాగా వున్నది.

కథలుకూడా ప్రతినెల మంచివి ఎన్నికచేసి ప్రమరించుచున్నారు మీకు మా ధన్యవాదములు. ఇంకా విశేషవార్తలు, కబుర్లు, వస్తుగుణ విశేషములు ఇలాంటివి చాలా బాగా వుంటున్నవి

చిట్టారెడ్డి సూర్యకుమారిగారు వ్రాసిన రాగాగ్నికథ చాలాబాగా వున్నది. అమెరికాలో వాటర్ గేట్స్ తెరవగలిగిన మహాత్ముడు మన ఇండియాలో కూడా ఒకడువస్తే బాగావుండును అని వ్రాసినారు ఆది చాలా బాగా వున్నది అలాంటివి ఇంకా ఎన్నో మీ జ్యోతిలో వ్రాస్తారు అని కోర్తాను శెలవు

—బి. మల్లిఖార్జునరావు, మండపేట.

అందమయిన స్త్రీకి బొట్టు ఎంత అవసరమో పత్రికకుకూడా అందమయిన 'ముఖచిత్రం' అవసరమని-నిరూపిస్తున్న మీకు మా ధన్యవాదములు 'జ్యోతి' రాగానే చదివేది 'కబుర్లు' చక్కని కబుర్లకు చిక్కని హాస్యాన్ని జోడించి చిన్నపిల్లలకుకూడా అర్థంఅయ్యే రీతిగా చెప్తున్న శ్రీ చలసానిగార్ని అభినందించకుండా వుండలేక పోతున్నాము ఈనెల కథలలో 'ప్రిస్టేజ్' - కవితలలో 'దేవరహస్యం' చెప్పుకోదగ్గవి. ఈనెల 'ఇది ఒక వింత ప్రపంచం' శీర్షిక లేకుండాచేసి జ్యోతి పాఠకులకు చాలా నిరుత్సాహాన్ని కలిగించారు. తెలుగు పత్రికలలో 'జ్యోతికి' ఒక ప్రత్యేకమయిన 'ఖ్యాతి' ని తీసుకొని రావలసిందిగా మిమ్మలను కోరుతూ

—పెంజరా ఫిలిం ప్రొడ్యూసర్స్
యలమంచిలి.

సెప్టెంబర్ మాసపు జ్యోతి కృష్ణ, చంద్రకళ ముఖచిత్రంతో రంగురంగుల ఇంద్రధనస్సులా ఉంది చక్కని గెటప్‌తో వెలువడింది డి కామేశ్వరిగారి "చీకటి పొదున వెలుగురేఖ" కథ చాలా బాగా స్టుగానుండి ముమ్ముందు ఏమి జరుగుతుందోననే వుత్కంఠను కలుగచేయచున్నది.

దేవుడు భలేకిలాడి అనే యశస్వి ఎస్ వి ఆర్. గారిమాట ఆనంద్, కళాణిల జీవితములో నిజమనిపిస్తుంది. ఒకకొకరు పూర్తిగా కలసిపోయినవారు వి పోయి జీవితములో సుఖపడ లేకపోతున్నారు కల్యాణి జీవితము మమ్మల్ని కరిగించి కన్నీరు కార్పిస్తుంది. "పూల్స్" కథలోని తాతారావ్‌గారిని తలచుకుంటే సినిమాలో నాగభూషణం జ్ఞప్తికి వస్తాడు "కబుర్లు" శీర్షిక పర్వాలేదనిపించింది "ప్రిస్టేజ్" కథలో ఏముందని ప్రచురించారో అర్థము కావడములేదు.

—ఎస్. సత్యనారాయణ, బి యస్సీ
షాద్‌నగర్

జ్యోతి ముఖచిత్రం క్రిష్ణ, చంద్రకళ చాలా బాగుంది. ఇప్పుడిప్పుడు ముఖచిత్రాలపై చాలా శ్రద్ధ చూపుతున్నారు చాలా సంతోషం. యీ సంచికలో మాధుర్యములేని మధురానుభూతి, నవలానుబంధం తొణికిన స్వప్నం (వాసిరెడ్డి సీతాదేవి) చాలా బాగున్నాయి. అంచనాలు, రాగాగ్ని, ప్రిస్టేజ్ కథలు బాగా వున్నవి. మీరు రానురాను జోక్సు చాలా తగ్గిస్తున్నారు అవికూడా ఎక్కువగా వెయ్యవలెను ఈ విధంగా జరిగితే పాఠకులకు చాలా బాగుంటుంది. మంచి ముఖచిత్రాలతో ప్రచురిస్తే పాఠకులను బాగా ఆకర్షించినవారవుతారు.

"జ్యోతి" వెలువడినప్పటి నుండి నేటి రకు చదువుతూ వచ్చాం. ఇకముందు ాడా చదువుతాం ఈసారి 'జ్యోతి' మా ందములో గంధం చిలికి మరందమ్ముల రబూయించింది. డి కామేశ్వరి 'చీకటి ొద్దునవెలుగురేఖ''సీరియల్ మంచి తీరుల్లో ాగిపోతోంది. పత్రిక రేటు పెంచినప్పటికి ఃభిరుచులు తగ్గించలేదు అభినందనలు

-'రసస్రవంతి' 'కావ్యసుధ' హైద్రాబాద్.

సెప్టెంబరు నెల "జ్యోతి" అంద ందాల నటి కుమారి "చంద్రకళ-కృష్ణ" ముఖచిత్రం చూడముచ్చటగా యుంది. ముఖచిత్రాలపై మీరు తీసుకుంటున్న శ్రద్ధ శ్లాఘనీయం ఈనెల "జ్యోతి"లో కథలన్నీ బాగున్నాయి జ్యోతి విశ్వనాథ్ గారి "మాధుర్యంలేని మధురానుభూతి" కథ మాకు చాలా బాగుంది. "జ్యోతి నవలానుబంధం"లో వాసిరెడ్డి సీతాదేవి గారి కలంనుండి వెలువడుచున్న "తొణికిన స్వప్నం" నవల మీ (మా) జ్యోతికే హైలైట్, తన జీవితంలో జరిగిపోయిన కథను రాధ, గ్రేస్‌తో చెప్తున్నది చాల ఇంటరెస్టు కలిగిస్తుంది డి, కామేశ్వరి గారి కలంనుండి వెలువడుచున్న "చీకటి పొద్దున వెలుగురేఖ" సీరియల్ చదువు తున్న కొద్దీ పదేపదే చదవాలనిపిస్తుంది ఈ సీరియల్ కథ మీ (మా) "జ్యోతికి" మణిపూస వంటిది మంచి కథలు, సీరియల్స్ ప్రచురిస్తున్న మీ (మా) "జ్యోతి"కి మా అభివందనములు.

—న్యాయపతి రమేష్‌బాబు,

బరంపురం-1 (ఒరిస్సా)

ఆంధ్రుల అందాల నటుడు కృష్ణ, అభినేత్రి చంద్రకళగార్ల ముఖపత్రంతో విరాజిల్లిన ఈమాసపు 'జ్యోతి' మబ్బుల చాటునుండి వచ్చిన పున్నమి చంద్రుడి లాగుంది.


'చీకటిపొద్దున వెలుగురేఖ' సీరియల్‌లో కల్యాణి గతచరిత్ర చదువుతూ వుంటే మనస్సు బాధతో మెలికలు తిరిగిపోయింది. ప్రస్తుతం కళ్యాణి జీవితం చీకటిగావుంది. తిరిగి ఆమె జీవితంలో వెలుగురేఖ ఎప్పుడు, ఎలా, వస్తుందనే విషయం ఎంత ఆలోచించినా అంతు పట్టడంలేదు.

కథల్లో 'ముష్టి' కథ మాకెంతగానో నచ్చింది దేశవ్యాప్తంగా ప్రబలివున్న లంచగొండితనానికి ప్రతిబింబం మిగతా కథలుకూడా చదవడానికి ఆసక్తిదాయకంగా వున్నాయి

జ్యోతి' నవలానుబంధంలో వాసిరెడ్డి సీతాదేవిగారి "తొణికిన స్వప్నం" నవల మొదటి భాగము చదివి, ఒక మంచి నవల చదువుతున్నాన్న తృప్తి పడ్డాము. నిజంగా ఇందులో పాత్రల చిత్రీకరణ ఎంతో సమంజసంగా వుంది, వెరైటీ కోరే పాఠకులకు ఈనవల చక్కని రిలీఫ్.

'వస్తుగుణ విశేషాలు'లో కోడిగ్రుడ్డు గురించి చాలా విషయాలు తెలుసుకున్నాము 'విజ్ఞాన వీధుల్లో' శీర్షిక ప్రయోజనాత్మకంగా వుంది.

— పోమాల పరమేశ్వర్, షాద్‌నగర్.



వేమూరి సత్యనారాయణ

ఇది బంగరు భరతభూమి!

ఇటీవల మన పార్లమెంటులో సెన్సుల కుంభకోణం' పేరిట ప్రభు నికీ ప్రతి పక్షాలకు 'యుద్ధం' జరిగింది యుద్ధంలో ప్రతిపక్షాలు ఆ కుంభకో న్ని పరిష్కరించడానికి పార్లమెంటు ంబర్లతో ఒక కమిటీని వెయ్యా ప్రభుత్వాన్ని వత్తిడిచేశారు ప్రభుత్వ మో సి బి ఐ ద్వారా దర్యాప్తు సాగిం ం జరుగుతోందని సమాధాన మిచ్చింది!

ఇంతకీ లైసెన్సుల విషయమేమి టే, ఇరవైమందికి పైగా కాంగ్రెసు ర్టీకిచెందిన పార్లమెంటు మెంబర్లు నా ఫలానా వారికి లైసెన్సులు ఇవ్వ సిందని ప్రభుత్వానికి 'రికమెండ్' చేసి ట్లూ, ఆ రెకమండేషన్ వల్ల ఆ సెన్సులు ఇవ్వబడినట్లూ ఆరోపణ క్క మెంబరు మినహా మిగతా మెంబ ందరూ ఆ లైసెన్సులకోసం రెకమండే పైన వున్న సంతకాలు తమవి గావని ప్పడం జరిగింది ఆ మిగిలిన మెంబరు పార్లమెంటులో లేడు ఈ విషయమై చర్చకోసంగా పార్లమెంటు రెండు రోజులపాటు పొడిగించబడింది కూడా

ఆ తర్వాత కొన్ని రోజులకి పార్లమెంటులో లేని ఆ మిగిలిన పార్లమెంటు మెంబరు శ్రీ తుల్ మోహన్‌రామ్ పత్రికా విలేఖరులకు తమ 'వాదన' వినిపించారు. పాపం! ఆయిన సోదరుడికి వంట్లో బాగుండకపోతే వాళ్ళ 'వూరికి' వెళ్ళారట ఆయన పార్లమెంటులో - తన పేరు ప్రధానంగా వున్న యీ లైసెన్సు స్కాండల్ గురించిన చర్చ వివరాలు తనకేమీ తెలియవట! రేడియో కూడా లేని అతిసామాన్యుడట తను!

వాళ్ళ గ్రామానికి పేపరు కూడా రాదట! పార్లమెంటు జరిగేకాలంలో, పార్లమెంట్‌లో ఏం జరుగుతోందో పట్టించుకోలేని 'అతి సింపుల్' పార్లమెంటు మెంబర్లు కూడా వున్నారన్న మాట మనకు! అంతేకాదు 'తనపై రాజకీయంగా పెద్దకుట్ర జరుగుతోందన్న' యీ

పార్లమెంటీరియన్‌కు ఇంగ్లీషు చదవడం రాదట! మరో పార్లమెంటు మెంబరు పలహాపై ఆ సంతకం పెట్టడం జరిగిందిట ఆ సంతకం మాత్రం ఎలాగో నేర్చుకొని ఇంగ్లీషులోనే పెడుతున్నాడట!

ఇది పవిత్ర భారతదేశం' ఇది బంగరు భరతభూమి! ఈ భూమిని పరిపాలిస్తున్న పార్లమెంటులో శ్రీతుల్ మోహన్‌రామ్ ఒక కాంగ్రెస్ సభ్యుడు. మనం రాజకీయవేత్తల స్లోగన్ల జోలపాటలకు నిద్ర పోతున్న ప్రజలం మళ్ళీ ఎలక్షన్లలో మరింత బలమైన, ఆకర్షణీయమైన స్లోగన్లనే ఆటబొమ్మలు చూసి మేల్కొని మరీ ఓట్లేసి తిరిగి నిద్రపోయే ప్రజలం' అంతే!

ఆకలి రాక్షసి!

వరద బాధితులకు ఉచితభోజనం పెడుతున్నారు ఆ క్యూలో తన బిడ్డతో సహా నిలబడిఉన్నదో తల్లి వరుసప్రకారం తన వంతు వచ్చేసరికి తనకు, తన బిడ్డకూ ఆహారం అడిగి తీసుకొన్న ఆ తల్లి రెండు వాటాలు తనే తినేసి ఆ పిల్లవాడి నక్కడే వదిలేసి వెళ్ళిపోయింది ఆ పిల్లవాడు ఆకలితో ఏడవలేదు ఏడవలేదు కూడా ఎందుకంటె అంతకు ముందు కొన్ని గంటల క్రితమే ఆ అబ్బాయి మరణించాడు గనుక' అతను ఇప్పుడు కేవలం ఓ శవమే గనుక! వినడానికి అతి దారుణంగా, ఒడలు జలదరించేంత భయం కల్గించేదయినా యీ వార్త నిజం ఆకలి రాక్షసి అంత క్రూరమైనది మరి!

టెన్నిస్ విజయం!

'డేవీస్‌కప్' పోటీ (టెన్నిస్)లో సెమీఫైనల్స్ - భారతదేశానికీ సోవియట్ రష్యాకు సెప్టెంబరు 20, 21, 22 తేదీలలో పూనాలో జరిగినపోటీలో భారతదేశం ఘనవిజయం సాధించింది మొదటి రోజు పోటీలో విజయ్ అమృతరాజ్, రష్యాకు చెందిన కకూలియాను ఓడించగా రష్యాకు చెందిన మెట్రావెలి, ఆనంద్ అమృతరాజ్‌ను ఓడించాడు డబుల్స్‌పోటీలో విజయ్, ఆనంద్‌లు అద్భుతంగా ఆడి రష్యన్లను ఓడించారు. తర్వాత జరిగిన రివర్స్ సింగిల్స్ పోటీలో ఆనంద్ అమృతరాజ్ అంతకు ముందు మూడు రోజులుగా టెన్నిస్ ఆడుతున్న అలసటతోవున్నా పట్టుదల వీడక రష్యాకు చెందిన కకూలియాను ఓడించాడు చివరిగా జరిగిన పోటీలో విజయ్, మెట్రావలీ చెరి రెండుసెట్లూ తీసుకొన్నారు భారతదేశం 3-1 తేడాతో యీ సెమీ ఫైనల్స్‌లో విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకొంది. అయితే భారతదేశం డేవిస్‌కప్ ఫైనల్స్ ఆడకుండానే పోగొట్టుకొనే అవకాశాలున్నాయి మరో సెమీఫైనల్స్‌లో ఆడుతున్న ఇటలీ, సౌత్ ఆఫ్రికాలమధ్య పోటీలో సౌత్ ఆఫ్రికా నెగ్గి ఫైనల్స్‌కు వస్తే - భారతదేశం రాజకీయకారణాల వల్ల సౌత్ ఆఫ్రికాతో ఆడనని ముందే ప్రకటించిన కారణంగా - డేవిస్‌కప్ సౌత్ ఆఫ్రికాకు లభిస్తుంది ఈ పరిస్థితుల్లో సహజంగానే భారతదేశం ఇటలీ విజయాన్ని కోరుకొంటుంది. ★

ఇదీ ఛాలెంజ్!

ఈ ఛాలెంజ్ మనకు:—పత్రికా నిర్వాహకులుగా మాకూ, మా పాఠకులుగా కూను।

"పత్రికలు కేవలం కధలు, నవలలూ అందించేవిగా గాక— ప్రస్తుతం మనం దుర్కొంటున్న సమస్యలూ, వాటి పరిష్కార మార్గాలూ చర్చింపబడే 'వేదికలు' గా పయోగ పడాలని" ఇటీవల ఓ పాఠకుడు రాశారు. నిజమే। పత్రికలు కేవలం కాల క్షేప సాధనాలుగానే గాక, పాఠకులను విజ్ఞాన వంతులను చేయడానికీ కృషి చేయాలి।

ముఖ్యంగా-రాజకీయంగా ఎవరేపార్టీకి చెంది వున్నా- ప్రస్తుత దేశ పరిస్థితులను చూస్తూ, నిరాశాజనకంగా వున్న ఆర్థిక పరిస్థితీ, ఆహార పరిస్థితీ చూస్తూ బాధ పడడం సహజం। ఈ సమస్యలు సత్వరంగా పరిష్కరింప బడాలనీ, దేశం సుభిక్షమై, ప్రతి పౌరుడూ సుఖ జీవనం సాగించాలనీ, మనమంతా కోరుకొంటున్నాము।

ప్రజాస్వామ్య విధానంలో మనం ఎన్నుకొన్న ప్రభుత్వం ఈ సమస్యల పరి ష్కారానికి కృషి చెయ్యాలనీ—ఆ కృషిలో ప్రభుత్వం సరైన ఫలితాలు సాధించలేక పోతూందనీ మనం వేలెత్తి చూపేందుకు అందుకు తగిన నైతిక బలం మనం కలిగి వున్నామా అనేది కూడా ఆలోచించుకోవాలి।

ఆహార సమస్య, ఆర్థిక సమస్య, దేశరక్షణ సమస్యలూ, వీటన్నిటినీ గురించి మనం ఆలోచించే ముందు దైనందిన జీవితంలోమనం ఎదుర్కొనే-అంతగా ముఖ్యమని పించని- చిన్న సమస్యలెన్నోఆలోచించుకోవాలి।

జాతి మొత్తం నైతికంగా అతి హీనమైన స్థాయిలో ఉన్న యీ దశలో, వ్యక్తిగతంగా మన నైతిక విలువలు మనం అంచనా వేసుకొని ఆత్మ విమర్శ చేసుకోవాలి!

ఇది అందరూ వప్పుకోవలసిన సత్యం।

పత్రికగా మాకూ, పాఠకులుగా మీకూ ఛాలెంజ్‌గా భావించి మనకు సాధ్యమయిన పరిధిలో, పరిమాణంలో మన నైతిక విలు వలు పెంపొందించుకొనే ప్రయత్నం చేసుకోవాలి.

అందుకే ఈ 'నేనొక మంచి వెధవను' శీర్షిక ప్రారం భిస్తున్నాము.

పాఠకులే నిర్వహించవలసిన యీ శీర్షికకు పాఠకుల నుండీ మంచి ప్రోత్సాహం

ప్రయోజనాత్మకమైన మంచి శీర్షిక!



నేనొక మంచి వెధవను!

మద్రాసు సెంట్రల్ స్టేషన్. కాకినాడ ఎక్స్‌ప్రెస్ బయలుదేరడానికి ఇంకా ఇరవై నిమిషాల సమయముంది. క్యూ కొండవీటి చాంతాడులా వుంది ఆక్యూలో నిలబడ్డ నేను ఓపికగా నేనెన్నోవాడినో లెఖపెట్టుకొన్నాను ఇరవై ఎనిమిదో వ్యక్తిగా నిలబడి వున్నాను నేను మనసులో ఖంగారు 'టికెట్ సంపాదించుకోగలనా' అన్న బెంగ.

మన్నుదిన్న పాములా కదులుతూంది క్యూ 'ఆ టిక్కెట్లిచ్చే పెద్దమనిషికి బుద్ధి లేదు త్వరగా ఇవ్వడేం' అనేది అందరి భావమూ అయివుంటుందేమో! 'ఎక్కడ పోవాలి?' నాపక్కగా నిలబడి ఓ యాభై ఏళ్ళ స్త్రీ అడిగింది, తమిళయాసలో తెలుగు భాష మాట్లాడిన ఆమె ఎవరో నాకు తెలియదు. 'గుంటూరు' అన్నాను 'టిక్కట్టు నే తీయనా' అంది నాకు అర్థం కాలేదు, మళ్ళీ ఆమే అంది 'ఓరూపాయి ఇస్తేచాలు టిక్కట్టు తీసిస్తా' అప్పుడు గమనించాను లేడీస్ క్యూలో కేవలం ముగ్గురో నలుగురో స్త్రీలు ఉన్నారు టిక్కట్లకోసం. నా కర్థం అయింది 'ఆడదాని'గా తనకున్న 'అడ్వాంటేజ్'ని సొమ్ము చేసుకొంటోందీమె

'ఏం అన్నా వేణుమా?' ఓ అరవ మాటవేసి మరీ 'టెంప్ట్' చేసిందామె.

వద్దన్నాను నవ్వుకుంటూ వెళ్ళిందామె. నా వెనుక నాలుగో వ్యక్తి ఆమె చేతికి డబ్బులిస్తుండగా నేను చూశాను. 'ఇది అన్యాయం.. ఘోరం ఇలా పక్కదారులంట టిక్కట్లు తీయడానికి వీల్లేదు.' ఇవి నా మనసులోని మాటలు ఆ మాటలంటే అందరి దృష్టి నావైపు బడటం,'ఆ అమ్మ' జరగడం పెట్టుకొందంటే అదో గలభా .. ఎందుకొచ్చిందని వూరుకొన్నాను.

తర్వాత ఇంకో విశేషము చూశాను. నా ముందు నిలబడ్డ ఓ వ్యక్తికి మరో వ్యక్తి 'ఎక్కడికో' టిక్కెట్టు తెచ్చిపెట్టమని డబ్బులిచ్చి తను సిగిరెట్ కాల్చుకొంటూ నిలబడటం. ఇదీ అన్యాయమే! నాకు తెలుసు నేను మాట్లాడటం లేదు

నా కా శక్తి రావడం లేదు, అనవసరంగా గొడవ పెట్టుకొని అందరి 'అటెన్షనూ' నా వైపు తెచ్చుకొనేందుకు నామనసంగీక రించడంలేదు.

టైం చూసుకొన్నాను ఇంకా ఏడు నిమిషాలు. నా ముందు మరో పదిహేను మంది ఖంగా రెక్కువైంది 'ఆవిడకు డబ్బులిచ్చి తెప్పించేసుకొందామా' అన్పించింది. 'తప్పుతప్పని' లెంపలేసుకొంది మనసు, అలాగే నిలబడ్డాను, ఎలాగో టికెట్ దొరికింది మొత్తానికి రైలెక్కాను

రైల్లో కూర్చున్నాక సారీ ..నిలబడ్డాక అన్పించింది నేను ఎందుకు 'ఆమె' చేస్తున్న తప్పును వేలెత్తి చూపలేక పోయాను? నా ముందు వ్యక్తి ఎవరిదగ్గరో డబ్బు తీసుకొంటున్నప్పుడు ఎందుకు అభ్యంతర పెట్టలేకపోయాను? ఎందుకు? ఎందుకు?. —డి వి రాజు **B E.**

[తప్పుచేయడమేకాదు. తప్పు జరుగుతూండగా చూస్తూ వూరుకోవడంకూడా తప్పేకదూ? నిజ జీవితంలో ఇటువంటి పొరపాట్లెన్నో చేస్తుంటాం, చెయ్యక పోయినా చూస్తుంటాం అటువంటి సంఘటనలుంటాయి ఈ శీర్షికకు ఆ సంఘటనలు రాయండి మీరు 'వెధవ' లవుతారని సందేహించ వద్దు మంచి వెధవ లవుతారు మీరు! అదీ పదిమందికి మంచి జరుగుతున్న కార్యంలో భాగం పంచుకొంటారు]

★

వస్తుగుణ విశేషములు

సుగుణ

ఖర్జూర పండు

ఖర్జూరపండు వాత శరీరులకు మంచిది. వేడి తత్వమువకు అంత మంచిది కాదు ఖర్జూరపండు దాహము నణచును. బలము నిచ్చును ఉబ్బసము, దగ్గు, క్షయ, పక్ష వాతములను తగ్గించు గుణముకలదు నడుమునొప్పి, ఎముకల నొప్పిని పోగొట్టును

3, 4 ఖర్జూర పండ్లను మధ్యాహ్నము నీళ్ళలో నానపెట్టి రాత్రి పడుకునేముందు గుజ్జులా పిసికి తీసికొనిన మంచి బలము కలుగజేయును

ఖర్జూర పువ్వు రసము పుక్కిలించిన నోటిపూత, పుండు మానును ఎక్కిళ్ళకు ఈ రసము త్రాగిన కట్టును. ఖర్జూర పువ్వుల రసము పూటకు 2 తులముల చొ॥న లోనికిచ్చిన తెల్ల కుసుమలు కట్టును నీళ్ళ విరేచనములు, ఋతుస్రావము కూడ తగ్గును.

కోలపాల కూర

కోలపాలకూర -ఈ ఆకుకూర హైద్రాబాద్, బొంబాయి ప్రాంతముల్లో విరివిగా దొరుకును. బచ్చలి దుబ్బుల్లా పెరుగుతుందీ కూరాకు. కాడలు ఎఱ్ఱగాను తెల్లగాను కూడ నుండును. ఆకు పెళుసుగా నుండి కోలగా నుండును తోటకూర బచ్చలమాదిరే వండవచ్చు నీ యాకు కూ॰ కూడ

గాయములు, వ్రణములు, కుష్ఠు మొ॥ లైన వానిని మాన్పును.

శరీరము ముడుతలుపడుట తల నె॰ యుట తగ్గించును. దేహపుష్టి, ఆయుర్వృద్ధి నిచ్చును.


రక్తదోషము, మేహము, దురద క్రిములను పోగొట్టును. కండ్ల జబ్బులను తగ్గించును అన్నివిధముల ఈ యాకుకూర ఆరోగ్యకరమైనది

కంద

కందలో ఎరుపు, తెలుపు రెండు రకములున్నవి. వీనిలో తెల్లకంద శ్రేష్ఠమైనది దురద తక్కువగా నుండును.

కంద జఠరదీప్తి నిచ్చును క్రిములను పోగొట్టును, కఫవాతములను తగ్గించును. నులి పురుగులను పోగొట్టును. మూల వ్యాధులకు మంచి మందు, కంద దుంపకు మన్నుపూసి కణకణలాడు నిప్పుల్లోపెట్టి ఉడికించి (కుమ్ములో) తర్వాత దానిలో నూనె ఉప్పుకలిపి తీసికొనిన మూలశంకలు తగ్గును బోద కాళ్ళకు కంద దుంప మెత్తగా నూరి నేయి తేనె కలిపి పైన రాసిన తగ్గును. ★

యల్



ఒమ్మ ఆ మాట వింటూనే నిర్ఘాంత పోయింది. తరువాత నెత్తీ నోరు కొట్టు ంది. నోరు నొక్కుకుంది. ''అయ్యొ య్యో....మీ నాన్న సంగతి తెలిసే బావని ఒ్కాడుతానని చెపుతున్నావు. నీ కెంత ర్యమే, యీ విషయం తెలిస్తే మీ న్న ఎలా ఎగిరిపడతారో తెలుసా. ుందు నా ప్రాణం తీస్తారు, ఆ తరువాత డి ప్రాణం తీస్తారు. నే ననుకుంటూనే ున్నాను, నా పీకలమీదకి యిలాంటిదేదో తెస్తావని. యిప్పుడు వాడ్ని యింట్లో చేర్చానని నా దుంప తెంపుతారు మీ నాన్న" అమ్మ భయంతో గోల పెట్టింది. అలాంటి ఆలోచన వద్దని, మానమని నచ్చచెప్పింది. బ్రతిమిలాడింది. ఏడ్చింది. కాని, ఇది ఇంకోటి ఇంకోటీనా। పెళ్ళి విషయం. మొదట్లోనే అధైర్యపడితే ఇంకేం చెయ్య గలను। అమ్మ మాటలకి నేనేం జవాబు చెప్పకుండా అక్కడనించి లేచి వెళ్ళి పోయాను.

ఆ రాత్రి నాన్న అమ్మతో 'అదేమన్నా అందా మళ్ళీ' అంటూ అడిగారట. అమ్మ

భయంతో అసలు విషయం చెప్పలేక 'అది పెళ్లి చేసుకోనంటూంది. నే చేసుకో నంటూంటే వాళ్ళని ఎందుకు పిలుస్తు న్నారు? అంటూ నామీద ఎగురుతూంది'' అందట.

'సరే, నేనే అడుగుతాను' అన్నారట నాన్న. అమ్మ ప్రొద్దుటే యీ విషయం నాతో చెప్పి 'యిప్పటికైనా నామాట వినవే తల్లీ' అంటూ బ్రతిమిలాడింది. నాలో ఏదో మొండి ధైర్యం ప్రవేశించింది. ఏదన్నా ఎదుర్కోడానికి మనసు సిద్ధ పడింది.

అనుకున్నట్టుగానే నాన్న టిఫిను తీసు కుంటున్నప్పుడు పిలిచారు. మామూలు మాటలు ఏవో ఆరంభించి ఆఖరికి పెళ్ళి మాటలలోకి దించి 'నిన్న రాత్రి మీ అమ్మతో పెళ్లి చేసుకోనన్నావుట, అసలు కారణం ఏమిటో చెప్పు. నీ మనసులో మాట చెప్పు.' సౌమ్యంగానే అడుగుతున్న ట్టున్నా అయన గొంతులో అసహనం తొంగిచూపింది.

''ఏం లేదు, ఉద్యోగం దొరికాక, నాకు నచ్చినవాళ్ళని నేనే చేసుకుంటాను, మీరు అనవసరంగా సంబంధాలు చూడద్దు'' అని నిష్కర్షగానే చెప్పేశాను. నాన్న కను బొమ్మలు ముడిచి నావైపు చూశారు. ఆయన కళ్లల్లో అనుమానమే కాక, కోపం తొంగిచూపింది. ఆ రాత్రి అమ్మమీద ఎగిరిపడ్డారుట. 'ఇంట్లో దీని వరస, ఆ ఆనంద్‌గాడి వరస చూస్తే ఏదో అనుమా నంగా వుంది నాకు. అందుకే ఆ వెధవని యింట్లో చేర్చద్దన్నాను ...ఉండు ఆ వెధవ పని చెపుతాను. చదువుసంధ్యల్లో తెలి తేటలు లేకపోయినా ఆడపిల్ల మన పాడు చెయ్యడంలో వుంది వెధవ ప్రయో కత్వం. తిండికి గతిలేక యింట్లో చేరి కూతురినే పెండ్లాడదాం అనుకుంటున్నా గాబోలు—పాతేస్తాను, వెధవని ఇంట్లోం తరిమేస్తాను.' అంటూ చిందులు త్రొక్కా రట.

అమ్మ మళ్ళీ ప్రొద్దుటే వార్త అంది చింది. నేను గాభరా పడ్డాను. బావ ఏమంటారో! నా మూలంగా బావ మాట పడాల్సి వస్తుందేమో! తిట్టడంతో స పెడ్తే పరవాలేదు. ఇంట్లోంచి పొమ్మం బావ ఏమవుతాడు! నేనా యింకా ఉద్ గంలో చేరలేదు. అంతా గాభరాగా అ పించింది.

అనుకున్నంతా అయింది. ఉదయ బావని పిలిచి అకారణంగా తిట్టడం అర భించారు. ఒక తిట్టు కాదు, ఒక మా కాదు. మనిషి అన్నవాడు, ఎంతల ఆత్మాభిమానం చంపుకున్నవాడూ భరిం లేని మాటలు అన్నారు. 'దిక్కులేని వె వ్వని యింట్లో చేరిస్తే నాకు చూపిం కృతజ్ఞత యిదా? నీ చదువు, నీ అంతస్థు నీ తాహతు ఏమిటో తెలుసుకునే ప్ర త్నిస్తున్నావా? పూటకి తిండికి గతిలే వాడివి, ఏం చూసుకుని ఇంతకి తెగిస్తావు నన్నే ఎదిరించే సాహసానికి దిగావా. అంటూ ఎగిరిపడుతున్న నాన్న మాటలు పాపం అసలు బావకి అర్థం గాలేదు. కేక వేస్తే బెదిరిపోతూ జాలిగా తల్లివంక చిన్నపిల్లాడు చూసే ఆ చూపు నేను

: జ రి గి న క థ :

డాక్టర్ కల్యాణి దగ్గర హౌస్ కీపర్ సుజాత. సుజాతను స్వంత చెల్లెలిగా చూసుకొంది కల్యాణి. కల్యాణి దగ్గర అసిస్టెంటుగా చేరిన రామకృష్ణ, సుజాతలు ప్రేమించుకున్నారు. వారి పెళ్ళి కళ్యాణే జరిపించింది. కళ్యాణి భర్త డాక్టర్ ంగారావు త్రాగుబోతు. భార్యను చాలా హీనంగా చూస్తుంటాడు. కల్యాణి ావ ఆనంద్ వచ్చి తన దగ్గర వున్నంతకాలం ఉత్సాహంగా ఉండేది కల్యాణి. ంతో మంచిదనుకున్న కల్యాణి భర్తను మోసంచేస్తూ బావతో ప్రేమకలాపాలు ాగించడం వింతగా అనిపించింది సుజాతకు. సుజాత అనుమాన నివృత్తిచేస్తూ తన థ చెప్పసాగింది కల్యాణి.

కల్యాణి మామయ్య కొడుకు ఆనంద్. బీదవాడు. కల్యాణి ఇంట్లోనే ఉండే ాడు. బీదవాడన్న కారణంగా కల్యాణి తండ్రి ఆనంద్‌ను హీనంగా చూసేవాడు. యినా యౌవనంలో ప్రవేశించిన కల్యాణి,ఆనంద్‌లు ప్రేమించుకొన్నారు. కల్యాణి ండ్రి వారి పెళ్ళికి ఒప్పుకోలేదు. కల్యాణి ఎదురు తిరిగింది.

రించలేకపోయాను. కొంతసేపు మౌనంగా ట్లు భరించి, అక్కడే నిస్సహాయంగా స్తూ కూర్చున్న అమ్మవంక తిరిగి అత్తయ్యా, మామయ్య ఎందుకు తిడ్తు ్నరు? నేనేం చేశాను?' అన్నాడు దీనంగా. మ్మ భయంగా నాన్నవైపు చూసింది.

"దాన్నెందుకు అడగడం. ఏం చేశావో కు తెలియదా? చేసిన వెధవపని చాలక ంకా అడుగుతున్నావా?"

"మామయ్యా!" బావ కాస్త పౌరు ంగా అన్నాడు. 'మామయ్యా, నా నేరం మిటో చెప్పి, నిజంగా నేను తప్పుచేస్తే రెన్ని అన్నా భరిస్తాను. ముందు నేనేం శానో చెప్పండి' కాస్త తీవ్రంగానే అన్నాడు.

"ఏం చేశావా? తిన్నయింటి వాసాలు క్కపెట్టావు! ఏమీ తెలియని కళ్యాణిని ాడు చేశావు!"

"కళ్యాణిని పాడుచేశానా! ఏమిటి మీరనేది మామయ్యా" బావ ఆశ్చర్యంగా అడిగాడు.

"కళ్యాణి పెళ్ళెందుకు చేసుకోనంటూంది. ఇప్పుడు జవాబు చెప్పు?" నాన్న హుంకరించారు.

బావ మొహం నల్లబడింది. తప్పుచేసిన వాడిలా తల దించుకున్నాడు, జవాబు చెప్పలేనట్టు నిస్సహాయంగా చూశాడు. 'ఏరా మాట్లాడవేం, చూడవే, నీ మేనల్లుడు అమాయకుడంటావు. ఆ మొహం చూస్తే తెలియడం లేదూ.''

ప్రక్కనించి వింటున్న నే నింక ఊరుకోలేకపోయాను. గబగబ గదిలోంచి వచ్చి "నాన్నా, మీరనవసరంగా బావనెందుకు అంటున్నారు, బావకేం తెలియదు. నేను పెళ్ళి చేసుకోనంటే మధ్య బావ

వో॥ వి

నెందుకు తిడ్తున్నారు?'' తీక్షణంగా అన్నాను.

''నీవు ఎందుకు పెళ్ళి చేసుకోనంటు న్నావో నాకు తెలుసు. ఇదిగో, ఇదిగో యీ దౌర్భాగ్యుడు కారణమనీ నాకు తెలుసు. నీకు నేర్పి పెట్టిండె. నిన్ను పాడు చేసింది వీడేనని నాకు తెలుసు. నిన్ను పెళ్ళాడి యీ ఆస్థి కంతటికీ ''

''మామయ్యా!'' బాధగా అన్నాడు ఆనంద్. ''నన్ను మీరనవసరంగా అపార్థం చేసుకుంటున్నారు. ఆస్థికోసం కళ్యాణిని పెళ్ళాడాలనే కోరికే లేదు. కళ్యాణిని పెళ్ళాడే అర్హతలు నాకు లేవని తెల్సు. నాకంత ఆశ, కోరిక లేవు.''

''బావా నీ వూరుకో. నాన్నా, అవును నేను బావని పెళ్ళాడుతాను. అయితే ఇందులో మీరనుకున్నట్టు బావదేం లేదు. బావ నాకేం చెప్పిపెట్టలేదు. అసలు మీరు యిష్టపడరని, వద్దంటారని ముందునించి భయపడి వద్దంటూ నచ్చచెప్తున్నాడు నాకు. ఇందులో బావ నేరం ఏమీలేదు. మీ చినాల్సిందేమన్నా వుంటే నన్ననండి'' తెగించి ధైర్యంగా అనేశాను. అంతవరకు వచ్చాక ఇంకా దాచాల్సిందేం కనపడలేదు.

నాన్న నా ధైర్యానికీ, తనతో అంత సూటిగా నా కోరిక చెప్పినందుకూ కొన్ని క్షణాలు నిర్ఘాంతపోయి మాట్లాడలేక పోయారు, ''ఏమిటి, వీణ్ణి పెళ్ళాడుతావా? చూశావుటే, నే చెప్పలేదూ, వీడు చేసిన పని చూశావా, ఇప్పటికయినా తెల్సిందా వీ డెలాంటివాడో'' నాన్న కోపంతో అంతకంటె మాట్లాడలేకపోయారు.

''నాన్నా, మళ్లీ చెపుతున్నాను. ! అనవసరంగా బావనెందుకు అంటున్నా బావ తప్పేం లేదు. నా కిష్టమైంది ; చేసుకోవాలనుకుంటున్నాను. దాని కి రాద్ధాంతం అనవసరం'' నిష్కర్ష చెప్పేను.

ఆ తర్వాత అయిన గొడవ ఓ భారం అవుతుంది చెపితే. నన్ను, బావని క తిట్టారు. దీనికంతటికీ అసలు కారణ అమ్మ అంటూ అమ్మని తిట్టారు. దౌర్భాగ్యుడ్ని ఎలా పెళ్ళాడుతావ చూస్తాను అని ఎగిరారు. వాడ్ని పెళ్ళా ఏం తింటావు, నీకేం పెడ్తాడు ఆలో చించావా అని నచ్చచెప్పబోయారు. ఏం చెప్పినా నేను వినలేదు. బావకి చదువ లేకపోతే నాకుంది. నేను ఉద్యోగం చేస్తా నన్నాను. మనకింత డబ్బుంది. అది చాలదా? బావకి లేకపోతేనేం అని వాదిం చాను. 'నా పరువేమిటి, హోదా, అంతస్థు ఏమిటి? నా కూతురికి వీడా మొగుడు' అంటూ వాపోయారు నాన్న. కోపం, బెది రింపులు. నచ్చచెప్పడాలు అన్నీ నిష్ప్రయో జనం అయ్యాక ఆఖరి అస్త్రంగా బావని వెంటనే యింట్లోంచి పొమ్మన్నారు. బావతోపాటు నేనూ పోతాను అన్నాను.

''పొండి . పొండి. నా కంటికి కని పించకండి'' అంటూ కోపంగా ఇంట్లోంచి వెళ్లిపోయారు.

బావ నా మీద అలిగి కూర్చున్నాడు మాట్లాడకుండా. 'చూశావా, నే చెపితే విన్నావు గాదు'అంటూ నిష్ఠూరం ఆడాడు. 'ఇప్పటికయినా మించి పోలేదు. నీ ఆలో

మానుకో. నేనింట్లోంచి పోతాను.
ఒక గుమస్తా వుద్యోగం దొరక్క
ప నా చదువుకి. లేకపోతే ఏ కూలో
ీ చేసుకు బ్రతుకుతాను. ఇంతఅయ్యాక
ంకా ఇక్కడ వుండలేను' అంటూ
సీళ్ళు పెట్టుకున్నాడు. బావని ఓదా
ను. 'ఏదో మార్గం చూద్దాం తొందర
యింట్లోంచి వెళ్ళకు. ఈ రెండు
గాడు నెలలు నా హౌస్ సర్జన్సీ ఎల
వ్వలో, ఎవరన్నా స్నేహితులు సహా
ంతో బ్రతక లేకపోం. ఏదో ఒకటి
ద్దాం'. అని నచ్చచెప్పాను. ధైర్యం
ప్పాను.

నాన్న ఏదో కోపంతో ఇంట్లోంచి
గొమ్మన్నారు గానీ, నిజంగా నన్నింట్లోంచి
ంపరని, నన్ను దూరం చేసుకోరని నమ్మ
ం వుంది నాకు. నన్ను చూడకుండా
నాన్న ఒక్క రోజుకూడా వుండలేరని
నాకు తెలుసు. కన్న కూతురుని ఇంట్లోంచి
పొమ్మనడం అంత సులువు కాదని తెలియ
నంత చిన్నదాన్ని కాదు. నాన్న మళ్ళీ
యింట్లోంచి పొమ్మన్నపుడు చూద్దాం
అన్నాను నమ్మకంగా.

కానీ, నా అంచనాలన్నీ తప్పయ్యాయి. నిజమే! నాన్న కన్న కూతుర్ని యింట్లోంచి పొమ్మన లేదు. అంతవరకు నా ఆలోచనలో తప్పులేదు. కాని బావని ఇంట్లోంచి పంపించేశారు నాన్న. నేను నాలుగు రోజులు పబ్లిక్ హెల్త్ పోస్టింగ్‌కి వెళ్ళి వచ్చేసరికి అతితెలివిగా ప్లాన్ వేసి బావని పంపేశారు. నేనటు వూరు వెళ్ళగానే బావని అనరాని మాటలు అని యింట్లోంచి నడవమన్నారట. అమ్మ 'అర్థాంతరంగా పొమ్మంటే ఎక్కడికి పోతాడు, ఏదన్నా వుద్యోగం చూసుకునేవరకన్నా వుండనీయండి' అంటూ గోల పెట్టి, బ్రతిమిలాడి ఏడ్చినా వినలేదట.

'వీల్లేదు, మరో రోజు వుండడానికి వీలులేదు' అంటూ మొండిగా పంపేశారుట.

నాన్న మహా ఉదారంగా వుద్యోగం దొరికే వరకు వాడుకోమని వెయ్యి రూపాయలు ఇచ్చారట. బావ డబ్బు తిరస్కరించి వెళ్ళిపోయాడట. 'అత్తయ్యా ఏనాటికన్నా నేను మళ్ళీ యీ యింట్లో అడుగు పెట్టడం జరిగితే అది నేను ప్రయోజకుడినయ్యాకే, నా స్థితి చూసి మామయ్య కళ్యాణిని నాకిచ్చి పెళ్ళి చెయ్యలేదని బాధ పడే స్థితికి వస్తేనే మీ కంటికి కనిపిస్తాను' అన్నాడట వాళ్లమ్మ గాజుల జత ఒకటి మాత్రం తనతో తీసికెళ్లాడుట.

నేను ఇంటికి రాగానే అమ్మ నన్ను కౌగలించుకుని ఏడుస్తూ చెప్పింది విషయం. కాసేపు నేను నోట మాటరాక నిలబడి పోయాను.

ఆ తర్వాత ఎంత ఏడ్చానో, ఎన్ని రోజులు భోంచెయ్యకుండా బావ కోసం కుమిలి పోయానో ఎంతని చెప్పగలను! బావ తను వేసిన చిత్రాలు, కవితలు అన్నీ నా కోసం వదిలి వెళ్లిపోయాడు. నా టేబిల్ మీద నా ఫోటో మాత్రం తీసి కెళ్లాడు. నా కోసం ఉత్తరం రాసిపెట్టాడు. 'నా కళ్యాణీ! ఈ పరిస్థితి ఎప్పుడో తప్పదని నేననుకున్నంతా అయింది, నా కోసం నేనేం బాధ పడడం లేదు. భవిష్యత్తు

గురించి భయపడడానికి నేనేం చిన్న పిల్లవాడిని కాను. ఏదోవిధంగా పొట్ట పోసుకోగలను! నా దిగులు, నా చింత, నా బాధ అంతా నీ గురించే కళ్యాణీ! నీకు దూరం అవుతున్నందుకు పడే బాధ కంటె, నన్ను గురించి నీవు పడే బాధలు తలుచుకుంటే నేనెక్కడ వున్నా సుఖంగా వుండలేను కళ్యాణీ. నీ ఆలోచనలు నాకు మనశ్శాంతిని యీయవు. నిన్ను విడచి నీకు దూరం అయి బ్రతకడం అలవాటయ్యే వరకు చిత్రహింస అనుభవించాలి కళ్యాణీ! భవిష్యత్తు గురించి ఎన్నెన్నో అందమైన రంగుల కలలని గన్నావు. నాకు చూపించావు. అంత ఆశకి లోను గాకూడదని నా మనసు చెపుతున్నా నీతో పాటు ఆ కలలని చూసి మురిసాను. అవి యిప్పుడింక కలల్లో చూసి మురవాల్సిందే నన్న విషయం తల్చుకుంటె ఎంత బాధగా వుంది!

నన్ను మరిచిపో! . మరిచిపోయి నీ అంతస్థుకి తగిన వాడ్ని పెళ్లాడి సుఖపడు అని అంటూంటే ఆ మాటలు నా మనసులోంచి వచ్చినవి గావని నీకూ తెలుస్తూంది. ఒకర్నొకరం మరిచిపోయి సుఖంగా బ్రతకడం సాధ్యమే అయితే యిప్పుడు అనుభవించే బాధకి అర్థం ఏమిటి? అది జీవితంలో సాధ్యమా? కళ్యాణీ నేనెక్కడ వున్నా నీవాడిని. నీకు తప్ప నా మనసులో మరొకరికి చోటు ఎప్పటికీ వుండదు! ఈ నిర్ణయం మారదు! నాలా నిర్ణయాలు తీసుకోడం నీకు కుదరదు. అనవసరంగా పరిస్థితులని ఎదిరించి ఎటూకాకుండా బాధపడడం కంటె, నీ మేలుకోరే తల్లి దండ్రుల మాట విని భవిష్యత్తుతో రాజీ
ఇంతకంటె నేనేం చెప్పగలను!

కళ్యాణీ, నేనెక్కడకు వెడుతున్నా
ఏం చేస్తానో, ఏం చెయ్యాలో ఏదీ తో
అయోమయ స్థితిలో వెడుతున్నాను.
అన్నది ప్రస్తుతానికి నాకులేదు! నా కళ్యా
ఏనాటికన్నా కన్పించడం అంటూ జరి
అది నేను గర్వంగా మీ నాన్న ముం
తలెత్తుకు నిలబడ్డనాడే! ఆ రోజంటూ వ
నీకంటె సంతోషించే వారుండరని న
తెలుసు! ఆ రోజు నీవెక్కడ వున్నా
ముందు వ్రాల్తాను. అప్పటి వరకు
గురించి మరిచిపో! నా గమ్యం నాకే
యదు! కళ్యాణీ, ఆ రోజు నీవు పి
పాపతో గృహిణిగా సాక్షాత్కరిస్తా
గాబోలు! నా దానివి కాకపోయినా నీ మ
సులో నాకెప్పుడూ ఓ స్థానం వుంటుంద
నాకు తెలుసు. ఆ స్థానం పొందలేకపో
దౌర్భాగ్యం, నా బాధ నన్ను జీవితాంత
వెంటాడుతూనే వుంటాయి! ఇంకే
రాయను కళ్యాణీ! నిన్ను వదిలి, నీక
దూరం అవుతున్న ఈ క్షణం ఎంతో బాధకరంగా వుంది! నీకోసం, నీకోసమే కా
పోతే మీ నాన్న అనే మాటలకి ఈ యిల్లు విడిచి ఎప్పుడో వెళ్లి వుండేవాడిని. కళ్యాణీ, కళ్యాణీ,....ఇలాగే నిన్ను జీవితాంతం తల్చుకుంటూ వుంటాను. నీ ఆనంద్'

ఉత్తరం చదివి భోరుమన్నాను. 'నిన్ను మరిచిపోవడమా, బావా. నీవు లేని నాకు యీ జీవితంలో యింకేం మిగిలింది. నేనెలా వుండను బావా!' అంటూ భోరున ఏడ్చాను. రాత్రింబవళ్లు తిండి తిప్పలు

ండా రోజుల తరబడి కుళ్ళి కుళ్ళి ను.

31

బావని నాకు దూరం చేస్తే కొన్నాళ్ళ పడి, నేనే సర్దుకుంటానని, త్వరలోనే కి వస్తానని, పెళ్ళి చేసుకోడానికి ఒప్పు టానని నాన్న అనుకుని వుంటారు. నేనిలా పిచ్చిదానిలా తయారవుతానని రు చూడని నాన్న నా గురించి బెంగ డం ఆరంభించారు. రోజుల తరబడి జనం మాని ఏడుస్తున్న నన్ను చూసి మ్మ కన్నీళ్లు పెట్టుకునేది.

బావ వెళ్ళిన వారం రోజులకి నాన్న మ్మదిగా నా గదిలోకి వచ్చి అనునయించ యారు, అంతవరకు వారం రోజులుగా న్న మొహం చూడకుండా గదిలోపడి న్న నేను ఒక్కసారిగా ఆవేశంలో న్న మీద ఇంతెత్తున ఎగిరి పడ్డాను. రు మనుష్యులు కారు రాక్షసులు, మ్మల్ని బాధపెట్టినందుకు ఆదేముడంటూ ంటే తప్పక శిక్షస్తాడు ఓ రోజు.కానీండి, వని యింట్లోంచి అంటే పంపగలిగారు నీ,నా మనసులోంచి బావని పంపేయడం మ తరం కాదు ఇంక హాయిగా ఆనం ంచండి. మీ కూతురు జన్మంతా ఇలాగే డుండడం చూసిసంతోషించండి.ప్రాణం యినా నేను మరొకర్ని పెళ్ళాడను. ద్యోగం చూసుకుని యీ యింట్లోంచి వెళ్ళిపోయి చచ్చినా మళ్లీ యీ గుమ్మం తొక్కను. మీ డబ్బు, మీ ఆస్థి అంతా కట్ట కట్టుకు మీతో తీసికెళ్లండి. ఇంకనించీ మీరు తండ్రీ గాదు, నేను కూతురు కాదు.' అంటూ ఏమేమిటో ఆ దుఃఖంలో, ఆ బాధలో నోటికి వచ్చినట్లన్నాను. నాన్న ఏమంటారు? మొహం దించుకుని వెళ్ళి పోయారు.

నెల-రెండు నెలలు-ఎన్నాళ్ళు గడిచినా నేను మామూలు మనిషిని కాలేక పోవడం చూసి నాన్న, అమ్మ బెంగ పెట్టుకున్నారు. ఆస్పత్రికి వెళ్లడం, యింటికి వచ్చిందగ్గిర నించి అలా నా గదిలో పడుకుని వుండే దాన్ని ఎవరితో మాట్లాడకుండా. అమ్మ పది సార్లు బ్రతిమిలాడితే భోజనం ముందు కూర్చుని లేచి పోవడం, అదీ వరస. అనుక్షణం బావ గుర్తు వచ్చేవాడు. ఎటు చూసినా బావే కనిపించే వాడు. అలా అర్ధాంతరంగా చేతిలో డబ్బు కూడా లేకుండా బావ ఏం అవస్థలు పడుతున్నాడో, ఎక్కడున్నాడో, ఏం చేస్తున్నాడో ఆలోచిస్తుంటే ఏడుపు ముంచుకు వచ్చేది. బావ మళ్లీ జీవితంలో కనిపిస్తాడా అని ఏడ్చే దాన్ని! 'బావా నీ కోసం, నీవు ప్రయోజకుడివై వచ్చేవరకు ఒక సంవత్సరం గాదు, ఎన్ని సంవత్సరాలైనా నీకోసం యిలాగే ఎదురు చూస్తూంటాను బావా! నీవు వచ్చే వరకు యిలాగే వుంటాను. నీవు తప్ప మరొకరు నా జీవితంలో ప్రవేశించరు' అంటూ పిచ్చి పిచ్చిగా ఎదురుగా లేని బావని ఉద్దేశించి వాగ్దానాలు చేస్తుండేదాన్ని. బావని నేనెంత ప్రేమిస్తున్నానో, వాంఛిస్తున్నానో బావ వున్నప్పటి కంటె లేనప్పుడే బాగా తెలిసింది. బావని నేనింతగా కోరుకున్నానన్న సంగతి బావ వున్నన్ని రోజులు నాకర్థం కాలేదు.

ఎన్నాళ్ళయినా నా పరిస్థితి మారక పోవడం చూసి నాన్న అమ్మతో "ఏమిటి దీని వరస యిలా వుంది. మళ్ళీ మామూలుగా మన పిల్ల యింట్లో తిరగదేమిటి" అని దీనంగా అడిగారట ఓరోజు. సమయం చూసి, కడుపుమండిపోతున్న అమ్మ నాన్నని ధైర్యంగా నాలుగూ దులుపేసింది. "చేతులారా చేసి ఇప్పుడెందుకు బాధపడడం? కన్న కూతురు సుఖం కావలిసివస్తే ఇలా చేసేవారా? అదేం కానిపని చేస్తానందని యిలా చేశారు? వాడికేం కన్నొంకరా, కాలొంకరా! వాడికి డబ్బులేకపోతే మనకున్నదంతా వాళ్ళిద్దరిది కాదా! నిక్షేపంలా మనసులు కలసిన వాళ్ళిద్దరికీ పెళ్ళిచేసి యింట్లో కళ్ళెదుట వుంచుకుంటే మన రోజులు ఎంత హాయిగా వెళ్ళిపోను. వాడిమీద మీకెప్పుడూ సదభిప్రాయం లేదు. ఏదో దిక్కులేక యింట్లో వున్నాడని వాడిని ఓ పురుగులా చూశారు ఎప్పుడూ! మీరు పారేసే ఆ వెధవ తిండికి ఆశపడి వాడిలా ఆత్మాభిమానం చంపుకుని వున్నాడను కున్నారా! కేవలం దానిమీద ప్రేమకొద్దీ వాడలా అన్నీ సహించి మీ యింట్లో పడున్నాడు కాని, యీమాత్రం తిండి కూలిపని చేసుకున్నా దొరుకుతుంది యింకేం మీమంట చల్లారిందిగా, హాయిగా వుండండి, యిటు కూతురు బతుకిలా ఏడుస్తుంది. దాన్నిచూసి మనం ఏడుద్దాం' అమ్మ నాన్నని ఎదిరించి మాట్లాడిన సందర్భం యిదే అనుకుంటా. ఇటు నేనిలా తయారవడం, అటు భార్యకూడా ఎదురు

యారు. ఎవరితో చెప్పుకోలేక, చేసి సమర్థించుకోలేక, నన్నుచూసి దిగు కృంగిపోవడం ఆరంభించారు. మొహం చూపించలేక నన్ను త తిరిగేవారు. ఆ యింట్లో స్మశాన ని ఆవరించింది. ఒకరితో ఒకరు మా కోలేక తలోమూల దిగులుగా కూ వాళ్ళం.

32

రోజులు అతి భారంగా, దుర్భ గడుస్తూ నాలుగు నెలలు గడిచాయి. కనీసం ఎక్కడున్నదీ. ఏం చేస్తు ఓ ఉత్తరం రాయడా అన్న ఆశతో రోజూ ఎదురు చూసేవాన్ని! రో గడుస్తున్నకొద్దీ బావ అన్నట్టే సాధించాలనుకున్నది సాధించేవరకు ఉనికి ఎవరికీ తెలియపరచడన్నది స అయింది. ఇంకేం చెయ్యను. బావ రోజుకోసం, ఎన్ని ఏళ్లయినా ఎదురు చూడాల్సిందేనని నిశ్చయించు రోజులు నిర్లిప్తంగా దొర్లిం ఆరంభించాను.

హౌస్‌సర్జన్సీ అవగానే ఆహాస్పి లోనే అసిస్టెంట్ పోస్టు దొరికితే ఉ గంలో చేరాను. ఉద్యోగం దొర యింట్లోంచి వెళ్లిపోవడానికి సిద్ధపడ్డ అమ్మ ఏడ్పుచూసి ఆగాల్సి వచ్చి నాన్నకూడా కళ్లనీళ్లు పెట్టుకుని 'నీ కోరి నేచేసినపనికి యింత శిక్షవేస్తా నీ నాన్నను క్షమించలేవా?' అంటూ సర్దుకుంటున్న నా చేయి పట్టు

జవాబీయలేదు. 'ఏదో మీ నాన్న
క పడ్డారు, జరిగిందేదో జరిగింది.
గానొక్క పిల్లవి. నీవిలా మాదగ్గర
వెళ్ళిపోతే, మేం ఏం అయిపోతాం
యింక ఏం చూసుకుని మేం బ్రత
వెళ్ళాలంటే నాశవం మీదనించి
అంటూ అమ్మ ఒకటే ఏడ్పు.
బింకంగా వుండాలన్నా అమ్మ
మాసి కరిగిపోయాను. అయినా నా
విడువడానికి ఓ పట్టాన యిష్టపడ
అమ్మ నా ఎదుటే అన్నం, నీరు
పని ప్రమాణం చేసి కూర్చుంది.
క లొంగిపోయాను. కాని ఓ షరతు
ను. ఆయింట్లో నేనుండాలంటే నా
ప్రసక్తి మరి రావడానికి వీల్లేదని.
నిస్సహాయంగా, మౌనంగా అంగీక
రు.

ద్యోగం వద్దు ప్రాక్టీసు పెట్టమని
ంటే ఆయన డబ్బుతో నేను
సు పెట్టనని ఖచ్చితంగా చెప్పేశాను.
ర్వాత ఒక సంవత్సరం గడిచి
ంది. నా అస్పత్రి పని, రోగుల
లు తప్ప బయట ప్రపంచంతో
ంధం లేకుండా రోజులు గడిపాను.
సరదాలూ, అంత ఉత్సాహమూ
ోపాటే పోయినట్లనిపించింది,
ం అంతా నిర్లిప్తత, నిరాశ ఆవరించు
. బావకోసం ఎదురుచూస్తూ బ్రతక
లక్ష్యంగా తయారయింది, మొదట్లో
రి దుఃఖం లేకపోయినా, బాధకి
ాటుపడి ఓ గాడిలో పడింది మనసు.

పోయారు. పూర్వపు గాంభీర్యం లేదు.
కోరలుతీసిన పాములా అయిపోయారు.
ఎప్పుడూ దిగులుగా కన్పించే వారు. బ్లడ్
ప్రెషర్ మరింత ఎక్కువయింది.

సంవత్సరం అయ్యాక, నేను కాస్త
తేరుకున్నట్టు కనిపించగానే మళ్ళీనాన్న
నెమ్మదిగా నాకు నచ్చచెప్పడానికి ప్రయ
త్నించారు. ఆమాటవింటూనే ఎగిరిపడ్డాను.
ఆ ప్రసక్తితెస్తే యింట్లోంచి పోతానని
బెదిరించాను. ఆ తర్వాత నాన్నే ఓ రోజు
స్వయంగా చెప్పారు. చాలారోజులతర్వాత
నాన్న నాతో అన్నిమాటలు మాట్లాడిన
సందర్భం అదే: ...

'అమ్మా ఒక్కగానొక్క కూతురివి,
నీబ్రతుకు యిలా అయిపోతే చూస్తూ మేం
ఎలా భరించగలం? ఎక్కడ వున్నాడో,
అసలు వున్నాడో లేదో, ఎప్పుడొస్తాడో
ఏమయ్యాడో ఏదీతెలియని మనిషికోసం
ఎన్నాళ్లు ఎదురుచూస్తావు? వాడు ప్రయోజ
కుడవడం జరిగేపనా! జరిగినా ఎన్నేళ్లకి
జరిగేట్టు? వాడన్నట్టు అలా జరగకపోతే
అసలే కనపడడు! అలాంటి మనిషికోసం
ఇలా మోడులా ఎంతకని ఎదురుచూస్తావు'
అంటూ బ్రతిమిలాడారు. కంట తడిపెడ్తూ
నన్ను వప్పించడానికి తంటాలు పడ్డారు.
కాని నేను అన్ని మాటలకి పెళ్లి మాట
ఎత్తద్దు అన్న మాట తప్ప మరేమాట
మాట్లాడలేదు.

నా జీవితం చేతులారా తనే పాడు
చేసానన్న బాధతో కుమిలిపోతూ మంచం
పట్టేశారు నాన్న. అసలే బ్లడ్ ప్రెషర్‌తో

హాస్పిటల్‌నించి వచ్చిన నేను వీళ్ళందరిని చూసి నాన్నకి ఏమయిందోనని భయపడి ఆరాటంగా లోపలికి వెళ్లాను నాన్న నవ్వుతూ అందరితో మాట్లాడుతూండడం చూసి వీళ్లందరి రాకకి కారణం తెలియక ఆశ్చర్యంగా చూశాను. నాన్న నన్ను పిలిచి అక్కడున్న క్రొత్త ఆయనకి, ఆయన ప్రక్కనున్న ఓ ముప్ఫై ఏళ్ల యువకునికి నన్ను పరిచయం చేశారు. ఎవరోననుకుని నేను ప్రతినమస్కారంచేసి అందరితో పాటు వాళ్లతోనూ మామూలుగా మాట్లాడుతూ కూర్చున్నాను. నాన్న అతన్ని చూపించి అతను డాక్టరని, పేరు రంగారావని పెద్దాయన అతని పినతండ్రి అని, ఫలానా వూరునించి వచ్చారని ఏవేవో చెప్పారు. అప్పటికీ నేను అతని ఉద్యోగ విషయాలు ఎక్కడ చదివింది అన్నీ ఫ్రీగా మాట్లాడాను. ముసలాయాన పట్టి పట్టి చూస్తూ ఏవేవో ప్రశలు అడిగారు ఆరా తీస్తూ స్వవిషయాలు అడుగుతూంటే నా విషయాలు ఆయనకెందుకు అని మనసులో చిరాకు అనిపించినా పెద్దాయనగదా అని మర్యాదగానే అన్నింటికి సమాధానాలు చెప్పాను. కాసేపటికి వాళ్లు వెళ్లిపోయారు. అందరూ అట్టహాసంగా వాళ్లను సాగనంపారు.

మా ప్రొఫెసరుగారు లోపలికి వస్తూనే "ఏమ్మా, పెళ్లికొడుకు వచ్చినట్టేనా? పెళ్లికొడుక్కి నీవు నచ్చావట. అతను చెప్పేశాడు. మా కళ్యాణి నచ్చలేదనే వాడు ఎవరుంటాడులే .." అన్నారు హాస్యంగా. నేను తెల్లబోతూ చూశాను.

"ఆదేమిటి అలా చూస్తావు. జవ చెప్పాలిమరి....ఇంత చదువుకున్నా పి పడితే ఎలా." అన్నారు మా సూపర్నెం గారు.

"పెళ్లికొడుకా! ఎవరికి? ...పెళ్లికొ కేమిటి?" అంటూ ఆశ్చర్యంగా చూశా చుట్టూ. అమ్మ నాన్న ఒకరి మొహా ఒకరు చూసుకుని నా చూపులనించి తప్పి కున్నారు.

'వాహ్, బాగుంది, రామాయణం అం విని రాముడికి సీత ఏమవుతుందన్నట్లు అడగుతావేమిటమ్మా..పెళ్లికొడుకు ఎవ కోసం? వరుడు నాకోసమా " మరొ ప్రొఫెసరు నవ్వుతూ హాస్యంగా అన్నారు.

ఈలోపల నాన్న బంధువు "పెళ్లికొడుకు వస్తున్నట్టు కళ్యాణికి యింకా తెలియదులెండి ఏదీ అనుకోకుండా వాళ్లు వచ్చారు . . ఎలాగూ హాస్పటల్‌నించి వచ్చే వేళయిందని కబురంపలేదు. మా బావగారు యీ సంబంధం యిదివరకే చూశారు. ఈ మధ్య వంట్లో బాగులేకపోవడంతో పెళ్లిచూపులు వెనక్కి వెళ్లాయి కూతురు పెళ్లయితే తప్ప బావగారి ఆరోగ్యం బాగవదని ఆయనూరికే పెళ్ళికోసం గాభరాపడిపోతుంటే అర్జంటుగా టెలిగ్రాం యిచ్చి పిలిపించాం వాళ్లని" అంటూ వివరిస్తూంటే నేను నోటమాట రానట్టుండి పోయాను.

"అలాగా, కళ్యాణికి తెలుసు అనుకున్నాం. నేను లేవలేనివాడిని, మీ శిష్యురాలి పెళ్ళి మీ చేతులమీద జరిపించే భారం మీ అందరిదీ అని కబురు పెడితే అందరం వచ్చాం. సరే, పోనీ ఇదివరకు తెలిసాక

తేనేం. ఇప్పుడు తెలిసింది గదా.
న్ని చూశావు. మాట్లాడావు. నీకు
ృందీ లేనిది ఒక్కమాట చెప్పేయి.
ువాత సంగతి మేం చూసుకుంటాం''
న్నారు బాస్. ఏం చెప్పాలో తోచని
మోమయ స్థితిలో పడ్డాను.

నాన్న పన్నాగం బాగా అర్థమైంది
కు. ముందు చెపితే నేను పెళ్ళిచూపులకి
ప్పుకోనని, నలుగురి ముందు ఏం తెలియ
ట్లు పెళ్ళిచూపులు జరిపించారు. మా
ాస్, ప్రొఫెసర్లు వీళ్ళందరిని పిలిచి, నా
పెళ్ళి భారం వాళ్ళందరిమీద పెట్టారంటే
వాళ్ళ ముందు ఏమనలేక, వాళ్ళ మాట
కాదనలేక, మొహమాటానికన్నా వూరు
కుంటానని ఆలోచించే అందరిని పిలిచారు.
కపిగా అమ్మనాన్నల వైపు చూశాను.
ఇద్దరూ చూపులు తప్పించారు. కాసేపు
వూరుకుని 'నేనూ ఆలోచించుకోవాలి గదా!
అన్నాను నవ్వుతూ.

"అఫ్‌కోర్స్. ఆలోచించుకోవాలి! తప్ప
కుండా ఆలోచించే జవాబు చెప్పు. నీకిష్ట
మైతేనే మిగతాది'' అన్నారంతా.

''సరే, తరువాత చెప్తాను'' అన్నాను.
నాన్న అందరివంకా దీనంగా చూశారు.
నేనా మాట అనడంలో అర్థం తెలిసి,
తరువాత ఏం గొడవ చేస్తానోనని భయ
పడ్డారు.

అందరూ వెళ్ళారు. నాన్నదగ్గిర ఏమన
కుండా వంటింట్లో అమ్మమీద విరుచుకు
పడ్డాను. ఎందుకిలా చేశారు అని నిలేశాను.

''నన్నేం చెయ్యమంటావే. మీ నాన్న
నీకు నచ్చుకున్నావని సంబంధాలు చూడ
డం ప్రారంభించారు. నీ పెళ్ళి చూడాలని,
చూస్తేగాని తన ఆరోగ్యం బాగవదని
అనడం ఆరంభించారు, అలాంటి స్థితిలో
మనిషికి నీవామాట అన్నావని చెపితే
తట్టుకోగలరా! మళ్ళీ పరిస్థితి మొదటికి
వస్తుందని తెలిసీ ఎలా చెప్పనే.'' అంది
అమ్మ

''నన్నెలా చేసుకోమన్నారు ఈ పెళ్ళి.
నన్నెందుకు అర్థం చేసుకోరు మీరు?
మనసులేని పెళ్ళిచేసుకుని ఎలా సుఖపడ
గలను? తెలిసి తెలిసీచేసుకొని ఆ మనిషిని
కూడా ఎలా బాధపెట్టను! నా బాధ మీకర్థం
కాదు. నా ఖర్మాన నన్ను వదలకుండా
నన్నెందుకిలా బాధపెడ్తారు. ఇలాగైనా
వుండడం ఇష్టం లేదా మీకు, బావని
మరిచిపోలేనమ్మా నేను'' అంటూ చేతుల్లో
మొహంకప్పుకుని ఏడవడంఆరంభించాను.

మా మాటలు నాన్నకి వినిపించాయ్
కాబోలు! గాభరాగా అమ్మని పిలవడం
ఆరంభించారు. అమ్మ గబగబా వెళ్ళేసరికి
నాన్న చాలా ఆయాసపడిపోతూ 'కళ్యాణీ..
కళ్యాణీ..ఏమంటుంది. చేసుకోనంటుందా!
అది నాకు మాటిచ్చింది చేసుకుంటానని'
అంటూ ఆవేశంగా, ఆయాసంగా ఏవేవో
అనడం ఆరంభించారు. ఆయన వళ్ళంతా
చెమటలు పట్టేసింది. నోట్లో మాట
తొట్రుపడి సరిగా రావడం లేదు. ప్రక్క
లంట నురుగు వస్తోంది. నాన్నని
చూస్తూనే ఆయన పరిస్థితి మళ్ళీ తిరగ
బెట్టిందని అర్థమైంది నాకు, ''అమ్మా నాకు
మాటిచ్చావు. మాట తప్పుతావా'' అంటూ
రొప్పుతూ ఏదేదో అనసాగారు.

మరింత కృంగదీశాయి. ఎప్పుడూ దళ్లుకూడా లేని నాన్న తల ఆ ఏడాదిలో ముగ్గుబుట్టలా అయిపోయింది. మనిషి రక్తం లేనట్లు తెల్లగా పాలిపోయారు. ఆవేదన, పశ్చాత్తాపం, మనిషిని ఎంతలా కృంగదీస్తుందో స్పష్టంగా చూడగలిగాను. ఎంతో గంభీరంగా వుండే నాన్న అలా తయారవుతూంటే పైకి బింకంగా వున్నా నాన్నపట్ల నా హృదయం కరగడం మొదలుపెట్టింది. ఎంతయినా కన్న తండ్రి, కూతురి సుఖం కోసం తొందరపడి ఏదో చేశారు. నా మంచికోసమే గదా తాపత్రయపడ్డారు. దానికోసం అసలే చచ్చిన పాముని ఇంకా చంపడం ఏమిటన్న ఆలోచన వచ్చేది. అమ్మ అటు నాన్న స్థితి, ఇటు కూతురు బ్రతుకుయిలా అయినందుకు కృంగిపోయేది. నాన్న పరిస్థితి రోజురోజుకి దిగజారిపోతూంది.

ఆయన హై బ్లడ్ ప్రెషర్ ఓరోజు పక్షవాతంలోకి దించింది. ఎడమ పార్శ్వం అంతా చచ్చుపడిపోయింది. నోటికి రావడంతో మాటకూడా పడిపోయింది ఆయన పరిస్థితి సీరియస్‌గా వుందని నా కర్థం అయింది. అలా మంచంమీద పడుకుని నావైపు చూస్తూ కళ్ళంట నీరు తిప్పుకున్నారు. అలాంటి స్థితిలో నేనింకా కఠినంగా వుండలేకపోయాను.

ట్రీట్‌మెంటు పకడ్‌బందీగా సాగుతున్నా ఆయన బ్లడ్ ప్రెషర్ కంట్రోలుకి రాలేదు. ఆయన మానసిక పరిస్థితి మెరుగుపడితే తప్ప ఆయన బ్లడ్ ప్రెషర్ తగ్గదని, మనశ్శాంతి లభిస్తే తప్ప రోగం తగ్గు

ఆయనకు మనశ్శాంతి కలిగించేది నేన నాకు తెలుసు. మూడోరోజు ఆయన స్థితి విషమించింది. అంతా కంగారుపు ఆయనకీ అర్థమైంది తన పరిస్థితి. స్థితిలో ఆయనకి కేవలం నా చింతే జీవితాన్ని పాడుచేశానన్న పశ్చాత్తా బాధతో ఆయన కళ్లు విలవిల్లాడా ఏదో చెప్పాలని ఆరాట పడిపోయా చెప్పలేక దీనంగా నా వంక చూశా అమ్మకి ఏవేవో సౌంజ్ఞలు చేసారు. అ పుస్తకంమీద ఏదో రాసి అమ్మకి చూ చారు. "చచ్చిపోయే ముందు తనకి ఒక కోరికని, ఆ కోరిక తీరకపోతే ప్రా పోదని, తను శాంతిగా చచ్చిపోలే దాని చేత పెళ్ళికి వప్పిస్తే నిశ్చింతగా క మూస్తానని, కళ్యాణి ఆ మాట ఇస్తే త క్షమించానని అనుకుంటానని, తన మ తృప్తి పడుతుందని, తనని క్షమించ కళ్యాణితో చెప్పమనీ. నా ప్రాణం చేతిలో వుందనీ'' అంటూ రాశారు. అ అది తీసుకొచ్చి చూపించి ఘోరుమ నా గురించి బెంగపెట్టుకునే నాన్నకి బెంగ తీర్చవలసింది నేనేనని, నాన్న మాట యిస్తే ఆయన ఆరోగ్యం బాగు తుందని నా చేతులు పట్టుకుని బ్రతి లాడింది. కన్న తండ్రి చావుబ్రతుకు వుంటే, తల్లి వచ్చి బ్రతిమిలాడుతూం కరగకుండా వుండగలిగే నిబ్బరం న లేకపోయింది. అయినా ఎలా మాటీయ బావని తప్ప మరో మగాడ్ని అంగీకరి డానికి నా మన సెంతమాత్రం వప్పుకో లేదు. మాట యిచ్చి నిలుపుకోలేకపోవ

''ఎలా మాటీయను అమ్మా, అన్నీ ం నీవూ అలా అంటే నేనేం చెప్ప ను'' అన్నాను నిస్సహాయంగా.

''నా పసుపు కుంకుమ నిలిపే అవకాశం ాతుల్లోనే వుంది. నీ యిష్టం తల్లీ, కకంటె ఏం చెప్పను!'' ఏడుస్తూ వెళ్ళి యింది అమ్మ.

అమ్మ అంతమాట అనడం సహించ పోయాను. కాసేపు ఆలోచించి మ్మా, నాన్నని సంతృప్తి పరచడానికి, ఏనకి శాంతి కలిగించడానికి 'సరే' నని టాను ఆయన దగ్గిర. అది కేవలం మాట తప్ప నా మనసులో మాట ం, తర్వాత ఆ విషయంలో బలవంతం ఏకు'' అని ముందే చెప్పాను. అమ్మ ర్యంతరం లేక వప్పుకుంది. అవసాన లో వున్న నాన్న ఆత్మశాంతికి అబద్ధం ప్పడానికి నిశ్చయించుకున్నాను.

అమ్మ నన్ను నాన్న దగ్గిరకి తీసికెళ్ళి ం పెళ్ళికి వప్పుకున్నానన్నమాట చెప్పి ంక మీరు భయపడకండి, నిశ్చింతగా ండండి' అంది. ఆ మాటకి నాన్న కళ్ళు ందంతో చెమ్మగిల్లాయి. కళ్ళలో తప్పు న మనిషిని క్షమిస్తే చూసే కృతజ్ఞత ణికిసలాడింది. స్వాధీనంలో వున్న యి చాచి నన్ను దగ్గిరకి లాక్కొని ండెలకి హత్తుకున్నారు. పదేపదే నా త్తు నిమురుతూ ఏదో అనిర్వచనీయమైన ందంలో మునిగిపోయారు. మళ్ళీ నా తుకు బాగు పడుతుందని ఆయనకి ర్యం వచ్చి వుంటుంది. ఆయన దైన్యా చలించాను. దగ్గిర కూర్చుని ధైర్యం ద్దని, బాగానే వున్నానని, వుంటానని చెప్పాను. ఆయన అలా నన్ను వదలకుండా నా చేయి పట్టుకునే మగతలోకి జారారు.

తరువాత రెండురోజులకి నాన్న పరిస్థితి కాస్త మెరుగయింది. మరో వారం రోజులకి నాన్న ప్రమాదంనించి తప్పుకున్నారని, ఆందోళన పడాల్సిన స్థితి దాటిందని డాక్టర్లు నిశ్చయించారు. నాన్నకి కొద్దికొద్దిగా మాట రావడం మొదలు పెట్టింది. స్పష్టంగా యింకా లేకపోయినా ఆ మాత్రం మాట్లాడగల్గినందుకు అందరం ఆనందించాం. నాన్న తేరుకున్నారని శలవు అయిపోయిందని మళ్ళీ హాస్పిటల్‌కి వెళ్ళడం అరంభించాను.

33

తరువాత—

నాన్న ఆత్మశాంతికి చెప్పిన చిన్న అబద్ధం నా ఆత్మవంచనకి దారి తీస్తుందని ఆరోజు ఊహించలేకపోయాను.

నాన్న కొంచెం కోలుకోగానే—తర్వాత వారం పదిరోజులకే నాన్న ఎలా ఏర్పాటు చేశారో, ఏం చేశారో నాకు తెలియకుండానే ఓ డాక్టరు పెళ్ళికొడుకుని పిలిపించారు పెళ్ళిచూపులకి.

ఆరోజు నేను సాయంత్రం ఆస్పత్రి నించి యింటికి వచ్చేసరికి, యింటినిండా నాన్నని చూడడానికి వచ్చిన బంధువులు కాక నాకాలేజీ ప్రొఫెసర్లు ఇద్దరు, మా హాస్పిటల్ సూపరెంటెంట్..నాన్న ప్రాణ మిత్రులు ఆయన ఇందరూ యింట్లో

"మీరు అనవసరంగా ఆవేశపడకండి. పడుకోండి ముందు" అంటూ ఇంజక్షన్ యీయడానికి ఏర్పాటు చేశాను. ఆయన వినలేదు, ఇంజక్షన్ తీసుకోలేదు. నా చెయ్యి తోసేసారు. "వినను. ముందు మాట యియ్యి, లేకపోతే యిలా యింకా బ్రతకాలన్న కోరిక నాకేం లేదు. నేను చచ్చిపోతాను, యింకా యీబాధ భరించే శక్తి నాకులేదు, నీ జీవితం పాడుచేశా నన్న బాధతో నరకం అనుభవిస్తూ బ్రతికే బ్రతుకుకంటే నేను చచ్చిపోవడం శ్రేయస్కరం" అంటూ ఆయాస పడిపోతూ పిచ్చిపిచ్చిగా ఆవేశంగా మాట్లాడడం ఆరంభించారు. ఎంత చెప్పినా మూర్ఖంగా నాచేయి తోసేసి యింజక్షన్ తీసుకోలేదు, నేను ఏం చెయ్యాలో తోచక మా ప్రొఫెసర్ని పిలిచాను, ఆయన, అమ్మ అందరూ ఎంత చెప్పినా నాన్నపట్టు విడవలేదు 'మాట యియ్యి' అన్న మొండిపట్టు విడవలేదు ఆయన బ్లడ్ ప్రెషర్ విపరీతంగా పెరిగిపోయింది.

నాసరిగతి తెలిసిన బంధువులందరూ ఆయనస్థితికి నేనే కారణం అన్న సంగతి తెల్సుకనుక కన్నతండ్రి చావుబ్రతుకుల్లో కూడాకరగని కఠినాత్మురాలిగా జమకట్టి ఏహ్యంగా చూశారు. అమ్మ నావైపు చూసే ఒక్కొక్క చూపుకి నా కళ్లు వ్రాలిపోయేవి. 'నాసౌభాగ్యం నీచేతిల్లో వుంది' అన్నట్టు దీనంగా అమ్మచూసే చూపులకి దోషిలా తలవంచుకున్నాను. సంగతంతా వింటూ సరిగా అర్థంకాని మా ప్రొఫెసరు
విషయం ఏమిటని మా బంధువులాయ
అడిగారు. ఆయన విషయం వివరించా
అప్పుడు ప్రొఫెసరు నన్ను బయ
తీసుకెళ్లి అనేకవిధాల బోధపరిచారు. "
నీ మంచికోరి చేశాడు నీతండ్రి.
పొరపాటు చేశారు. క్షమించమని ప
శ్చాత్తాపంతో బాధపడే తండ్రిని య
చేస్తావా. ఆయన్ని యీచివరి రోజు
శాంతిగా అయినా చచ్చిపోనీయవా? ఇదే
నీచదువు. నీకు నిజంగా బావమీద ప్రే
వుండొచ్చు. కాదనను. కాని నీ తం
కోసం కలిసివస్తుందన్న ఆశలేని
ప్రేమని త్యాగంచేసి ఆయన్ని సంతో
పెట్టడం కూతురుగా కాకపోయినా ఏవ
త్రం మానవత్వం ఉన్న వ్యక్తిగానై
నీ ధర్మం. నీ ప్రేమ నీ ఆలోచనలు పెం
కున్నపిచ్చి ఆదర్శం. నీ తండ్రి మృత్యు
నీ కళ్లముందు కనిపిస్తున్న వాస్తవం. దే
కోసం దేన్ని బలిచేస్తావో ఆలోచించు
చదువుకున్న దానివి. ఇంతకంటె ఏ
చెప్పను" అంటూ మెత్తగా మందలిస్తూ
బుజ్జగిస్తూ, కన్నీళ్లు కారుస్తున్న నాకళ్లు
తుడిచి, ఆఖరికి అంతా నీచేతుల్లో వుంది
అంటూ నాకు తెలియకుండానే నాతలవంచి
నాన్న దగ్గరకి తీసికెళ్లి 'ఊ' అనిపించారు.
నాన్నకి మందులిచ్చారు.

ఆక్షణం నాన్నకేకాదు నాకు వళ్లుతెలియని అపస్మారం. శతాబ్దాలుగా భారత స్త్రీ ఎక్కుతున్న బలిపీఠంమీదకే నన్నూ మౌనంగా ఎక్కించారు. (సశేషం)



వ్యాంటానా (అమెరికా) కు చెందిన సంవత్సరాల అమెరికన్ జంతు శాస్త్ర డు కలకత్తా దగ్గర సుందరబన్ చిత్తడి డవిలో ఒక పులిని సజీవంగా పట్టు న్నాడు. గత నెల రోజులుగా ఈ పులి ప్రాంతపు జాలరులలో భయభ్రాంతులు లించింది. ఈయన పేరు డాక్టర్ జాన్ స్. సైడెన్‌స్టికర్. పొడవైన వెంట్రుకలు లిగి బక్కపలచగా ఉండే ఈ వన్యమృగ పుణుడు అక్కడి ఝూర్‌ఖాలీ గ్రామస్థుల్ని భయ విముక్తుల్ని చేయటమే గాక ఈ పులిని కూడా రక్షించ గలిగారు.

ఈ వేట పండితుడు ఆ అడవిలో పది రోజులు కాచుకుని ఉండి పులి అలవాట్లను కనిపెడుతూ ఆగస్టు 26 వేకువ ఝామున ట్రాంక్విలైజర్ తుపాకితో దాన్ని గురి చూసి ''కొట్టాడు''. ఈ తుపాకి జంతువులను పట్టుకోటానికి ఉపయోగపడుతుందే కాని, వాటిని చంపదు. గ్రామస్థులు ఈ పులిని ''సుందరి'' అని పిలుస్తారు. ఐతే ఇది వాళ్లనుకున్నట్లు ఆడ పులి కాదు. ఇరవై నెలల వయసుగల మగ పులిపిల్ల అని డాక్టర్ సైడెన్‌స్టికర్ కనుగొన్నాడు. ఇంకా దానికి ఆటకాయతనం పోలేదట. ఇంతకు ముందు ఇది ఒక స్త్రీని, చాలా పశువులను చంపివేసి నప్పటికీ ఇది నర మాంస భక్షకురాలు మాత్రం కాదని పశ్చిమ బెంగాల్ అడవి మృగాల సంరక్షణ అధికారి డాక్టర్ ఆర్. కె. లహరి చెప్పారు. కనుక దీన్ని సజీవంగా పట్టుకోవాలనుకొన్నారీయన.

''మైకం వచ్చి పడిపోయేట్లు చేసే తుపాకీ (ఇమోబిలైజింగ్ గన్) తో పులిని పట్టుకోవటం, దాన్ని జంతు రక్షణ ఆశ్రయానికి పంపించటం ఇదే మొదటి సారి'' అని అమెరికన్ అటవీ మృగ నిపుణుడు చెప్పాడు. ఐడాహో యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టం పొందిన డాక్టర్ సైడెన్‌స్టికర్ ఇంత వరకు 250 పులులు, చిరుతపులులు, అడవి పిల్లులను సజీవంగా పట్టుకొన్నాడు. ''అడవులలో పులులను అస్త్ర ప్రయోగం

ద్వారా పట్టటం ఇది మొదటిసారి కాదు. నేపాల్ లోని రాయల్ చితవన్ నేషనల్ పార్క్ులో ఈ పని మేము చేస్తూనే ఉన్నాము'' అన్నారాయన. డాక్టర్ సైడెన్ స్టికర్ ఐడాహో యూనివర్సిటీలో అధ్యాప కుడు కూడా.

డాక్టర్ సైడెన్‌స్టికర్ వాషింగ్టన్ లోని స్మితోస్నియన్ ఇన్‌స్టిట్యూషన్ గ్రాంటుతో చిత్‌వన్ ఫారెస్టులో పని చేస్తున్నాడు. ఈ అడవిలో ఈయన పులులు, చిరుతలపై పరిశీలన జరుపుతున్నాడు ఈయన రెండు పులులకు, రెండు చిరుతలకు మత్తు మందు ఇవ్వటానికి ట్రాంక్విలైజర్ తుపాకిని ఉప యోగించాడు. ఈ మత్తు మందు వల్ల మైకంతో ఇవి పడిపోయిన తరువాత వీటి మెడకు సూక్ష్మ రేడియో ట్రాన్స్‌మిటర్లను తగిలించాడు. ఈ రేడియో ట్రాన్స్‌మిటర్ల ద్వారా వీటి గమనాన్ని తెలుసుకోవచ్చు.

ఝూర్‌ఖాలీ గ్రామంలో ''సుందరి'' భీభత్సం కలిగించిన తరువాత దీన్ని సజీ వంగా పట్టుకోటానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించక పోవటంతో డాక్టర్ సైడెన్‌స్టికర్ సహాయం కోరటం జరిగింది. భారత ప్రభుత్వ అటవీ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆహ్వానాన్ని ధృవపరచిన తరు వాత డాక్టర్ సైడెన్‌స్టికర్ ఆగస్టు 16 న ఝూర్‌ఖాలీకి వచ్చారు.

''అస్త్ర ప్రయోగం ద్వారా జంతువును పట్టుకోవట మనేది ఒక పద్ధతి ప్రకారం జరగాలి. మొదట జంతువు సంచారాన్ని ఒక ప్రాంతానికి పరిమిత పరచాలి. అది ఎక్కడ ఉన్నదో తెలుసుకోవాలి. ఎర పెట్టిన చోటికి అవి వచ్చేట్లు చేయాలి. తరు వాత మంచెలు నిర్మించుకొని మెల్లగా దాని పరిసరాలకు చేరుకోవాలి. మంచెపై పొంచి కూర్చొని అదను చూసి తుపాకి ప్రయో గించాలి'' అంటాడు డాక్టర్ సైడెన్‌స్టికర్.

ఆ విధంగా ఆయన పది రోజులు పొంచి కూర్చున్నాడు నిజానికి చివరి దశలో ఈయన, ఈ మృగాన్ని పట్టుకోవ టానికి ఆలిపూర్ జూ నుంచి తెప్పించిన బోనులోనే దాక్కున్నాడు.

''మేము మంచెలు వగైరా నిర్మిస్తున్న చోట ఈ జంతువు ఎట్లా ప్రవర్తిస్తుందో చూడాలను కొన్నాము. నాలుగు రాత్రులు ఈ జంతువు ఎరను తినటాన్ని చూచాను. పగటి పూటే తుపాకి దెబ్బ కొట్టాలను కొన్నాను. అది సాధ్యం కాకపోవటంతో చీకట్లో ఆ పని చేశాము'', అని చెప్పా రాయన.

నిజానికి అయిదు రోజులు ముందే ఈ జంతువుపై ఆయన అస్త్రప్రయోగం చేసి ఉండేవారే. ఆ రోజు ఒక కయ్య దగ్గర ఆ పులి ఉండటం చూశాడీయన. అప్పుడు గనుక తుపాకి ప్రేల్చినట్లయితే ఆ మృగం ఆ దెబ్బకు నదిలో పడి కొట్టుకుపోయి ఉండేది. జంతుశాస్త్ర వేత్తకు, వేటగానికి మధ్య ఉన్న భేదం అదే. జంతువు రక్షించ బడటం జంతు శాస్త్రజ్ఞునకు ముఖ్యం. చివ రకు ఈ జంతువును రక్షించి వన్యమృగ సంరక్షణ ఆశ్రయానికి పంపటం జరిగింది.

ప్రపంచ వన్యమృగ సంరక్షణ నిధి



'సుందరి' ని ప్రాణాలతో పట్టుకొని, పునరావాసం కల్పించే కృషి చేసినవారు, పశ్చిమబెంగాల్ రాష్ట్ర వైల్డ్ లైఫ్ ఆఫీసర్ డా॥ ఆర్. కే. లహిరి, అమెరికా దేశపు జంతుశాస్త్రవేత్త డా॥ జాన్ యస్. సైడెన్‌స్టికర్, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ రిప్రజెంటేటివ్ మిసెస్ యాన్ రైట్.

తాలూకు బ్రిటిష ప్రతినిధి శ్రీమతి యాన్ రైట్ అనే ఆమె సూచన ప్రకారం డాక్టర్ సైడెన్‌స్టికర్‌ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ పనికోసం ఆహ్వానించింది. స్మిత్సోనియన్ ఇన్‌స్టిట్యూషన్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కోరికను వెంటనే ఆమోదించి ఈయన్ను పంపింది. వాషింగ్టన్, రాయల్ నేపాల్ ప్రభుత్వం మధ్య సంప్రదింపులు, ఈయన్ను పంపటానికి ఆమోదించటం వంటి ఈ తతంగమంతా కేవలం 18 గంటల్లో పూర్తయింది. ఆ విధంగా శ్రీమతి రైట్ అన్నట్లు "అడవిలో నుంచి తప్పిపోయిన ఒక బిడ్డ" రక్షణకు ఆధునిక సాంకేతిక విజ్ఞానం, ట్రాంక్విలైజర్ తుపాకి రూపంలో అవతరించింది.

విచారకరమైన సంగతేమిటంటే ఇంత ప్రయత్నమూ జరిపి రక్షించిన 'సుందరి' ఎంతో కాలం జీవించలేదు. 26 ఆగస్టున అడవిలో వదిలి పెట్టబడ్డ యీ పులి సెప్టెంబరు ఒకటో తేదీకే మరణించింది, చనిపోయిన తర్వాత 'సుందరి' శరీరంపై గల గాయాలూ, గోళ్ల గుర్తులు చూసి మరొ పెద్ద పులితో పోరాటంలో ఇది మరణించి ఉండవచ్చునని అనుకొంటున్నారు! ★

(అమెరికా సమాచార కార్యాలయం సౌజన్యంతో)

సోంతి

హా(ర్డ్)ర్ట్ కేస్!

ఏమిటీ కంగారు? దేనికిలా మూగారు? ఎందుకీ విషాదం?
నిన్నటి సర్వాధిపత్యపీఠంనుండి, మనిషి మరణశయ్య చేరాడా?-
ఊపిరందని మానవత్వం ఉబ్బసరోగిలా చివరిశ్వాస తీస్తున్నదా?
స్వభావ స్వరూపాల గీటురాయితనిని మనిషిగా చూపడం లేదు ..
మానవశరీరావయవాలన్నీ ఉన్నప్పటికీ ఏమిటిలా వున్నాడు?
ఇప్పుడే గోరీనుంచి లేచినట్టు - పైశాచికత్వం రూపుకట్టినట్టు?
డార్విన్ పరిణామవాదప్రకారం - కొంత సొంపూ, సొగసూ కలిగివున్నా
'జెని'లోని ప్రాచీన మృగలక్షణాల్ని రక్తం ఋజువు చేస్తోంది కదా?
ఐనా అనుమానంలేదు, మనిషేనని విజ్ఞులంటున్నారు సదా!-
ఔను, ప్రమాదపు కత్తి అంచుమీదికి, కొండకొనకు - ఎలా వచ్చాడు:
అత్యాశ, అసంతృప్తి, రాజ్యకాంక్ష, స్త్రీవాంఛ, ధనం, మదం
పీల్చిన గాలిలోను, త్రాగిన నీటిలోను, భుజించిన ఆహారంలోను
కలుషితమై, హృదయం విషతుల్యమై, శవప్రాయంగా మారిందా?
ఆధ్యాత్మిక బోధనాకషాయం కూడ ఉపశాంతి ఇవ్వలేక పోయిందా?
బుద్ధుడు, జీసస్, అల్లా, ఆదిశంకరుడు, తుదకు మహాత్ముడూ
మరెందరో ఆత్మశోధకులు, మానసిక నిపుణులూ కూడ విఫలమైనారా?
పాపం మానవుడు! పరలోకగామి కావలసిందేనా? మార్గాంతరం లేదా?
మతం, శాస్త్రం, మంత్రం, తంత్రం - దేనికీ నివారణోపాయం తెలీదా?
బ్లడ్ ట్రాన్స్ఫ్యూజన్ లాభంలేదు, వున్నదంతా చెడురక్తమే నాయె!
వంచన, పరపీడన, క్రౌర్యం క్రిములు ల్యూకేమియా రోగం కలిగించాయి
నిస్సహాయసజ్జనుల రక్తమాంసాలు పీల్చడంవల్ల అజీర్ణరోగం పట్టుకుంది
ప్రజావిద్రోహకార్యరహస్యాలు పైకి రాకుండా వాయునాళం బంధించాడు
సమతాసద్భావాల శుభ్రవాయువులు లోనికి పీచడంలేదు
చెడినజీవకణాల్ని పునరుజ్జీవింపచెయ్యడం-డా.ఖొరానాకు సాధ్యంకావడంలేదు!
దైహిక మానసిక దీపాల స్విచ్ - హృదయాన్ని బాగుచెయ్యాలి మొదట-
సత్వరం శారీర మానసిక శాస్త్రవేత్తల కమిటీని నియమించండి
వివిధపక్షిజంతు సంతానాల గుణశీలాల సర్వే జరిపించండి!
ఒక్కవిషయం-మనిషిని మట్టుకీ సర్వే పర్వ్యూనుంచి తప్పించండి-
వారు సిఫార్సుచేసిన ఉత్తమోదాత్త మానవేతర పవిత్రహృదయాన్ని
క్రిష్టినీ బెర్నార్డ్‌చేత రోగికి హార్ట్‌ట్రాన్స్‌ప్లాంట్ చేయించండి
అప్పుడే మానవతాసుమం సచ్ఛీలసమభావాలసౌరభం గుప్పగలదు!!! ★

—బొ[illegible]పాటి సూర్య[illegible]

సుందరి - సైకోయనాలిసిస్



గుంటి పుండరీకాక్షయ్య - వేమకోటి సీతారామశాస్త్రి

శ్రీ సుప్రభాత సమయాన యేనుగు ఘీంకారం.

అప్పులరావుడులిక్కిపట్టాడు. మామూలుగా నిద్రలో కాదు.

ఆరు మాసాలుగా అద్దె బకాయిపడ్డ అద్దె ఇంట్లో కూర్చుని టీ కొట్టునుండి తెప్పించుకున్న అరువు టీ త్రాగుతూ, ఆరిపేసిన అర బీడీ వెలిగించుకొని పొగను విలాసంగా గాలిలోకి రింగురింగులుగా విడుస్తూ, ముళ్ళపూడి ఋణానందలహరి చదువుతూ, కొత్త అప్పులు చేయటం ఎలాగా అన్న ఆలోచనలతో సతమతమవుతున్న శుభ సందర్భంలో ఇది వినటం జరిగింది.

గుమ్మం ముందు యేనుగు ఆగింది.

తర్వాత విక్రమార్కుడు కనిపించాడు.

అప్పులరావు కామరూప విద్య జ్ఞాపకం లేనందుకు విచారించాడు. పెరటి గుమ్మం లేకుండా గది కట్టించినందుకు ఇంటిగల ముసలమ్మను ముప్పైతిట్లు తిట్టాడు.

ఏనుగంటే యేనుగుకాదు...అది ఇంపాలాకారు.

విక్రమార్కుడంటే విక్రమార్కుడు కాదు ..అతను సవ్రాజు.

సవ్రాజు ఇంపాలా కారు ఓనరు.

అప్పారావుకు చిన్ననాటి మిత్రుడే కాకుండా ఆరొందలు అప్పిచ్చిన ఆపద్బాంధవుడు.

ఆరు సంవత్సరాలనుండి అప్పువసూలు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న అద్వితీయ శూరుడు.

షాట్ కు రెడీఅవుతున్న సినిమాహీరో డ్యూప్ లా బండెండంత చిరునవ్వు ముఖాన తగిలించుకుని ఎదురెళ్ళాడు అప్పారావు. సవ్రాజు ముఖం మసాలవడలు కాగుతున్న మూకుడులా ధుమధుమలాడుతోంది. "హలో" అనబోయి నాలిక్కరుచుకున్నాడు. ముళ్ళపూడి భాషలో దాని కర్థంవేరు. ఇద్దరిమధ్యా రెండుక్షణాలు నిశ్శబ్దం బంతాట ఆడకుంది.

"ఒరేయ్ సవరా! (సవ్రాజు చిన్నప్పటి ముద్దుపేరు) ఆరొందలు అప్పవసూలు చేసుకోవడానికి, పదడుగుల ఇంపాలాకారు వేసుకుని, ఈ వాడనంతా అదరగొట్టడానికి రావటం బాగులేదురా. నీలాంటి వాళ్ళ జులుం తగ్గించడానికే ప్రభుత్వం పెట్రోలు ధర పెంచినా నీకింకా బుద్ధి రాలేదురా. కాకిచేత కబురంపినా కనీసం కార్డుముక్క రాసినా నేను రానా" అన్నాడు.

సవ్రాజుకు కోపం రాలేదు. నవ్వొచ్చింది.

"ప్రభుత్వం యేంచేసినా పెద్దాళ్ళ మంచికోసమే చేస్తాది. లీటరు పదిరూపాయలు చేసినా ప్రజలే భరిస్తారు. ఎలాగంటావా మేమిచ్చే డబ్బుమీద వడ్డీ రేటు పెంచేస్తాం. ఈ లిటిగేషను నీకు తెలియదులే ప్రజలు వేరూ – ప్రభుత్వం వేరూ" అన్నాడు. గదిగోడలు నలుమూలలా చూస్తున్నాడు. విలువైన వస్తువేమీ కన్పించలేదు. గిన్నె, కంచం, ముంత గూడా లేవు. అంగుళంలో పదో వంతు వరకూ [illegible]

డివానలో ఆశ్రయంకోసం తలదాల్చున్న ఆర్త జనుల్లా గదిలో ఒకమూలగా ఆక్రమించుకున్నాయి.

అతని చూపుల్లో ఆకలిని గ్రహించాడు అప్పుల్రావు.మళ్ళా మరొక చిరునవ్వు తగిలించుకున్నాడు.

"చాలా గొప్పగా చెప్పావు సవర్రాజూ! నువ్వీ వడ్డీ వ్యాపారాలు మానేసి, వొచ్చే ఎలక్షన్లలో ఎమ్మెల్యేగా నిలబడిపో. తప్పదియ్య నా చేతిలో ఈ సిటీలో సగంకు పైగా తెలిసిన వోట్లున్నాయి. తెలవడమంటే నీకు దగ్గరాగానే వాళ్ళందరి దగ్గర అప్పుతీసుకున్నాననుకోకు. నాకున్న పలుకుబడితో నువ్వు ఎమ్మెల్యే అయిపోయి, ఆతర్వాత మంత్రిపదవికి పోటీచేయి. తప్పకుండా అవుతావు. అప్పుడు నేను నీకు మద్దతుగా వుంటాను." ఇంకా యేమో చెప్పబోతున్నాడు. అంతలోనే అప్పుల్రావు కాలరు పట్టి సవర్రాజు చేతిలోకివచ్చింది.

"ఒరేయ్! ఇలాంటి డైలాగులుచాలా సంవత్సరాలనుండి విన్నారా! ఇకనువ్వు బాకీ తీర్చడానికి నాకు అరచేతిలో ఉసిరికాయలు చూపించకు. కొత్తడైలాగులు చెప్పకు. రేపు వొకటో తారీకు. జీతాలు ఇస్తారు. ప్రతీ నెలా నువ్వు తప్పించుకుంటున్నావు. అంచేత నిన్ను మా ఇంట్లో గదిలో వుంచి తాళంవేసి, రేపు సరాసరి నిన్ను ఆఫీసుకు తీసుకెళ్ళి నీచేత జీతం తీసుకొనింపజేసి, ఆ డబ్బు నేను తీసుకుంటాను"అన్నాడు ధృడంగా సినిమాలో విలన్‌లా.

అప్పుల్రావు బ్రతిమాలాడు. చచ్చి [illegible] కడుపున ఆడపిల్లనై పుడతానన్నాడు. దాంతో సవర్రాజు మరీమండిపోయాడు. దరిద్రుడా ఈ రకంగా నా దగ్గర డబ్బును ఇతరులకు కట్నరూపంలో పంచమంటావా అని కోపంతో జుత్తు పీక్కున్నాడు. సవర్రాజు వేసుకున్న సిల్కులాల్చీ అప్పుల్రావు కన్నీటితో తడిచిపోయింది. ఆ తర్వాత సవర్రాజు పూర్తిగా తడిచిపోయాడు. అప్పుల్రావు కన్నీటితో. అయినా సినిమాలో విలన్లలా అతనిగుండె కరగలేదు.


అప్పుల్రావు అద్దె గదికి తాళం పడ్డాది. అతని శాల్తీ ఇంఫాలా కారు ముందు సీట్లోకి నెట్టబడ్డాది. డ్రైవింగ్ సీట్లో సవర్రాజు కారు ముస్లు తిన్న పాములా మెత్తగా జారింది.

"ఒరేయ్ సవర్రాజూ! నీచయోగంలో రాజయోగం ఇదేననుకుంటాను. కలల్లో ఇంపాలాకారునైనా ఊహించుకోని నేను ఇంపాలా కార్లో తిరుగుతున్నాను." అన్నాడు.

"ఒరేయ్అప్పుల్రావు రాజయోగంలో నీచయోగం అంటే ఇదే ననుకుంటాను. అడ్డెడు కుంకుడు కాయలతో తలస్నానం చేయించినా మకిలి వదలని తలమాసిన నీలాంటి దద్దమ్మలకు ఆరొందలు అప్పిచ్చి వసూలు చేసుకోవడానికి, ఆరు లీటర్ల పెట్రోలు తగలెట్టుకోవాల్సిన ఖర్మ నాదిరా" అన్నాడు యెదురుగా వస్తున్న గడ్డిబండిని తప్పిస్తూ.

"ఒరేయ్ నువ్వు కార్యసాధకుడైన విక్రమార్కుడిలా..."

"అదుగో మళ్ళా కొత్తరకం పొగడ్తలు ప్రారంభించావ్" అన్నాడు తరనితో బెదరిస్తూ.



"కాదురా నువ్వు నిజంగా గొప్ప పట్టుదలగల రాజవంశానికి చెందిన వాడివేలే!" అన్నాడు సీరియస్‌గా.

చెప్పొద్దూ సవ్రాజు రాజవంశ మనగానే కొంచెం మెత్తబడ్డాడు. "ఐతే నువ్వు భేతాళుడివా?" నవ్వాడు.

"పోనీ అలాగే ననుకో. నీకు మార్గాయాసం తెలియకుండా వుండడానికి ఒక కథ చెబుతాను. దానికి సమాధానం చెబితే ఈనెలలో నాజీతంతో అప్పుతీర్చేస్తాను. ఒకవేళ చెప్పలేక పోయావనుకో నేను చెబుతాను. నాకు రెండునెలలు గడువు ఇవ్వాలి. ఇదీ కండిషన్ చెప్పనా" అడిగాడు.

"ఓ చెప్పు" అన్నాడు ధీమాగా. కారు చెట్టు ప్రక్కలో పార్కు చేసి. "ఇప్పుడు నేను చెప్పబోయే మనిషి మనిద్దరికీ తెలుసు. వాడి కథ చెబుతాను" అంటూ ప్రారంభించాడు.

*　　*　　*

చలం అని పిలువబడే సింహాచల అద్దం ముందు నిలబడి అప్పటికే అయి సార్లు అందంగా తల దువ్వుకోవాల దువ్వుకున్నాడు.

"అబ్బె! యీ క్రాపు బాగులేద ఏడుసార్లు చెరిపేసుకున్నాడు. అంతం మాత్రంగా ఆరుసార్లు పౌడరుతో మేకప్ చేసుకున్నాడు. ఇంకా తృప్తి కలగడ లేదు. జరగబోయే సంఘటన అతని మనస్సులో తీయని వూహలు రేపుతోంది. వొక అంచున మనస్సు మల్లెల మాల లూగుతోంది. వొక అంచున మనస్సు భయాందోళన మధ్య వూగుతోంది.

"ఈ రోజు సుందరితో కలిసినప్పుడు అన్ని విషయాలు మాట్లాడేయాలి" అనుకున్నాడు. మనస్సులో మాట ఎదురుగా

లో వున్న అతని శా స్త్రీ విం ది ంది.ఎరువు వేసుకున్న బట్టల్లో టకప్ కుని షై కట్టుకుని ఫుల్ బూటుతో టకమని శబ్దం చేసుకుంటూ సుందరిని సీ వుత్సాహంతో మనస్సులోని ఉద్వే శో చోటు చేసికోగా తొందరగా క సాగించాడు. నడుస్తూ నాగావళీ తీరంలోని నవ్యనూతన విరహోత్క లా ఎదురు చూస్తున్న, సుందరిని హించుకున్నాడు.

* * *

చలం అనబడే సింహాచలం అనే బీద లేజీ విద్యార్థి సుందరిని చాలా ఢంగా, ఘాటుగా ప్రేమించాడు. ని ప్రేమ లోతు, బంగాళా ఖాతం తూ ఒక్కటే. అందరూ ప్రేమించ నికి, సింహాచలం ప్రేమంచడానికీ ంతో తేడా వుంది. సుందరి అందగత్తె ం కపోవచ్చు. మరులు తుమ్మెద క్కలు కాకపోవచ్చు. పసిమి పచ్చని హం, నడుముందా లేదా అనేసోయగం. ు తుకు తగ్గ లావు, బుగ్గల్లో ఎర్ర గులా ల కాంతులు, ఇవన్నీ సుందరి అందానికి ్వాలిఫికేషన్సులా డిగ్రీలు అక్కర్లేదు. ొందరు అందాన్ని చూసి ప్రేమిస్తే, ొందరు చలాకీతనాన్ని చూసి ప్రేమించ చ్చు. కొందరు చిలిపితనాన్ని చూసి ప్రేమిస్తే కొందరు హుందాతనాన్ని ూసి ప్రేమించవచ్చు! ఇందులో ఏ ర్హతా సుందరిలో లేదు. తనకో ఆడ ోడు కావాలి. అందుకు ప్రేమించా ంటుంది సింహాచలం మనస్సు.

సుందరి అసలు పేరు బాలాత్రిపుర సుందరి. సుందరి అని పేరు సురతాంగా మార్చుకుంది. సుందరిలో పేరుకు తగ్గ అందం లేకపోతే మానె, అందవికారం కూడా వుందనే మాట మిత్రులనుకుంటూ వుంటారు. ఒకమిత్రుడు యీ విషయం ముచ్చటిస్తే 'నా కళ్ళతో చూడు ఆ అమ్మాయి అందాలు నీకు కన్పిస్తాయి'' అన్నాడు. ఆదెబ్బతో ఆ వచ్చిన మిత్రుడు వచ్చినట్లే తోక ముడుచుకు వెళ్ళి పోయాడు. సుందరిని చూచే వాళ్ళకి ఒక కన్ను మెల్ల బాగా కనిపిస్తుంది. మెల్ల అదృష్టానికి చిహ్నమే కాకుండా, ఆమె పుట్టుకవల్ల, ఆ మెల్లవల్ల ఆమె తండ్రి ఆస్తి, ఆమె పుట్టిన తరువాతి పదిరెట్లు పెరిగిందన్న నమ్మకం వున్న వాడు. ఏది ఎలాగ వున్నా చలం ప్రేమించాడు.

చలం, సుందరి చాలా విచిత్రమైన పరిస్థితుల్లో కలుసుకున్నారు. ఆరోజు మామూలుగానే కాలేజీకి వెళ్ళాడు. విరామ సమయంలో చలం సర్వీ చెట్ల నీడన కూర్చుని ఏదో ఆలోచిస్తూ రాసు కుంటూ వుంటే సుందరికి ఆమె స్నేహితు రాలు సరోజ మన కథానాయకుడ్ని చూపిస్తూ.

''తనేనే! సింహాచలంగారని ఒక రచయిత. చలం అన్న పేరుతో కథాని కలు, వ్యాసాలు, గేయాలు రాస్తూ వుంటారు. ఈ నెల పత్రికలో 'మనసు గతి ఇంతేలే'కథానిక వ్రాసారు''అంటూ పరిచయం చేసింది.

సుందరి అలాగా అంటూ ఆశ్చర్య పోయి అక్కడే నిలబడిపోయి 'నమస్తే'

అంది చలాన్ని చూస్తూ. అనుకోని సంఘటనకు చలం తడబాటుపడ్డాడు. రాస్తున్న కలాన్ని మూసేసాడు. అతను రాస్తున్న ప్రేమగేయం సగంలో ఆగిపోయింది.

ముగ్గురూ ఇసకలో కూర్చున్నారు.

"మీ కథలు చాలా చదివాను. మీ కథంటే నేను చెవి చేసుకుంటాను, మొన్న "విధి రాకాసి" కథ ఎంతగొప్పగా వ్రాసారు" అంటూ చలంమీద నున్న తన అభిమానాన్ని వెల్లడించుకుంది. ఇంతలో ఆమె కారు డ్రైవరు టిఫిన్ తెచ్చిపెట్టాడు. అది ముగ్గురూ పంచుకున్నారు.

చలం ఉబ్బితబ్బిబ్బయ్యాడు. ఒక ఆడకూతురు తన కథల్ని అభిమానించడం అతనికి ఎంతో ఆనందం కలిగించింది. తను రాసిన కథల్ని తన తాలూకా అభిప్రాయాల్ని సుందరి ముందు ఏకరువు పెడదామని కొండంత సంబరపడ్డాడు. గానీ అప్పుడే గంటకొట్టడంవల్ల అభిమాన నటుని సినిమా ఫెయిలైన ప్రేక్షకునిలా నీరసపడిపోయాడు.

ఆ తర్వాత, ఆ సర్వీచెట్టు నీడలు, ఆ ప్రదేశంవాళ్లకి సమావేశ వేదికలయ్యాయి. వాళ్ళిద్దరూ కథల్ని గురించి, కథకుల గురించి, రచయిత్రుల గురించి, పత్రికల గురించి, సినిమాల గురించి, చర్చించుకోవటం, మామూలు ప్రేమకథల్లో ప్రేయసీ ప్రియులు కలుసుకున్నంతగా మామూలైపోయింది.

ఆ సమావేశంలో సుందరి గురించి చలానికి చాలా విషయాలు తెలిసాయి. ఆమెకు తల్లి లేదు. తండ్రికి ఒక్కర్తే కూతురు. ఆమె ఇంట్లో అల్లారు ముద్దుగా పెరిగింది. ఆమె ఇష్టానికి తండ్రీ ! అడ్డు చెప్పడు. అయితే చలం విషయ సుందరికి అతనిద్వారా ఏమీ తెలీ

రచనలమాట ఎలాగున్నా ఆం దేశంలో రచయితలకు కొదవలేదు. సిం చలం అనబడే చలం రచనలు చేయ రచనలు వండుతాడు. రచన రుచి ఎ గున్నా వంటకం తయారైందా లే అన్న విషయమే అతనికి ప్రధాన సుందరికి కూడా కథలు రాయాల ఉత్సాహం గమనించి తన కథ సుందరి పేరుతో పెట్టి పంపించాడ ఆంధ్రదేశంలో ఆడ రచయితలకు ఉన డిమాండు, గ్లామరు మొగ రచయితల లేదన్న సంగతి చలానికి బాగా తెలుసు అసలు ఆశ్చర్యపడకుండానే సుందరి అనతి కాలంలో రచయిత్రిగా మం- పేరు వచ్చింది. అందువలన సుందరి-చలం సాన్నిహిత్యం బాగా పెరిగింది. సుంద కూడా ఉడతా భక్తిగా కథలకు ప్లాట్లు అందించటం ఇద్దరూ కలిసి రాయట మొదలైనవి చేసారు. పేరు వచ్చిందన్న స్వార్ధంతో కానీయండి, మరేదైనా కానీయండి. సుందరికి చలంమీద కృతజ్ఞతా భావం, పెరిగింది. చాలాసార్లు సుందరి దివ్యభవనానికి వెళ్ళాడు. సుందరి తండ్రిని పరిచయం చేసింది. ఆయన చాలా గౌరవించాడు.

అది ఫైనలియర్ కావటంతో కథ రచనకు తాత్కాలికంగా స్వస్తిచెప్పి, ఇద్దరు పరీక్షల్లో సీరియస్‌గా చదివారు. మామూలుగా

రికి పార్టు మిగిలిపోయింది.

* * *

ప్పటికే సుందరివచ్చి కూర్చుని ఏదో కుంటోంది. సూర్యుడు చీకటి ఎరుపు న్ని సముద్ర గర్భంలో దాచుకుంటు డు. చెమటలు కక్కుకుంటూ ఆదరా రాగా వచ్చి కూర్చున్న చలాన్ని సి నవ్వింది.

"ఏదో విషయముంటేగానీ అమ్మాయి కు నవ్వరే. సంగతేమిటి?" అన్నాడు ం రుమాలుతో ముఖంతుడుచుకుంటూ.

కెరటాల మీదనుండి వచ్చే చల్ల లి వాళ్ళ శరీరాల్ని మెత్తగా తాకు ంది.

"కొత్తకథ. స్వంతంగా రాద్దామను న్నాను. ఈ కథలు, కథారచన తలుచు ంటే నాకు యెక్కడలేని ఆశ్చర్య ంస్తుంది. సృష్టికర్త తన ఇష్టం వచ్చి ట్లు మనుష్యుల్ని సృష్టించినట్లు, మనం ాసే కథల్లో పాత్రలు, మన ఇష్టంవచ్చి ట్లు మలుచుకుంటాం. అంటే కేవలం నం గూడా సృష్టికర్తల మన్నమాట" ంది.

"కానీ మన జీవితాలు మలచుకోవటం న చేతుల్లో లేదు" అన్నాడు.

"అలాగెందు కనుకోవాలి. మనం తలుచుకుంటే, మన జీవితాలు మనం చక్కగా మలచుకోగలం కదా?" అంది ఆశ్చర్యంగా అతని వేపు చూస్తూ.

"నువ్వింకా కథా సముద్రంలో మునకలు వేస్తున్నావు కదా...ఆ పార్టు పూర్తిచేయగూడదా?"

"దానిదేముంది లెండి నా ప్రశ్నకు జవాబులు చెప్పరేం" అంది.

"ఏదీ మన చేతిలో లేదు. ఒకమలుపు వరకూ, మనం ఏది జీవితం, ఏది బ్రతుకో తెలిసికోలేము. 'మనం ఎన్నో రకాల మన స్తత్వాలు గల పాత్రలు సృష్టిస్తాము. మన మనస్సులో చెలరేగే భావాల్ని మనం సమంగా అంచనాలు కట్టలేం. అంతవరకెందుకూ మనం ఇంతకాలంనుండీ స్నేహితులం కదా. ఏనాడైనా నా మనస్సుని చదివావా నువ్వు."

సుందరి ఆశ్చర్యపోయింది.

"ఏమండీ మీరు ఈ రోజు వింతగా మాట్లాడుతున్నారు...మీ మనస్సు నేను చదవట మేమిటి?" అంది.

చలం తటపటాయించాడు. దూరంగా ఎక్కడో బ్రిడ్జిమీదనుండి పోతున్నబస్సు హారను శబ్దం ఆగుతూ, ఆగుతూ విన్పించుతోంది. ఏది ఏమయినా మనస్సులోవున్న దృఢనిశ్చయాన్ని చెప్పాలనుకున్నాడు గుండె దిటవు చేసుకుని.

"సుందరీ మనం కలిసిన తొలినాటి నుండీ నిన్ను నేను ఆరాధిస్తున్నాను. నా మనస్సునిండా నేకాను, నా జీవితం నిండా నీవే నిండివున్నావు. నీవు నా సౌందర్య దేవతవు. పరీక్షలైపోయేవరకూ నిరీక్షించాను. ఇక నీ నిర్ణయంపైనా బ్రతుకు భవిష్యత్తు ఆధారపడివుంటుంది." అన్నాడు ఆశగా ఆమె వేపు చూసి. సుందరిబుగ్గల్లో యెరుపుదనం వచ్చింది. ఈ ప్రశ్న ఆమె కథల్లోలాగే తన జీవితంలో ఇంత వేగంగా యెదురవుతుందని ఊహించ లేదు.

"ఏమండీ! మీకు మా కుటుంబంగురించి ఏమీ తెలియదు. మాదంతా ఒక చిత్ర కథ. మానాన్నగారు వర్ణాంతరవివాహం

చేసుకున్నారు. అప్పటినుండి, మా జాతి నుండీ మమ్మల్ని బహిష్కరించారు. ఆ అవమానాన్ని భరించలేక దిగులుతో మా అమ్మ నన్ను కన్న తరువాత కన్ను మూసింది. మా నాన్నగారు ఎన్నో కష్టాల కోర్చి ఈనాడు ఇలాంటి ఉన్నత స్థితికి చేరుకున్నారు. వర్ణాంతర వివాహం చేసుకోవడానికి మీరు అంగీకరిస్తారా?''

చలం గుండెల్లో రాయి పడింది. యెక్కువ వివరాలు అడగలేకపోయాడు. కొన్ని గజాల దూరంగా తోటలో సుందరి తీసుకొచ్చిన ఫియట్ కారు తళతళా మెరుస్తోంది.

''సుందరీ! మనం ఈ తరానికి ప్రతినిధులం. మనం కొత్త సమాజం సృష్టించాలి. స్వతంత్ర భారతదేశంలో వర్ణాలు, అంతరాలు, మన మధ్య విభేదాలు నిర్మూలన చేయడానికి మనం కంకణం కట్టుకోవాలి'' అన్నాడు ఆవేశంగా పిడికిలి బిగించి.

''మీరు నన్ను ఆరాధిస్తున్నారు. కానీ మీ ఆరాధ్యదేవత కావటానికి నాకంత సౌందర్యం లేదే'' అడిగింది సందేహంగా.

''సుందరీ! బాహ్య సౌందర్యంలో విలువలేదు. నీ మానసిక సౌందర్యం, మన స్తత్వం, సెంటిమెంట్లు నాకు నచ్చాయి. అదీగాక మన ఇద్దరం రచయితలం. జీవితంలో ఇంకా ముందుకు పోగలం అన్న ఆశతో మన జీవితాలు నందనవనం కావాలన్న కోరికతో నా ఆరాధనను అంగీకరించు'' అన్నాడాప్యాయంగా ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.



''అత్తగారూ, అత్తగారూ నాకో చిన్న సాయం చేసి పెట్టరూ—ఈ రెండు సీసాలలో మందేదో, విషమేదో మరిచిపోయాను కొంచెం రుచి చూసి చెప్పరూ?

సుందరి ఏటిమీద అలలను చూస్తు కూర్చుంది. చలం చేతిలో తన చేతిని మృదువుగా విడిపించుకుంది.

''యేమండీ పెండ్లికి ముందు మీరు మీ జీవితాన్ని నిర్దుష్టంగా సరిదిద్దుకోండి తర్వాత సంగతి ఆలోచిద్దాం'' అంది సన్నగా.

చలం నీరసించిపోలేదు. ఆమె అభ్యర్ధన, ఆశలేని హృదయంలో వసంత గానం ఆలపించింది. ఆశ జీవితం మీద భవిష్యత్తుకు పునాది రాయి. చీకటి చక్కగా కరుగుతున్న వేళ, ఇద్దరు ప్రేమికులు యెవరి దారిన వారు వెళ్ళిపోయారు, అద్దెగదిలో పడుకున్న చలం సుందరి కోరికను అర్ధం చేసుకోవడానికి, అరడజను సిగరెట్టు పెట్టెలు కాల్చిగానీ అర్ధం చేసుకోలేకపోయాడు. అసలే ప్రేమ వివాహమే కాకుండా వర్ణాంతర వివాహం, తండ్రి అంగీకరించకపోతే బయటకు తనతోపాటు వచ్చిన సుందరిని ఎలా పోషించగలడు. ఈ సంగతి

హించిన సుందరి ఆలోచనను మనస్సు నే అభినందించాడు అర్ధరాత్రి నిద్ర ని చలం. తోటి రూమ్మేట్ నిర్విచా గా నిద్రపోతున్నాడు గురకపెట్టి.

* * *

చలానికి ఉద్యోగం వచ్చింది. అతని శ్ళమీద అతను నిలబడే ఉద్యోగం. డుగావుంటేఓ ఆడకూతుర్ని పోషించ గే వుద్యోగం. సుందరికి సంతోష ర్త చెప్పాలి. తన కోరిక నెరవేర్చు వాలి. ఉద్యోగం కోసం తను ఎన్ని ట్లు పడిందీ తలచుకుంటే తనకే శ్చర్యం వేస్తుంది. సుందరికి వుద్యోగ ర్త వినగానే ఇంతకుముందు మాట చ్చినట్లుగా పెండ్లికి వొప్పుకుంటుంది. న జీవితంలో వెన్నెలలు, పన్నీటి ల్లులు కురిపిస్తుంది. అంత ఆనందాన్ని ప్పిట లాంటి గుండెల్లో, ఇముడ్చుకుని లం సుందరి ఇంటికి వచ్చాడు. సుందరి డ్రాయింగు రూములో సోఫా లో కూర్చుని, యేవో ఫోటోలు చూస్తోంది. ప్రక్కనే గుమస్తా వినయంగా చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

చాలా కాలం తర్వాత చలాన్ని చూసిన సుందరి ఆప్యాయంగా ఆహ్వానించింది. చలం సోఫాలో కూర్చున్నాడు. టీపాయ్ మీదనున్న ఫోటోలు. తను ఊళ్లో లేనపుడు ప్రఖ్యాత నటశేఖరుడు "రామేశ్వర్"తో ఆ మహానటుని అభిమాన సంఘ అధ్యక్షురాలు సుందరి తీయించుకున్న ఫోటోలవి.

"ఫోటోలు చాలా బాగావచ్చాయి." అన్నాడు లోపలికి వెళ్ళి కాఫీ తెచ్చిన సుందరితో.

"మీరు వూళ్ళో లేరట. మా బంట్రోతును పంపిస్తే, మీ రూమ్మేటుగారు చెప్పారు. 'రామేశ్వర్' గారిని మీకు పరిచయంచేసి వుండేదాన్ని. మా ఇంటికి టీకి పిలిచాను. మహానటుడండీ ఆయన. ఆయన నటించిన సినిమా విడుదలైన మొదటిరోజు తప్పక చూస్తాను" అంది ఆరాధనా భావంతో.

"నిజమే సుందరీ. నీ ఆదేశానుసారం. నేను ఉద్యోగం సంపాదించుకోవడానికి పై వూరు వెళ్ళాను. నా జీవితాన్ని నిర్దుష్టంగా సరిదిద్దుకున్నాను. ఎలక్ట్రికల్ డిపార్టుమెంటులో వుద్యోగం దొరికింది. ఇక నీవు నాకు ఆనాడు వాగ్దానం చేసినట్లుగా మనం పెండ్లి చేసుకోవడమే తరువాయి" అంటూ చలం యెంతో వుత్సాహంగా చెప్పుకుపోతున్నాడు.

సుందరి ఆశ్చర్యంగా భృకుటి ముడి వేసింది.

"చలంగారూ! మీరు పొరబడ్డారు. నేను మిమ్మల్ని పెండ్లి చేసుకుంటానని వాగ్దానం చేయలేదు. మీరు అడిగినప్పుడు మీరు జీవితంలో స్థిరపడండి చూద్దాం, అన్నాను. అంటే నా కోరికను మీరు ఇలా అర్ధంచేసుకుంటే మన్నించండి. ఈనాటి వుద్యోగం పరిస్థితుల్ని దృష్టిలో వుంచుకుని నేను మిమ్మల్ని ఆ విధంగా అర్ధించాను. యేది యేమైనా మీరు ఉద్యోగం సంపాదించారు. నా శుభాభినందనలు మీకు" అంది.

చలం త్రాగుతున్న కాఫీ పూర్తిగా విషమయమైపోయింది. భూమితోబాటు కళ్ళు, శరీరం గిర్రున తిరుగుతున్నట్లనిపిం



చింది. బాగా హిట్ అవుతుందనుకున్న అభిమాన నటుడి సినిమా పూర్తిగా దెబ్బ తిన్నప్పుడు అభిమాన సంఘ సభ్యుడు పడే బాధకంటే అతీతమైన బాధ అతని మనస్సును పొగమంచుగా ఆవరించింది. సుందరితో ఇంకేమీ మాట్లాడలేక పోయాడు. సుందరి పిలుస్తున్నా వినకుండా వెళ్ళిపోయాడు. ఉద్యోగం వచ్చిందన్న సంతోషాన్ని తిరస్కారం కొండచిలువలా కబళించి వేసింది.

సరాసరి రూముకు వచ్చేసి కూర్చున్న అతని మనస్సు ఎంతో వ్యాకులమయి పోయింది' 'నా సుందరేనా ఈ మాట లంది, అని పదేపదేసార్లు మననం చేసుకున్నాడు. 'విశ్వాసఘాతకీ నీ పేరే స్త్రీ, రాక్షసీ నీ పేరే స్త్రీయా వర్ధిల్లు! వర్ధిల్లు!'' అన్న పేరుతో ఒక డజనుకు పైగా కథలు రాసి, పాఠక ప్రపంచంమీదకు వదిలేద్దామనుకున్నాడు. కానీ చాలా పత్రికలు న్యూస్‌ప్రింటు కొరతవల్ల రచయితలు కథలు పంపవద్దని ప్రకటన చేయడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

తనకు చేసిన మోసానికి, అన్యాయానికి, సుందరిమీద ఒక బ్రహ్మాండమయిన నాటకం రాసి, తనే హీరోగా ఆంధ్రదేశంలో ఉచిత ప్రదర్శన లిద్దామనుకున్నాడు. గానీ కొత్తగా చేరిన ఉద్యోగంలో శలవు లివ్వరని తెలిసిన తరువాత, ఉద్యోగం ఊడిపోతుందన్న భయంతో ఆ ప్రయత్నం మానుకున్నాడు. భగ్నప్రేమికుడు దేవదాసులా త్రాగాలనుకున్నాడు గానీ ఆర్థిక ఇబ్బందులవల్ల మానేసాడు. పోనీ కనీసం సిగరెట్లు అయినా విపరీతంగా త్రాగుదామనుకొన్నాడు కానీ కొత్త బడ్జెట్‌లో రేట్లు పెంచటంవల్ల అదీ మానేసాడు.

అయితే ఒకరోజు 'రామేశ్వరరావు అభిమాన సంఘంవారు రామేశ్వరరావు,

చినరోజు అభినందన సభలో మాట్లాడ
రి స్థానిక రచయిత అయిన చలాన్ని పిలిస్తే
లం రామేశ్వరరావు నటించిన కొన్ని
నిమాలలో అతని నటనను అనుకరించి
తని పాత్రపోషణను గురించి చక్కగా
మాట్లాడాడు. ఆ సభలో అభిమాన
సంఘం అధ్యక్షురాలు వుంది.

ఈ సంఘటన జరిగిన రెండురోజుల
తర్వాత సుందరి ఒకనాటి రాత్రి పార్క్
లా దేవదాసు (చలం) రూముకు
వచ్చింది. అప్పుడు అతని రూమ్‌లోవుండే
రూమ్‌మేటు, రెండో ఆట సినిమాకని
చలం జేబులో 'హలో' (ఐదురూపా
యలు)ను తీసుకుని వెళ్ళిపోయాడు. ఆనాటి
సంఘటనకు చలాన్ని సుందరి క్షమాపణ
కోరి సిగ్గుతో వివాహానికి అంగీకరించింది.
చలం వారంనాడు తిరిగి వస్తాయనుకున్న
చిత్రం శతదినోత్సవం చేసుకోవడానిక-
పురోగమిస్తే నిర్మాత మనస్సు యెలా
ఉంటుందో అలాగయిపోయింది. మరు
క్షణంలో సుందరిని తన గాఢ పరిష్వంగం
లోకి తీసుకున్నాడు. తర్వాత వారం
రోజుల్నాడు, సుందరీ వాళ్ళ నాన్న
ఘనంగా పెండ్లిచేశాడు.

* * *

అప్పారావు కథ చెప్పటం మానే
శాడు. సవరరాజు అతనివేపు కొరకొరా
చూస్తున్నాడు. అతని చేతివేళ్ళ మధ్య
సిగరెట్లు వెలగటంలేదు.

"ఇప్పుడు చెప్పు సవరరాజూ! సుందరి
చలాన్ని యెందుకు పెండ్లిచేసుకుంది.
చలం సుందరిని నిజంగా ప్రేమించి పెండ్లి
చేసుకున్నాడా? అసలు చలం యెవరు?
నా యీ ప్రశ్నలకు సరియైన ముడి కట్టు
విప్పుకోగలిగితే నేన్నీ అప్పు రేపు
ఒకటో తారీఖునాడు జీతంలో తీర్చే
స్తాను. లేకపోతే నేను చెబితే నీ అప్పు
తీర్చడానికి రెండు నెలలు టైము తీసు
కుంటాను" అని ప్రశ్నించాడు.

సవరరాజు అయిదునిముషాలుమాట్లాడ
లేదు.

అప్పారావు ప్రశ్న అతనికి అయో
మయ మయిపోయింది. ఆ ప్రశ్నకు
సమంగా సమాధానం అతనికి తెలుసు.
తెలియదు. సిగరెట్ ముట్టించుకున్నాడు.
కారు స్టార్టు చెయ్యడానికి తాళంమీద
చేయివేస్తే అప్పారావు తాళాలు తీసుకుని
జేబులో వేసుకున్నాడు.

"ఒరేయ్ సవరరాజూ, భేతాళుడిలా
నా ప్రశ్నకు సమాధానం చెప్పకపోతే
తల వెయ్యి చెక్కలు (హతోస్మి) కావా
లని నేను శపించలేను కానీ, నీవు ఈ
ప్రశ్నకు సమాధానం చెప్పకపోతే, నీ
ఇంపాలాకారు వోట్టే" అన్నాడు.

"ఒరేయ్ నేను సమాధానం చెప్ప
లేనురా" అన్నాడు నీరసంగా. కారు
మీద ఒట్టుతో బెంగపెట్టుకుని.

"ఐతే మన పందెం ప్రకారం నేను
చెబుతాను" అన్నాడు అప్పారావు.

"ఒరేయ్ పూర్వం వివాహాల్లో ఆర్ద్రత
వుండేది. ప్రేమ వుండేది అభిమానం,
గౌరవం, ఇవన్నీ వివాహ వ్యవస్థలో
ఇమిడివుండేది కానీ యీనాడు అవేం
లేవు...

సుందరికి మొదటినుండీ చలం అంటే
అభిమానమే గానీ ప్రేమలేదు. కథల
కోసం అతనితో స్నేహం చేసింది. అతని
స్నేహ ఫలితంగా తను శ్రమ పడకుండా
రచయిత్రి అయింది. అలాగే చలం సుంద
రిని ప్రేమించలేదు. అతను అందగాడైనా
బీదవాడు. తను చదివిన బోడి బియ్యేకు

రెండు మూడు వందల జీతానికి పైగా రాదు. సుందరి మొత్తం ఆస్తికి వారసు రాలని తెలిసి, వర్ణాంతర వివాహం అనే ముసుగు వేసుకుని ,ఆమె అందంగా లేక పోయినా పెండ్లిచేసుకుంటానని అరిం చాడు" అన్నాడు అప్పారావు. జేబులో నిన్న సగం తాగి ఆరిపేసిన బీడీ మళ్ళా వెలిగించుకున్నాడు.

"మరి మొదట తిరస్కరించిన పెండ్లికి యెందుకు వొప్పుకుంది?"

"అక్కడికే నేను వస్తున్నాను సవ్రరాజూ! సుందరికి వచ్చిన సంబంధాలు గొప్పవే వచ్చాయి. కానీ ఏవీ ఆమె మనస్సుని ఆకర్షించలేదు. ఆ వచ్చిన సంబంధాలన్నీ తన తండ్రిలా వర్ణాంతర వివాహాలు చేసుకున్న కుటుంబాలనుండీ వచ్చినవే. సుందరి మనస్తత్వం వేరు. ఆమె చూసిన వరుల ఫోటోల్లో తనకు కావల్సిన మనిషి దొరకలేదు. ఆ వరుల కయినా ఏ ఉద్యోగమో, వ్యాపారమో తప్ప ప్రత్యేకమయిన అభిప్రాయాలు అభిరుచులు లేవు. చలాన్ని తిరస్కరించిన కొద్దిరోజుల్లో అతను రామేశ్వరావు అభినందన సభలో పాల్గొనడం అతను రామేశ్వరరావును అనుకరించి బ్రహ్మాండమైన అభినయం చేయడంలో సుందరి కళ్ళకు, ఆ మహా నటుడు తన యెదుట వున్నట్లే అనుభూతి కలిగింది. ఆ అనుభూతిని శాశ్వతం చేసుకోవాలని ఆశపడి, అతన్ని మొదట తిరస్కరించినా పెండ్లి చేసుకుంది. కానీ నాకు తెలిసినంత వరకూ సుందరి చలాన్ని ముందు ప్రేమించి లేదు. పెండ్లి అయిన తరువాతి ప్రేమిస్తే ప్రేమించవచ్చు, తప్పనిసరి కాబట్టి. ఇదీ సుందరి సైకో యెనాలిసిస్" అన్నాడు.



"భారతి" లో లత

గెలుపొందిన ఎమ్మెల్యేలా వుందాతని మనస్సు. సవ్రరాజు నీరసంగా నిట్టూర్చాడు.

"చాలా వివరంగా చెప్పావు. కనీసం ఆ మనిషెవరో చెప్పు" అడిగాడు అప్పారావు. సవ్రరాజు ముఖంమీద రంగు వెలసిన చిరునవ్వు పెదవులవరకూ వచ్చి ఆగిపోయింది.

"నువ్వు చెప్పలేవని నాకు తెలుసు సవ్రరాజూ. వాడెవడో ఈ కారు అద్దంలో చూడు కన్పిస్తాడు. ఇంద నీ కారు తాళాలు. గుడివీధిలో కోటీశ్వర రావు అప్పిస్తానన్నాడు. అక్కడికి వెళ్ళాలి. రెండు నెలల తర్వాత మళ్ళా కలుసుకుందాం" అని కారు డోరు తెరచి కేక కందనంత దూరం పారి పోయాడు, అప్పారావు, కనీసం వెనక్కి తిరిగి చూడకుండా.

సవ్రరాజు ఓడిపోయానన్న కోపంతో కారు స్టార్టుచేస్తూ అద్దంలోకి చూసాడు

మనం అభివృద్ధి చెందుతున్నాం...


మనం అతి త్వరితంగా పురోగమిస్తున్నాం ..

మన అభివృద్ధి (మనం) ఒప్పుకోక పోయినా • ఫారిన్ జర్నలిస్టులు ఒప్పుకున్నారు (ఇందిరా వాణి).

మరి అలాంటప్పుడు మనం ఏ రంగంలో, ఏ భాగంలో, ఏ కోణంలో ఎంత అభివృద్ధి చెందాం? చెందేస్తున్నాం? అలాగే ఎంతెంత అదనంగా (అంటే తలసరి-నెలసరి-ములసరి-వారీగా) సుఖపడ్తున్నాం తెలుసుకోవాలి. దానికే దీన్ని ఎవరికి వారు ఆన్సర్ చేసుకోవాలి.

స్కేల్ లేకుండా దేన్నీ కొలవలేం. కాబట్టి 1965 నుండి అంటే 'సోషలిజం' స్వతంత్రం పొందినప్పటినుంచి కొలుద్దాం. 'సోషలిజం' అరవై ఐదులో స్వతంత్రిస్తే అరవై తొమ్మిదిలో పబ్లిక్‌గా రిపబ్లిక్ అయిందని ఈ సందర్భంలో పాఠకులు గుర్తించగలరు.

పుత్రపౌత్రాభివృద్ధిగా నే జెప్పబోవు, మీరు విప్పబోవు సోషలిజం మార్క్ వర్(ల్)డ్ పజిల్‌కి ఇక బిగిన్ —



1. గడిచిన ఎనిమిదేళ్ళలో రైల్వేవాళ్ళు ఎన్నిసార్లు సమ్మెచేశారు? ఎన్నిసార్లు మీ ప్రయాణాలు నిరోధ్ ఇంపబడ్డాయి?

2. ఎయిరిండియా పైలెట్లు ("దపూరెస్ట్ పెయిడ్" ఇన్ ఇండియా!) ఎన్నిసార్లు (సంవత్సర - నెల - దినవారీగా) సమ్మెలు చేశారు? వాళ్ళ సమ్మెలు ఎంత అక్రమమో వివరిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఫుల్ పేజీ ప్రకటనలకి డబ్బు ఎవరు కట్టి ఉంటారు గెస్ చేయగలరా?

3. సరాసరి అత్యధిక ప్రభుత్వాల్ని పడగొట్టుకున్న ఖ్యాతిపొందిన రాష్ట్రం ఏది? ఆ ప్రభుత్వాలు పడటంలో కాంగ్రెసీయులు ఏ శాతంలో సాయం చేశారు?

4. మీరు ప్రయాణం చేస్తున్న (మీ సేవే మా ధర్మం మార్కు) బస్సుల రేట్లు ఎన్నిసార్లు పెరిగాయి?

5. ఆంధ్రా ఎన్. జి. వో. ల మొత్తం సమ్మెదినాలు ఎన్ని? (నాటిని మొత్తం రోజుల్లోంచి తీసేస్తే సింపుల్‌గా పనిరోజులు వస్తాయి.)

6. ఈ మధ్యకాలంలో (మీ ఇంటావిడ) బజారుధరలమీద రోజుకి ఎన్ని సార్లుమాట్లాడింది? రాత్రి పడుకుంటూ మీరు మాట్లాడుకొనే అత్యంత ఆసక్తికరం అయిన టాపిక్ ఏమిటి?

7. కిరసనాయిలు, పెట్రోలు, ఉప్పు పప్పులు, కూరలు, పేపర్లు, సినిమాలు, గుడ్డలు. బియ్యంలో మట్టిగడ్డలు, హోటల్లో దోసెలు, సిగరెట్లు— ఇలా వేటి ధరా రోజురోజూ పెరగకుండా ఉండవు గాబట్టి, ధరపెరగని వస్తువు (ఇండియాలో మాత్రం చెప్పండి)

(షరా.— నిరోధ్ వదిలెయ్యండి)

8. మీ ఇంట్లో పండగలు మరచిపోయి ఎన్నాళ్ళు అయింది?

9. మీ ఊళ్లో ఏడాదికి ఎన్ని మార్వాడీ తాకట్టు కొట్లు పెరుగుతున్నయ్? మీరెన్నిసార్లు సందర్శించారు?

10. జీతం చాలక, ఇంట్లో పోరుపడలేక, "హల్లోలు" దొరకక రోజుకెన్ని సార్లు 'దేశమాత'ని తలచుకుంటున్నారు? ('దేశమాత' అనగా ఎవరు ఓటరూ?)

11. సిగరెట్లు సంవత్సరంలో ఏ మాసంనుంచి నల్లబడ్డాయి?

12. మీరు, లేదా మీ పిల్లాడు మొత్తం ఎన్నిగంటలు (సంవత్సర వారీగా) రేషన్ షాపు దగ్గర గడిపారు?

13. బస్సులు నేషనలైజ్ అయాక మీరు పడ్తున్న సుఖం? (కిలోలలో)

14. నామ మాత్రోపమానంగా మిగిలిన ప్రతిపక్షం, దేశంలో ఎన్ని అల్లరకి పోలీసు ఫైరింగులకి కారణం?

15. (అయి) పోయిన యు. పి. ఎన్నికలకి కాంగ్రెసు ఎంత ఖర్చుపెట్టింది? మీ ఊళ్ళలో లేదా అప్పుడు గుజరాత్ బీహారుల్లో గోధుమ, పంచదారలు దొరక్క పోవడానికి కారణాలు ఏమిటి?

16. రోజూ పేపర్లలో తప్పక మానేది— పోలీసు ఫైరింగా? కాంగ్రెస్ పార్టీ లుకలుకలా? ధరల పెరుగుదలా? మరింత పౌరుషంతో కష్టాలు ఎదుర్కొమనే ప్రధాని ఉవాచలా?

17. దేశంలో సమస్యలు, కల్లోలాలు అల్లర్లు తిరుగుబాట్లకి కారణం ఎవరు?— బ్లాక్ మార్కెటీర్లా? ప్రైవేటు రంగమా? జనసంఘమా? కుడి పక్షమా?

18. రాబోయే సంవత్సరంలో వామ పక్ష నక్షత్ర ఫలితాలు?

19. ఇందిరా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తరచు ఎవరిమీద రెఫరెన్స్ ఉంటుంది?

20. కుల మత వర్గ భాషా ప్రాంతవర్గ ధన కనక శకట ఇంకా ఇంకా రహిత సమాజ వ్యవస్థ స్థాపించగలది ఏది? (దీనికి మాత్రం కాంగ్రెస్ తప్ప ఇంకేమీ అనకండి.)

'బహుమతులు — వివరంగా'

1. ఆల్‌రైట్స్‌కి ఫుల్ కప్ ఆఫ్ సోషలిజం ద్రావకం.

2. ఒక తప్పుకి— నేషనలైజ్డు బ్యాంకులో అప్పు అప్లై చేసుకోడానికి ఆలస్యం జరగకుండా ప్రాతినిధ్యం.

3. రెండు తప్పులకి— రెండు (4 రూపాయల) ఎడ్వాన్స్ ఎలవెన్సులు. (దాన్ని ప్రభుత్వ చిన్న మొత్తాల పథకంలో పెట్టి సహకరించవచ్చు).

4. మూడు తప్పులకి— సోషలిజం మీద ఫ్రీ రేడియో ప్రోగ్రాం.

ఫలితాలు:—రాబోయే బడ్జెట్‌లో చూడగలరు.


★

కూరగాయలూ - కౌంటర్‌ఫీట్ నోట్లూ

1. "ఓ కుర్రవాడు ప్రొద్దున్నించీ సాయంత్రంవరకూ కూరగాయల మార్కెట్టుకు తిరుగుతూనే ఉన్నాడట. వాడు కూరగాయలన్నీ కొనుక్కున్న తర్వాత డబ్బులివ్వబోతే పదిపైసలు తక్కువయ్యాయట! కూరగాయలు అక్కడేవుంచి పరుగెత్తుకుంటూ వచ్చి పదిపైసలు తీసికెళ్ళి ఇవ్వబోతే కొత్తరేట్ల ప్రకారం మళ్ళీ పదిపైసలు తక్కువయ్యాయ్. కుర్రవాడేమో 'పదిపైసలు' తీసికెళ్తే కూరగాయలకు సరిపోయేంతవరకూ అలాగే తిరుగుతానని పంతంపట్టి ఇంటికీ కూరగాయల మార్కెట్టుకూ తిరగసాగాడు. వెళ్ళిన ప్రతిసారీ పదిపైసలు తగ్గుతూనే ఉన్నాయి. చివరకు పంతాన్ని వీడి తక్కువయిన పదిపైసలకూ ఓ పచ్చిమిరపకాయతొడిమ తుంచి కొట్టువాడికిచ్చేసి కూరగాయలు తెచ్చాడు."

2. 'దొంగరూపాయినోట్లు అచ్చేసేవాళ్ళు ఇప్పుడు లేరట! ఎందుకంటే నోట్లు అచ్చుగుద్దేందుకు వాడే 'కాగితం' ఖరీదు ఆ నోటు విలువకంటే ఎక్కువైపోయిందట.'

(కర్టెసీ: శ్రీ ధనికొండ హనుమంతరావు.)



భూమి గుండ్రంగానే వుంది

ఆవేటి నాగమణి

''డాక్టర్ గారూ! రాజీవ్ ...రాజీవ్ గురించి మీరు ఏం చెప్పలేదు.''

సుధ ప్రశ్నకు నేను వెంటనే సమాధానం చెప్పలేదు.

''రాజీవ్‌కు మరేం ఫర్వాలేదు కదూ డాక్టర్!'' ఎంతో ఆత్రుతగా, మరెంతో ఆశగా అడిగింది సుధ. సుధ ఆశను, ఆత్రుతను అర్థంచేసుకోగలిగిన నేను, సుధకు నిజం చెప్పలేక, మౌనం వహించాను.

సుధ నన్ను మరేం ప్రశ్నించలేక చాలాసేపు ఆలోచిస్తూ కూర్చుండిపోయింది. సుధ ఏమాలోచిస్తోందో, ఎవరి గురించి ఆలోచిస్తుందో నాకు తెలుసు. అందుకే సుధను ఏమీ అనలేక చూస్తూ వుండిపోయాను.

''మధు వచ్చేవేళ అయింది డాక్టర్! నేను వెడతాను'' అంటూ లేచింది సుధ.

"ఆఁ...అవును. మధు వచ్చే వేళ అయింది. నువ్వు వెళ్ళడమే మంచిది. ఇక్కడ నువ్వుండడం, అసలు ఇక్కడికి రావడంకూడా అంత బావుండదు." అన్నాను నేను.

సుధ నా మాటలు వింటూనే నా మొహంలోకి చూస్తూ, "కాని...డాక్టర్ నేను...రాజీవ్ను"

"వంచన...ఆత్మవంచనఅంటె రాజీవ్కు అసహ్యం. ప్లీజ్ వెళ్ళు సుధా! తిరిగి రాకు. నువ్వు రాకుండా, రాజీవ్ నీ మాటలు వినకుండావుంటె బహుశాకొన్ని రోజులైనా నేను రాజీవ్ జీవితకాలాన్ని పెంచగలనేమో!

"డాక్టర్ గారూ!" వణికే కంఠంతో పిలిచింది.

"అవును. నేను నిజమే చెబుతున్నాను."అన్నాను సుధ మొహంలోకి చూస్తూ.

"నేనంటె రాజీవ్కు అంత అసహ్యం...."

"ఛ...నువ్వంటె రాజీవ్కు జాలివుంది కాని...నీ మాటల్లో కనిపించె వంచన అంటెఅసహ్యం. భరించలేడు."అన్నాను మరోప్రక్కకు చూపు మరల్చుకుంటూ.

"నేనంటె మీకు జాలిలేదు."

"లేదు. నువ్వంటె నాకు అసహ్యం. వెళ్ళిపో సుధా! ఇంకోక్షణం ఇక్కడ ఉంటే నేనే ఈ గదిలోనుండి వెళ్ళిపోతాను." నా మాటలకు సుధ తల వాల్చుకొని మెల్లగా అడుగులువేస్తూ వెళ్ళిపోయింది.

*　　　*　　　*

"హలో డాక్టర్!" రాజీవ్ చిరునవ్వుతో పలుకరించాడు.

నేను చిరునవ్వుతో పలుకరించాను.

"ఏమంటోందిరామచిలుక?"నవ్వుతూ అడిగాడు.

"ఇప్పుడిప్పుడే పంజరాన్ని విడిచి పెట్టనంటోంది రాజీవ్!" అంటూ టెంపరేచర్ చూసి, తల పంకిస్తున్న నావంక చూస్తూ. "మిమ్మల్ని ఒక్కప్రశ్న అడగనా?" అన్నాడు.

"పాత డైలాగే" అంటూ నవ్వి, స్టూల్ లాక్కుని కూర్చున్నాను.

"ఇప్పుడు మీకు మరేం పనిలేదు కదూ!"

"ఈ ప్రశ్నే నా అడగాలనుకున్నది."

"కాదు. నాంది మాత్రమే."

"ఊఁ...సరే!"

"నిజంగా నేను బ్రతుకుతానంటారా!"

"అక్షరాలా! నిజం."

"ఏమిటీ?"


"ఒక్...మీరు బ్రతుకుతారన్న నా విశ్వాసం. నా నమ్మకం."

"మీమీద మీకు చాలా నమ్మకం కదూ డాక్టర్."

"మీకుమాత్రం మీమీదే నమ్మకం లేదు. అందుకే నా మాటలు నమ్మడం లేదు."

"లేదు డాక్టర్! ప్రతి డాక్టర్ పేషంటును బ్రతికించాలనుకుంటాడు. అది అతని వృత్తిధర్మం. ఓ విధంగా ఆశ. కాని...బ్రతికిస్తాను అని నిశ్చయంగా అనుకోవడం...."

"అతనిమీద అతనికుంటే నమ్మకం."



"కాని... అతని ప్రయత్నాలను మిం
ంది..."

"ఇప్పుడావిషయం ఎందుకు రాజీవ్!"

"మాట తప్పించేయకండి డాక్టర్."

"మాట తప్పించడంకాదు రాజీవ్! న్నావిషయం ఆలోచించవద్దంటాను. సలు మరిచిపోవడం మంచిది."

"నా అన్వేషణ పూర్తికానిదే ఎలా రిచిపోతాను డాక్టర్!"

"మృత్యువు ఏమంత అన్వేషించ గ్గదికాదు రాజీవ్! మనిషి దానిగురించి ంతగా బాధపడి ఆరాటపడవల్సిన అవ రం అంతగా ఉండదు."

"నా అన్వేషణ అందుకుకాదు డాక్టర్! మరో లోకం, మరో ప్రపంచం రించే నా అన్వేషణ. దానికి ఒక్క ృత్యువే శరణ్యం కాబట్టి."

"రాజీవ్! ఆశించిందేదో ఇక్కడ ందలేదని, మరెక్కడో అందుతుందని నుకోవడం అమాయకత్వం.అవివేకం."

"కావొచ్చు. కాని ఆశించడంలా తప్పులేదు కదూ డాక్టర్!.'

"అయితే మిమ్మల్ని బ్రతికించాల ప్రయత్నిస్తూ ఆశించడంలో నా తప్ప లేదుకదూ!"

నా మాటలకు రాజీవ్ అందంగ నవ్వాడు.

"నేను మృత్యువును ఆహ్వానిస న్నాను. మీరు మృత్యువునుండి నన్ను తప్పించాలని చూస్తున్నారు. ఇద్దరిలో గెలుపెవరిదో... మీకు తెలీదు డాక్టర్!'

"కాలం నిర్ణయిస్తుంది రాజీవ్!' అంటూ లేచి నిలబడ్డాను.

"నేనిలా మాట్లాడం మీకు బావు డదు కదూ డాక్టర్! బహుశా నేన మిమ్మల్ని విసిగిస్తున్నాను కదూ!"

"నో... అదేంలేదు. రెస్టు తీసుకో రాజీవ్!" అంటూ బయటికి వచ్చేసాను

రాజీవ్ నన్ను విసిగించడంలేదు. కాని రాజీవ్ మాటలు నన్ను బాధపెడతాయి

గాకు తెలీకుండానే నా కళ్ళలో నీళ్ళు ండుకుంటాయి. గుండె నెవరో గట్టిగా ండేసినంత బాధ కలుగుతుంది. గాలికి ెపరెపలాడే, తడి ఆరిన గుడ్డలా అయిపోంది మనసంతా.

రాజీవ్ నాకేమీకాడు. చాలారోజుల క్రితం ఓ వర్షపు రాత్రి ఇద్దరం ఒకే ంపార్టుమెంటులో కూర్చుని రైలు ప్రయాుంచేశాం. రాజీవ్‌తో నేను మాట్లాడింది , రెండుగంటల కాలమే. ఆ రెండుగంటల ాలంలోకూడా మామధ్యఅతిస్వల్పంగా ిరిగింది సంభాషణ. అయినా నా స్మృతి ధంలో, నా జ్ఞాపకాల్లో శాశ్వతంగా ిలిచిపోయాడు రాజీవ్! ఆనాటి పరిచయం, ఓ ఆత్మీయతను, స్నేహాన్ని పెంచింది. రైలు గమ్యంచేర్చి, నన్ను రాజీవ్‌ను విడదీసినా నేను రాజీవ్‌ను మర్చిపోలేకపోయాను.

ఆరోజు___

ఘోరున కురుస్తున్న వర్షాన్ని లెక్కచేయకుండా చిక్కటి చీకటిని చీల్చుకుంటూ పరుగు పెడుతున్న రైల్లో, ఫస్టు క్లాసు కంపార్టుమెంటులో ఈదురుగాలికి కిటికీలోనుండి పడుతున్న జల్లు ఒంటిని తడిపేస్తుందన్న విషయాన్ని విస్మరించి ఆ చీకట్లో దేనికోసమో వెతుక్కుంటున్నట్టుగాచూస్తున్న రాజీవ్‌నుచూస్తుంటె ఆశ్చర్యపోయాను. అర్థంచేసుకోలేక, బిత్తరపోయాను.

చదువుతున్న పత్రికమూసి, తల వెనక్కివాల్చి, కళ్ళు మూసుకున్నాను నిశ్చలతగా, నిర్వికారంగా కూర్చుని తదేకంగా చీకట్లోకి చూస్తున్న రాజీవ్ మొహం గుర్తుకువచ్చి నా ఆలోచనలు అతనిచుట్టూ తిరగసాగాయి.

ఆ చీకట్లో అతనికేం కన్పిస్తోంది. ఆ వర్షపు జల్లు అతణ్ణి కదిలించలేకపోతుందేం? ఇంతకీఅతనేం ఆలోచిస్తున్నాడూ? అతడి వాలకం చూస్తుంటే...ఏవో ఆలోచనలు అర్థంలేనివి, అనవసరంలేనివి, అయినా నేను ఆలోచించడం మానలేదు. వర్షం తగ్గుమొహం పట్టింది.

నేను మగతగా నిద్రలోకి జారిపోతున్నాను. మత్తులాంటిదేదో కళ్ళమీదికి వస్తోంది. ఎక్కడినుండో అతిమధురంగా సైగల్ పాట విన్పిస్తోంది. రాను రాను ఆ శబ్దం చాలా దగ్గరలోనుండి అని గ్రహించిన నేను కళ్ళు తెరిచి చూసాను.

"అబ్ దిల్ హీ తూట్ గయా!
హమ్ జీకే క్యా కరేంగే."

నిద్రలోజోగుతున్న కంపార్టుమెంటు.

బయట సన్నటి వర్షపు తుంపర.

కిటికీ ప్రక్కన అతను-రాజీవ్.

కళ్లుమూసుకుని మెల్లగాపాడుతున్నాడతను. కాసేపటికి పాట ఆగిపోయింది. అతని చేయి యాంత్రికంగా జేబులోకి వెళ్ళి మౌత్ ఆర్గన్ బయటకు తీసింది. అది పెదవుల కానించుకొని, మళ్ళీ మరేదో పాట అతిమధురంగా శ్రావ్యంగా వాయిస్తున్నాడు. అతడు కళ్ళు తెరిచి చీకట్లోకి చూస్తున్నాడు. అతని మనసులోని ఆవేదన పాటలలో దాచాలనుకుంటున్నా, కన్నీళ్ళు అతడి తెల్లటిబుగ్గలను తడిపేస్తున్న సంగతి అతను గమనించడంలేదు. నేను విస్తుపోయాను. అతడు పాతికేళ్ళ యువకుడు. అలా బాధపడ్డం...హృదయం కరిగేలా ఏడు

స్తుంటే ఆ నిజం నా గుండెను కలచి వేయసాగింది

రాజీవ్‌తో మాట్లాడాలనుకున్నాను

"అచ్చం సైగల్ పాడుతున్నాడని పించింది" అన్న నా మాటలకు నవ్వి

"నాకు చిన్నప్పటినుండి ఈ పాట అంటే చాలా ఇష్టం ఈపాటే చివరికి నాకు మిగిలింది నా జీవితగీతంగా మిగిలి పోయింది" అంటూ నవ్వాడు

రాజీవ్ మీద జాలివేసింది

దగాపడ్డ మనిషి అనుకున్నాను

కాని నాకు ఆశ్చర్యం మాత్రం తగ్గ లేదు నేను ఇంకా తెలుసుకోవాలనే లోగానే, పుణ్యకాలం కాస్తా అయి పోయింది నా గమ్యం వచ్చింది నేను దిగిపోయాను చిరునవ్వుతో, కదులుతున్న రైలు కటికీలోనుంచి చేయూపాడు రాజీవ్

తిరిగి మూడు సంవత్సరాల తరువాత—

దారిద్ర్యం క్షణక్షణానికి సామా న్యుణ్ణి పీల్చి, కదిలే శవంగా మార్చినట్టు రోజురోజుకు ఆయువు తగ్గిస్తూ కొద్ది కొద్దిగా ప్రాణాన్ని పీలుస్తున్న క్యాన్స ర్‌ను వెంటబెట్టుకుని నర్సింగ్ హోమ్‌లో చేరిన రాజీవ్‌ను చూసి నేను నిర్ఘాంత పోయాను

'సుధ చాలా అందంగా ఉంటుంది డాక్టర్! మీకంటె కూడా" అంటూ నావంక చూసి నవ్వాడు రాజీవ్!

"ఊఁ తరువాత"

"అందమైన సుధను ఆరాధించాను నా స్వంతం చేసుకోవాలనుకున్నాను అమ్మతో, నాన్నతో పోట్లాడాను ఫలి తంగా వాళ్ళకు దూరమయ్యాను వదలి వచ్చేసాను కాని ..."

"సుధ నిన్ను కాదందా?"

"లేదు డాక్టర్! సుధ చాలా అ యకురాలు తనకంటె అందమైన క కిన్న సుధ నాకు తను తప్ప మ లేదని తెలిసేసరికి పిచ్చిపిల్ల మధు పెళ్ళి చేసుకుంది,"

"వాట్టి స్వార్థపరురాలు" మాటలు పూర్తి కాకముందె రాజీ మధ్యలో ఆపేసాడు


"సుధ అంటె జాలి డాక్టర్ గారు మీరు సుధను చూశ్లేదు నిజంగా ఎం అందంగా దేవతలంత అందం వుంటుంది చాలా మంచి అమ్మాయి ఇంకా నన్ను ప్రేమిస్తూనే వుంది అన్నాడు

"వంచన ఆత్మవంచనను సమర్థిం కూడదు రాజీవ్!"

"అవును డాక్టర్! సుధ నన్ను ప్రేమిస్తూనే వుంది మధును పెళ్ళి చేసు కున్నా, నన్ను మర్చిపోలేదు అ వంచనే అయినా నేను అసహ్యించుకో లేను ఎందుకంటె నేను సుధను ప్రేమిం చాను ఇంకా ప్రేమిస్తున్నాను నేను బ్రతికివుంటె సుధ సుఖపడదు డాక్టర్!"

'అంతేకాదు డాక్టర్! సుధ మధును పెళ్ళి చేసుకోవడమే మంచిదైంది నా వంటి క్యాన్సర్ రోగిని పెళ్ళిచేసుకొని ఏం సుఖపడేది? కొన్ని రోజులకే నుదుటి కుంకుమకు దూరం అయ్యేది, నేను చచ్చి పోతే"

"ఓహ్! రాజీవ్! నువ్వలా ఏ మాట మాట్లాడినా చివరకి ..."



"భూమి గుండ్రంగా వుంది డాక్టర్ గారూ!" అంటూ నవ్వేసే రాజీవ్ మీద మనసంతా జాలితో నిండిపోయేది

సుధను చూశాకా, రాజీవ్ ఎంత మాయకంగా ఆమెనింకా నమ్ముతున్నాడో అర్థం అయిన నాకు, తోటి వాడన్న సానుభూతి, జాలి లేకుండా సుధను అసహ్యించుకున్నాను

రంగురంగుల కలలుకని, ఆ కలలనునిజం చేసుకోవడానికి, ప్రేమించినవాణ్ణి, ఒక ఆరాధకుణ్ణి వదలి, వంచించి, మరొకరితో, ఆ రంగుల కలలను నిజంచేసే మరో వ్యక్తితో జీవితం పంచుకున్న సుధను, నేను క్షమించలేకపోయాను అందుకే నా నర్సింగ్ హోంలోకి రావద్దని శాసించాను సుధను రాకుండా, సుధనుచూసి ఆమె వెళ్ళిపోయాక 'అబ్ దిల్ హీం టూట్ గయాం హమ్ జీంకే క్యాం కరేంగే" అని రాజీవ్ పాడుకోకుండా ఆపగలిగాను కాని రాజీవ్ ప్రతి క్షణం ఆహ్వానించె మృత్యువును ఆపలేక

"సుధ నన్ను ప్రేమిస్తోంది డాక్టర్! నేను బ్రతికుంటే సుధ సుఖపడదు" అని అనే రాజీవ్‌కు, నిజం చెప్పాను సుధ నోటిద్వారా చెప్పించాను

"సుధ నిన్ను ప్రేమించింది ఒక నాడు కాని ఈనాడు సుధ నిన్ను ప్రేమించడంలేదు నీ ఉనికి ఆమెకు బాధాకరం" అని చెప్పిన నా మాటలకు

"అయితే నన్నెవ్వరూ ప్రేమించడం లేదు నేను ఒంటరిని ఎందుకు బ్రతికాలి అంతా మోసం దగా"అంటూ పసిపిల్లాడిలా ఏడుస్తూ "ఈ వంచన ప్రపంచంలో నేనుండలేను డాక్టర్!" అంటున్న రాజీవ్ చావునే కోరుకున్నాడు

రోగి చావును కోరుకుంటూ వుంటే, ప్రతిక్షణం మృత్యువు నన్వేషిస్తూవుంటే, మందుకంటె ఎక్కువ ఆ భావనే ఎక్కువ మనిషి మనసుమీద పనిచేసి, డాక్టర్ ప్రయత్నాన్ని ఓడిస్తుంది రాజీవ్ ఆఖరు క్షణాల్లో మళ్ళీ అదే పాట "అబ్ దిల్ హీ టూట్ గయాం హమ్ జీం కే క్యాం కరేంగే?

★



ప్రభూ! ఈరోజే నువ్వు వస్తావు నాకెంత ఆనందంగా ఉందో తెలుసా!
నాలో ఆత్రుత నన్ను నిలవనివ్వటం లేదు
క్షణ క్షణం నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది
కంగారు, ఆశ్చర్యం కలగాపులగంగా హడావుడి పెట్టేస్తున్నాయి.
గుండెలనిండా చెప్పలేనంత సంతోషం దాచుకున్నాను.
బీటలువారిన నా మనస్సుమీద పన్నీటి జల్లు చిలకరిస్తావు!
శూన్యంగా ఉన్న నాకుటీరమంతా నీరాకతో కొత్త చైతన్యాన్ని నింపుకుంటుం
చీకటి నిండిన నా జీవితానికి వెన్నెల వెలుగులు ప్రసాదిస్తావు!
ఆకుతోనూ, ప్రతీ పూరేకుతోనూ చెప్పాను, నువ్వొస్తున్నావని.
అర్థమైనట్టు నవ్వుతూ తలలూపాయి
నువ్వు వస్తూంటే యీ పూరిగుడిసెను పేటితో అలంకరించను?
నీకోసం ఎలాంటి వేదికను నిర్మించను?
నా చేతుల్తో మట్టి కలిపి నీకు మందిరం తయారు చేసాను
పచ్చటి ఆకులు మంటపం చుట్టూ కట్టాను
తెల్లటి ముగ్గుతో తీగెలు, లతలూగీసాను పిచ్చిపిచ్చిగా నాకు తోచినట్టుగా.
బొగడ పూలన్నీ పళ్లెంనిండా ఏరాను నీ పూజకోసం.
మొల్లలూ, మల్లెలూ రెండు దారాలతో ముడివేసి మాలనల్లాను.
నువ్వు రానంతకాలం నిరాశలాంటి ఆవేదన!

వస్తున్నావనుకొంటే ఏదో మాటలకందని అనుభూతి!
ఆ మధురానుభూతిని నీకు నైవేద్యంగా పంచి యిస్తాను.
నీ సున్నిత పాదాలు కందిపోకుండా త్రోవనంతా మెత్తటి పచ్చిక పరిచాను.
అన్నీ అమర్చి పారాణితో నివాళి సిద్ధం చేసాను.
అంతా చూసి సంతృప్తి పడ్డాను. నా ఆరాధనని నువ్వు తృణీకరించవనే
నమ్మకంతో.
నేనంతా కళ్ళు చేసుకుని ఎదురు చూస్తున్నాను నీ కోసం.
ఒక్క చూపుతోనే పులకించి పోగలిగే నీ రూపం కోసం.
ఒక్క పిలుపుకే పరవశించగలిగిన నీ గానం కోసం
ఆ గానంలో లీనమై. ఆ సంగీతంలోనాదమై మైమరచి తన్మయత పొందే
ఆనందంకోసం
దూరంగా నీ అడుగుల చప్పుడే కాబోలు, చిరుగాలి సవ్వడితో కలిసి వినిపిస్తోంది.
నా హృదయానందం అవధులు దాటుతూంటే ఆపలేకుండా ఉన్నాను.
నాగుండె స్పందన మామూలుగా లేదు నా ఊపిరి అతి నెమ్మదిగా శబ్దం
స్తోంది.
నా పెదవులు నీతో ఏదో చెప్పాలని అల్లల్లాడుతున్నాయి ఆరాటంతో
కళ్లుమాత్రం తహతహగా నిన్నే వెదుక్కుంటున్నాయి.
నువ్వింకా రాలేదు చీకటిపడినా ఆకాశంలో చుక్కలు నవ్వుతున్నాయి హేళనగా
ఆశ చూపినందుకు ప్రతి పూరేకు నన్ను వెక్కిరిస్తోంది
నా అధరాలు మూగ కోరికలను చెప్పకుండానే అణచివేసుకున్నాయి
చూసిచూసి అలసిపోతున్నాయి కళ్లు నా గుండెల్లో ఏదోహోరు
కారు మేఘాలు క్రమ్ముకున్నాయి పిడుగుల్లాంటి వర్షం నా మందిరాన్ని విధ్వంసం
సింది. ఏరిన పూలు, పండ్లు అన్నీ వెల్లాచెదరై పోయాయి.
మనస్సంతా భరించలేని బాధతో సుడులు తిరుగుతోంది.
నువ్వు వస్తావు. నాకు అమృతం పంచియిస్తావనుకున్నాను ప్రభూ!
కానీ నాకు చేదు విషం యివ్వటానికైనా నువ్వు రాలేదు
నేను శూన్యంలోకి చూస్తూనే ఉంటాను, తడిపిన కళ్లతో.
నువ్వెప్పటికైనా వస్తావనే చిరునమ్మకంతో, నీ పాదాల ధ్వని నాకు విన్పిస్తూ
న్నంత కాలం

★



మాయ మనుషులు

త్రిపురనేని రాంగోపాల్

"నా పేరు శంకరం. మావూరు యిక్కడికి చాలాదూరం, నేను ఈ వూరొచ్చి అప్పుడే ఒక పుష్కరం దాటపోయింది .. ఈ బొమ్మలు చూడండి, చాలా బాగున్నాయ్ కదూ. నేనే వేశాను. నేను చాలా గొప్పవాడ్నవుతానని మా అమ్మ, నాన్న, అంతా అంటుండేవాళ్ళు."

అంతవరకూ తనచుట్టూ కూర్చున్న వాళ్ళకి చెబుతున్న శంకరం, ఏదో గుర్తుకొచ్చినవాడిలా, బొమ్మల్ని పక్కకువిసిరి "ఆరోజు చాలా చెడ్డరోజు దేవుడు చాలా చెడ్డవాడు" అన్నాడు ఆ మాట అంటున్నప్పుడు శంకరం కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్. గొంతు బొంగురు పోయింది

శంకరం భూమివైపు. ఆకాశంవైపు. ఆకాశంవైపు భూమివైపు చూపుల్ని మార్చి మార్చి చూస్తూ జుట్టు పీక్కున్నాడు

అంతకంతకూ శంకరం కళ్ళల్లో నీళ్ళు. మొహంలో బాధ పిచ్చి చూపులు ఎక్కువయ్యాయ్ కొరడాదెబ్బ తిన్నవాడిలా ఒక్కసారిగా లేచి నిలబడి "దేవుడు చెడ్డవాడు మనుష్యులు మోసగాళ్ళు అదిగో అమ్మా, నాన్న కాలిపోతున్నారు.. కాలిపోతున్నారు" అంటూ రోడ్డుమీదకురికాడు

శంకరం చుట్టూ కూర్చున్నవాళ్ళు, శంకరం పరిగె తినవె పే

...స్తా నిలబడ్డారు వాడసలు తమనెందుకు ...డో, బొమ్మల్ని ఎందుకు చూపాడో, ...కి అలా ఎందుకు పరిగెత్తుకుంటూ ...డో అర్ధంకాలేదు। అంతా అయో ...ంగా వుంది వాళ్ళకి

వాళ్ళ అయోమయాన్ని అర్ధంచేసుకున్న ...కొట్టువాడు వాళ్ళను పిలిచి "ఆడంతే ...। మీలాంటి కొత్తోళ్ళకి ఆడిగూర్చి ...గా సెప్పుకుంటాడు, మద్దెలో ఆడికి అమ్మా అయ్యా గుర్తొస్తారో ఏమో, ...గా అరుసుకుంటూ పోతాడు ఆడు సానా ...మంతుడు బాబూ। పెద్దోళ్ళ కుండాల్సిన ...వంతా ఆడికాడుంది పాపం। పిచ్చిగానీ ...కపోతే మారాజులా బతికేవాడు" ...ంటూ శంకరం కథంతా చెప్పాడు ...కరం కథవిన్నవాళ్ళు వాడి గురించి ...న్ని నిమిషాలు జాలిపడి కొన్ని నిమిషాలు ...థపడి, బస్సు రాగానే వెళ్ళిపోయారు

శంకరం పిచ్చివాడిగా హైద్రాబాద్ చేరి ...ష్కరం దాటినమాట నిజమే। వాడు ...ప్పేవేవీ అబద్ధాలుకావు। వాడు మాట్లాడే ...పతిమాట నిజమే। వాడి చేష్టల్ని బట్టి పిచ్చి ...వాడిగా గుర్తు పట్టగలిగారు అక్కడి జనం హైద్రాబాద్ చేరకముందు వాడిదేవూరో ...వరికీ తెలీదు వాడంతకుముందు పిచ్చివాడో ...దో కూడా అక్కడివాళ్ళకు తెలీదు ...చాలా రోజులుగా వాడు ఆ సెంటర్లోనే ...వుంటున్నట్టు మట్టుకు చాలా మందికి ...తెలుసు ఫుట్ పాత్‌కి పక్కగావున్న ఖాళీ ...భాగంలో వాడు రాత్రంతా గడుపుతాడు ...పొద్దున్నంతా ఎక్కడ తిరిగినా చీకటిపడే ...వేళకి అక్కడికి చేరుకుంటాడు ఒక్కొక్క ... రోజంతా కూడా అక్కడే గడిపేస్తాడు రాత్రి పది దాటేవరకూ వాడు ఒక్క నిమిషం కూడా ఖాళీగా వుండడు-బొమ్మలు గీస్తాడు, ఏదో ఒకటి చదువుతాడు తనని ఏడిపించి నవ్వుకునే పిల్లల్ని తిట్టుకుంటూ పడుకుంటాడు

అక్కడివాళ్ళు శంకరం గురించి చాలా కథలు చెప్పుకుంటారు ప్రచారంలోవున్న కథమట్టుకు ఇది శంకరం వాళ్ళు కొద్దో గొప్పో వున్నవాళ్ళేనట శంకరం తల్లితండ్రులకి శంకరం ఒక్కడే సంతానమట అన్నిగారాలు తీర్చుకుంటూ. శంకరం శ్రద్ధగా చదువుకొనే వాడట వాడు స్కూల్ ఫైనల్ చదువుకొనేరోజుల్లో పగవాళ్ళెవరో వాళ్ళుండే పాకని తగలబెట్టారట ఆ మంటల్లో శంకరం తల్లి తండ్రీ తగలపడిపోయారట గారాబంగా పెరిగిన శంకరం తల్లీ దండ్రీ మంటల్లోపడి చావడం ప్రత్యక్షంగా చూడడంతో పిచ్చివాడుగా తయారయ్యాడట

"ఇదిగో నరసింహం। ఒక కిళ్ళీకట్టు, నాలుగు తీపి కిళ్ళీలు కూడా కట్టు కాస్త కొబ్బరిఎక్కువగావెయ్ సున్నం ఎక్కువగా వేసేవ్ పిల్లలనోళ్ళు పొక్కుతాయ్" హడావుడి చేయకపోతే-తను ఆఫీసర్ని కాదన్నట్టు ఫీలవుతాడాయన నరసింహం కిళ్ళీలు కడుతూవుంటే ఏం తోచకుండా వుందాయనకి శంకరం వుండే వైపుకి చూశాడు అక్కడ శంకరం లేడు

"అవునూ। ఈ శంకరం గాడేడీ?" అడిగాడాయన "ఇంతదాకా ఈడే వుండాడు బాబూ ఇందాకటే మా అమ్మ, నాన్నను కాపాడమంటూ లగెత్తిపోయాడు ఎక్కడి

కెళ్ళినాడో, ఏమో? ఆఫీసరు బాబూ! ఆడికి రోజురోజుకి పిచ్చి ముదురుతున్నాది బాబూ!'' అవుననిపించింది ఆఫీసరు బాబుకి తను ఈ వూరొచ్చిన కొత్తల్లో వాడు ఇన్ని కూతలు కూసేవాడూకాదు, ఇన్ని అరుపులు అరిచేవాడూకాదు వాడిచుట్టూచేరి ఏడిపించే పిల్లలూ, అదిచూసి వినోదించే పెద్దమనుషులూ, వాడిపిచ్చి అంతకంతకూ ఎదిగిపోవడానికి కారణమనుకున్నాడు ఆఫీసరు బాబు

''నిజమేరా! రోజురోజుకీ వాడిచుట్టూ చేరి అల్లరిచేసేజనం ఎక్కువవుతున్నారు! వెధవది వాడికి వున్న మతిగూడా పోగొడుతున్నారు వాడి పిచ్చిగానీ కుదిరితే ఈ దేశాన్ని ఓ వూపు వూపుతాడు ఎన్ని ఆలోచనల్లురా ఆవెధవకి, ఎంత చక్కటి బొమ్మలు గీస్తాడా పిచ్చివెధవ ఎన్నాళ్ళనుంచో వాడ్ని పిచ్చాసుపత్రిలో జేరిపిద్దామనుకున్నాను కానీ నాకున్న పనులవల్ల కుదిరి చావడంలేదు '' ఆఫీసరు బాబుకి తనకి వున్న ఎన్లన్నీ గుర్తొచ్చాయ్ తను కొందరికి వుద్యోగం యిప్పిస్తానన్నాడు వాళ్ళు తనకి ''కానుకగా'' కొంత డబ్బిచ్చారు వాళ్ళకి తిరిగి కానుకగా తను వుద్యోగాలిప్పించాలి పెద్దాడ్ని డొనేషన్‌కట్టి మెడిసన్ చదివించాలి పెద్దమ్మాయి కాలేజీలో చేరింది, ఖరీదైన చీరలు కొనాలి పెళ్ళాం కారుకొనమని పోరు పెడుతూంది-యివన్నీ గుర్తొచ్చే టప్పటికి ఆఫీసరుగారి మొహంలో రంగులు మారేయ్ ''మాబాధలు, బాధ్యతలూ మీకు చెప్పినా అర్ధంకావురా మీరెవరయినా తీసుకువెళ్ళి వాడ్ని హాస్పిటల్‌లో జేర్పించండి నే నోరికమండేషన్ లెటరు రాపియిస్తాను'' అన్నాడు ఆఫీసరు బాబు

నరసింహం 'సరే' అన్నట్టు తలూపి కిళ్ళీలను అందించాడు ఒక కిళ్ళీ దవడక్రింద నొక్కిపట్టి, మిగిలిన కిళ్ళీలను జేబులో కుక్కుకొని, పక్కగావున్న బస్‌స్టాప్‌మీదగా నడచి వెళ్ళిపోయాడు ఆఫీసర్‌బాబు

''ఏదో కూస్తున్నాడు ఆఫీసరు ప్రబుద్ధుడు-ఏమిటంట?'' పక్కగా నిలబడివున్న గుమాస్తా నరసింహం దగ్గరకువస్తూ అడిగాడు

అతడి ధోరణి తెలిసిన నరసింహం జవాబు చెప్పకుండా తనపని తను చూసుకోసాగాడు,

''నువ్వు చెప్పకపోయినా తెలుసుకొనే మేధాశక్తి నాకున్నది ఈ శంకరంగాడ్ని పీడేదో వుద్ధరిస్తా నంటున్నాడు కదూ?''

నరసింహం జవాబు చెప్పలేదు తనపని తను చూసుకోసాగాడు

''వాడివల్లా, వాడి అయ్యవల్లా ఇలాంటి పనులు జరగవురా ఈనాడు ఈ వ్యవస్థ రథ చక్రాలక్రింద శంకరం లాంటివాళ్ళు ఎందరో బలైపోతున్నారు ఈ వ్యవస్థ యినపహస్తాలు, ఇలాంటి తమ్ముళ్ళనెందర్నో నలిపేస్తోంది అవునంటావా?''

నరసింహం జవాబు చెప్పలేదు అర్థం కావటం లేదన్నట్టు మట్టుకు చూశాడు

''నీకు అర్ధం కాదురా నువ్వు ఈ వ్యవస్థలోవున్న అజ్ఞానాన్ని నీలో నింపుకుని బ్రతుకుతున్నావ్ ఇవన్నీ ఎందుకులే,

నేను శంకరంగాడ్ని బాగుచేయించితీరతాను బాగుచేయించి ప్రపంచంలోవున్న మేధావు లందరికంటే గొప్పవాడ్ని చేస్తాను నేను చెయ్యనక్కర్లేదులే, వాడి తెలివితేటలవల్ల వాడే ఆ మేధావులందర్నీ మించిపోతాడు అవునంటావా?''

పళ్ళు బయటపడేట్టు నవ్వాడు నరసిం హం

''నవ్వకురా! నేను చెప్పింది చేయలేక పోతున్నానంటే దానికి కారణం, ఈ మనుషుల్లో బలిసిన అసమర్ధత నాలోనూ ప్రవేశించింది ''

నరసింహం లేచి నిలబడి, బిత్తర చూపుల్తో, భయం భయంగా పని చూసు కోసాగాడు

నరసింహం భయాన్ని గ్రహించిన గుమాస్తా ''ఓహో! అదా నీభయం ఆ కౌన్సిలర్‌సాబ్ అంటే మనకూ పడదు ఒక చార్మినార్ ప్యాకటివ్వు'' అన్నాడు ''బకాయి చాలా పెరిగి పోతుంది బాబు'' సిగిరెట్ ప్యాకట్టందిస్తూ అన్నాడు నరసిం హం

' ఇస్తాలేవోయ్! నేను ఎక్కడికయినా పారిపోతానా'' అంటూ లౌక్యాన్ని ప్రదర్శిస్తూ, అందంగా ఒకనవ్వు నవ్వి అక్కడ్నించి వెళ్ళిపోయాడు గుమాస్తా

నమస్కారంపెట్టిన నరసింహం నమస్కారాన్ని కళ్ళతో అందుకున్నారు కౌన్సిలరుగారు


''నాయనా నరసింహం, శంకరం ఎటు వెళ్లాడు'' కౌన్సిలర్‌గారు ప్రతిపదాన్ని ఒత్తి ఒత్తి పలుకుతూ అడిగారు

''ఇందాకటే పిచ్చిగా అరుసుకుంటూ రోడ్డుమీదకు పడి పోయాడు బాబు'' ఎక్కడ పడకూడనిమాట పడుతుందోనని భయం భయంగా జాగ్రత్తగా జవాబిచ్చాడు నరసింహం

''నాయనా నరసింహం, దేవుడు శంకరంపైన ఇంకా దయ చూపటం లేదు ' ప్రతిరోజు శంకరంతోపాటు దేవుడ్ని తలుకోపోతే-దేవుడ్ని మరచి పోతున్నట్టూ, మనుషుల వాగోగుల్ని మరచిపోయి సంఘవిద్రోహి అయినట్టూ. ఫీలవుతారు కౌన్సిలర్‌గారు

మళ్లీ అందుకున్నారు ''కరుణా మయుడైన భగవంతుడు శంకరానికి పాద రసంలాంటి తెలివినిచ్చాడు కానీ ఏం లాభం దాన్ని వాడు ఉపయోగించుకో కుండా పిచ్చివాడ్ని చేశాడు ఏమిటో అత గాడి లీలలు మానవ మాత్రులమయిన మన కర్ధంకావ్. ఏమంటావ్?'' అవునన్నట్టు. అతి వినయంగా తలూపుతూ, కిళ్ళీ నందిం చాడు నరసింహం

కిళ్ళీనందుకొని, దవడక్రింద నొక్కి పట్టి రోడ్డువైపుకి చూశారు కౌన్సిలర్‌గారు. సైకిళ్ళు, రిక్షాలు, కార్లు, బస్సులు వేగంగా పోతున్నాయ్ కొందరు మనుషులు వాటి లాగే యాంత్రికంగా నడుస్తూ వెళుతు న్నారు కుర్ణాళ్ళు వింత వింత డ్రస్సు లేసుకుని పక్కగా బస్‌స్టాండ్ చుట్టూ తిరుగుతున్నారు ఈ ప్రపంచంలో ఏ సమస్యలూ లేనట్టు కొందరు హుషారుగా, ప్రపంచంలోని సమస్యలన్నీ తమకే వున్నట్టు మరికొందరూ నడుస్తూ వెళు



జగపతివారి రంగుల చిత్రం 'మంచి మనుషులు' లో మంజుల, జగ్గయ్య, శోభన్‌బాబు. కథానాయకుడిగా నటించే యీ చిత్రానికి నిర్మాత, దర్శకుడు వి. బి. రాజేంద్రప్రసాద్.

తున్నారు ఆ నిమిషాన ప్రతి దాంట్లోనూ, ప్రతి మనిషిలోనూ స్వార్థమే కనబడింది కౌన్సిలర్‌గారికి

కౌన్సిలర్‌గారు ఒకసారి ఆకాశం వైపుకి చూసి, నరసింహం వైపుకి తిరిగి "ఈ ప్రపంచంలో రోజురోజుకీ స్వార్థం పెరిగిపోతున్నట్టే, శంకరంగాడి పిచ్చి పెరిగిపోతోంది లాభంలేదు వాడ్ని పిచ్చాసుపత్రిలో చేర్పించాలి ఈమాట నేను మున్సిపల్ కౌన్సిలర్ అయినప్పట్నుంచీ అనుకున్నాను కానీ కాలం కలసి రావటం లేదు" అంటూ నోట్లో వూరిన వుమ్మిని పక్కగా వూసి, "నిన్న గట్టిగా అనుకున్నాను వాడ్ని ఆసుపత్రికి తీసుకెడదామని కానీ మా యింటి పక్కగావున్న చెత్తకుండీని వీధి చివరికి తరలించడంతో నిన్నంతా సరిపోయింది దవడక్రింద నలిగిన కిళ్లీని మరోసారి నమిలి పక్కగా వూసి "ఈవేళ వీధి చివర్న ఇల్లుగల వాళ్లు వచ్చి ఆచెత్త కుండీని అక్కడ్నుంచీ తొలగించమన్నారు దాన్ని అక్కడ్నుంచీ తీయించి పక్క వీధిలో వేయించాను. రేపు కుదరదు మా ఆఖరివాడ్ని ఆసుపత్రికి తీసుకెళ్ళాలి వెఱ్ఱి వెధవకి గోరు తెగింది"

కౌన్సిలర్‌గారికి ఆఖరు మాటలంటున్నప్పుడు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్ 'చిట్టి తండ్రి, ఎంత బాధ పడుతున్నాడో, అది గాని గోరుచుట్టు అవుతుందేమో, రేపు ఆసుపత్రికి ఎందుకు యింటికెళ్ళగానే డాక్టరుకి ఫోను చేసి పిలిపిస్తే సరి' అనుకున్నారు కౌన్సిలర్‌గారు బాధగా తన వైపే చూస్తున్న నరసింహంతో "ఈ బాధలూ బరువులూ, బాధ్యతలూ, ఈ ప్రజాసేవ పగవారికి కూడా వద్దురా నరసింహం, ఎన్నని మేం చేయగలం? శంకరంగాడి విషయంలో మీరుకూడా బాధ్యత తీసుకోవాలి."

కౌన్సిలర్‌గారి మాటలకి అలవాటుగా 'సరే' నన్నట్టు తలూపాడు నరసింహం వెళతానన్నట్టు కళ్ళతోచెప్పి అక్కడ్నుంచీ పక్కవీధిలో వున్న యింటివైపుకి దారి తీసారు కౌన్సిలర్‌గారు

"ఓబీడి కట్టివ్వరా నర్సిగా!" శంకరం అన్నాడు

శంకరం వైపుకి చూశాడు నరసింహం కళ్లు ఎఱ్ఱగా వున్నాయ్ బాగా అలసి పోయినట్టున్నాడు మనిషి

"ఎక్కడికి పోయావురా?" అడిగాడు నరసింహం.

"చాలా దూరం పోయా వూరంతా తిరిగాను నర్సిగా ఈ మనుషులు చెడ్డోళ్ళురా, దొంగలూ, మోసగాళ్ళురా అమ్మా, అయ్యా కాలిపోతున్నారని ఎంత అరచినా వినిపించుకోలే అవతల మనుషులు కాలి బుగ్గి అవుతుంటే, వాళ్ళ విషయం చూసుకునే వాళ్లు మనుషులా-రాక్షసులా? తినే అన్నంలో మట్టిపోసే నీచులా వీళ్లు ధూత్" తిట్టుకుంటూ తనుండే చోటుకి వెళ్ళిపోయాడు శంకరం,

నరసింహానికి శంకరాన్ని చూస్తే జాలేసింది, తన ఈడువాడు, తను అనుభవించే సుఖాలన్నీ అనుభవించాల్సిన వాడు, ఏసుఖం అనుభవించకుండా వాడు పడే బాధల్ని తలచుకొని బాధ పడ్డాడు నరసింహం.

"ఆ బుఱ్ఱనిండా ఆలోచన్లే అంత తెలివిచ్చినాడికి, పిచ్చికూడా ఎందుకు ఫెట్టాడో దేవుడు" అనుకున్నాడు నరసింహం నరసింహానికి దేవుడు చేసే పన్లేవీ అర్ధంకావ్ తెలివిచ్చిన వాడికి పిచ్చినెందకిస్తాడో తెలివిలేనివాడికి అన్ని సుఖాల ఎందుకిస్తాడో, పిచ్చివున్న వాడ్ని బాగ చేయించి మంచివాణ్ణి చేద్దామనుకుంటే తనెందుకు అడ్డుపడి జరగనివ్వడో ఈ విషయంలో మట్టుకూ, దేవుడంటే మా చెడ్డకోపం నరసింహానికి

నరసింహం శంకరంవైపుకి చూశాడు శంకరం బొమ్మ గీసుకుంటున్నాడు.

శంకరం తను కొత్తగా గీసుకున్న బొమ్మల్ని చూసుకుని ఆనంద పడిపోయాడు తను కొత్తగా గీసుకున్న బొమ్మని రకరకాల కోణాల్లో చూసుకుని మురిసిపోయాడు చూసిన బొమ్మనే చూస్తూ తృప్తిగా నవ్వుకుంటూ హృదయానికి హత్తుకొని తనని తాను మరచిపోయాడు శంకరం చేతిలో బొమ్మని లాక్కొని, ఒక కుర్రాడు శంకరాన్ని ఆటలు పట్టించసాగాడు శంకరం ఎంత బ్రతిమాలుకున్నా బొమ్మ నివ్వలేదు కుర్రాడి చేతుల్లో నలిగిపోతూ వున్న బొమ్మను చూస్తున్న శంకరానికి ఒళ్ళంతా సూదులు పెట్టి గుచ్చుతున్నంత బాధ వేసింది బ్రతిమాలి విసుగెత్తిన శంకరం "పురుగులు పడి చస్తావురా? నా బొమ్మ నాకివ్వరా!" అంటూ ఏడవడం మొదలు పెట్టాడు శంకరం ఏడుపుకి మరీ రెచ్చిపోయిన ఆకుర్రాడు బొమ్మమీద కొన్ని పిచ్చిగీతలు గీసి శంకరం దగ్గర పడేసి పారిపోయాడు క్షణం క్రితం తను గీసుకొన్న బొమ్మ ఆకారం చెడి ఆ విధంగా తయారవ్వటం చూసేటప్పటికి గుండెల్లో

గునపం దిగినట్టనిపించింది శంకరానికి

ఆ బాధని భరించలేక పోయాడు. సహించలేక పోయాడు పక్కనేవున్న పెద్ద రాయిని తీసుకొన్నాడు. తన ఒంట్లో వున్న బలాన్నంతనీ చేతుల్లోకి తీసుకొని తన బొమ్మ ఆకారాన్ని పిచ్చిగీతల్తో అసహ్యంగా తయారుచేసిన కుర్రాడి వెనుక పరిగెత్తాడు.

ఆపరుగు ఎంతో దూరం సాగలేదు. రోడ్డుమీద కుప్పపోసివున్న రాళ్ళమీద పడి పోయాడు సంవత్సరం కింద రోడ్డు బాగుచేయించడానికి పోసిన రాళ్ళవి పడి పోయిన శంకరం నవ్వాడు, ఏడ్చాడు, అరిచాడు అప్పటికే శంకరం చుట్టూ చాలామంది చేరారు శంకరం ఏడ్పులకి, అరుపులకి, కేకలకి నవ్వుకుంటూ వున్నారు

వాళ్లు నవ్వుకుంటున్నారు శంకరాన్ని ఎరిగివున్న ఒకడు శంకరాన్ని అక్కడ్నించి తప్పించాడు

కిళ్లీకొట్టు దగ్గర చాలామంది వున్నారు

వాళ్ళందరికీ జరిగిన సంగతి చెప్పాడు అతను.

మరోసారి అందరూ జాలి పడ్డారు బాధ పడ్డారు వాళ్లలో ఒకడన్నాడు "లాభం లేదు, ఇక లాభం లేదు, వీడ్ని పిచ్చాసుపత్రిలో జేర్పించాలి, రేపు తప్పకుండా జేర్పించాలి"

"అవును రేపు తప్పకుండా చేర్పించాలి" చాలా పెదవులు కదిలాయ్, తలలు ఆడించాయ్


ఆతరువాత చాలాసేపు, చాలా మాటలు శంకరంమీదే సాగాయ్

వెళుతూ, వెళుతూ అందరూ ఒక్కమారుగా అనుకొన్నారు.

"ఏం చేయగలం వాడి పిచ్చి కుదరడానికి. మన ప్రయత్నాలు మనం చేస్తూనే వున్నాం కానీ వాడికి కాలం కలిసిరావటం లేదు మన కార్యం నెరవేరటం లేదు, దేవుడు దయ చూడటం లేదు" అని

శంకరం ఏడుస్తున్నాడు, తను గీసుకొన్న, ఆకారం చెడిన బొమ్మని చూసుకొంటూ ఆబొమ్మ రంగులు చెడి అసహ్యంగా తయారైంది ★





విజ్ఞాన వీధుల్లో....

కృత్రిమ వర్షాలు

ఆకాశమంతా దట్టంగా మబ్బులు కమ్ముకున్నాయి అరిచే కుక్క కరవదన్న సామెతగా మేఘాలు అడుగడుక్కీ గట్టిగా ఉరుముతున్నాయేగాని, ఒక్క చినుకయినా రాలడం లేదు రైతులంతా ఆశగా మబ్బులకేసి చూస్తున్నారు వాళ్ల కళ్లల్లో అంతులేని దైన్యం స్పష్టంగా అగుపిస్తుంది వాళ్లలాగే వాళ్ల పొలాలూ దప్పిక బాధతో తపిస్తున్నాయి మూడు నెలలుగా వానదేవుడు ఆ వూరి వాళ్ళను కనికరించలేదు పగలంతా నిరాశతో పనిచేయటం, రాత్రివేళకు మర్నాడైనా వర్షం పడుతుందనే ఆశతో మగత నిద్దరపోవడం అలవాటయిపోయింది ఆ రైతులకి వానల కోసం వాళ్ళు కొలవని దేవుడు లేడు, సలపని పూజలేదు అయినా ఏం లాభం? వాళ్ల కలలన్నీ కరిగిపోయి, ఆశలన్నీ అడియాసలుగానే మిగిలిపొయ్యాయి

ఉన్నట్లుండి మబ్బుల మాటున ఒక విమానం దూసుకుపోయింది రాకెట్టులాగా మబ్బులమీద ఏదో తెల్లటి పదార్థం చల్లబడటం మసగమసగ్గా కనిపించింది రైతులకి ఏం చేయాలో అర్థంకాని అయోమయస్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతులు చల్లటి స్పర్శతో ఉలిక్కిపడి అటూ ఇటూ చూచారు అరవడమే కాదు, కురవడం కూడా మొదలెట్టాయి మేఘాలు అనుకోని ఆ వర్షం రైతుల హర్షానికి హద్దులేకుండా చేసింది ఆనందంతో ఉక్కిరిబిక్కిరవుతూ అలాగే పొలాల్లోనే చిందులు తొక్కసాగారు వాళ్ళు

ఇది కలకాదు, వైష్ణవమాయ కాదు ఆధునిక విజ్ఞానం సాధించిన ఘన విజయం! విజ్ఞాన రంగంలో నిరంతరం ముందుకు సాగుతున్న నేటి మానవుడు తన మహిమతో వర్షాన్ని కురిపించే స్థితిని చేరుకున్నాడు ఇంద్రుడి నిరంకుశ ఏకాధిపత్యాన్ని సవాలు చేసి తనలోనూ ఎన్నో విలువలున్నాయని నిరూపించుకున్నాడు ఆకాశంలో ఎక్కడో విహరించే మేఘాలను వర్షింపచేయడం అసంభవమనిపిస్తుందేమో! కాని అది సంభవమే!! ఆధునిక మానవుడికి అది సాధ్యమయింది

ఆకాశంలో ఏర్పడే సూక్ష్మజలకణాల సమూహాలే మేఘాలు మామూలుగా

ఆలపాటి

ఆ నీటికణాల వ్యాసం షుమారు 20 మైక్రోనులుంటుంది ఇలాంటి సూక్ష్మకణాలెన్నో కలసి ఒక వర్షబిందువు ఏర్పడుతుంది దాని వ్యాసం షుమారు 2000 మైక్రోనులుంటుంది ఈ సూక్ష్మజలకణాలు అతి త్వరగా కలుసుకుంటాయి అప్పుడే భూమి తన గురుత్వాకర్షణ శక్తితో వర్షబిందువుల్ని తనవైపు లాక్కోవడం సాధ్యపడుతుంది ఇది ప్రకృతిలో జరిగే వర్షవిధానం కాని, కృత్రిమ వర్షాల ప్రక్రియ ఇంత సాఫీగా వుండదు అది కొంచెం పేచీతో కూడుకున్న పని కురవమంటూ బెదిరించే మదించిన మబ్బుల్ని రసాయనిక పదార్థాల సాయంతో వశపర్చుకుని వర్షించేలా చేయడమే కృత్రిమవర్షం

మేఘాలు రెండు రకాలు -చల్లనివి, వెచ్చనివి అలాగే వాటికి కురిపించే పద్ధతులు కూడా వేరే కృత్రిమ వర్షాలకు సంబంధించిన ప్రథమప్రయోగం 1946 లో అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో జరిగింది ఆ సందర్భంగా ఘనీభవించిన కార్బన్ డయాక్సైడును వాడి కృత్రిమ వర్షాలు పొందే ప్రయత్నం జరిగింది కార్బన్ డయాక్సైడుతో నిండిన ఎండు మంచుగడ్డను చిన్న చిన్న గోలీలుగా చేసి వాటిని మేఘాలమీద చిలకరించారు దాంతో మేఘాల దరిదాపుల్లో వాయు ఉష్ణోగ్రత తగ్గి, గాలిలో అక్కడక్కడ మంచుస్ఫటికాలు తయారయ్యాయి అవి మేఘాల్లో వ్యాపించి భూమాత దప్పిక తీర్చేట్లు చేశాయి ఇలాగే అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, దక్షిణాఫ్రికా మున్నగు దేశాలలోకూడా విజయవంతమయిన కృత్రిమవర్ష ప్రయోగాలు జరిగాయి ఈ విధంగా కృతిమ వర్షాలను కురిపించుకునేందుకు చేసే ప్రయోగాలవల్ల వాతావరణం చెడుతుందేమోనని భయపడనక్కరలేదు అంతేకాదు ఈ ప్రయోగాలు చెయ్యడానికి ఎక్కువ డబ్బు అక్కర్లేదు

తరువాత సిల్వర్ అయొడైడు అనే సమ్మేళనాన్ని కృత్రిమ వర్ష ప్రయోగాల్లో వాడుకోసాగారు సిల్వర్ అయొడైడు కణాలు చాలాసేపు గాలిలో షికారుచేస్తూ ఆ దారినే పొయ్యే అనువైన జీమూతాలని మరిపించి, మురిపించి కురిసేట్లు చేస్తాయి

ఇలా విభిన్న రసాయనిక పదార్థాల సాయంతో కృత్రిమ వర్షాలు పొందడానికి రకరకాల పద్ధతులు అవలంబిస్తారు మేఘాల్లోకి పంపించే విమానంతో పాటు ఒక యంత్రముంటుంది అది ఎండిన మంచుగడ్డను చిన్న చిన్న గోలీలుగా చితగ్గొడుతుంది విమానంలో వున్న జనరేటర్ల సాయంతో ఆ గోలీలు మబ్బుల్లో చిలకరించబడతాయి ఇంకో పద్ధతిలో విమానానికి ఒక పంజరాన్ని వేలాడదీస్తారు దానినిండా ఎండిన మంచు వుంటుంది ఆ విమానం సాగేటప్పుడు మేఘాల్లో తేమ ఏర్పడి మంచు స్ఫటికాలు తయారయి కృత్రిమ వర్షాలను ప్రసాదిస్తాయి

భారతీయ శాస్త్రవేత్తలు కూడా కృత్రిమ వర్షాల రంగంలో మొదటినుండీ ఎంతో శ్రద్ధ తీసుకుని ఎన్నో ప్రయోగాలు చేశారు అలా చేయడం అవసరమేకాదు, అనివార్యం కూడా ఎందుకంటే మనదేశంలో ముఖ్యవృత్తి వ్యవసాయం అంతేకాదు అవసరమయిన నీటి వనరులు లేని మన పొలాలు నీటికోసం మబ్బుల్నే నమ్ముకోవాల్సి వుంది మరి మబ్బులకెంత పక్షపాతమో! చిరపుంజిలో సంవత్సర సగటు వర్షం

50 అంగుళాలు దాటితే, రాజస్థాన్ 5 అంగుళాల వర్షానికూడా నోచుకోవడం లేదు. ఈ కారణంగా కృత్రిమ వర్షాల ప్రయోజనం భారతదేశానికెంతయినా వుంది. 1955 నుండి 1965 వరకు మన శాస్త్రజ్ఞులు ఆగ్రా, జయపూర్, ఢిల్లీ దరిదాపుల్లో జరిపిన కృత్రిమవర్ష ప్రయోగాల ఫలితాలు ఆశాజనకంగానే వున్నాయని చెప్పుకుంటున్నారు.

మన శాస్త్రజ్ఞులు కూడా ఈ రంగంలో ఎన్నో క్రొత్త క్రొత్త ప్రయోగాలు చేస్తున్నారు. ఇటీవల "డైనమిక్ క్లవుడ్ సీడింగ్" అనే క్రొత్త పద్ధతిని అవలంబిస్తున్నారు. ఈ పద్ధతిలో మేఘాలను పెరగనిచ్చి, వీటితో తడుపుతున్నారు. ఈ పద్ధతివల్ల వ్యయం తక్కువ, ప్రయోజనం ఎక్కువ అని శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

అయితే ఈ విషయంలో మనమింకా ప్రగతిని సాధించాలి. ఇప్పటికీ మనం 'పుష్‌బటన్'' విధానాన్ని చేరుకోలేదు. అంటే మనం మేఘాలు లేకుంటే కృత్రిమ వర్షాలు పొందలేము. దానికోసం మనం కృషి చేయాలి.

కృత్రిమ వర్ష విధానం అపాయకరమనీ, దానివల్ల వాతావరణం చెడిపోయి అనారోగ్యానికి దారితీస్తుందని, అనుకోని అజాగ్రత్తలవల్ల అతివృష్టి సంభవిస్తుందని కొందరు వాదిస్తారు. వారి వాదన అసత్యం కాకున్నా, అభిలషణీయం కాదు. 'ధైర్యే సాహసే లక్ష్మీ'' ప్రకృతినే క్రమక్రమంగా వశపరుచుకుంటున్న మానవుడు తన ప్రయోగాలవల్ల దాపురించగల చిన్న సైజు అపాయాలను ఎదుర్కొనే శక్తి పొందలేకపోతాడనుకోవడం పొరపాటు. కనుక కృత్రిమవర్షాల విషయంలో జాగ్రత్త వహిస్తే, అవి మానవజాతికి సహకరిస్తాయి—ముఖ్యంగా వ్యవసాయ ప్రధానదేశమైన మనదేశానికి! ★



బలి పశువు

పి.వి.బి.ఎస్. మూర్తి

సీసాలోని విస్కీని అయిదు గ్లాసుల్లోను నింపుతూ అన్నాడు సంతోష్.

"పూవుకు తావి, కంటికి రెప్పలాగే మధువుకి మగువ తోడు లేక పోతే అందం లేదు గురూ! అయినా ఈ పార్టీ ఎరేంజ్ చేసినవాడివి, ఆ మాత్రం ఎరేంజ్ చెయ్యలేకపోవటం మన యూనియన్‌కే ఇన్‌సల్ట్ గురూ!"

"కరెక్ట్, వెరీ ఇన్‌సల్ట్ గ్రేట్ ఇన్‌సల్ట్ ఇంతవరకూ ఇలాటి పార్టీలు మన కలవాటు లేదు ఇప్పుడిలా అలవాటు చేసుకోకూడదు" అంటూ పెదాల దాకా పోనిచ్చిన గ్లాసును మగువ లేనందుకు నిరసనగా టేబిల్‌పై పెట్టేశాడు పాణి మిగతా ముగ్గుర్నీ చూసి, "ఫ్రెండ్స్ ఇలాటి పార్టీలో మీకేమైనా సంతృప్తి కలుగుతుందా? పురాణాల్లో దేవేంద్రుడు కూడా రంభా, ఊర్వశు లెవరూ ప్రక్కన లేకుండా మధువును సేవించాడా? అలాగే ఏరాజ్యంలోనైనా, ఏరాజైనా, ఏమంత్రయినా ఏ రాజకీయనాయకుడైనా మగువ ప్రక్కన లేందే పార్టీ జరుపుకున్నారా? ఆలోచిం

చండి, ఇలాటి పార్టీలెందుకు చేసుకుంటాం? వినోదానికి ఆడది ప్రక్కని లేకుండా ఏం వినోదం? ఆలోచించండి ఈ పార్టీ నేను మాత్రం అంగీకరించను ఈ విషయంలో సంతోష్‌తో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను వాడ్డుయూ సే మిష్టరానంద్?'' అని అన్నాడు

''కరెక్ట్ మేమూ ఈ పార్టీని అంగీకరించలేం ''

మిగతా ఇద్దరూ కూడా పెదాలదాకా పోనిచ్చిన విస్కీ గ్లాసుల్ని టేబిల్‌మీద పెట్టేసారు మళ్లీ వినోద్‌కుమార్‌కి అది ఒక రకంగా అవమానంగా అనిపించింది ఆత్మాభిమానం దెబ్బ తిన్నట్లుగా బాధ పడ్డాడు

''ఫ్రెండ్స్ ఒక్కసారి నా మాట వినండి కొన్ని కారణాలవల్ల మీ కోరిక నెరవేర్చ లేకపోయాను ఇవాల్టికిది కానీయండి ప్లీజ్ ''

''నో నో ఇఫ్ యూ డోంట్ మైండ్ మేం నిజం చెపుతున్నాం మాకేం రుచిలేదిందులో'' కళ్ళలోంచి ఎర్రని యవ్వనపు సెగలు కక్కుతూ అన్నాడు సంతోష్

''ఓ కే అలాగే కానివ్వండి జెస్ట్ హోఫెనవర్ టైమ్‌లో నేను మీ కోరిక తీరుస్తా '' అంటూ గ్లాసును పెదాల కానించి, గ్లాసులోని విస్కీని గడగడా త్రాగాడు. మిగతా ఫ్రెండ్స్‌ను చూస్తూ అన్నాడు మదన్

"ఏం సంతోష్ వాటీజ్ యువరోపీనియన్ అంతవరకూ వెయిట్ చేదామంటావా?''

"ఓ కే. నో నో వై అన్ నెసర్లీ లెటజ్‌స్టార్ట్ అవర్ పార్టీ. (డ్రింక్స్)'' అంటూ నలుగురు గ్లాసుల్ని ఛీర్సు తీసుకొని విస్కీని సేవించారు ప్రక్కనున్న సీసాలోంచి విస్కీని మళ్లీ గ్లాసులో పోసుకుని మంచినీళ్ళు త్రాగినట్లు త్రాగి గ్లాసు క్రింద పెట్టాడు సంతోష్

''మిష్టరానంద్, మీరు నాతో రాగలరా'' అన్నాడు వినోద్

''సంతోషంగా'' అంటూ చేతిలో గ్లాసును క్రిందపడేసి లేచాడు ఆనంద్

''మిష్టర్ వినోద్ ఆలస్యం చెయ్యొద్దు ''ఆకలి'తో ఉన్నాం'' అన్నాడు సంతోష్

సంతోష్ మాటలు వినిపించుకోకుండానే కారు దగ్గరకు వెళ్ళి తలుపు తీసి స్టీరింగ్ ముందు కూర్చున్నాడు వినోద్, ప్రక్కగా ఆనంద్ కారు రివ్వున దూసుకుపోయింది.

గ్లాసులో మళ్ళీ మందు నింపుకోబోతున్న సంతోష్ చేతులు సీసానలాగే వుంచేసాయి యాంత్రికంగా అతడి మస్తిష్కంలో ఆలోచనలు ముసురుకున్నాయ్.

'తనెవరు? తన తాహతేమిటి?

వీళ్లతో తనకు పరిచయాలేమిటి?

తన మాటల కంత విలువెందు కిస్తున్నారు వీళ్లు?

వీళ్లెవరికీ బాధల్లేవు, బెంగల్లేవు, బాధ్యతల బరువుల్లేవు ఒకడు కోట్లకు వారసుడు కాబోతున్నాడు ఒకడు కాబోయే మినిష్టరు కుమారుడు ఇకనేం? ఒక రాష్ట్రాన్ని తినొచ్చు ఒకరు సుగర్ ఫ్యాక్టరీ అధికారి ఇంకోడు కరెన్సీలను తయారు చేసుకోగలడు!



'హారతి' లో కృష్ణంరాజు, భారతి

వీళ్ళ తండ్రులు పదేసిమంది పెళ్ళాలకి మొగుళ్లు వీళ్లు పాతికమంది కౌతారు కాపోతే హైద్రాబాద్ నవాబుల్లాగా వందల మంది, వేలమందితో కులకగలరు తగలణ్ణీ వాళ్ళకేం ఖాతర్లేదు వాళ్ళ డబ్బు తరిగిపోదు వాళ్ళ మేడలు కూలిపోవు వాళ్ళ సంసారాలు నాశనం కావు వాళ్ల ఆస్తులు హరించుకుపోవు వాళ్లు తల్చుకుంటే కొండమీది కోతిని ఛ వాళ్ళని పుట్టించిన బ్రహ్మని పాదాక్రాంతుల్ని చేసుకోగలరు దేవేంద్రుడి పక్కలో శచీదేవిని లాక్కురాగలరు

మరి తను.

తనకేముంది? తనకి తండ్రి లేడు తండ్రి గడించిన ఆస్తి లేదు హోదాలు వలాయించడానికి అధికారం లేదు।

కాని—తన చుట్టూ ఆశలు నిర్మించుకొని, తననో గొప్పవాడిగా తయారు చేయాలని, అహర్నిశలు కష్టపడి డబ్బు సంపాదించే అక్కమాత్రం ఉంది।

మరి తను చేస్తున్నదేంటి?

తన అక్క ఆశలు నెరవేరేదెప్పుడు?

తనెందు కిలా దిగజారిపోతున్నాడు?'

''వాట్ వాట్ మిష్టర్ సంతోష్. వాటార్యూ థింకింగ్ ఎబౌట్? కానీ అప్పుడే ఏదో దిగులు కనిపిస్తోంది ముఖంలో పరీక్షలు దగ్గర పడుతున్నాయనేగా? నువ్వెప్పుడూ ఇంతే నాన్సెన్సు. చదువు చదువు వెధవ చదువు ఏం చదువులోయ్. ఏం విద్యాలయాలు మనవి? హైస్కూళ్ళు, కాలేజీలు, యూనివర్సిటీలు అన్నీ రాజకీయాలతో మురిగిపోయి.

ముక్కిపోయి వున్నాయి లెటిట్ బి స్మాష్. డోంట్ థింక్ ఆఫ్ దట్? నాన్ సెన్స్ కానీ '' అంటూ గ్లాసును మరి కొంచెం ముందుకు తోసిన చక్రపాణి మాటలకు మళ్లీ ఈ లోకంలో పడ్డాడు సంతోష్

చక్రపాణి మాటలలో ఎంతో యదార్ధం కనిపించిందతడికి.

'తనను తాను పూర్తిగా మరిచిపోవాలి!

తన కిప్పుడేం లోటు? తనకి పెద్దపెద్ద భవంతులు లేకపోయినా, ఆస్తుల్లేకపోయినా వాటికి వారసులైన స్నేహితులున్నారు తను కావాలన్నది తెచ్చి పడేసే కుబేరు లున్నారు మరి తనెందుకీ డర్టీ ఎట్మాస్ఫియర్ గురించి ఆలోచించాలి నో నో... వీల్లేదు ' అనుకుంటూ గ్లాసును నోటి దగ్గరకు తీసుకున్నాడు

* * *

కారు రోడ్డుమలుపు తిరుగుతోంది

జనం అక్కడక్కడ తిరుగుతున్నారింకా

చిన్నచిన్న చినుకులు ఉండి ఉండి పడుతున్నాయి మరో ఘడియలో వాన వచ్చే సూచనలని తెలియజేస్తున్నాయి దట్టమైన మేఘాలు. కళ్లను కప్పే కామంలాంటి చీకటి రోడ్డు నిండా లైట్లారి మళ్లీ వెలుగుతున్నాయ్.

''వినోద్ ఆలస్యం అయిపోతోంది ఎక్కడైనా బుక్ చేస్తే పోయేదిగా''

''నో. ఇవాళ నేననుకున్నంత మంచి పార్టీ యివ్వాలంతే ..లేకపోతే ఇంతైనాక నాకు గ్రేట్ ఇన్సల్ట్'' అంటూ పాంటు జేబులోంచి సిగరెట్ పాకెట్ని తీసి తానొకటి తీసుకొని, ఆనందకొకటి అందించాడు.

''గురూ! సంతోష్ తెచ్చిన వారికంటె యంగ్ లేడీని పట్టి తీసికెళ్లా లీరోజు. కాకపోతె వందలు వేలైనా తగలడనీ'' అంటూ కారుని మరో మలుపు తిప్పాడు

చినుకులు బట్టల్ని తడిపేటంతగా మారాయి

జనం చేరవలసిన చోటుకు చేరుకుంటున్నారు ఆతృతతో

కారు నెమ్మదిగా పోతోంది

టైము తొమ్మిదిన్నర దాటిపోతోంది

కారు మరో ఫర్లాంగు ముందుకు పోయింది వినోద్ కళ్లలో కాంతిరేఖ తళుక్కుమంది. కారు వెలుతురులో పాతికేళ్లు నిండినట్టుగా ముగ్ధమోహనంగా మెరిసిపోయే స్త్రీఆకారం తడిపిన బట్టలతో తెల్లటి పాలభాగాన తుమ్మెదల్లాంటి నల్లటి ముంగురులు. తామరాకు మీద నీటిబొట్టులా ముఖం మీద మెరసి పోతున్న వర్షపు చినుకులు దేవలోకం నుంచి వూడి పడిన దేవ కన్యలా, రంభలా, ఊర్వశిలా అందానికి ఆవయవా లొచ్చినట్లు ఆమె చేతిలో కొన్ని కాగితాలు

''ఆనంద్' గ్రేట్ పార్టీ '' అంటూ కారుని ఆమెకు ముందుగా తీసికెళ్ళి సడన్ బ్రేక్ వేశాడు ఆమె తప్పుకుంది కంగారుగా డోర్ తలుపు తీసుకొని ఇవతలికి వచ్చి. ''వాట్ మేడమ్ తడిసిపోతున్నట్టున్నారు కారెక్కండి ఎంతవరకో చెప్తే డ్రాప్చేస్తాను '' అన్నాడు వినోద్

''థాంక్సు అవసరంలేదు. నేను నడిచి

వెళ్ళిపోగలను '' అంటూ తప్పించుకొని వెళ్ళిపోబోయిందామె

''అనవసరంగా మొఖమాట పడిపోతున్నారు రండి మరేం భయపడనవసరం లేదు '' ఆనంద్ అన్నాడు చేతిలో సిగిరెట్‌నీ దూరంగా విసిరేస్తూ

''ప్లీజ్ నాకేం మొఖమాటం లేదు నన్ను పోనివ్వండి '' అంటూ చిరాకు, భయం మిళితమైన స్వరంతో అందామె

ఆమె కళ్ళల్లో, పులినోటికి చిక్కిపోబోతున్న మేకపిల్ల కళ్ళలోలాటి భయం

''రండి మేడమ్ సిగ్గుపడితే ఎలా?'' ఆమె చేతిని పట్టుకొని కారులోకి లాగి గట్టిగా తలుపేసి కారుని వేగంగా పోనిచ్చాడు ఆనంద్ ఆమెని రెండుచేతులతో గట్టిగా పొదివి పట్టుకున్నాడు నక్కనోట్లో సగం ప్రాణంతో గిలగిలా కొట్టుకుంటున్న కోడిపెట్టలా అరుస్తోందామె.

''వదలండి విడిచి పెట్టండి. ఏమిటీ రాక్షసత్వం?'' ఇంకా ఏవేవో

''ష్ గొడవ చేయకు '' ఒకచేత్తో డ్రైవ్ చేస్తూ, మరోచేత్తో ఆమె నోటిని గట్టిగా మూసాడు వినోద్

కారు చేరవలసిన చోటు చేరుకున్నాక గట్టిగా హారన్ నొక్కాడు అతడి కళ్లలో అవ్యక్తమైన ఆనందం ఏదో మహాద్భుతాన్ని సాధించిన వానిలా, భగవంతుణ్ణి తెలుసుకున్న భక్తునిలా, పొటాషియం సైనేడ్ రుచి చూసాక చావకుండా బ్రతికే వున్న సైంటిస్ట్‌లా, అతడి కళ్ళలో అవ్యక్తమైన ఆనందం!

కారు హారన్ గట్టిగా నొక్కాడు మళ్లీ
[illegible]

తగా గదిబయట కొచ్చారు

''మిష్టర్ చక్రపాణి హరియ
ఈమెని లోపలికి తీసికెళ్ళండి అ
అర్జంటు, ఇమ్మీడియట్ ఊఁ త్వ
కంగారుగా అంటున్నాడు వినోద్

రక్కుతోంది, తన్నుకుంటోంది
దానికి ప్రయత్నిస్తోంది అగ్నిలో
భంలా కొట్టుకుంటోంది, కేక వెయ్య
కుంటోంది కాని వారి కబంధ హ
ఆమె నోటిని గట్టిగా మూస్తున్నా
ఆమె నోరు నొక్కుకు పోతోంది

కొంత సేపటికి ఆమె స్పృహ కో
యింది. అంతా ఆమెను లోపలికి తీ
పోయారు కారు షెడ్‌లో పెట్టి వచ
వినోద్

''వాట్ మోహన్ పేరీజ్ ఎ
సంతోష్?''

''నో అతడికి తెలివి లేదిప్ప
డో సెక్సువై '' ఇంచుమించు ఆ
కూడా అదే స్థితిలో వున్నా తూలిపోత
శరీరాన్ని కొద్దిగా అదుపులో పెట్టుకుం
అన్నాడు.

''లేపండి త్వరగా ''

''తరువాత లేపవచ్చు ''

''దట్సాల్ ''

* * *

ఆమె జీవితం దగ్ధమైపోయింది

మోహపాశం ఆమెకు ఉరిత్రాడైంది

వారి కామ హోమంలోకి ఆమె
ధయిపోయింది

వారి కామ యాగానికి ఆమె బలి
పైంది'

* * *

'సంతోష్ సంతోష్ త్వరగా లే
డ్ డోంట్ మేక్ లేట్'' అన్నాడు
న్ అతడు చేసిన ఘనకార్యం
్యంగా చూడవలసింది సంతోష్. బద్ధ
వొళ్ళు విరుచుకుంటూ లేచాడు
ోష్ లేస్తూనే ''వాట్ వినోద్ వై
్య సో లేట్ '' అన్నాడు విసుగ్గా
చూసుకుంటూ

'నా లేటేం లేదు మేమంతా పార్టీ
ుకున్నాం మిగిలింది నువ్వే'' మదన
గాన్ అన్నాడు

'నిజంగా ఈ రోజు మనం అదృష్ట
ులం. ఇంతవరకూ అలాంటి సుందరిని
ు వుండవేమో'' వినోద్ మాటలు
ున్న అతణ్ణి ఏదో విద్యుత్తు లాటిది
ించగా ఒక్కసారి లేచి,

''నా లేటసలు లేదు. ఎక్కడ చూపెట్టండి'' అంటూ వినోద్ చేయి చూపిన దిశగా వున్న గదిలోని కెళ్ళి రెండు తలుపులని దభాలున మూసాడు

గదిలో పెద్ద మంచం మంచానికి తల వేపు, కాళ్ళ వేపు పెద్ద పెద్ద అద్దాలు మంచం మీద అందమైన అప్సరస. ముఖంమీద చిందర వందరంగా పడిన జుట్టు, అర్ధనిమీలిత నేత్రాలు, అర్ధ నగ్న శరీరం, అచేతనంగా ఆమె!

మత్తుగా ఆమె పక్కన చేరాడు


రెండు చేతులతో ఆమెను కౌగిట్లో చేర్చుకో బోయాడు

ఆమె నోసారి తీక్షణంగా చూసాడు.

అంతే!

అతను కౌగిలించుకో లేదు ఆమెను ముద్దు పెట్టుకోలేదు ఆమె మీదకి వొరగ లేదు తాకలేదు అలానే అలానే వుండి పోయాడు స్థాణువులా శిల్పంలా, కొయ్య బొమ్మలా

అతడి కళ్ళు చూసే శక్తి కోల్పోతున్నాయి అతడి నరాలు పట్టు సడలిపోతున్నాయి అతడి రక్తం గడ్డ కట్టుకు పోతోంది అతడిలో చైతన్యం నశిస్తోంది. అతడి బుర్ర తిరిగి పోతోంది గుండెల్లో లక్షలు, కోట్లు శూలాలు దిగిపోతున్నాయి నెత్తి మీద రాళ్ళ వర్షం కాదు పిడుగుల వర్షం అతడున్న చోట అలాగ పాతాళంలోకి చొచ్చుకు పోతోంది అతడి పైన ఆకాశం విరగబడి పోతోంది అతడిచుట్టూ వున్న మనుషులు, చెట్లు, పక్షులు, ప్రకృతి రంగుల రాట్నంలా గిర్రున తిరిగి




పోతోంది అతడి చుట్టూ ఎవరో గోతులు తవ్వుతున్నారు అందులో తన చేయి కూడా కలుస్తోంది. అందులోకే కూరుకు పోతున్నాడు అతడు. అతడి సంతోషం అతణ్ణి కాలుస్తోంది అతడి కామం అతణ్ణి దహిస్తోంది, అతడు చేసిన పాపాలు అతణ్ణి విరుచుకు తింటున్నాయి

మంటలు మంటలు అతడి చుట్టూరా ఎలా వున్నాడో, ఏం చేస్తున్నాడో, ఏమిటః తున్నాడో తెలియని అయోమయస్థితిఁ అతడు,

"అ క్కా!!!" దిక్కులు పిక్క టిల్లేలా భూకంపం వచ్చి చరాచర ప్రప చం పెద్ద రొదతో కూలిపోతున్నట్లు పిఁ గులు పడుతున్నట్లు పెద్దగా అతని గొంత

"భోగలాలసతకు అలవాటుపడి, కర్తవ్య నిర్వహణ మరచి కేవలం 'ఆనందం'_అది ఏ రకానిదైనా గాని_అనుభవించడమే కార్యక్రమంగా ఎందరో 'సంతోషి'లున్నారు తమవల్ల మరో వ్యక్తి చిత్రహింసకు గురి కాబడుతున్నప్పుడు_'తమవాళ్ళు' ఒకరెవరో అలాంటి పరిస్థితులలో చిక్కు కొంటే ఏమౌతుంది అన్న చిన్న ఆలోచన చాలు మనుషులు సంస్కార వంతంగా మారడానికి కాని 'కామం' కళ్ళు కప్పినప్పుడు ఆ మాత్రపు చిన్న ఆలోచనకూడా రాకపోవడం జరుగుతూంది మీ ఆనందంకోసం 'పరుల'ను హింసించే మహాశయులారా! ఆ 'పరుల'లో మీ వారుంటే మీరెంత బాధపడాలో ఆలోచించుకోనండి! అన్యాయాలకు పాల్పడ కండి స్వచ్ఛమైన జీవితం సాగించండి" ★



నేను చచ్చిపోతాను.''

''ఎందుకు?''

''ఎర్రశారీ అమ్మాయి నా వైపు కన్నెత్తి చూడటంలేదు.''

''ఎవరు? రాధ అని చెప్పావ్. ఆ అమ్మాయేనా?''

అవునన్నట్లు తల ఆడించాడు నారూమ్మేటు నూకరాజు.

కేస్టారియిల్ తాగినట్టుంది వాడి ముహం.

నిజంగానే చచ్చిపోయేటట్టున్నాడు.

ఇప్పుడే ప్రేతకళవాడి రూపాన్ని ప్పివేసింది.

''నువ్వు తొందరపడి చచ్చిపోకు. నేనున్నాను. రాధ పొగరు అణిచి నీ గాన్ని చేస్తాను. ఇది నిజం'' వాడికి ధైర్యం చెప్పాను.

కిరసనాయిలు బుడ్డిలా వెలిగింది వాడి మొహం.

కృతజ్ఞతతో నావైపు చూశాడు.

ఆ రోజునించే రంగంలోకి దిగాను.

ఎర్రగీతల షర్టు–బ్లూకలర్ వైట్ పాంటు–టక్ చేశాను. జుట్టును కర్లింగ్సు తిప్పాను.

రూమునించి బయటకు వచ్చాను.

రిక్షాపిలిచి ఎక్కి కూర్చున్నాను.

రిక్షా ముందుకుపోతుంది. వెనక్కి పోతున్నాయి ఆలోచనలు.

నూకరాజు రాధను ప్రేమించాడు.

మామూలుగా కాదు.

ఎవ్వరూ ప్రేమించలేనంతగా.

మరెవ్వరూ ప్రేమించుకోలేనంతగా.

చెట్టులో - పుట్టలో - గట్టులో రాధ రూపాన్ని చూసుకున్నాడు. మురిసి పోయాడు. సర్వం మరిచి పోయాడు.

కాని___

అంతా వన్ వే ట్రాఫిక్

రాధ అతన్ని ప్రేమించలేదు.

ప్రేమించినట్టు - నటించనుకూడా లేదు.

కనీసం చిద్విలాసంగానైనా నవ్వలేదు.

అదే నూకరాజు బాధ.

అతను చెప్పుకునే కన్నీటి గాథ.

అతని గుండెల్లో ఆరని జ్వాల.

దేవదాసువంటి, మజ్నూవంటి ప్రేమ దాసు ఇంతటి అవమానాన్ని భరించ గలడా? భరించలేడు.

రిక్షా బస్ స్టాప్ దగ్గర ఆగింది.

కిందికి దిగాను.

రిక్షా డబ్బులు చెల్లించాను.

బెల్లు మోగించుకుంటూ పోయింది రిక్షా.

బస్ స్టాప్ దగ్గర జనం చీమలపుట్ట.

వాళ్లలో నేనొకణ్ణి.

వాళ్ళలో రాధకోసం చూశాను.

కనిపించలేదు

నాకళ్ళు అటూ ఇటూ తిరుగు తున్నాయి.

ఎవరిముందు - ఎవరి వెనుక - ఎవరి పక్కనా-కనిపించలేదు రాధ.

రాలేదనుకున్నాను.

అనుకున్నాను. వెంటనే వచ్చింది- ఎటునించి వచ్చిందో తెలీదు.

నేను రాధను చూశాను.

కాని రాధ నన్ను చూడలేదు.

రాధ నాకెలా తెలుసని అనుకుం టున్నారేమో!

ఒకసారి నూకరాజు తన ప్రేయసి అని రాధను చూపించాడు.

పరీక్షగా చూశాను రాధ అందాన్ని-

చక్రాల్లాంటి కళ్ళు.

మిసమిసలాడే వొళ్ళు.

ఎర్రగా-బుర్రగా-అందంగా వుంది.

పొడిగా దగ్గాను.

నిజంగా దగ్గువచ్చి కాదు.

రాధ నావైపు చూడటంకోసం.

ఒక క్షణంసేపు చూసింది రాధ నా వైపు.

ఆ క్షణంలో-ఆ చూపులో-ఎన్నో భావాలు.

మళ్ళీ చూడలేదు.

చూడకూడదని కాదు - చూడాలని లేకకాదు-చూడాలనే చూడలేదు. అదే పనిగా చూస్తే నేనేమనుకుంటానో అని.-

గంగిరెద్దులా వచ్చి బస్ స్టాపుకు వంద గజాల దూరంలో ఆగింది పొడుగాటి నల్లబస్సు.

ఎవరూ దిగలేదు.

అలాగని దిగేవాళ్ళు లేరనికాదు.

ఎక్కేవాళ్ళు దిగేవాళ్లని దిగనివ్వ లేదు.

ముందు లేడీస్‌కు ప్రిఫరెన్స్.

రాధ ముందు ఎక్కింది.

తర్వాత మరో పెద్దమనిషి - తర్వాత ఇంకో చిన్నమనిషి.

తర్వాత మరికొందరు-ఆ కొందరిలో నేను-బస్‌లో ఎక్కాం.

బస్సులో ఇరుకు.

కొందరి మొహంలో విసుగు.

మరికొందరి మొహంలో వెలుగు.

స్పీడుగా పోతున్న బస్సుకు అడ్డంగా పరిగెత్తుకొచ్చిన గుడ్డికుక్క.

సడన్ బ్రేకుతో బస్సు స్టాపు.

పెద్ద కుదుపు-ఆ కుదుపుతో ఒకరి మీద ఒకరు.

ఒకరు తిట్టుకుంటున్నారు - మరొకరు నవ్వుకుంటున్నారు.

బస్సు ఆగకుండాపోతే బావుండు-బస్సు మళ్ళీ సడన్ బ్రేకుతో ఆగితే బావుండు-ప్రయాణీకుల ఊహలు.

రాధమీదకు ఒరిగాను.

ముంగురులు నా బుగ్గలకు రాచుకున్నాయి.

ఏదో పరవశం.-

చక్కని చక్కిలిగింత.

వింత పులకింత.

మళ్ళీ బస్సు కదిలింది.

ఈసారి మళ్ళీ ఆగుతుందనుకున్నారు కొందరు ఆశావాదులు.

వారి కోరిక నెరవేరలేదు.

ఆగవలసిన చోటే ఆగింది బస్సు.

ఈసారి ఎక్కేవాళ్ళకంటే దిగే వాళ్ళఫోర్సు ఎక్కువ.

దిగేవారందరితోపాటు రాధ, నేనూ దిగాం.

కొంపలంటుకు పోతున్నట్టు ముందుకురికింది బస్సు.

ఎవరిదారిన వాళ్ళు వెడుతున్నారు.

రాధ దారిన రాధ.

నాకు దారిలేదు. రాధ వెనకే నడిచాను.

కొంత దూరం నడిచింది వేగంగా రాధ.

నేనూ అంత వేగంగానూ నడిచాను.

ఉమెన్స్ కాలేజీ దగ్గరవుతూంది.

ఉన్నట్టుండి-

నడుస్తున్నదల్లా - వెనక్కి తిరిగి చూసింది.

క్రాపు సరిచేసుకుంటూ కాలరు సర్దుకున్నాను.

అక్కడే నిలుచుండి పోయింది.

పక్కకు వెళ్లాను-ఏం మాట్లాడాలో తెలీదు.

రాధ నవ్వింది.

ఆ నవ్వు-

నా గుండెల్లోకి కత్తిలా దూసుకు పోయింది.

నా తలమీద ఓ బుట్టెడు మల్లెపూలు కుమ్మరించినట్టుగా వుంది.

"మీరు ఎంతో అందంగా నవ్వుతారు" అన్నాను.

"మీరు అనవద్దు. నువ్వు అనండి."

ఉక్కిరి బిక్కిరయ్యాను.

"మీ పేరు?" వాలు చూపు విసిరింది.

"విష్ణుమూర్తి"

"అందమైన పేరు" "నా పేరు రాధ."

"నాకు తెలుసు."

"మీకెలా తెలుసు!" ముఖంలో ఆశ్చర్యం.

"మా ఫ్రెండ్ చెప్పాడు."

"మీ ఫ్రెండ్ ఎవరు?"

"నూకరాజు."

"అతనంటే నాకు ఒళ్లుమంట."

నాకూ ఒళ్ళుమండింది. కాని ఏమీ మాట్లాడలేకపోయాను.. వాడు రాధను అంత సిన్సియర్‌గా లవ్ చేస్తుంటే. ఇలా అంటుం దేమిటి?

ముందుకు అడుగువేస్తూ అన్నది_

"మీరంటే నా కిష్టం"_సిగ్గుతో.

కలో నిజమో అర్థంకాదు. రాధకు నేనంటే ఇష్టమా!

"సాయంత్రం పిక్చర్ కెడదాం. నాజ్ అప్సరకురండి. మీ రొక్కరే. నూకరాజును తీసుకురావద్దు."

చకచకా నడిచి వెళ్ళిపోయింది.

స్థాణువులా నిలుచుండిపోయాను.

చివరికి ఎప్పటికో_రూముకు చేరాను.

"ఏమైంది?" ఆత్రుతగా అడిగాడు నూకరాజు.

వాడికేం చెప్పాలో అర్థంకాలేదు.

"ఇంతవరకూ ఏం కాలేదు. నువ్వు తొందరపడి చచ్చిపోవద్దు"

వాడు మాట్లాడలేదు

ఎదురింటి కుంకుడు చెట్టుమీద వాలిన గుడ్లగూబను చూస్తున్నాడు.

ఎప్పటికో సాయంత్రమయింది.

త్వరత్వరగా డ్రెస్ చేసుకున్నాను.

"ఎక్కడికి బయల్దేరుతున్నావ్?" అడిగాడు వాడు.

"ఒక ఫ్రెండ్‌ను కలవాలి."

బయటకు వచ్చాను.

రిక్షా ఎక్కి పది నిముషాల్లో నాజ్ అప్సరకు చేరాను.

నేను వెళ్లిన పదినిముషాలకు వచ్చింది రాధ చిలకలా_

ఇద్దరం థియేటర్‌లోకి వెళ్ళాం.

"మీరెంతో అందంగా వుంటారు... మీ కళ్ళంటే నా కిష్టం" నా చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అంది రాధ.

ఏదో హాయి ఫీలయ్యాను. రాధ చేతిని గట్టిగా నొక్కాను.

"నువ్వు దక్కకపోతే చచ్చిపోతా నంటున్నాడు నూకరాజు" రాధతో చెప్పాలని నోటి చివరవరకూ వచ్చింది.

కాని చెప్పలేకపోయాను.

పిక్చరు బిగినయింది.

తెరమీద హీరో హీరోయిన్‌లు పాట పాడుకుంటూ ఒకరి కౌగిల్లో మరొకరు ఇమిడిపోతున్నారు__నలిగిపోతున్నారు_ వాలిపోతున్నారు _ కరిగి పోతున్నారు_ ఒదిగిపోతున్నారు.

అప్రయత్నంగా_

కాదు ప్రయత్నపూర్వకంగా_

రాధ నడుము చుట్టూ చెయ్యిని పోనిచ్చాను.

ఎవరైనా చూస్తారేమో అన్న ఆలోచన రాలేదు.

కాదు వచ్చింది.

ఆ ఆలోచనను తరిమి వేశాను.

తెరమీద హీరో_హీరోయిన్.

తెరముందు_నేను రాధ.

ఆ క్షణంలో నూకరాజు గుర్తుకు రాలేదు.

కాదు_గుర్తుకొచ్చాడు.

దీనంగా _ అతిదీనంగా _ దీనాతి దీనంగా_

ఎదురుగా నిలుచున్నాడు.

"నాకు అన్యాయం చేస్తున్నావ్_ఇది మిత్రదోహం" ఇంకా ఎన్నో అన్నాడు.

అయినా అవేవీ నాకు వినిపించలేదు.

వనిత తనంతట తానే వలచిన...

అవును. రాధ నన్ను వలచింది.

మనస్ఫూర్తిగా ప్రేమించింది.

తన హృదయాన్ని అర్పించింది.

తనువును సమర్పించటానికి సిద్ధంగా వుంది.

అటువంటప్పుడు తను రాధ ప్రేమను స్వీకరించటం-

రాధ హృదయాన్ని తన హృదయంతో జాతీయం చెయ్యటం-

ఎంతమాత్రం అన్యాయం కాదు.

అన్యాయం ఎందుకు కాదు?

నూకరాజు నేను ఎంతటి ప్రాణ మిత్రులం.

ఒకసారి నాకు పెద్ద జ్వరమొస్తే-

మూసిన కన్ను తెరవకుండా పడివుంటే-

తనని కంటికి రెప్పలా చూసుకున్నాడు నూకరాజు. తనకోసం విలపించాడు.

అన్నం, నీరు ముట్టలేదు.

అటువంటి నూకరాజుకు తను చేకూర్చే న్యాయం ఇదా?

పిక్చరు వదిలారు.

బయటకు వచ్చాం.

ఒక మలుపు దగ్గర ఇద్దరం విడిపోయాం.

విడిపోయేముందు రాధ నన్ను ముద్దు పెట్టుకుంది.

గేటు తోసుకొచ్చి రూము తలుపు తట్టాను.

తెరుమకోలేదు.

పైకి చూశాను. తాళం వేసి వుంది.

నూకరాజు ఎక్కడికి వెళ్ళాడు!

డూప్లికేట్ కీతో తాళం తీశాను.

లోపలకు వెళ్ళి లైటు వేశాను.

లైటు వెలుతుర్లో టేబుల్ మీద చిన్న కాగితం-దానిమీద ఏవో - అక్షరాలు.

చేతికి తీసుకున్నాను-

'మనసు బాగోక పిక్చరు కెళ్ళాను. అక్కడ రాధ-పక్కన మరో అతను. చూడలేక తిరిగొచ్చాను. బ్రతుకుమీద విరక్తి పుట్టింది. అందుకే నేను చచ్చిపోతాను.' —నూకరాజు.

రాధ పక్కన కూర్చున్నది నేనని నూకరాజుకు తెలీదా? లేక తెలిసే ఇట్లా రాశాడా?

ఛీ! తను ఎంతటి దుర్మార్గుడు-తన మూలంగా నూకరాజు ఆత్మహత్యకు సిద్ధపడ్డాడు. ఇద్దరు ప్రాణమిత్రులను విడదీసింది ఒక ఆడది-రాధ.

రాధ గుర్తుకొచ్చింది.

రాధ ఎంత అందంగా వుంటుంది! పెద్ద పెద్ద కళ్ళు-వెన్నెల నవ్వు. విడిపోయేముందు రాధ నన్ను ముద్దుపెట్టుకోటం గుర్తుకొచ్చింది. ఎంత పులకింత!

ఇప్పుడు నూకరాజు గుర్తుకురావటం లేదు. నా కనులముందు-రాధ.

ఒక్కనిముషంలో నా మెదడులో మారిపోతున్న ఎన్ని ఆలోచనలు?

నా మనసులో అలలుగా కదులుతున్న ఎన్ని భావాలు?

ఎప్పుడో "లింక్" చెప్పిన సామెత గుర్తుకొచ్చింది.

"హ్యూమన్ మైండ్ ఈజ్ లైక్ మంకీ-" ఇది నిజం. ★

కబుర్లు
చలసాని ప్రసాదరావు

"అసలు 'ఆర్ట్' అంటే ఏమిటి సార్?" అనడిగేడో పత్రికా విలేఖరి ఆర్ట్ ఎగ్జిబిషన్లో కలిసి!

సదరు ఆర్టెగ్జిబిషన్లో ఖరీదయిన కళాఖండాలెన్నో వున్నాయి. కొన్నింటికి గోల్డు, సిల్వర్ మెడల్లు వస్తే, మరి కొన్నింటికి అయిదేసి వందల రూపాయల కాష్ బహుమతు లొచ్చాయి.

"నాయనా మనం ఇప్పుడున్నదే ఆర్టు మధ్య మనచుట్టూ ఉన్న ఇవన్నీ కళాఖండా లని పిలువబడుతాయి. ఆర్టంటే ఇదే." అన్నాన్నేను ఆ అమాయకుడితో

"అలాగా, సార్! అయితే ఆర్ట్ అంటే ఇదేనన్న మాట! కానీ, సార్, నాకో సందేహం! ఇంతకీ ఆర్ట్ అనేది వున్నది ఈ బొమ్మల్లోనా? లేక వాటి ఫ్రేముల్లోనా?" అనడిగేడతను మరింత అమాయకంగా!

నేను ఆలోచనలో పడిన మాట నిజం. ఆర్ట్ క్రిటిక్ అని నాకున్న బిరుదును ఎవరేనా ఊడ పీక్కుపోతారనే భయం ఉన్నా ఈ నిజం ఒప్పుకోవాల్సిందే! కొంత కాలంనుంచీ ఆర్ట్ ఎగ్జిబిషన్లు చూస్తూంటే అడపా దడపా నాకీ అను మానం వస్తూనే వుంటోంది. కొందరు ఫ్రేములు తయారుజేసే కార్పెంటర్ కళాకారుల్ని గురించి వాకబు చేయకుండా వుండలేక పోయాను కూడా.

వెనకో గొప్ప చిత్రకారుడు తన బొమ్మల ప్రదర్శనం బ్రహ్మాండంగా ఏర్పాటుచేసి గవర్నరుచేత ఘనంగా ప్రారంభోత్సవం చేయించాట్ట. ఆ తర్వాత గవర్నరుగారికో "మాస్టర్ పీస్"ను బహూకరించాట్ట అది జరిగిన నెల రోజులకు గవర్నరుగారి సెక్రటరీ ఆర్టిస్టుకు అఫిషియల్గా థాంక్స్ తెలుపుతూ, "మీ అమూల్యమైన కళాఖండం గవర్నరుగారి ప్రైవేట్ రూంలో ప్రముఖంగా వ్రేలాడదీయబడినదని తెలుపుటకు సంతసించుచున్నాను" అని రాశాట్ట.

అందుకు మన చిత్రకారుడు పొంగిపోయి ఓ రోజు చూసి వద్దామని వెళ్లాట్ట. తీరా చూస్తే తన పెయింటింగుకు బదులు కీర్తిశేషురాలైన గవర్నరుగారి తల్లి ఫోటో

ఉందట అక్కడ. "ఇదేమిటి సార్?" అని సెక్రటరీ నడిగితే "అవునూ! ఆ ఫ్రేం మీదే గదా" అన్నాట్ట ఆ కళాభిమాని.

ఈ కథ నా మిత్రుడికి వివరించేను. "అయ్యో! ఈ నాడు మన కళను గురించి సాధికారంగా చెప్పగల వాళ్లు గవర్నర్లూ, మంత్రులూ, వారి సెక్రటరీలూ మాత్రమే. కనుక సదరు గవర్నర్ సెక్రటరీ నిర్ణయం ప్రకారం చూస్తే ఫ్రేముల్ని అంత తేలిగ్గా తీసెయ్యలేం గదా!" అన్నాను.

విలేఖరుడు తలూపేడు. "సరే గానీ, సార్! లలిత కళలు అంటే అర్థం ఏమిటీ?" అనడిగాడు.

"మనువో, మరెవరో గానీ రాసేరు చతుష్షష్టి కళలున్నాయని! వారి లెక్క ప్రకారం కన్నపు దొంగతనాలు, జేబులు కొట్టటం, ఖూనీలు చేయటం, పేడ పిస కటం, పిడకలు చెయ్యటం లాంటివన్నీ లలిత కళలే."

"ఎవడండీ, ఆ రాసిన వాడు? మనం లలితకళా అకాడమీలు పెట్టుకుంటామని తెలిసే రాశాడా అలాగా?"

"వాడు చచ్చి చాలా కాలం అయిం దిలే! సాహిత్య అకాడమీని అడిగితే అడ్రసు దొరకొచ్చు. వాళ్ల బీరువాల్లో అతని పుస్తకాలు కూడా ఉండొచ్చు!"

విలేఖరుడు ఆలోచనలో పడ్డాడు. "ఒకటి కావచ్చునండీ! లలిత కళా అకాడ మీలయినా, మోటు కళా అకాడమీలయినా చేసే ఘనకార్యం గవర్నమెంటు ఖజానాకు కన్నంవేసి, ఆశ్రితుల జేబులు నింపటమే గదా! అందుకని ఆయనగారు ముందు చూపుతోనే అలా రాసి ఉండవచ్చు అన్నాడు.

ఆ తర్వాత మే మిద్దరం అక్కడి కళాఖండాలను 'పరిశీలనగా' చూసి ధన్యులం, సంస్కారులం కావటం అనే కార్యక్రమంలోకి దిగాం. ఓ చోట 'గోల్డ్ మెడల్' అనే లేబిల్ తగిలించి వుంది. కానీ, అక్కడ ఏ బొమ్మాలేదు "ఇదేంటి సార్! ఈ గోడకు గోల్డ్ మెడల్ ఇచ్చినట్లు న్నారు?" అనడిగేడు. మా విలేఖరి మిత్రుడు

నేను చాలా జాగ్రత్తగా గోడను పరి శీలించేను. దానికి అక్కడక్కడా కొన్ని కన్నాలున్నాయి కొద్దిగా సిమెంటు పెచ్చులు కూడా ఊడివున్నాయి బహుశా ఆ కన్నాల్లో ఏదేనా గొప్ప అర్థం వుండి వుండవచ్చునని ఆలోచించసాగేను. ఎందు కంటే, లోగడ ఓ అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శనానికి హాజరయ్యేను. అందులో పేరు మోసిన ఓ ఇటాలియన్ ఆర్టిస్టు పెయింటింగ్ వుంది. దానిధర పదిహేను వేల రూపాయలు. ఎవరో బ్లాక్‌మనీ దండిగావున్న కళాభిమాని దానిని కొనే శాడు కూడా. ఆ పెయింటింగులో రంగులూలేవు, బొమ్మాలేదు. ఓ గోనె పట్టాకు ముప్పయ్యారు కన్నాలుపొడిచి, అందమైన ఫ్రేములో బిగించాడా ప్రపంచ ప్రఖ్యాత కళాకారుడు. అదేమిటంటే, గంటన్నర ఉపన్యాసం ఇచ్చి నోళ్ళు మూసేడు. ఈ గోడకూడా ఆ బాపతు కళా ఖండమే గావచ్చు ననుపించింది.

నేనలా తలకాయను అన్ని విధాలా

వంచి ఆ గోడను పరిశోధిస్తూంటే ఓ కళా ఖండం లాంటి పిల్ల వచ్చింది ఈ గోల్డ్ మెడల్ వచ్చింది నాకేనండీ!'' అంది పరి చయం చేసుకుంటూ!

''అద్భుతం! ఈ కన్నాలు చెక్కటానికి మీరు చాలా శ్రమపడి ఉంటారు!'' అన్నాడు మా విలేఖరుడు

''కన్నాలేమిటీ?'' అందావిడ'

గోడను చూపించేన్నేను

తెల్ల మొహం వేసి, ఆ తర్వాత పైకి చూపించిందావిడ.

పై కప్పుకు ఓప్లాస్టిక్ ముక్క వ్రేలాడ దీసి ఉంది. ''ఇదేనండీ, నాశిల్పం! దీనికే గోల్డ్ మెడల్ వచ్చింది ఫోటోగానీ కావా లండీ?'' అందావిడ బ్యాగ్ తెరుస్తూ

మేమిద్దరం ఏడుపు ముఖాలు పెట్టాము నావిలేఖరి మిత్రుడు నా వంక కొరకొరా చూసేడు నేను తమాయించుకున్నాను. ''కామ్రేడ్! అలా చూడకు' కళ అంటేనే సృజనాత్మక ప్రతిభామిశ్రితం అని అర్థం నీ జన్మలో ఎన్నడేనా ఇలా వ్రేలాడ దీసిన ప్లాస్టిక్ ముక్కను చూశావా? ఇలా వ్రేలాడదీసి అకాడమీ గోల్డ్ మెడల్ సంపాదించ వచ్చని నీకు ఎన్నడేనా తట్టిందా? నీకూ, నాకూ రాని అయిడియా ఈవిడకు వచ్చింది గనుకనే ఈవిడ నిజ మైన కళాకారిణి!'' అని ఉపన్యాసం ఇచ్చే న్నేను, నా ఆర్ట్‌క్రిటిక్ బిరుదాన్ని నిలబెట్టు కోవటం కోసం.

మా వాడు ఏమనుకున్నాడో గానీ, మారు పలకకుండా సదరు సుందరాంగి మృదు హస్తాలతో అందించిన ఆ ప్లాస్టిక్ ముక్క తాలూకు ఫోటో తీసుకుని థాంక్స్ చెప్పేడు.

ఈసారి 'సిల్వర్ మెడల్' అనే లేబిల్ ఉన్న చోటికి చేరాం అక్కడ బొమ్మ ఏదీ లేదు గానీ పెద్ద పెద్ద మీసాలూ, జుట్టూ, చెంపలూ వగైరాలున్న ఓ దృఢకాయుడు మాత్రం వున్నాడు. అతని నెత్తి మీద గోడకు 'సిల్వర్ మెడల్' అనే లేబిల్ అతి కించి వుంది.

మా విలేఖర మిత్రుడు ప్రశ్నార్థకంగా నావంక చూసేడు. మరు క్షణం నేను ఆర్ట్ క్రిటిక్‌ననే విషయం గుర్తుకొచ్చింది నాకు. ''చూడు కామ్రేడ్! మన అకాడ మీలు కళను కనిపెట్టి పైకి లాగటంలో ఆరితేరిన ఘటాలు ప్లాస్టిక్ ముక్కలు వ్రేలాడదీసి నందుకు గోల్డ్ మెడల్ ఇవ్వగా లేనిది, మనిషినే తీసుకొచ్చి నిలబెడితే ఇవ్వకుండా ఎలా చెప్పు అయినా ఈ వస్తాదుగారు సజీవ కళాఖండం గదా! ఆ మీసాలూ అవీ అలా కళాత్మకంగా పెంచా లంటే ఎంత టాలెంట్ ఉండాలో ఆలో చించు ఈ కరువు రోజుల్లో ఆ కండలూ, దండలూ పెంచి పోషించాలంటే ఎంత ఖర్చో ఆలోచించు'' అన్నాన్నేను.

మా విలేఖరుడు అతన్నేదో అడగబో తూండగా ఇంతలో గైడ్ దయచేసేడు. ''వీరు ప్రఖ్యాత శిల్పి దారాసింగ్ గారు సిల్వర్ మెడల్ వచ్చిన వీరి కళాఖండం లోని విశేషం ఏమంటే '' అంటూ క్రిందికి చూపించేడు.

ఆత్రంగా చూసిన మాకు నేలమీద సదరు దారాసింగ్‌గారి కాళ్ళ దగ్గర్లో ఓ

౦డు చాక్‌పీసులు కనుపించేయి. వాటి ముందు "నా శిల్పం" శిల్పి దారా ౦గ్ అనే లేబుల్ వుంది.

మా విలేఖరుడు "ఇదా! శిల్పమా! నికా! సిల్వర్ మెడలా?" అని గుండు బ్బ తిన్నవాడిలా బెదిరిపోతూ అడిగేడు.

దారాసింగ్ మా వంక కోపంగా హూసేడు. "మీరీమధ్య ఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ ఆర్ట్ ఎగ్జిబిషను చూశ్లేదా? ంటి?" అని గర్జించేడు.

నాకు అర్థమయింది. అందులో అచ్చం లాంటిదే ఓ చాక్‌పీస్ కళాఖండం ఉంది. ప్రపంచ ప్రఖ్యాత శిల్పిది. అయితే మన కళాకారులు అంతర్జాతీయ స్థాయి నందు సంటున్నారన్న మాట.

అక్కడ్నుంచీ మరో ప్రైజు వచ్చిన పెయింటింగు దగ్గరకు వెళ్లాం. మా వాడు నేల మీదా, పై కప్పునా ఏదో వెతుకు తూంచే అర్థమై వాణ్ణి ఆపేను. "నాయనా! మన కెదురుగా వున్నదే కళాఖండం" అని వేలితో గోడనున్న పెయింటింగును చూపించేను.

గైడు దయ చేసేడు. "ఈ కళా ఖండంలో వున్న విశేషం ఏమిటంటే, చూడండి సార్, ఇక్కడ ఎద్దు తలకాయలా కనబడుతూందే ఇది పికాసో చిన్నప్పుడు వేసిన ఎద్దు తలకాయలా లేదూ...." అంటూ వివరించుకు పోతూండగా ఓ బెల్ బాటమ్ కళాకారుడు వచ్చి పడ్డాడు. 'నాన్సెన్స్! అది ఎద్దు తలకాయ గాదు, పురం తలకాయ!" అని సవరించేడు.

"నా తలకాయ పగిలి పోతోంది మేడ్!" అని నన్ను బయటకు లాక్కు పోయాడు మా విలేఖర మిత్రుడు. ★

ఇందిరాగాంధిపై హేమామాలిని గెలుపు!



ఇటీవల ఉత్తర భారత దేశంలోని ఒక కాలేజి విద్యార్థులను, వివిధరంగాల్లో తమ అభిమాను లెవరో ఎన్నుకోమంటూ ఒక ఎలక్షన్ జరిగింది. ఆ ఎలక్షన్ రిజల్ట్సు ప్రకారం వారు అత్యధికంగా అభిమానిస్తున్న సినీతారగా హేమామాలిని 1228 ఓట్లు సంపాదించగా, అత్యధికంగా అభిమానించే రాజకీయనాయకురాలిగా ప్రధాని ఇందిరా గాంధీకి కేవలం 372 ఓట్లు మాత్రమే వచ్చాయట!



జో౧ వి



ఇదీ భారతం లేక మెంగివిక్టోటీకథ

మాదిరెడ్డి సులోచన

భారతం అనగానే వేదవ్యాసుడు వ్రాసినదాన్ని ఈవిడ రాయటం ఏమిటని విసుక్కోకండి, నేను రాస్తున్నది మన భారతం, శ్రీమతి గాంధీ పరిపాలించే రత్నగర్భను గూర్చి.

భారతదేశంలో మధ్యతరగతి ప్రజలకు దగాపడి పరువు కాపాడుకోవాలని పరాయి జరిగే న్యాయాలు చూసి, సంతోషించి, దేశం వెళ్ళి ఓ అయిదారు సంవత్సరాలు

విశ్రాంతగా అంటే, కత్తీలు, కుట్రలు, మోసాలు, వేషాలు, అరాచకాలు, ఆచరణ లేని ఆదర్శాలకు దూరంగా ఉండి సుఖపడి పోయింది శారద, శారదకు సెంటిమెం ట్లున్నాయి. 'ఏదేశ మేగినా యెందు కాలి డినా' అనే చరణం గుర్తుంచుకున్న చాద స్తపు ఇల్లాలు, మావాళ్ళు, మీవాళ్ళు అంటూ భర్త మెదడు తొలచి, పోరి మాతృ దేశం వచ్చింది, ఏమాట కామాటే చెప్పు కోవాలి. కొందరి మొగవారిలా చలపతి కూడా భార్య కన్నీటికి కరిగిపోయే మనిషే


మాతృదేశంపై యెన్నెన్నో ఆశలు పెట్టుకుని, కన్నతల్లి ఒడిలోకి వెడుతున్నా మన్న సంతోషంతో వచ్చినవారికి, మాతృ దేశం సవతల్లిలా దర్శన మిచ్చింది. సవ తల్లంటే, ఈమధ్య ఏదో సినిమాలో చూశామే జమునను - అలాంటి సవతల్లి కాదు. అచ్చు బాలనాగమ్మ కథలోని మాణి క్యాల దేవిలాంటి సవతల్లి, సూర్యకళ లాంటి సవితల్లి దంపతు లిద్దరూ తోలు చెప్పులు, రబ్బరు చెప్పులు అరిగేదాక, విదే శాలలో సంపాదించిన డబ్బు కరిగేదాక ఆఫీసుల చుట్టూ తిరిగారు. అసలు సంగతి చెప్పనే లేదు కదూ, తోకముందు, తల వెనక్కి చేసి చెప్పటం నూతన విధానము, మరేం బెంగపెట్టుకోకండి ఆ ఇద్దరు దంప తులు సాక్షాత్తు విద్యాశాఖలో ఉపాధ్యాయు లుగా పనిచేస్తూ, ప్రభుత్వము వద్ద 'లీవ్' పొంది వెళ్లారు,

"అయ్యా నా పరిస్థితి ఇది" అని చెబితే ఫుట్‌బాల్‌ని తన్నినట్టు తన్నారు. డి. ఇ ఓ ఆఫీసుకు వెడితే, డి. పి. ఐ. కి అన్నారు. డి. పి. ఐ కి వెడితే మినిష్టరీకి వెళ్ళమన్నారు. అక్కడికి వెడితే మళ్ళీ డి. ఇ. ఓ కి వెళ్ళమన్నారు. ఈ ఆఫీసులచుట్టూ తిరిగినన్ని సార్లు, ఏ మందిరం చుట్టు తిరి గినా, రాతిదేవుడు కరిగి, కన్నీరుగా పారి కనికరించే వాడేమో! మన అధికారులు మాత్రం పోతపోసిన విగ్రహాల్లా కుర్చీ లలో కూర్చుని, యెదుటి కుర్చీ వచ్చిన వాడికి కాదు, నా హోదా తెలుపటాని కన్నట్టు, అచ్చు ఇంగ్లీష్‌లోనే మాట్లాడు తారు. ఈ ప్రదక్షిణలు జరుగుతుండగానే, సలక్షణంగా ఆంధ్రోద్యమము ప్రారంభము అయింది దాంతో దంపతులు ప్రదక్షిణలు ఆపి విశ్రాంతి తీసుకున్నారు. రేపు అన్నది అతి భయంకరంగా కనిపించింది. కూర్చుని తింటే కొండలు కరుగుతాయే అదే తరు ణంలో ఓ మిత్రుడు, మంచి వార్త చెప్పి వారికి ఉపశమనము కల్గించాడు, ఏదో కాలేజిలో ట్యూటర్‌పోస్ట్ ఖాళీగా ఉందట. టెంపరరీట "టెంపరరీ అయినా నష్టం ఏముంది! లేనత్తకంటే గుడ్డి అత్త నయ మన్నారు."

మిత్రుల సలహా సబబు అయిందే, కాలేజివారు కోరిన అర్హతలూ, యోగ్యతలూ శారదకే ఉన్నాయి. ఆమె అప్లై చేసింది కాలేజిలోని అధ్యాపకులనంతా ఆమె యెరు గును. ఈ వార్త విన్న మరో మిత్రుడు నవ్వాడు "ఇంటర్‌వ్యూకు యెందుకు వెడతారు?"

"ఏం?"

"మీ కింకా తెలియదా? స్వతంత్ర భారతం రజతోత్సవ సందర్భంలో కొన్ని పదాలకు నిర్వచనం మారింది,



ఇంటర్‌వ్యూ —ఒక వ్యక్తిని నల్గురు వ్యక్తులు జూలో జంతువుతో కాలక్షేపం చేసినట్టు చేయటం. (అప్పటికే కాండిడేట్ సెలెక్ట్ అయ్యాడు కాబట్టి).

విప్లవము.—నీ కున్నది పంచిపెట్టు (గొంతు చించుకుని) నా కున్నది దాచుకుంటాను మనవలకు, మనవరాళ్ళకు (రహస్యంగా).

విశాలభావం —నీ భార్య షేక్ హాం డివ్వాలి, నా భార్య పరదాలో ఉండాలి.

భాషాభిమానం —ఆంగ్లంలో తెలుగు భాషను పొగడాలి, తెలుగు మాట్లాడే వారిని చిన్నచూపు చూడాలి

"అబ్బబ్బ ..ఇకచాలు బాబూ" అన్నది శారద నవ్వుతూ.

"సోషలిజమ్, ఆదర్శం మిగిలి పోయాయి..."

"తరువాత వింటాను" అన్నది. దేశంలో జరిగిన అభివృద్ధి శారద చూడదలుచుకో లేదు.

టంచన్‌గా పదిగంటలకుఇంటర్‌వ్యూకు వెళ్ళింది ఓ పదిమంది కనిపించారు, అందరి చేతుల్లో సర్టిఫికెట్లు వగైరా కనిపించాయి కాబట్టి అభ్యర్థులే అనుకుంది.

"ఇలా రండి" ఓ తెలిసిన ముఖం పిలిచింది పక్కకు.

"ఏమిటండీ?"

"ఇంటర్‌వ్యూకే వచ్చారా?" రహస్యం అన్నట్టు అడిగింది.

ఆమె శారదకు బి.ఏ. లో క్లాసుమేటు. ఇప్పుడా కాలేజిలో క్లర్క్‌గా పనిచేస్తుంది.

"అవును. తప్పు కాదే," అన్నది శారద.

"అబ్బ తప్పని అనటం లేదు. ఆ పోస్టుకు కాండిడేట్ నిర్ణయింపబడే ఉంది. ఇది నామినల్ ఇంటర్‌వ్యూ."

''యెవరయినా మినిష్టర్ కూతురా?''

''మన లెక్చరర్‌లు మినిష్టర్‌లకు తీసి పోలేదు. ఒక లెక్చరర్ గారి మరదలట'' అని యెవరన్నా చూస్తున్నారేమో నని అటు, ఇటు చూచి వెళ్ళిపోయింది. శారదకు పౌరుషంలాంటిది వచ్చింది. వారు ఏమడుగుతారో చూద్దాం, అని ఉండి పోయింది.

తన పేరు రాగానే వెళ్ళి అడిగిన వాటికి జవాబులు చెప్పింది. అంతా పరిచయస్తులే కదా ఆమెకు బాగా తెలుసు, కొకాలతో హోదాల్లో ఉన్నారే తప్పితే అందులో ఏ ఒక్కరూ తనకంటే అర్హతలు, యోగ్యత లున్నవారు కారని. శారద ఆశించని విధంగా మర్నాడు ఆమెకో ఉత్తరం వచ్చింది. 'ఏకగ్రీవంగా నిన్నే యెన్నుకున్నాము. సోమవారమునుండి పనిలో చేరవచ్చు.'అని ఉంది. ఆమె ఉత్సాహము అంతా ఇంతా కాదు, చలపతి వచ్చేవరకు ప్రాణాలు బిగబట్టి ఇంట్లోకి బయటికి తిరిగింది 'అబ్బ ఏం మనిషియన ఏదయినా సంతోషవార్త చెబుదాం అంటే మాయం అవుతారు. ఆఫీసులన్నీ మూసే ఉన్నాయి కదా ' విసుక్కుంది. ప్రక్కవారితో చెబితే 'మీ కెందుకండీ ఉద్యోగం' అంటారు. ఫారిన్ వెళ్ళగానే మనల్ని మెచ్చి కొట్లు, లక్షల రూపాయలు ఇస్తారని వారి ఆలోచన. మనవారి ఊహలు చంద్రమండలము దాటుతున్నా, ఆలోచనలు మాత్రం అట్టడుగునే ఉన్నాయ్ 'మీ కెందుకు ఉద్యోగం' అనిపించుకో లేక ఊరుకున్నది. సాయంత్రం నిట్టూరుస్తూ వచ్చాడు చలపతి.

''మన ప్రభుత్వానికి బుద్ధి లేదు.''

''మనకున్నదా? ఉంటే హాయిగా ఉన్న ప్రాణం కష్టపెట్టుకుంటూ ఈ ఊరు వస్తామా?'' అన్నది శారద.

''రేపు వెళ్ళి ప్రభుత్వానికో సలహాదారుడు వచ్చాడుగా అతన్ని కలుస్తాను.''

''నాకా ట్యూటర్ ఉద్యోగం వచ్చింది, నీతి, నిజాయితీ ఇంకా నిలిచే ఉందండీ'' సంతోషంగా చెప్పింది,

''నాకు కనిపించడం లేదు ''

''నేను కాస్త సన్నగా ఉంటే మీకు కనిపించేదాన్నే కాదు, అవ్వా అందరూ యెంత భయపెట్టారు ఇంటర్‌వ్యూలో సరియైన జవాబులు చెప్పక, లేనిపోని పుకార్లు పుడుతాయి '' శారద ధీమాగా జవాబు చెప్పింది పూర్ లేడీ, తన అర్హత చూచి ఇస్తున్నారని భ్రమ పడింది

''ఏమిటండీ, శారదగారూ, చాలా సంతోషంగా ఉన్నారు?'' కొందరు స్నేహితులు వచ్చారు వాళ్ళేదో ప్రోగ్రాము పెట్టుకున్నారు దాంట్లో శారదను పాడమని కోరారు శారద అడపా, దడపా రేడియోలో పాడుతుంది ఆ రేడియో స్టేషన్‌లో కూడా భారతదేశంలో ఉన్నన్ని పాలిటిక్స్, కులతత్వము. వాళ్ళు పిలిచేది సంవత్సరాని కోసారి ఇచ్చే రెమ్యూనరేషన్ రిక్షా చార్జీలకే సరిపోతుంది 'పాట పాడి సంపాదిస్తున్నా ఉద్యోగం యెందుకు అంటారు అతి తెలివిపరులు స్నేహితులు అసలు విషయము తెలుసుకుని పార్టీ ఇచ్చేదాక వదలలేను. మరు రోజు చక్కగా ముస్తాబై కాలేజికి వెళ్ళింది. అది కాలేజిలా

లేదు కురుక్షేత్ర నాటకంలో, ధృతరాష్ట్రుడు భీమున్ని చంపాలని, స్తంభం విరిచిన సీన్‌లా ఉంది

"ఏం జరిగింది" శారద అక్కడున్న ప్యూన్‌ను అడిగింది

"మొన్న జరిగిన ఇంటర్‌వ్యూ బోగస్ అంటున్నారమ్మా పిల్లలు అల్లదేం తప్పులే, సుందరం సార్ ఎగదోసిండు"

"సుందరం సారా? ఆయ నెవరు?"

"ఆయన ఇక్కడ పనిచేస్తాడు? అమ్మా ఆయన మరదలికి రావాలని పెళ్ళి చేసుకుంటాడని అంటారు

శారదకు బుస్సున రోషం ముంచుక వచ్చింది

' విద్యార్థులకు అంత అనుమానముంటే వాళ్ళముందే కానిస్తే పోలే ఇంటర్‌వ్యూ" స్ప్రింగ్‌డోర్ తీసి, ప్రిన్సిపాల్ గదిలోకివెళ్ళి అదేమాట అన్నది అక్కడ

ఇంటర్వ్యూ కమిటీ మెంబర్స్ కూడా ఉన్నారు

“అదే వీళ్ళకు నచ్చ చెబుతున్నాము, అతని పిచ్చిగాని ఆ పిల్ల రెండో స్థానము కూడా ఆక్రమించలేదు ” ఒకరు అన్నారు

“ఆక్రమించ లేదనే కాదయ్యా విద్యా స్థలను రెచ్చ గొట్టింది” ఇంకొకతను అన్నాడు

“మీరు నాల్గురోజులు ఆగి రండమ్మా కాలేజి అడ్వయిజరీ కమిటీని కనుక్కుంటాను అది కాక ప్రభుత్వ అనుబంధ కళాశాల, వైస్ చాన్స్లర్‌కు కూడా తెలుపుతాను ” అన్నాడు ప్రిన్స్‌పాల్ సరేనని శారద బయటికి వచ్చేసింది బయట నిలబడి వీరిసంభాషణ అంతా వింటున్న సుందరం, పళ్ళు పట, పట కొరికాడు

“నా కొలీగ్స్, నాకు అవసరమైనప్పుడు సాయము చేస్తానని మాటిచ్చి మరిచిపోయి, యోగ్యతలు, అర్హతలు అంటారా అదీ, చూస్తాను ” చర, చర తన గదికి వెళ్ళాడు ఆలోచనకో పడ్డాడు సుందరం యోగ్యత, అర్హత అంటే అసయుకే ముప్పు ఆతనికి బ్రహ్మాండమైన ఆలోచన తట్టింది అతని ముఖం కలువ రేకులా విచ్చుకుంది ‘వాంబేహాల్వా’కి వెళ్లి ఓ కె జి మంచి కలాకంద్ పేక్ చేయించాడు, నాల్గు గజాల కదంబ మాల కొన్నాడు, సరాసరి కాలేజి కార్యదర్శి ఇంటికి వెళ్ళాడు గంగా, భాగీరధీ సమానురాలయిన, కార్యదర్శి శ్రీమతి చేతికిచ్చి, సాష్టాంగ నమస్కారం చేశాడు

“శుభమే కల్యాణ ప్రాప్తిరస్తు” అన్నది ఆమె

“ఆయన లేరా అమ్మా? ”

“అలా వాక్‌కు వెళ్ళి నట్టున్నారు, కూర్చో నాయనా

కూర్చున్నాడు. చుట్టూ కలయ చూశాడు

"ఏమిటి బాబూ అలా చూస్తున్నావ్?"

"ఇల్లెంత నీటుగా పెట్టారండీ మీరు రోజూ మా అమ్మతో మీ మాటే అంటా నండీ మీరు ఆ రోజు పెట్టారే పాల కాయలు, అమ్మ పాతిక సార్లయినా చేసింది కుదర లేదు," అన్నాడు. అలాగే వారి పిల్లల గుణ, గణాలు పొగిడాడు. కుక్క విశ్వాశాన్ని పొగిడాడు ఇంతలో కార్యదర్శిగారు రానే వచ్చారు

"నమస్కారం సర్"

"నమస్కారం ఏమోయ్ లెక్చరర్ వయ్యాక రావటం ఇదే ఏమిటి విశేషం" కూర్చున్నాడు.

"ఏదో దమ దర్శనము చేసుకుందా మని" నసిగాడు యెవరో రావటం, పోవ టం రాత్రి తొమ్మింది అయింది

"మీతో చిన్న విషయం చెప్పాలని వచ్చాను సార్" విషయమంతా చెప్పాడు "అవిడకు ఉద్యోగం చెయ్యాల్సిన పని లేదు విదేశాలలో సంపాదించుకు వచ్చారు, రేడియో ఆర్టిస్ట్"

"ఆబ్బా. చాల్లేవయ్యా ఫారిన్ ఉద్యో గం కంట్రాక్టర్ పని అనుకున్నావా?డబ్బు సంపాదించినా, మానివాపనికి మాలిన డాబు సంపాదిస్తారు ఇంతకూ ఏమిటంటావ్?"

"ఏం లేదు సార్ మా మరదలికి " నసిగాడు

"ఆ ఉద్యోగం రావాలంటావు. అవునా?"

"మరేనండీ మీరు చక్రం అడ్డువేస్తే వచ్చి తీరుతుంది"

తన దగ్గరకొచ్చిన ఫైలు తిరగెయ్య సాగేడు

"అది కాదు సర్, తను ప్రభుత్వ ఉద్యోగినని ప్రకటించు కుంది కదా. త్రూ ప్రాపర్ చానల్ పంపాలా వద్దా డైరెక్ట్‌గా ఇంటర్వ్యూకు యెలా వస్తుంది?"

అతను ఫైల్ మూసి ముఖం చిట్లిం చాడు సుందరం హడలి పోయాడు

"నేను చక్రం అడ్డు వేసినా, నీకేం లాభమయ్యా! నీ మరదలు మూడో స్థాన ములో వుంది"

"సార్ సార్ మిమ్మల్ని నమ్ము కున్నాను ఆ సెకెండ్ కాండిడేట్ సంగతి నాకు వదిలేయండి" కన్నీరు నింపాడు. కాళ్లు పట్టుకుని అభయము తీసుకున్నాడు.

* * *

శారద గర్వంగా, ఠీవిగా ప్రిన్సిపాల్ గదిలోకి వెళ్ళింది అతను అలిగిన అల్లుడి పోజులో దర్శనం ఇచ్చాడు

"సారీ, మిసెస్ శారదా ఇదిగో కమిటీ తీర్మానం" ఫైల్ ఆమె ముందుకు జరి పాడు

మిసెస్ శారద త్రూపాపర్ చానల్ అప్లై చెయ్యనందున, ఆమె ఇంటర్వ్యూ. అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ కేన్సిల్ చెయ్యబడింది తరువాత అభ్యర్థిని ఆ స్థలంలో, అప్పాయింట్‌మెంట్ చెయ్యాలి అభ్యర్థి రాని పక్షంలో ఆ తరువాత ఎన్నిక అయిన అభ్యర్థిని ఎప్పాయింట్ చెయ్యాలి

"ఇదేం తమాషా సర్?" శారదకు కోపము వచ్చింది

"ఇందులో నేను నిమిత్తమాత్రుడిని?"

"అవును నా బయోడేటా అంతా

చూడలేదా? అప్పుడే ఆభ్యంతరం తెల పొచ్చుగా'' ఓ నవ్వు దులిపి శారద బయటికి వచ్చింది ఆమెకు చాలా అవమానంగా వుంది తెలిపిన స్టూడెంటు కనిపిస్తే టీ తాగుదామని కాంటీన్‌కు వెళ్లారు

''నా మాట వినవయ్యా వెధవ ట్యూటర్ పోస్ట్ యెందుకు ఒక్క నెల గడువు ఇవ్వు నీకు లెక్చరర్ పోస్ట్ ఇప్పిస్తాను ఆ పోస్ట్ మా మరదలకి ఇప్పించవచ్చు అంటావేమో, నీకున్న క్వాలిఫకేషన్ ఏదీ? '

''అది కాదు సార్, ఈ కాలంలో జాబ్ దొరకటం చాలా కష్టం '

''కాదంటున్నానా, ఈ టెంపరరీ పోస్ట్ నీకెందుకు? నీకు జె ఎల్ పోస్ట్ రాక పోతే నన్ను అడుగు ఇద్దరం ఒకే కాలేజిలో వుండాలని తాపత్రయము '' దూరంగా వెళ్లి పోయారు ఇద్దరు మొగవారు

''వాళ్ళు నీకు తెలుసా?'' శారద స్టూడెంటును అడిగింది

''అతను సుందరం సార్ కొంచెం పొట్టిగా వున్నాడే అతను ''

''తెలుసు, మొన్న నాతోపాటు ఇంటర్ వ్యూకు వచ్చాడు ''

''అంతే కాదు మీ తరువాత రెండవ వాడుగా ఎన్నిక అయింది అతనే ''

ఇందాకటి సంభాషణ అర్థం ఐంది శారదకు

''ఇతను అడగ్గానే, యెంత స్టూడెంట్ అయితే మాత్రం తన జాబ్ వదులుకుంటాడా?''

''అందుకు సందేహము వద్దు మేడమ్ ఇదంతా మ్యూచ్యువల్ అండర్ స్టాండింగ్. యెంతవరకు నిజమో,కొందరు స్టూడెంట్స్ చెబుతారు, ఇతను పరీక్ష కంటే పదిహేను నిముషాలు ముందుగా. సీల్ తీసి పేపర్లు చూపాడని, జవాబులు రాసిచ్చాడని ''

''నిజమా!'' బాధగా ముఖం పెట్టింది శారద.

''మీరేం బాధ పడకండి మేడమ్ ఇంత కంటే మంచి ఉద్యోగం వస్తుంది మీకు ''

''నాకు రాదని చింత లేదు ఇంకా కొన్నాళ్ళు రాకపోయినా బ్రతికే శక్తిఉంది నా స్థలంలో అత్యవసరమైన అభ్యర్థులున్నా వారికింతేగా జరిగేది. ఈ ఎంగిలి కూటికి ఆశించడం యెప్పుడు మరిచి పోతాం మన దేశంలో ''

''అది ఇప్పట్లో జరగదేమో మేడమ్. ఆ అమ్మాయి కన్నా ఆత్మాభిమానము ఉండవద్దా?''

''ఆ అమ్మాయికి తెలుసో లేదో ''

''యెందుకు తెలియదు మేడమ్, ఆమె తండ్రికి కూడా తెలుసు ఈ అప్పాయింట్ మెంట్స్‌నే కేన్సిల్ చేద్దాము అనుకున్నారు సెలెక్షన్ కమిటీలో వున్నవారు వాళ్లంతా కాళ్లా వేళ్లా పడి '' శారద ఆశ్చర్యంగా చూచింది ఆ అమ్మాయి తండ్రి కాళ్ళా వేళ్లా పడ్డాడని కాదు ఆఫీసు రహస్యాలన్నీ విద్యార్థులకు తెలుసే, అని బిల్ చెల్లించి బయటికి వచ్చారు శారద మనసంతా చేదు మింగినట్టు ఉంది విద్యావంతులే ఇలా ఉంటే దేశం ఎక్కడికి పోతుంది, అధోగతికా, ఉన్నతికా? 'భ్రూ

ప్రాపర్ చానల్ రాలేదు అన్న కారణం చూపి, ఒక అర్హత గల అధ్యాపకురాలిని మూల పడవేయటం యెంత హాస్యాస్పదం! ఈ మధ్య అమెరికా వెళ్ళి రావటం, సెటిల్ అవుతామని చెప్పకోవటం గొప్ప అయిపోయింది అని కొందరు అంటారు గొప్పకోసం కాదు, వేషాలు, మోసాలు తెలియని శారదలాంటి ముక్కుసూటిగా పొయ్యేవారిని ఆదరిస్తుంది అమెరికా

ప్రజలు, ప్రభుత్వము కళ్ళు తెరిచేది యెప్పుడో! విద్యా సంస్థలు పూర్తిగా వ్యాపార సంస్థలుగా మారాయి

"ఏం శారదా, అప్పుడే వచ్చేశావు" చలపతి ప్రశ్న

"ఒకవేళ అక్కడ ఆ ఉద్యోగం నాకే వచ్చినా చెయ్యలేనేమోనండీ" అన్నది శారద ఇప్పుడామె ముఖంలో విచారం లేదు తృప్తిగా ఉంది ★



ఫాషన్లలో కొత్త స్టిక్కర్స్

ఫాషన్లు చిలువలు పలువలు వేసి అభివృద్ధి చెందేస్తున్నాయి 26 అంగుళాల పాంట్లూ, చేతుల పొడవు బెత్తెడే వున్న జాకెట్లూ ఒకప్పటి ఫాషన్ అది మారి, కాలు దూరని, ఒంటికంటే టైట్ పాంట్లూ, మోచేతులు దాటిన జాకెట్లూ చూశాము ఇప్పుడు మళ్లీ పైజామాల్లా వేలాడే బెల్ బోటమ్సూ రాజ కిరీటాల్లా బుట్ల చేతులూ చూస్తున్నాము ఇవి దుస్తుల ఫాషన్లు

ఫాషన్లకు ఇటీవల మరో వెలుగొచ్చింది, స్టిక్కర్స్ రూపంలో మానవుడు 'జీనియస్' అనీ, మానవుడు ఓ 'క్రేజీ' అనీ కూడా నిరూపించే యీ స్టిక్కర్స్ - పల్లెటూళ్ళ సంగతేమో గానీ, పట్టణాలను ముంచెత్తేశాయి

దాదాపు ప్రతి వ్యక్తీ-కాదంటే తొంభై తొమ్మిది శాతం ఎక్కడో చోట ఓ 'అతుకు' వేసుకొని వుంటున్నాడు ముఖ్యంగా గడియారాల అద్దాలపై వీటిని అంటించుకొనే 'పిచ్చి' ఎక్కువై పోయింది ఇటీవల ఓ పెద్ద మనిషిని టైం అడిగితే గడియారం వంక దీక్షగా ఓ నిమిషం చూసి తర్వాత, ఆకాశంలో సూర్యుడి వంక చూసి 'మూడున్నర' అన్నాడు విషయ మేమిటంటే కోరిక పడి కొనుక్కున్న 'స్టిక్కర్' ఆయన వాచ్ అద్దం మధ్యలో సుందరంగా మాత్రమే ఉండక, సైజు పెద్దదవటంతో మొత్తం అద్దాన్నే మూసేసింది! పాపం!

స్టిక్కర్స్ ఇవి ప్రతి షాపుల్లోను దొరుకు తున్నాయ్ ప్రతి సైజులోనూ దొరుకుతున్నాయి! ఎన్నో రకాల చిత్రాలు ఇవి మీకు కావలసిన బొమ్మ చూసుకోండి! అదివ్వమంటే అటువంటి బొమ్మలెన్నో వున్న ఓ పెద్ద షీట్ లోంచి కత్తిరించి ఇచ్చేస్తాడు షాపు యజమాని ఆ స్టిక్కర్ అడుగున వున్న సన్నటి పొర తీసి, మీకు కావలసినచోట వాచ్ అద్దమో, చొక్కా జేబో, పెన్ను కాపో, హ్యాండుబ్యాగో, ప్యాంటు మోకాలి భాగానో ఎక్కడ కావాలంటే అక్కడ స్టిక్' చేసుకోవచ్చు

లేడీస్ హాండ్ బ్యాగుల పైన కూడా విపరీతంగా అంటించేస్తున్నారీ స్టిక్కర్లు అలా బ్యాగ్ పైన స్టిక్కర్ అంటించుకొని గొడవ తెచ్చుకొన్న ఓ యువతి కధ ఒకటుంది ఆమె పాపం మోజుపడి 'LOVE'



-ఈశావాస్యం జ్యోతి సమర్పణ



(ప్రేమ) అనే అక్షరాలున్న ఓ పెద్ద స్టిక్కర్ తీసుకొని బ్యాగ్ మీద అంటించుకొంది బస్టాపులో ఆమె నిలబడితే అందరి దృష్టి ఆమె బాగ్ మీద నున్న 'ప్రేమ' పైనే। ఓ కొంటె కుర్రాడు ఆమె ప్రక్కన చేరి 'హాయ్ లవ్' అన్నాడట ఆ యువతి 'రార్ రాస్కెల్' అనేసరికి 'మర్యాదగా మాట్లాడవమ్మా నేనూరికే ఆ అక్షరాలు చూసి చదివాను' అన్నాడట ఆ కుర్రాడు ఆ పిల్లకు కోపమొచ్చి ఆ స్టిక్కర్ తీసేసి 'పుర్రె ఎముకలూ' వున్న ఓ అపాయాన్ని సూచించే స్టిక్కర్‌ని అంటించుకొందట ఆ బ్యాగ్ పైన। మతులు పోతుంటాయి ఒకొక్కసారి యీ స్టిక్కర్స్ జాఢ్యాన్ని చూస్తే ఓ పొడవాటి అందమైన యువకుడు ప్యాంటు మోకాలి భాగాన 'SOUL' (ఆత్మ) అనే స్టిక్కర్ అంటించుకొని తిరుగుతున్నాడు అతని 'ఆత్మ' మోకాలిలో వుందో ఏమో పాపం।

స్టిక్కర్స్ వాడకంలో సోషలిజం స్థాపించ బడింది। మగా, ఆడా, వున్న వారూ, లేని వారూ పిల్లా, పెద్దా, ఆఫీసరూ, గుమస్తా, యాక్టరూ, డాక్టరూ, కులాలూ మతాలు ఏ తేడా లేవు। అంతా అంటించు కొంటున్నారు పట్టణాలకు వ్యాపించి వున్న యీ 'అంటు' ఫ్యాషన్ బాగా ముదిరి పోయింది

స్టిక్కర్స్‌లో ప్రేమ (LOVE) అనే అక్షరాలున్న స్టికర్ విపరీతంగా అమ్ముడు పోతోంది (ట) ఇంకా ఎన్నో రకాలలో దొరికే వీటిలో కొన్ని టార్జాన్ బొమ్మ లారెల్ అండ్ హార్డీ బొమ్మలు, మిక్కీ మౌసూ, బాబీ బొమ్మలూ, వేలకొద్ది వెరైటీలు మీ 'రుచి'కి తగినవి తప్పక దొరుకుతాయి షాపువాడిని అడగండి అంతగా దొరక్కపోతే ఓ పెద్ద స్టిక్కర్ కొని తీసి షాపువారి నోటికి అంటించెయ్యొచ్చు కూడా??





విరుపు

వి. రాజారామమోహనరావు

ఆనందరావుకి ఆతృతగా వుంది. అప్పటికే అయిదారుసార్లు చదువుతున్న పుస్తకాన్ని తెరవటం మూయటం చేశాడు.

"మంచి పుస్తకం నీకు బాగా నచ్చుతుంది నీ ఆలోచనా ధోరణి నాకు తెలుసు కాబట్టి చెపుతున్నాను." అన్నాడు స్నేహితుడు ఆ పుస్తకం యిస్తూ.

గన్నేరుచెట్టు మొదట్లో పెట్టిన పుస్తకం వేపు చూశాడు ఆనందరావు గాలికి కొద్దిగా కదులుతున్నాయి కాయితాలు అందులోని అనాధల జీవితాలు గుర్తుకు రాగానే మనసులో బాధ కదలటం మొదలైంది ఇంక లాభం లేదని నెమ్మదిగా లేచాడు

రూముకి తాళంవేసి వీధి గుమ్మం దాట బోతుంటే పచ్చటి గన్నేరు పువ్వొకటి రాలి చేతిమీద పడింది

జ్ఞానం తెలిసిన దగ్గరనుంచీ పూవు లంటే యిష్టంగా వుండేది ఆనందరావుకి. ఆ యిష్టం సుశీల పరిచయంతో మరింత పెరిగింది ఎడారిలాంటి తన బతుకులో ఒయాసిస్ చల్లదనాన్ని అనుభవానికి తెస్తోంది సుశీల ఆ సుశీలతో తన బతుకు స్థిరపడేదీ లేనిదీ తెలుస్తుంది త్వరలో మళ్ళీ ఆతృత కమ్ముకోబోయింది ఆనంద రావుని

ఆ విషయంమీంచి మనసు మళ్ళించా లని ప్రయత్నిస్తూనే బజారువేపు నడిచాడు కొంచం మబ్బుగా వుంది బజార్లో మనుషుల హడావిడి మామూలుగానే వుంది ఏం చేయాలో ఎటు వెళ్ళాలో యింకా నిర్ణయం కాలేదు ఆనందరావుకి యాంత్రికంగా నడుస్తున్నాడు

తన చుట్టుపక్కల నడుస్తూన్న మనుషులమీద లేదు ఆనందరావు దృష్టి. తనని ప్రతిక్షణం కమ్ముకోవాలని చూస్తున్న ఆతృతమీద వుంది సుశీల ఆ రాత్రి తల్లి తండ్రులతో మాట్లాడబోయే విషయం మీదుంది

''బాబుగారు నమస్తే ''

ఆలోచనల్లో కూరుకుపోయిన ఆనంద రావు ముందు తనని కాదనుకున్నాడు కాని ఆ వ్యక్తి ఎదురుగా నిలబడి నవ్వుతుంటే తప్పనిసరై తనూ ''నమస్తే''అన్నాడు. అతనెవరో గుర్తు తెలియటం లేదు

''వేణూ బాబుగారికి నమస్తే చెప్పమ్మా ''అన్నాడు

రెండు చేతులూ జోడించి దణ్ణం పెట్టాడు, ఏడెనిమిదేళ్ళుంటాయేమో ముద్దుగా వుంది ముఖం

''బాబుకి వేణుగోపాలరావని పేరుపెట్టా మండీ '' అన్నాడతను తిరిగి

ఆనందరావు కంతా అయోమయంగా వుంది అతనెవరో గుర్తు తెలియటం లేదు ఏదో మామూలు పరిచయం అనుకుందా మంటే అతనిధోరణి అలా లేదు ఇంక వూరుకోలేక నెమ్మదిగా ''క్షమించండి మీ రెవరో గుర్తు రావటం లేదు '' అన్నాడు అలా అనటానికి పడిన యిబ్బంది స్పష్టంగా తెలుస్తోంది ఆనందరావుకి

అతను ముందు ఆశ్చర్యపోయాడు. మరో క్షణానికి ఆగిపోయిన నవ్వుని మళ్ళీ ముఖంమీదకి తెచ్చుకున్నాడు.

''నేనెవరో గుర్తు రాకపోవటం సహజమే లెండి అసలు మనిద్దరి పరిచయమే తక్కువ అదేనా చీకట్లో '' అన్నాడు.

అప్పటికీ ఆనందరావుకి అంతు పట్టలే

''ఇంచుమించు ఏడెనిమిదేళ్ళ క్రితం సినిమానుంచి వస్తుండగా రైలుగేటు దగ్గర '' అన్నాడతను

చీకట్లో దారి తెలియక తంటాలు పడే వాడికి కాంతి కనపడినట్లు అంతవరకూ

అయోమయంగా వున్న ఆనందరావుకి అన్ని విషయాలు ఒక్కసారిగా గుర్తొచ్చాయి

* * *

ఆ రోజూ అంతే ఒంటరితనాన్ని, అర్థం కాని తపనని తట్టుకోలేక సినిమాకి బయల్దేరాడు ఆనందరావు సినిమా ఎలా వున్నా అది పెద్దగా తనని ఓదార్చలేదని తెలిసే వెళ్ళాడు

అసలే చిరాకు, దానికితోడు హాలులో వుక్కపోత సినిమా చూస్తున్నంతసేపూ ఎప్పుడు పూర్తవుతుందా అన్నట్టు కూచున్నాడు సినిమా వదలగానే అదే హడావిడిలో రూమ్‌వేపు బైలుదేరాడు

రైల్వే క్రాసింగు దాటి వెడితే రూమ్ దగ్గర దాగా చీకటిగా వుంటుందని ఎక్కువ మంది అటురారు రూమ్‌కివెళ్ళి చేసేపనేం లేకపోయినా తొందరగా వెళ్లాలనిపించటంతో అటువేపు బైలుదేరాడు ఆనందరావు

కొంతదూరం వెళ్లాకకాని తన వెనక ఎవరో వస్తున్నారన్న విషయం గ్రహించలేదు

"మాస్టారూ కొంచం మాచెస్‌వుంటే యిస్తారా" అంటూ అతనే ఆపాడు ఆ తర్వాత యిద్దరూ సినిమా గురించి కబుర్లు చెప్పుకుంటూ కలిసే నడిచారు చీకటిలో అతనిముఖం పూర్తిగా కనపడలేదు కాని, చేతిలోని టార్చిని చంకలో పెట్టుకుని అతను సిగరెట్టు వెలిగించుకునేటప్పుడు మాత్రం ముఖం కొద్దిగా కనపడింది "నడివయసు మనిషి" అనుకున్నాడు ఆనందరావు

ఇద్దరూ పట్టాలు దాటారు అతను వెళ్లాల్సిన దారివేరు విడి పోదామనుకునేంతలో ఒకేసారి యిద్దరికీ వినపడిందా ఏడుపు పులిగాండ్రింపు వినిపించినా అంతగా తొట్రుపడేవారు కాదేమో గుక్కతిప్పుకోకుండా ఏడుస్తున్న చంటి బిడ్డ ఏడుపు,

పది నిముషాలు పట్టింది యిద్దరికీ ఆ తుప్పలన్నీ వెతకటానికి చివరికి టార్చిలైటు వెలుగులో కటికనేలమీద కళ్లేనా తెరవని పసిబిడ్డ ఈ లోకంలోకి అడుగిడుతూనే, ఆ చిక్కటి చీకట్లో తొలి ఏడుపు నేర్చుకుంటూ కనపడింది ఆ పసివాళ్లేనా పూర్తిగా శుభ్రంచేసి లేదు

అదెవరో పొరపాటున మరిచిపోయిన బాపతు కాదు తప్పని సరై, తమ చీకటి తప్పుకి లోకం ముందు తలెత్తి నిలబడలేక చేసిన పనే

"ఏ అనాధశరణాలయంకైనా చేరుద్దాం" అన్నాడు చివరికి ఆనందరావు

హడావున్నతను గబగబా చొక్కాలోపలి బనీను విప్పి ఆ పసిపాపని అందులోకి ఎత్తుకున్నాడు

"మీ కభ్యంతరం లేకపోతే ఈ పసిగుడ్డుని నేను తీసికెడతాను" అన్నాడు

ఆనందరావు కేమనటానికి తోచలేదు అతని చేతుల్లో, ఆ బనీను గుడ్డ వెచ్చదనంలో నెమ్మదిగా కదుల్తోంది ఆ పసివాళ్లు

"నాకు పిల్ల లెలాగాలేరు ఒక రకంగా నా కిది ఎంతో సంతోషం" అన్నాడు తిరిగి అతను



భారత క్రికెట్ టీమ్‌ను ఎన్నిక చేసే అధికారులు పాపం! సునీల్ గవాస్కర్‌కు సరైన జోడీగా 'ఓపెనింగ్ పార్ట్నర్' కోసం వెతుకుతూనే ఉన్నారు కాని ఇండియా ఓపెనర్ తన జీవిత భాగస్వామిని ఇక వెతుక్కోనవసరం లేదు గవాస్కర్, 'పమ్మీ' అని దగ్గర వారిచే పిలవబడే మార్షనియల్ మెహ్రోత్రా అనే పేరు గల అందాల పోస్ట్ గ్రాడ్యుయేట్ యువతిని భార్యగా చేపట్టేందుకు ఆగస్ట్ '9' న 'ఎంగేజ్' అయాడు

మరో నాలుగడుగులు వేసేలోపల ఆనందరావు తన అనుమానం బయట పెట్టాడు "మీకు ఒకవేళ తర్వాత సంతానం కలిగితే" అని

అది విని అతను నెమ్మదిగా నవ్వాడు "మీకు ఆ అనుమానం అక్కర్లేదు అన్నీ ఆలోచించి నిర్ణయించుకునే యీ ప్రయత్నం చేస్తున్నాను రేపొకవేళ నాకు సంతానం కలిగినా వీడే నా పెద్దకొడుకు సరేనా" అన్నాడు

ఇద్దరూ కలిసి అతనిల్లు చేరేలోపల మరోసారి చెప్పాడు ఆనందరావు "కొన్నాళ్ల తల్లితండ్రుల ఆప్యాయత చవి చూసి, ఆ తర్వాత అనాథనని తెలుసుకునే బాధ భరించటం ఎవరికేనా కష్టం అటువంటిది జరక్కుండా చూడగలనన్న గట్టి నమ్మకంవుంటేనే యీ పని చెయ్యండి లేదా ఏదేనా అనాథశరణాలయంలో యిప్పుడే చేర్చటం మంచిది" అని.

అతను చాలా ధీమాగా ఆ విషయంలో మాట యివ్వటంతో ఎంతగానో సంతోష పడ్డాడు ఆనందరావు

* * *

ఆ నాటి వ్యక్తే యితనని, ఆ చీకట్లోని పసిబిడ్డ ముద్దుగా చేతులు జోడించిన వేణు అని తెలిసేటప్పటికి అంతవరకూ వున్న డల్‌నెస్ వొదలిపోయి సంతోషం పొంగుకొచ్చింది ఆనందరావుకి అమాంతం వేణూ నెత్తుకుని హోటలు వేపు నడిచాడు కాఫీలయ్యే లోపల

"ఆ తర్వాత యీ వూరు వదిలి వెళ్ళిపోవటం వల్ల కలవటం కుదరలేదని, ఎప్పటికప్పుడు కుర్రాణ్ణి తీసుకొచ్చి చూపించాలని తను అనుకున్నా అవకాశం దొరకలేదని" యిలా మరికొన్ని వివరాలు చెప్పాడు అతను ఆనందరావుతో

మధ్య మధ్యలో వీళ్ల మాటలు వింటూ నాలుగు

చూస్తున్న కుర్రాడి మీదే వుంది ఆనంద రావు దృష్టంతా హోటలులోంచి బైటి కొచ్చాక వేణూకి స్వీట్స్, ఓ జత బట్టలూ కొన్నాడు ఆ నాడు కటిక నేలమీద ఆ పసి బిడ్డ యింత వాడయ్యాడని తలుచుకుంటే పట్టలేని ఆనందం కలుగుతోంది అందు కనే అతను వద్దంటున్నా వినకుండా వేణూకి అవన్నీ కొన్నాడు ఆనందరావు

ఇంక వేణూని తీసుకుని అతను వెళ్ళి పోబోతుండగా,

''తాతా తాతా'' అంటూ పిలిచాడు వేణూ అతన్ని పిలిచి ''ఈయన మా నాన్నా'' అనడిగాడు

ఒక్కసారిగా తల తిరిగినట్టయింది

ఆనందరావుకి, అంతవరకూ వున్న ఆనందం జావ కారిపోయింది అనుమానంగా చూశాడు అతని వేపు అతని ముఖం కూడా చిన్నబోయింది

''మీరు అనుకుంటున్న దేమిటో నాకు తెలుసు ఇందులో నా తప్పేం లేదు అప్పటికీ యిప్పటికీ వేణూ ఒక్కడే సంతానం నాకు మాటలు వస్తున్న కొత్తలో మాత్రం కొన్నాళ్ళు నన్ను 'నాన్నా' అని పిలిచాడు కొంచం జ్ఞానం వచ్చిన దగ్గర్నుంచీ ఆ పిలుపు మానేశాడు అప్పణ్ణించీ 'తాతా' అని యిదే పిలుపు ఒకటిరెండుసార్లు చెప్పాను, వినలేదు బలవంతం చెయ్యలేక ఆ పిలుపుకే అలవాటు పడిపోయాను'' అన్నాడు నెమ్మదిగా అతను

ఆనందరావుకేం మాట్లాడటానికి తోచ లేదు.

''మీరు నమ్మలేరు నాకు తెలుసు కాని ప్రమాణం చేసి చెబుతున్నాను నాలోటేం లేదు వాడికి జ్ఞానం వస్తున్న కొత్తలో చుట్టుపక్కల వాళ్ళెవరో చెప్పుంటారు అదే బలంగా నాటుకు పోయింది వాడిలో. అప్పణ్ణించీ యిదే ధోరణి కొంచం అప్యాయంగా ఎవరేనా మీలాగ యిలా దగ్గరికి తీస్తే చాలు ఇదే ప్రశ్న అడుగుతాడు ''ఈయనే మా నాన్నా?'' అని ఏం జవాబు చెప్పమంటారో చెప్పండి ఏవేవో కబుర్లు చెప్పి మభ్య పెడుతూంటాను'' అంటూ చాలా సేపు బాధ పడ్డాడు అతను

మరి కాస్సేపటికి వెళ్ళొస్తానని ఆనంద రావుతో చెప్పి వేణూని తీసుకు వెళ్ళి పోయాడతను

ఇందాకటి కన్నా బాధగా వుంది ఆనంద రావుకి గుండెలో తట్టుకోలేనంత యిరుకు భరించలేని ఆలోచన దేనిమీదో తెలియని చిరాకు కోపం మనుషుల మీద సృష్టి మీద


ఈయనేనా మా నాన్న వేణూ గొంతు గుర్తొచ్చింది ఆ చిన్ని కళ్ళల్లో కదులుతున్న భయంకరమైన అన్వేషణ కళ్ళ ముందు కదిలింది తన తల్లి తండ్రు లెవరో తెలుసుకోవాలన్న అన్వేషణది

ఎంత దారుణం అనుకున్నాడు

గన్నేరు చెట్టు మొదట్లో గాలికి కదులు తున్న పుస్తకం గుర్తొచ్చింది అందులోని ప్రతి పేజీలో వో అనాధ జీవితం వుంది తల్లితండ్రు లెవరో తెలుసుకోవాలని జీవి తంలో ప్రతిక్షణం తపిస్తూ వాళ్లు పడు తున్న రకరకాల బాధలున్నాయి ఇలాంటి అనర్థాలు కొంతవరకేనా అరికట్టటానికి మార్గాలుగా ఎన్నో కాంట్రాసెప్టివ్స్ లీగ లైజ్‌డ్ ఎబార్షన్ యిలాంటి వాటి గురించి చాలా వివరాలున్నాయి కాని వాటన్నింటి గురించి ఆలోచించె దెవరు యవ్వనం వొంటి పేశీ విటిని ఆలోచించ నివ్వదు

వేణు గొంతు గాలిలో కలిసి చుట్టూ మోగుతున్నట్టనిపించింది ఆనందరావుకి తను ప్రయాణాలు చేసేటప్పుడు చూసే అడుక్కునే అనాధలు ఆకలి చూపుతో ఎంగిలి ఆకుల కోసం చూసే పసివాళ్ల కళ్ల ముందు కదిలారు వాళ్ళ స్థితి కన్నా వేణూ పరిస్థితి కొంతవరకేనా నయమేలే అని మనసు సరిపెట్టుకోబోయాడు ఆనంద రావు

మనసు మాట వినలేదు తల్లి తండ్రు లెవరో తెలుసుకోవాలని పడే తాపత్రాయం అందులోని తపన బాధ ముప్పై ఏళ్ళుగా ఆనందరావు అనుభవిస్తున్నదే అనాధగా ఆప్యాయతకోసం సంఘంలో స్థానం కోసం వెతుక్కుంటున్న తనకి వేణూ మరోతోడు అన్న భావన కలిగే టప్పటికి తట్టుకోలేనిబాధ కలిగింది ఆనంద



రావుకి అర్ధపర్ధం లేకుండా చాలాసేపు తిరిగాడు

రూము చేరేటప్పటికి పదిదాటింది అలసటగా అరుగుమీదే కూలబడ్డాడు ఎవరిదేనా వోదార్పు కావాలనిపించింది మనసులోని యిరుక్కు చల్లటి గాలి కావాలనిపించింది గుమ్మం దగ్గరి గన్నేరు చెట్టు సుశీలా గుర్తొచ్చారు

ఇప్పటివరకూ తన జీవితానికి తోడుగా నిలిచినవి పుస్తకాలే యిప్పుడిప్పుడే దొరుకుతున్న తోడు సుశీల నిన్నటివరకూ చెప్పలేకపోయాడు సుశీలకి తన సంగతంతా నిన్నే చెప్పాడు తల్లి తండ్రులెవరో తెలియని అనాధతనని

సుశీల మనసు తనకి బాగా తెలుసు ఇంటి వాళ్లందరూ కాదన్నా తనతో బతుకు పంచుకోటానికి సుశీల వెనకాడదని తెలుసు కాని అది తనకంత యిష్టంలేదు అక్కడి అనుబంధాలన్నింటినీ వొదులుకుని సుశీల రావటం కాదు తనకి కావలసింది సుశీల తోడుగా తను సంఘంలో కొత్త స్థానం సంపాదించుకోటం తనకి కావలసింది


అందుకనే సుశీలని తల్లి తండ్రులతో అన్ని విషయాలు వివరంగా మాట్లాడమన్నది ఈరాత్రే సుశీల ఆ విషయాలు మాట్లాడుతుంది తెల్లారితేనేకాని తనకే విషయం తెలియదు సుశీల యింటి వాళ్లందరూ వొప్పుకుంటే తనకి తోడు దొరుకుతుంది ముప్ఫై ఏళ్లగా వెతికి వెతికి వేసారిపోయిన తన బాధకి ఓదార్పు దొరుకుతుంది సంఘం తనని పిలిచే సరికొత్త పిలుపు ఓ అనాధని వోదార్చే వోదార్పు వినిపిస్తుంది

కొత్త సూర్యోదయంకోసం వెలుకోసం ఆ చీకటిలో అరుగుమీద ఎదురు చూస్తూ కూచున్నాడు ఆనందరావు ❁

సినిమా

మనిషి మంచివాడు!

మామూలుగా మనిషి మంచివాడే! అయితే సంఘమే మనిషిని చెడ్డవాడిని చేస్తుంది. రఘునాధరావూ అంతే! బీదవాడూ, కుంటివాడూ అయిన బాబు అంటే అతనికి ఇష్టమే! కాని సంఘంలో తన కోటీశ్వరుడి హోదా నిలబెట్టుకోవడం కోసం అందరి ముందూ బాబును యీసడించుకొంటున్నాడు. ఎవరూ లేనప్పుడు బాబును దగ్గరకుతీసి లాలిస్తున్నాడు. ఈ లాలింపు వెనుక రక్తసంబంధంకూడా వుంది. కోటీశ్వరుడయిన రఘునాధరావుకూ, బాబుకూ గల రక్తసంబంధం వెనుకగల రహస్యం జగపతి పిక్చర్స్ "మంచి మనుషులు' చిత్రంలో వుంది. మంచి మనుషులు చిత్రం ఈస్టుమన్ కలర్లో వుంది. ఆ చిత్రం ప్రకటనలమీద విజయదశమి విడుదల అని వుంది ఆ చిత్రంలో శోభన్‌బాబు మంజుల జగ్గయ్య నాగభూషణం రాజబాబు అంజలీదేవి కె వి చలం మాష్టర్ టిట్టోలున్నారు ఆ చిత్రంలో సత్యానంద్ మాటలూ ఆత్రేయ ఆరుద్రల పాటలూ మహదేవన్ సంగీతమూ వెంకటరత్నం కెమెరా పనితనమూ వున్నాయి. ఆ చిత్రానికి నిర్మాత, దర్శకుడు వి. బి. రాజేంద్రప్రసాద్.



'యశోదా కృష్ణ'లో కీ॥ శే॥ రంగారావు

ఆరు పాటలూ, మూడు సీన్లూ!

'దేవదాసు' చిత్రాన్ని నిర్మించే శ్రీ విజయకృష్ణ మూవీస్‌వారు ఇటీవల పత్రిక ప్రతినిధులను ఆ చిత్రం షూటింగ్ జరుగతున్న వాహినీ స్టూడియోకి ఆహ్వానిం‌ ఆ చిత్రంలోని ఆరు పాటలు వినిపించి మూడు సీన్లు చూపించారు ఆరుద్ర రాసి ఆ పాటలకు రమేష్‌నాయుడు సంగీ దర్శకత్వం వహించారు రంగుల్లో

చూపించిన ఘట్టం. (దేవదాసును త్రాగుడు మానెయ్యమని పార్వతి అర్థించే సందర్భం). చూశాక - 'అన్నమంతా చూడాలా, ఒక్క మెతుకు చాలదూ, ఉడికిందో లేదో తెలియడానికి' అన్న వాక్యం నిజమయితే - యీ చిత్రం అద్భుతంగా రూపొందిందని చెప్పచ్చు. ఆ సన్నివేశం హృదయాలను బరువెక్కించేదిగా వుంది. కృష్ణ, విజయనిర్మల దేవదాసు, పార్వతిగా ఆ ఘట్టంలో చక్కని నటన చూపారు. 'సాహసంతో కూడుకొన్న' చిత్రంగా చెప్పబడుతున్న యీ సినిమాస్కోప్ వర్ణచిత్రం సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది. జగ్గయ్య, గుమ్మడి, కాంతారావు, చంద్రమోహన్, జయంతి, కృష్ణకుమారి, మణిమాల, నిర్మల, పండరీబాయికూడా నటించే యీ చిత్రాన్ని 'దేవదాసు' సమర్పిస్తున్నాడు, 'పార్వతి' దర్శకత్వంలో. నిర్మాత యస్. రమానంద్ యీ చిత్రానికి మాటలు ఆత్రేయ చేత రాయించారు. ఫొటోగ్రఫీ వి. యస్. ఆర్. స్వామి.

పాండురంగ దర్శనం!

'పప్పూ బువ్వా తిన్నావంటే, పండరీపురమే వెళ్ళొచ్చు, పాండురంగని చూడొచ్చు, పాలూ మీగడ పెట్టొచ్చు' పండరీపురం వెళ్ళి పాండురంగడి దర్శనం చేసుకోవడానికి రైలో, బస్సో ఎక్కి వెళ్ళాలి గాని, పప్పూ బువ్వా తింటే వెళ్ళడమెలా సాధ్యమబ్బా? సాధ్యమేనని 'అమ్మ మనసు' చిత్రంలో విజయ ఊయలలోని తన బిడ్డకు 'పాట' పాడుతూ

'దేవదాసు'గా కృష్ణ





'నిప్పులాంటి మనిషి'లో ఒక దృశ్యం

చెప్పింది మరి! ఆ విశేషమేమిటో విజయ లక్ష్మి మూవీస్‌వారి 'అమ్మ మనసు' చిత్రం చూస్తేగాని తెలియదు. చూసేముందు తెలిపింది మాత్రం యీ చిత్రాన్ని జి. వి. యస్. రాజు నిర్మిస్తున్నారనీ, చలం, భారతి, శుభ, జయంతి మొదలగువారు నటిస్తున్నారనీ, యీ చిత్రానికి కథా, దర్శకత్వం కె. విశ్వనాథ్‌దనీ, సంగీతం కె. వి. మహాదేవన్‌దనీ, త్వరలోనే యీ చిత్రం విడుదల కాబోతూందనీను.

ప్రేమ పరీక్ష!

లలిత అనే ఓ లలితమైన పిల్ల కాలు జారి కాలనులో పడింది. ఆ దారినే పోతున్న దానయ్యలెవరూ లేరు. రామయ్య మాత్రం ఉన్నాడు. మనసు నిలవక లలితను రక్షించేశాడు. రక్షించితే సరిపోయేది, లేనిపోనిది ఆమె అంటే అభిమానం పుట్టుకొచ్చిందతనికి. తరువాత ఓరోజు మాటల సందర్భంలో (మేడమీద మాట్లాడుకొంటున్నారు) మాటవరుసకు లలిత రామయ్యను 'ఈ మేడమీదనుంచి క్రిందకు దూకుతావ నేను కోరితే' అంది. 'ఓ' అనలేద రామయ్య. 'దూకుతాను' అనలేదు. మరి! పారిపోయాడా దూకలేనని! అదీ కాదు. మాట్లాడకుండా మేడమీదనుంచి క్రిందకు దూకేశాడు. 'అమ్మయ్యో! మరి దూకితే దెబ్బలు తగలవూ?' ఎందుకు తగలవండీ. కాలు విరిగింది ప్రాణం దక్కినా!.... యీ అమాయకుడైన రామయ్య కథ ముందుకు సాగి 'కథానాయకుని కథ' చిత్రం అయింది. కథానాయకుడిగా పద్మశ్రీ ఎన్. టి. రామారావు కన్పిస్తారు. నాయిక వాణిశ్రీ. తారకరామా పిక్చర్స్ నిర్మాత

దేవీ వరప్రసాద్ యీ చిత్రాన్ని డి. ాగానంద్ దర్శకత్వంలో నిర్మిస్తు ారు.

అత్తగారూ-భానుమతీ!

'అత్తగారి కథల' రచయిత్రినిప్పుడు ాత్తగారి' గానే చూడొచ్చు తెలుగు ాక్షకులు. అయితే యీ అత్తగారు అత్త ారి కథల తాలూకు అత్తగారి పాత్ర ాటిది కాదు. పద్మశ్రీ భానుమతి అత్త రిగా నటిస్తూ, దర్శకత్వం వహించి ర్మించే భరణీ పిక్చర్స్‌వారి 'ప్రొడక్షన్ ం. 22' కొత్తతరహా సాంఘిక చిత్రం. ర్ధమాన నటుడు శ్రీధర్ హీరోగా నటి స్తున్న యీ చిత్రంలో విదుబాల అనే . ఏ పట్టభద్రురాలు కథానాయికిగా నటి ్తుంది. అక్టోబరులో ప్రారంభమయ్యే యా చిత్రానికి డి. వి. నరసరాజు సంభా ాణలు సమకూరుస్తున్నారు. స్క్రీన్‌ప్లే దర్శకత్వం: పద్మశ్రీ భానుమతి.

దృశ్యకావ్యం!

భారత పురాణ గ్రంథాలను మధిస్తే లెఖలేనన్ని 'సినిమా కథ' లు లభిస్తాయి. సాంఘిక చిత్రాలకు 'ప్లాట్' లభించడమే గాక, చక్కని పౌరాణిక చిత్రాలను ఎన్నో నిర్మించే అవకాశమూ లభిస్తుంది. రెండో కోవకే చెందింది వీనస్ మహీజా పిక్చర్స్ వారి 'యశోదాకృష్ణ'. కృష్ణభగవానుడిని చిన్నతనంలో పాలిచ్చి పెంచిన యశోద జన్మ తరించింది. అయితే అంతటి పుణ్యా నికి నోచుకొన్న యశోదకూడా కృష్ణుడికి దూరమయింది. కృష్ణుడు చేసుకొన్న ఏ వివాహానికీ ఆమెను పిలువలేదు. తన చేతులమీద పెంచిన శ్రీకృష్ణునికి తన చేతితో పెళ్ళిచెయ్యాలనే కోరిక ఆమెకు ఉంటుంది సహజంగానే. ఆ కోరిక ఏ యుగంలో నెరవేరింది? ఈ ప్రశ్నకు

'చక్రవాకం'లో నాయికీ నాయకులు



సమాధానం 'యశోదాకృష్ణ' ఈస్టుమన్ కలర్ చిత్రంలో లభిస్తుంది. కీ॥ శే॥ యస్వీ రంగారావు, గుమ్మడి, రామకృష్ణ, శ్రీధర్, చంద్రమోహన్, ప్రభాకరరెడ్డి, జమున, మంజుల, కృష్ణకుమారి, శ్రీవిద్య, యస్. వరలక్ష్మి, రాజశ్రీ, ప్రసన్నరాణి, విజయభాను. బేబి రోహిణి, బేబి సుమతి మొదలగువారు నటించిన యీ చిత్రానికి రచన ఆరుద్రది. సంగీతం రాజేశ్వర రావుది దర్శకత్వం: సి. యస్. రావుది. నిర్మాత సి. హెచ్. ప్రకాశరావు.

నిప్పులాంటి మనిషి!

'నిప్పును గుప్పెట్లో దాచుకొంటే అది మన చేతినే కాలుస్తుంది.' అది తెలిసీ నిప్పును గుప్పెట్లో దాచుకొనే ప్రయత్నమే చేస్తుంటా రెక్కువమంది. నకిలీ మందుల వ్యాపారం చేసి డబ్బు సంపాదిస్తున్న ప్రతాప్, ఆ మందుల కారణంగా తన కన్న కూతురే మరణించడంతో కృంగిపోతాడు. ఆ నాటినుంచీ ఆ నకిలీ మందుల వ్యాపారం జోలికి పోనని నిర్ణయించుకొంటాడు. కాని నకిలీమందుల వ్యాపారం జరుపుతున్న ముఠా ప్రతాప్‌ని వదిలిపెట్టరు. దీపావళి పండుగరోజు టపాకాయల మోతలతో పాటు మ్రోగిన రెండు పిస్తోలు గుళ్ళకు ఆహుతయిపోయారు ప్రతాప్ దంపతులు. పసివాడైన వాళ్ళ కుమారుడు ఈ దృశ్యాన్ని స్వయంగా చూస్తాడు. పెద్దవాడైనా అతని కళ్ళముందు ఆ దృశ్యం మెరుస్తూనే వుంటుంది. ఆ పసివాని కధే 'నిప్పులాంటి మనిషి'గా రంగుల్లో చలనచిత్రరూపం పొందింది. వై. వి. రావ్ రవిచిత్ర పతాకం క్రింద నిర్మించిన యీ చిత్రంలో పద్మశ్రీ



'అమ్మ మనసు'లో శుభ, భారతి

రామారావు, లత, దేవిక, సత్యనారాయణ, రాజబాబు, రేలంగి, ప్రభాకరరెడ్డి కన్పిస్తారు. ఈ చిత్రానికి దర్శకత్వం: యస్. డి. లాల్.

రంగు భేదం!

ఇద్దరు కవల పిల్లలు. కవలపిల్లలిద్దరూ అచ్చు ఒకలాగే వుంటారు. అయితే ఒక పిల్లమాత్రం 'నల్ల'గా కాకి నలుపు. చిన్నతనంనుంచీ ఆ పిల్లను అందరూ నల్లపిల్ల అంటూ పిలుస్తుంటే ఆ పిల్లలో అందరి మీదా పగ పెంచుకొనే 'కాంప్లెక్సు' పెరిగింది. అయితే అభిమానంగా మాట్లాడాడో అందమైన యువకుడు. రూపానికి నల్లనిదైనా అని చూడకుండా పెళ్ళి చేసు





'గోరబాబు' లో నాగేశ్వరరావు, విజయశ్రీ

కొన్నాడు కూడా. అయితే జీవితంలో ఎదుర్కొనవలసిన ఆర్థిక చిక్కులను ఎదుర్కోవడానికి ఈ నల్లపిల్ల వెళ్ళి తన తండ్రిని డబ్బు అడిగి తెచ్చుకోవలసి వస్తుంది. ఒకరోజు అలా వెళ్ళి ఇంటికి తిరిగివచ్చేసరికి తన భర్తచేత బలవంతం చేయబడుతున్న తన కవలసోదరిని చూసి నిర్ఘాంతపోయింది. భర్తను వారించింది. వినలేదు. అప్పుడామె ఏం చేసిందీ ఊర్వశి శారద కవలపిల్లలుగా ద్విపాత్రాభినయం చేసిన 'ఊర్వశి' చిత్రంలో ఉంటుంది. పి. రాఘవరావు నిర్మించే యీ ఈస్టుమన్ కలర్ చిత్రానికి కె. బాపయ్య దర్శకుడు. ప్రముఖ హిందీ నటుడు సంజీవ్‌కుమార్ కూడా యీ చిత్రంలో నటిస్తున్నాడు. త్వరలో విడుదల కాబోతున్న చిత్రం ఇది.

మద్రాస్ టు కాశ్మీర్

రంజిత్ మూవీస్‌వారు మద్రాసునుంచి కాశ్మీరుకు వెళ్ళి తమ రంగుల చిత్రంలో కొంతభాగం చిత్రీకరించుకు వచ్చారు. లోగడ। ఆ షెడ్యూలులో మూడు పాటల చిత్రీకరణజరిగింది. తర్వాత మళ్ళీ మద్రాసు కొచ్చి ఇక్కడి స్టూడియోలలో వేసిన సెట్లలో కొంతభాగం చిత్రీకరణ పూర్తి చేశారు. సగానికి పైగా చిత్రం పూర్తయింది. మళ్ళీ అక్టోబరులో యీ యూనిట్ 'ఛలో కాశ్మీర్' అట।. అక్కడ మరో రెండు పాటల చిత్రీకరణ పూర్తిచేసుకొని వస్తారు. ఈ కాశ్మీర్‌లో, మద్రాసులో, కాశ్మీరులో, మద్రాసులో షూటింగు జరుపుకొంటున్న చిత్రానికి 'చీకటి వెలుగు'లని పేరు పెట్టారు. ప్రథమ ప్రయత్నంగానే భారీ ఎత్తున్న చిత్ర నిర్మాణం సాగిస్తున్న నిర్మాత కె. రంజిత్ కుమార్ యీ చిత్రానికి ప్రముఖ దర్శకుడు కె. యస్. ప్రకాశరావు చేత కథ రాయించి, ఆయనచేత దర్శకత్వమూ చేయిస్తున్నారు. ఈ సముజ్జ్వల సాంఘిక చిత్రానికి ముళ్ళ


చిత్రాంజలి పిక్చర్స్
మనుషులు మట్టిబొమ్మలు
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం-బి. భాస్కర్
నిర్మాత టి కృష్ణ
సంగీతం: బి. శంకర్
ప్రార్థనా రిలీజ్




రష్యా పర్యటించి వచ్చిన హీరో కృష్ణ, నటి విజయనిర్మల, నిర్మాత హనుమంతరావు గార్లకు రంజిత్ మూవీస్, లక్ష్మీచిత్ర సంస్థలు ఏర్పాటు చేసిన అభినందన సభ సందర్భంలో తీసిన చిత్రం.

ఊర్వశికి తోడుగా 'భరత్' సంజీవ్ ...మార్ కూడా నటించే యీచిత్రంలో ...బాబు సత్యనారాయణ, రాజబాబు, ...్గి రామలింగయ్య, రావు గోపాలరావు, ...శ్రీ, పుష్పలత నటిస్తున్నారు. నిర్మాత ... రాఘవరావు

రష్యాలో కృష్ణేవ్!

హీరోకృష్ణ 'లేటెస్ట్‌విక్టరీ' అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని రష్యాలో జరిగిన మూడవ ఆఫ్రో ఏషియన్ చలనచిత్రోత్సవంలో ప్రదర్శించి, చక్కని చిత్రమన్న 'డిప్లొమా' పొందారు. ఆ సంద

పద్మాలయా పిక్చర్స్ యూనిట్ కృష్ణ, విజయనిర్మల, హనుమంతరావు, బి. యస్. నారాయణగార్లను అభినందించేందుకు ఏర్పాటు చేసిన 'గెట్ టు గెదర్'లో ఉపన్యసిస్తున్న బి. యస్. నారాయణ.



ఖరీదైన చిత్రం!

జగపతి పిక్చర్స్ నిర్మించే చిత్రాలు ఖరీదైనవి. ప్రేక్షకులకు ఆహ్లాదం కలిగించేలా చిత్రం నిర్మించేందుకు ఎంత ఖర్చైనా వెనుదీయని అతితక్కువ సంస్థల్లో జగపతి ఒకటి. జగపతి అధినేత వి. బి. రాజేంద్రప్రసాద్ దర్శకత్వం చేపట్టిన వెంటనే దర్శకుడుగా కూడా విజయాలు సాధించారు. సూపర్‌హిట్ చిత్రం దసరాబుల్లోడు, వెంటనే విజయవంతమైన 'బంగారుబాబు' చిత్రాలు ఆయనను విజయవంతమైన నిర్మాత దర్శకుడిగా చేశాయి. పల్లవీ ప్రొడక్షన్స్‌వారు రాజేంద్రప్రసాద్ దర్శకత్వంలో నిర్మించిన 'అందరూ దొంగలే' చిత్రం అఖండవిజయం సాధించింది. అదృష్టజాతకుడేగాక మంచి మనిషిగా పేరొందిన రాజేంద్రప్రసాద్ తన విజయాలలో తనకు సహకరించిన తన యూనిట్ సభ్యుల కోసం ఓ చిత్రం నిర్మించే మంచినిర్ణయం చేశారు. ఆయన ప్రస్తుతం నిర్మిస్తున్న చిత్రంపేరు 'మంచి మనుషులు' ఆ చిత్రం తాలూకు నాలుగు పాటలూ, క్లైమాక్స్ దృశ్యాలూ ఇటీవల పత్రికా ప్రతినిధులకు చూపించారు. 'రిచ్‌నెస్' 'ఫాస్ట్‌నెస్' పుష్కలంగా కన్పించిన ఆ రషెస్, చిత్రం చాలా బాగుంటుందన్న సూచన నిచ్చాయి. అందాల జంట శోభన్‌బాబు, మంజులలతో నిర్మితమవుతున్న యీ చిత్రం దాదాపు పూర్తికావచ్చింది. దర్శక నిర్మాత రాజేంద్రప్రసాద్.



* * *

ర్వంగా రష్యా వెళ్ళివచ్చిన హీరోకృష్ణ, నటి, దర్శకురాలు విజయనిర్మల, నిర్మాత హనుమంతరావుగార్లను పద్మాలయా పిక్చర్స్‌యూనిట్ తమ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సత్కరించారు.

నిర్మాతల అభినందన సభలో హీరోకు హీరో అభినందన!

రష్యా పర్యటించివచ్చిన కృష్ణ, విజయనిర్మల, హనుమంతరావుగారలకు రంజిత్ మూవీస్, లక్ష్మీచిత్ర సంస్థలు బ్రహ్మాండ

మయిన సభ ఏర్పాటుచేసి అభినందించారు. హుందాగా నిర్వహించబడిన యీసభకు ప్రముఖనటుడు పద్మశ్రీ శివాజీ గణేశన్ అధ్యక్షతవహించారు. హీరో శోభన్‌బాబు ప్రధాన అతిథిగా విచ్చేశారు. లక్ష్మి కంబైన్స్ అధినేత శ్రీ కె. జయదేవ్, రచయిత ఆరుద్ర, దర్శకులు కె. యస్. ప్రకాశరావు వేదిక నలంకరించారు. శివాజీ గణేశన్ తమిళంలో ఉపన్యసించినా సభా కార్యక్రమాలను తెలుగులో నిర్వహించారు ('ఇప్పుడు శోభన్‌బాబుగారిని కృష్ణగారి గురించి కొంచెం మాట్లాడమని ప్రార్థి స్తున్నాను.' అని చక్కని తెలుగులో ...ట్లాడి, (నా తెలుగు) కరెక్టేనా? అని ...ను ప్రశ్నించి నవ్వించారు శివాజీ). ...న్‌బాబు, సీతారామరాజువంటి ఉత్తమ ...త్రాన్ని నిర్మించిన 'కృష్ణ'ను అభినం ...స్తూ, కృష్ణ చేపట్టిన దేవదాసు, కురుక్షేత్రం చిత్రాలు విజయవంతం కావాలని తనకన్న

'బంగారు కలలు'లో

నాగేశ్వరరావు, వహీదా



చిన్నవాడైన కృష్ణను ఆశీర్వదించారు. హీరో కృష్ణ తన రష్యా పర్యటనాను భవాలు ముచ్చటించారు.

జోడు గుళ్ల పిస్తోలు ఠా!

అదుపుతప్పి, బాధ్యతమరచి కోడళ్ళపై అథారిటీ చలాయించే అత్తగార్ల తప్పును వేలెత్తి చూపించిన 'అత్తా ఒకింటికోడలే' చిత్రాన్ని మన కందించిన దర్శక నిర్మాత తిలక్ చాలాకాలం తర్వాత మళ్ళీ తన చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. కలర్లో ఆయన నిర్మిస్తూ దర్శకత్వం వహించే చిత్రం 'భూమికోసం.' ఆంధ్ర దేశంలో పలుప్రాంతాల చిత్రీకరణ జరిగిన యీచిత్ర తారాగణంలో జగ్గయ్య, చలం, ప్రభాకరరెడ్డి, జమున, ప్రభ, మమత మొదలైనవారు నటిస్తున్నారు. శ్రీశ్రీ-సుంకర కథారచనలో పాల్గొన్న యీ చిత్రంలో 'ఎవర్‌గ్రీన్ ఇండియన్' స్టార్ అశోక్‌కుమార్ కూడా నటిస్తున్నారు.

ప్రసాద్ స్టూడియోస్‌లో తమ షూటింగ్ జరుగుతున్న ఫ్లోర్‌కి తెలుగు జర్నలిస్టులను ఆహ్వానించి అశోక్ కుమార్‌కి ఇంట్రడ్యూస్ చేశారు నిర్మాత తిలక్.

ఒక చిత్రం పూర్తయింది మరో చిత్రం మొదలయింది!

సత్యా ఎంటర్‌ప్రైజస్ ప్రథమచిత్రం 'ఆడపిల్లల తండ్రి' పూర్తయింది. నిజా యితీగా బ్రతకాలనుకొని అనేక సమస్యల పాల్బడి చివరకు జ్ఞానోదయమయిన ఓ మధ్యతరగతి కుటుంబరావు కథ ఇది. నాగభూషణం ఆ పాత్రధరించారు. కృష్ణం

సరాగమాల పోటీ 23

రూ. 630-00 బహుమతులు

నిబంధనలు తు. చ. తప్పక వ్రాయాలి

మధు పిక్చర్స్‌వారి **ఇంటి కోడలు**

ఒక నగదు బహుమతి రూ **102-00** లు, పదునొకండు తదుపరి బహుమతులు.

అందరూ అతి స్వల్ప వ్యయ ప్రయాసలతో పాల్గొనదగిన అతి సులభమయిన నిబంధనలు.

1. పోస్టు కార్డుపై మీకు ఆ సినిమాలో నచ్చిన పాట ఒకటి, నచ్చని పాట ఒకటి వ్రాసి, వాటి ప్రక్కనే దానికి కారణం (రచన, వరస, వాద్యగోష్ఠి, పాడటం సన్నివేశం, చిత్రీకరణ, నృత్యదర్శకత్వం. సెట్ లేక ఔట్‌డోర్—ఇవే, వీటిలో ఒకటే వ్రాయాలి.)
2. దాని క్రిందుగా ఆ సినిమా గురించి ఒకే వాక్యం స్లోగన్ లాంటిది వ్రాయాలి.
3. అడ్రసు వ్రాసే చోట దిగువ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయటమేగాక దానిపైన ఫలానా సినిమా పోటీ అని వ్రాయాలి. దానికి యెడమ ప్రక్క ఖాళీ జాగాలో పిన్‌కోడ్ నెంబరుతో సహా మీ పూర్తి అడ్రసు, ఇంతకు ముందు గెలుపొందిన పోటీల వివరాలు వ్రాయాలి.
4. ఒక కార్డులో ఒక సినిమా గురించే వ్రాయాలి.

ముగింపు తేదీ నవంబర్ పదిహేను. ఆ నెల 25 వ తేదీకంతా బహుమతులు (రూ. 48-00 విలువ చేయు రికార్డులు, పుస్తకాలు) రిజిస్టర్ పోస్టుద్వారా, నగదు మనియార్డరు ద్వారా విజేతల కందగలవు. డిశంబరు సంచికలో విజేతల జాబితా చూడనగును.

V. A. K. Ranga Rao
'Ram Mahal'
Pycrofts Gardens
Madras-600006.

ఖస్! ఖస్! కత్తుల పదును!

జైలుగది తలుపులు తెరువబడ్డాయ్.


బయట అలికిడి వినిపించగానే లోపలున్న ఖైదీలందరూ ఉలిక్కిపడి తేరుకున్నారు. అట్టహాసంగా నిలబడివున్న పై అధికారుల్ని చూడగానే ఈ రోజు ఎంతమందికి మూడిందో అనుకున్నారు లోలోపలే.

బయట నిలబడ్డ అధికారి, ఖైదీలనందరినీ పరిశీలించి చూసి ఆరుగురిని ఎన్నుకున్నాడు. జపనీస్ భాషలో తన పక్కనున్న సిపాయిలకు టకటకమని ఆర్డర్లు జారీచేశాడు. అంతే! ఆ సిపాయిలు ఎన్నుకోబడ్డ ఆరుగురిని బయటకు లాక్కెళ్ళి ఒక గదిలోకి తీసుకుపోయారు.

ఆరుగురికీ సుష్టుగా భోజనం పెట్టబడింది. మత్తు పానీయాలు కావలసినంత త్రాగారు. ఆ తరువాత, ఒక్క డ్రాయరు మాత్రం మిగిల్చి, మిగిలిన పై ఉడుపులన్నీ తీసేయించారు. వెనువెంటనే ఆ ఖైదీలందరూ జైలు వెనకవున్న ఒక పెద్ద మైదానంలోకి తీసుకుపోబడ్డారు.

ఆవరణ అంతా హడావిడిగావుంది. సిపాయిలు, అధికారులు, ఇంకా చాలామంది పురప్రముఖులు అక్కడ సమావేశమై యున్నారు. దూరంగా గోడవారగా ఒక పొడుగాటి బల్లమీద తళతళమని మెరుస్తున్న 5, 6 అడుగులపొడవున్న పెద్దపెద్ద కత్తులు వరుసగా పేర్చబడివున్నాయి కత్తికి రెండువైపులా పదును. వాటికి ఆరు అంగుళాల బలమైన పిడులు, బంగారంతో చేయించారేమో పసుపు పచ్చగా కళ్ళని చెదరగొడుతున్నాయి

ఖైదీలందరూ గజగజ వణికిపోతూంటే ఇద్దరు అధికారులు వాళ్ళలో ముగ్గుర్ని ఒకరిప్రక్క ఒకరుగా ఒకచోట, వారికి



పదిగజాల దూరంలో మిగిలిన ముగ్గుర్నీ ఒకరి వెనుక ఒకరుగా ఒకచోట నిలబెట్టారు.

వెనువెంటనే ఖైదీల దగ్గరికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు ఇద్దరూ బాగా ఎత్తుగా, లావుగా, బలిష్ఠంగా వున్నారు. ఖైదీలనందర్నీ ఓమారు పరికించి చూసి, వాళ్ళిద్దరూ కత్తులు పేర్చబడివున్న బల్ల దగ్గరకు వెళ్ళి, చెరో కత్తిని అందుకున్నారు. వాటిని కళ్ళకద్దుకొని, బరువుగావున్న ఆ పొడుగాటి కత్తుల్ని రెండు చేతులతోనూ ఒడిసి పట్టుకొని, గాలిలో గిరగిర త్రిప్పుతూ రెండు నిముషాలు కత్తిసాము చేశారు

అందరి కళ్ళూ వారిమీదే నిలిచాయి.

గిరగిర తిరుగుతూ వాళ్ళిద్దరూ ఖైదీల దగ్గరికే వచ్చారు కత్తులు గాలిలోకి లేచాయి. అంతే! మెరుపు వేగంతో ఒక కత్తి గాలిని చీల్చుకుంటూ వెళ్ళి ఒకరు ప్రక్క ఒకరుగా నిలబడివున్న ఖైదీల భుజాలను తాకింది అంతే! మరుక్షణం అది ఆ ముగ్గురినీ ఏటవాలుగా 'సస్!' మన్న శబ్దంతో నరికి పారేసింది!

రెండోవ్యక్తి చేతిలోని కత్తి ఒకరు వెనుక ఒకరుగా నిలబడివున్న ఖైదీల నడుముదగ్గర బలంగా తాకి, ముగ్గుర్నీ సగానికి నరుకుతూ బయటికి వచ్చింది.

ఆరుగురు ఖైదీలూ, విగతజీవులై పన్నెండు ముక్కలయిపోయారు! రక్తం మడుగుకడుతోంది! అంతా కొన్నిక్షణాలలో కేవలం కొన్ని సెకనులలో జరిగిన సంఘటన అది.

సమావేశమైయున్న ప్రేక్షకులందరూ చప్పట్లు చరిచారు. ఆవరణ అంతా కరతాళ ధ్వనులతో మారుమ్రోగిపోయింది.

* * *

ఖైదీలు చచ్చినందుకు కాదు ఆ ఉత్సాహం ..ఆ కత్తుల పదును ఎలాంటిదో తేలినందుకు!

అవును! కత్తుల పాటవాన్ని, దాన్ని పదునును పరీక్షించేందుకు జపానీయులు చేసే ప్రయోగం_మరణశిక్ష పడ్డ ఖైదీలను వరసపెట్టి నరికివేయటమే! కత్తులు తయారుచేసే పెద్దమనుష్యులకి ఇది ఒక సాధారణమయిన సంఘటన. కొత్తరకం కత్తులు ఫ్యాక్టరీలలోనుండి బయటికివస్తే చాలు, వెంటనే జైలు అధికారులకి_'మరి కొంతమంది ఖైదీలను పంపించండి ఒక కొత్తరకం కత్తిని పరీక్షించాలనుకుంటున్నాం'_అని వర్తమానం పంపించబడుతుంది.

వెనువెంటనే ఖైదీలహాజరు కత్తులు గాల్లోకి లేస్తాయి .రక్తం రుచి చూస్తాయి... దెబ్బకు ముగ్గురు ..అయిదు మంది .ఆరుమంది ..చడీ చప్పుడు లేకుండా వెన్నముద్దను నరికినట్టు ఆ కత్తులు ఖైదీల శరీరాల్ని త్రుంచిపారేస్తాయి!

ఆ కత్తులకే సమూరాయ్ కత్తులని పేరు అంటే వాటిని పూర్వం ఎక్కువగా సమురాయ్ జాతికి చెందిన 'క్షత్రియులు' మాత్రమే ఉపయోగించేవారు. ఒక్కొక్కదానిమీద ఆ కత్తి ప్రాముఖ్యత కూడా చెక్కబడివుంటుంది 'అడ్డంగా ఆరుమందిని చీల్చగలదు' అనీ, 'దెబ్బకు నలుగురు' అనీ ఇంకా ఏవేవో!

వివిధ రకాల కత్తులనీ, కటార్లనీ తయారు చేయడంలో జపానీయులది అందెవేసిన చెయ్యి. సమూరాయ్ కత్తిని



'సౌభాగ్యవతి'లో కృష్ణ, శారద

చేతులతో తాకినా [illegible] చాలా ప్రమాదం. తాకినంత మాత్రాన్న వ్రేళ్లు తెగిపోయేటంతి పదునులోవుంటాయని ప్రతీతి

ఇద్దరు వీరులు పోటీకి నిలబడ్డారు అంటే మృత్యుదేవత వాళ్లలో ఒకరిని కబళించబోతున్నట్టే లెక్క. ఇద్దరూ రెండునిముషాలు ఒకరి నొకరు తేరిపార చూడటం, మెల్లగా కదులుతూ పెడిమీద చేయివేయటం – హఠాత్తుగా సింహాల్లా గర్జించి, కత్తులు ఒరల్లో నుండి బయటికి తీయడం... కత్తులు బయటికి వచ్చేంత వరకే ఆ హడావిడి. ఆ తర్వాత పోటీ నిముషాల్లో అయిపోవలసిందే .. కెవ్వుమన్న కేక ..కత్తిని ఝుళిపించటం .. ఎవరో ఒకరు ముక్కలు ముక్కలై నేల వాలటం...అంతే!

రెండవ ప్రపంచయుద్ధంలో జపాన్ ప్రభుత్వం ఇలాంటి కత్తుల్ని తమ ఆఫీసర్లకి విరివిగా పంచిపెట్టింది. వాళ్ళు ఆ కత్తులతో శత్రువుల ఫిరంగులను, మెషీన్ గన్‌లను కూడా ముక్కలు ముక్కలుగా చేసి పారేసిన సంఘటనలు అనేకం వున్నాయి.

ఈ సమూరాయ్ కత్తుల గొప్పదనం ఒక్క పదునులోనే కాదు...వాటి చరిత్రలో కూడా. జపానీయులు, యుద్ధవీరులు, కాని వారి చేతుల్లో ఇది పడింది అంటే దురదృష్టం దాన్ని వుంచుకున్న వారికే. వాళ్ళు అష్టకష్టాల పాలవుతారనీ, దాని శకునం మంచిది కాదనీ, కాబట్టి ఆ కత్తులు ఎవరిదగ్గరైనా వుంటే తిరిగి తమకు ఇచ్చివేయవలసిందనీ జపానీస్ ప్రభుత్వం ఎన్నోసార్లు ప్రపంచ పత్రికల్లో ప్రకటనలు జారీచేసింది.


అది నిజమేనేమో!

ఎందుకంటే ఆ కత్తుల్ని తమదగ్గర ఉంచుకొన్న మాత్రంచేతనే మేజర్ ఇ. బి స్టెవార్ట్ తన భార్యని పోగొట్టుకోవలసి వచ్చిందట. వారిపిల్లలు అకారణంగా అనారోగ్యం పాలవడం, అతను, అతని మామగారు ఒక కారు ఆక్సిడెంట్‌కు లోనుకావడం_అతని ఇంట్లో దొంగలు పడటం .ఇలా ఒకటి తరువాత ఒకటిగా జరుగుతున్న వాటికి భయపడిపోయి చివరకు ఆ కత్తివల్లే తమని శనిదేవత పీడిస్తోందని నిశ్చయానికివచ్చి చివరకు అతను తన దగ్గరున్న కత్తిని ఆక్స్‌ఫర్డ్‌లోవున్న 'ఓరియంటల్ ఆర్ట్ మ్యూజియం'కి దానం చేసేశాడట.

ఇలాంటి ఉదాహరణలు ఇంకా చాలా వున్నాయ్.

ఇప్పుడు ఈ కత్తులు 'కలెక్టర్స్

జ్యోతి

'దేవుడు చేసిన పెళ్ళి'లో శోభన్‌బాబు 'చక్రవాకం'లో

పూడి వెంకటరమణ మాటలు పెద్ద ఆకర్షణ. కృష్ణ, వాణిశ్రీ, పద్మప్రియ, సత్యనారాయణ, రాజ్‌బాబు, సూర్యకాంతం, రావు గోపాలరావు, రమణారెడ్డి, రమాప్రభ. మొదలైనవారు నటిస్తున్న యీ చిత్రానికి సంగీతం చక్రవర్తిది.

బొమ్మా! బొరుసూ!

మనిషి ఎప్పుడెలా మారతాడో తెలియదు. ఎగరేసిన నాణెం ఎటువైపు పడుతుందో తెలియనట్లే, మనిషి జీవితం ఎలా మారుతుందో కూడా తెలియదు. ఒకరోజు రాజు దరిద్రుడనీ, నష్ట జాతకుడనీ ఇంట్లోంచి వెళ్ళగొట్టబట్టాడు. అదే రాజు కారణంగా, ఆ రాజే ఎదురైనంత మాత్రాన రేసులో మూడు లక్షల డబ్బూ, పోయిన ఇరవై లక్షల ఆస్థీ వచ్చిందో ధర్మరాజుకి. అప్పుడు ఆప్యాయంగా దగ్గరకు తీయబోయారు తనవాళ్ళు. రోజులు మారిపోయి 'తన' అనే భావాలు పోయి 'ఎవరికి వారే యమునా తీరే'గా జీవితాలు గడుపుతున్న రోజులివి. ఈ విషయాన్నే 'బాబ్ అండ్ బాబ్' ప్రొడక్షన్స్‌వారు 'ఎవరికివారే యమునాతీరే' చిత్రంగా తయారు చేస్తున్నారు. కథ రాజబాబుది. రాజబాబే హీరోగా తయారవుతున్న యీ చిత్రానికి మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం. దాసరి నారాయణరావు. నిర్మాత డీ కుమార్. అక్టోబరు 20న రాజబాబు పుట్టినరోజు కానుకగా విడుదలకు నిర్ణయించబడిన యీ చిత్రంలో సత్యనారాయణ, కృష్ణకుమారి, ప్రభాకరరెడ్డి, రోజా రమణి కూడా నటిస్తున్నారు.

సంక్షిప్త సమాచారమ్

★ గోమాత 'లక్ష్మి' సాహసకృత్యాలూ, హృదయం కదిలించే నటనా ఉన్న మమతా కంబైన్స్ 'పల్లెపడుచు' త్వరలో - విడుదలవుతుంది. శారద, కృష్ణంరాజు, విజయలలితలు ప్రధాన పాత్రలలో కన్పించే యీ చిత్రానికి నిర్మాత వాసిరాజు ప్రకాశం, దర్శకుడు కె. సత్యం.

★ సమతా ఆర్ట్స్ ఈస్ట్‌మన్ కలర్ చిత్రం 'జేబుదొంగ' చిత్రీకరణ ప్రారంభమయింది. శోభన్‌బాబు, మంజుల, రాజబాబు, సత్యనారాయణ ప్రభాకర రెడ్డి, మురళీమోహన్, అల్లు రామలింగయ్య, రోజారమణి, రమాప్రభ, కృష్ణకుమారి మొదలైనవారు నటించే యీ చిత్రాన్ని వి. మధుసూదనరావు దర్శకత్వంలో వి ఆర్. యాచేంద్ర, కె. ఛటర్జీలు నిర్మిస్తున్నారు. ముళ్ళపూడి వెంకటరమణ మాటలున్న చిత్రం ఇది


★ వనజా మూవీస్ నిర్మించే 'వనజ-గిరిజ' చిత్రం నిర్మాణ కార్యక్రమం నవంబర్ నెలాఖరుకు ముగుస్తుంది. జమున ద్విపాత్రాభినయంచేసే యీ చిత్రంలో యింకా సత్యనారాయణ. రావుగోపాలరావు, విజయలలిత, కృష్ణకుమారి, చంద్రమోహన్, భవాని మొదలైనవారు నటిస్తున్నారు టి. చలపతిరావు సంగీతం. ప్రముఖ జర్నలిష్టు గౌతమ్ దర్శకత్వం గల యీ చిత్రానికి నిర్మాత ఇ కుప్పుస్వామి.

★ కె. బి. తిలక్ దర్శకత్వంలో ఎస్. ఏ. మూవీస్‌నిర్మాతలు జి. శ్రీమన్నారాయణ, కొర్లిపర కృష్ణారావులు రంగుల్లో నిర్మించే చిత్రంలో 'కృష్ణ హీరో. సంచలనం సృష్టిస్తున్న నూతన హీరోయిన్ ప్రభతోపాటు సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, త్యాగరాజు, హేమలత కూడా నటిస్తూన్నారు.

★ రంగుల్లో నిర్మించబడుతున్నది 'బాల నాగమ్మ' చిత్రం. సత్యనారాయణ, జమున, రామకృష్ణ. ప్రమీల (సంగు పాత్రలో). పండరీబాయి, ప్రభాకర రెడ్డి, అల్లు రామలింగయ్య, పద్మనాభం, రాజసులోచన మొదలైన ప్రముఖ తారాగణంతో నిర్మితమౌతున్న యీ చిత్రానికి సి యస్ రావు దర్శకుడు. నిర్మాత. జయకృష్ణ, ఎక్సిక్యూటివ్ నిర్మాత కె యం, నాయుడు.

★ లక్ష్మీచిత్ర నిర్మించిన 'సత్యానికి సంకెళ్ళు' చిత్రం నవంబరు ఒకటవ తేదీకి విడుదలవుతుంది. కృష్ణ, వాణిశ్రీ సత్యనారాయణ, రాజబాబు, రమాప్రభ, శుభ, చంద్రమోహన్, మొదలయిన వారు నటించిన యీ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం కె. యస్. ప్రకాశరావు, నిర్మాతలు ఆర్. ఏకాంబరం, పి రామకృష్ణారావులు. సంగీతం చక్రవర్తి.

★ త్రిమూర్తి ప్రొడక్షన్స్‌వారి చిత్రం పది హేను రీళ్ళు తయారయింది కృష్ణ (ద్విపాత్రాభినయం), వాణిశ్రీ (మూడు రీళ్ళలో డైలాగులేకుండా నటన), ప్రధాన పాత్రలలో కన్పించే యీ చిత్రానికి నిర్మాతలు జి. సాంబశివ



1970, ఉత్తమ సినీ కథగా ఆంధ్ర ప్రభుత్వ బహుమతిపొందిన 'తల్లిదండ్రులు' చిత్ర కథా రచయిత పోలాప్రగడ సత్యనారాయణమూర్తి. ఈయన నవల 'కౌసల్య' 'తల్లి దండ్రులుగా' చిత్రీకరించ బడింది. ఈయన మరో నవల 'దీపశిఖ' 'రామ రాజ్యం' చిత్రంగా రూపొందింది. 'భోగి మంటలు' 'సంఘం చేసిన మనిషి' 'నవోదయం' ఇంకా ఎన్నోనవలలు, నాటకాలు, కథలు రాసిన యీ ప్రఖ్యాత రచయిత ఇంగ్లీష్ లెక్చరర్‌గా బాపట్లలో పని చేస్తున్నారు.

రావు. పి. జాబ్జీ. దర్శకత్వం: డూండీ: రచన: కె. రామలక్ష్మి.

★ శ్రీనివాస ఫిలిమ్స్ ఇంటర్నేషనల్‌వారు కృష్ణంరాజు. శారదలు హీరో, హీరోయిన్లుగా నిర్మిస్తున్న చిత్రానికి పి. గంగాధర్ దర్శకత్వం వహిస్తున్నారు. బొల్లిముంత శివరామకృష్ణ మాటలున్న యీ చిత్రనిర్మాత నోరి సమీర్‌కుమార్.

★ నాటక రచయితగా, ప్రయోక్తగా, సినిమా రచయితగా, దర్శకుడిగా (నిత్యకల్యాణం పచ్చతోరణం) బహుముఖ ప్రజ్ఞ చూపించిన పినిసెట్టి దర్శకత్వంలో గజపతి పిక్చర్స్‌వారు 'తల్లీ గోదావరి' అనే చిత్రం నిర్మిస్తున్నారు. రవిరాజ్ నిర్మించే యీ చిత్రం మొత్తం గోదావరి తీరాన అవుట్‌డోర్‌లో నిర్మించబడుతుంది. జగ్గయ్య. జానకి ప్రధాన పాత్రలలో కన్పిస్తారు.

★ ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ 'కొత్తకాపురం' అనుభవాన్ని తెలుగు ప్రేక్షకులకు చూపించబోతున్నారు. కృష్ణ, గుమ్మడి. చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, పద్మనాభం, రాజనాల, భారతి, రమాప్రభ, అనిత మొదలైనవారు నటిస్తున్న యీ చిత్రానికి పి. పి. రెడ్డి దర్శకులు, జి. వెంకటరత్నం నిర్మాత.

★ 'ఇల్లు-వాకిలి' చిత్రాన్ని మేఘాలయా మూవీస్‌వారు నిర్మిస్తున్నారు. నాగభూషణం కొత్తరహా పాత్రలో కన్పిస్తున్న యీ చిత్రంలో ఇంకా కాంతారావు, చంద్రమోహన్, గిరిబాబు, రావికొండలరావు, సారధి, సత్యప్రియ, కె. విజయ. రాజసులోచన మొదలయిన వారు నటిస్తున్నారు. పి. డి ప్రసాద్ దర్శకత్వంలో యీ చిత్రాన్ని నిర్మిస్తున్నది డి. లక్ష్మీకాంతరావు. యం. సత్యనారాయణరెడ్డి.

★ ఆర్. కె. ప్రొడక్షన్స్‌వారు పాలగుమ్మి పద్మరాజు నవల నల్లరేగడి ఆధారంగా అదే పేరుతో చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

పల్లె వాతావరణంలో, పల్లెటూరి సమస్యలు ప్రధానంగా వుండే యీ చిత్రాన్ని కె. ఆర్. రావ్ నిర్మిస్తున్నారు. కె. హేమాంబరధరరావు దర్శకులు. సంగీతం: జె. వి. రాఘవులు.

★ 'చెల్లెలి కాపురం' 'నేరము-శిక్ష'— విజయవంతమైన యీ చిత్రాలు సమర్పించిన నటుడు యం. బాలయ్య, ఇప్పుడు సమర్పించబోయే చిత్రానికి కూడా కథ ఆయనే సమకూర్చారు. 'మరుపురాని తల్లి' దర్శకుడు డి. యస్. ప్రకాశరావు దర్శకత్వంలో, తయారయే యీ చిత్రంలో బాలయ్య, చంద్రమోహన్, రావుగోపాలరావు, రావి కొండలరావు, సాక్షిరంగారావు ప్రభ, రోజారమణి, పండరీబాయి మొదలగు వారు నటిస్తున్నారు. నిర్మాతలు ఎ. సూర్యనారాయణ, ఎం. వెంకట్రావు.

★ మనోరంజనీ పిక్చర్స్ బేనర్ క్రింద వీటూరి దర్శకత్వంలో నిర్మించబడుకున్న 'భారతి' చిత్రం త్వరలోనే విడుదలవుతుంది. కృష్ణంరాజు, పద్మనాభం, జమున, లత, రమాప్రభ ప్రభృతులు నటిస్తున్న యీ చిత్రంలో కీ॥ శే॥ యస్. వి. రంగారావు ముఖ్య పాత్రను పోషించారు. నిర్మాత: కె. వి రెడ్డి.

హిందీ చిత్రవార్తలు కొన్ని!

★ ప్రముఖ హిందీనటి. లీనా చందావర్కార్ పెళ్ళిచేసుకొంటోంది. గోవాకు ముఖ్యమంత్రిగా పనిచేసిన కీ॥ శే॥ దయానంద్ బందోద్కార్ కుమారుడు



'పండంటి సంసారం'లో రాజబాబు, రమాప్రభ

సిద్ధార్థ పెళ్ళికొడుకు. ఇప్పటి గోవా ముఖ్యమంత్రి(ణి) శశికళా కకోదర్ కి తమ్ముడీ సిద్ధార్థ, వ్యాపారం చేసుకొంటున్న సిద్ధార్థ-లీనాలు ఓ సంవత్సరం క్రితం కలుసుకోవడం జరిగిందట. అప్పుడేపడ్డ ప్రేమబీజాలు ఇప్పుడు పెళ్ళిగా ఫలిస్తున్నాయి.

★ 1974లో రిటైరవుతానని ప్రకటించిన రాజేష్ ఖన్నా తనెందుకు రిటైరవలేదో ఇటీవల వివరించారు. తను రిటైరవుతానని స్టేట్ మెంట్ ఇచ్చిన నాటికి అత్యున్నతమైన కీర్తి ప్రతిష్ఠలతో ఉన్న తను, తీరా రిటైరవబోయే నాటికి తన సినిమాలు కొన్ని దెబ్బతిని సూపర్ స్టార్ గా తనకున్న పేరు దెబ్బతింది. ఆ పరిస్థితిలో రిటైరవడమంటే పారిపోవడంగా భావించి, తన పూర్వపు 'గ్లోరీ'ని తిరిగి పొందే ఛాలెంజ్ గా భావించి సినిమాల్లో నటించడం కొనసాగిస్తున్నాడట!

★

ఈ నెల విడుదలలు

వెనుకటికి చెరువుమీద కోపం వచ్చి ఒకడు యేదో మానివేశాడట. నిలుపుకో లేమని తెలిసి నిర్మాతలకు దొంగ వాగ్దానాలు చేయటం, స్లీవ్ నోట్స్ తెలిసీ తెలియనివారిచే వ్రాయించుకొని అవకతవకలకు కారకులవటం మానితే విమర్శకులు విచ్చలవిడి విధానాన్నీ తూలనాడటం మానగలరు. అంతేగాని బుద్ధి తక్కువతనాన్నీ, అలక్ష్యాన్నీ, నిర్మాత లంటే ఉన్న చిన్నచూపునీ ఫలానా విమర్శకులకు పక్షపాతబుద్ధి అంటగట్టి దాచుకో ప్రయత్నించటం హాస్యాస్పదం. ఈ పత్రికలో విమర్శలు వ్రాసే యెవరికీ ఒకరి చుట్టూ భజనచేసే అవసరంలేదు. కనుచూపు మేరలో ఆ ఆగత్యం కనబడటం లేదు. మంచి సంగీతాన్ని ప్రజల దృష్టిలోనికి తీసుకురావడమే ధ్యేయం ప్రజా ప్రభుత్వంలోకూడా నియంతృత్వం నెరప నిశ్చయించుకొన్నవారు గ్రహించగలరు.

రివ్యూకని రికార్డులు నిర్మాతలు పంపుతున్నారు. వారివ్వకపోయినా అవి సకాలానికి అందజేయకున్నా కర్తవ్య నిర్వహణను ఆపలేరు. చిత్తగించవలెను. ఇట్లు రికార్డు కంపెనీ వైరి, రికార్డు బంధు, రికార్డు శ్రోత సలహాదారు.

''ఓ మై నహీ'' పాలిడార్
ఎల్. పి.

''సావన్ భాదోఁ'' చిత్రంతో రంగప్రవేశం చేసూ అఖండ విజయాని తిరిగి కలిసిన చిత్రం పైది. అందులో సోనిక్ ఓమి సంగీతం ఖులాసా ఖుషీలకు మరో పేరు. ఆశా ముద్దుగా, మజాగా, గోముగా పాడిన పాటలు రెండు 'ఛీచో', 'తుమ్ ఏక్ లడ్కీ', ఆశా, కిశోర్లు వయసు చేసే అల్లర్లు రేపే యుగళం 'సనం తూహీ హై'. కవరు సుమారు.

ఆడపిల్లల తండ్రి - దీర్ఘసుమంగళి
పాలిడార్ ఇ. పి. లు

పాటలను కొత్తరకంగా ఉపయోగించాడు కొత్త దర్శకుడు కె. వాసు. 'ఆదివారం అమావాశ్య', 'పేరయ్య తాతా' 'ఇలాగే యిలాగే' 'ఓరోరి చిన్నవాడా' పాటలతో చలపతిరావు నేర్పు తెలుస్తున్నది. కొత్త గాయకులు కూడా. రమేష్, శీలావతి, కౌసల్య రమాదేవి. రమేష్ పాడిన 'కొంతమందికి' త్వరలోనే ఎస్. పి. లో రాగలది. తక్కువ బడ్జెటుతో చిత్రాలు నిర్మించవలసి రావటం ఒకో సమయంలో గుణవృద్ధికి తోడ్పడుతుందనటానికి యీ చిత్రమూ, సంగీతమూ నిదర్శనాలు ''దీర్ఘసుమంగళి'' రికార్డుల్లో 'చల్లని తెల్లని' హాయిగా వుంది. సుశీల. టైటిల్ సాంగ్ జానకి సమర్థవంతంగా పాడింది. 'లాహిరి' పాట ఎల్లారీశ్వరి వెక్కిరించేసిందనుకోండి. రెంటి కవర్లూ రెండు రంగుల్లో బాగానే వున్నాయి.

''ఇంటి కోడలు'' కొలంబియా
ఇ. పి.

బాగున్నవి రెడ్డి, రుద్ర, రాజుల రచనలూ రమ్యంగా రక్తిపరంగా సాగి వాటికి మెరుగులు దిద్దాయి 'చలి గాలిలో' 'ఊరికే చల్లారునా' అన్నవి శృంగార శిఖలకు అనిల లాలనలు ఊపులో వున్న వారికి కైపు గనులు. ఏనండి అతిశయోక్తి కాదని మీకే తెలుస్తుంది అయితే యీ పాటలు పాడే ముందు గాయకులు బాల, సుశీలలు పెదవులకే మధువు పూసుకొని పాడారో!

వందన వాణీజయరాం హిందీ

భజనలు హెచ్చెంవి సూపర్ 7

అతి స్వల్పకాలంలో తారాజువ్వలా పైకెగసిన గాయని వాణీజయరాం వసంతుని నిత్య వసంతగీతం 'బోల్ రే పపీహరా' అద్వితీయమైన తీయనైన నాంది గీతం ఆ తరువాత తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషల్లో పది పాటలు పాడితే అందులో ఆరు బ్రహ్మాండమైన హిట్లు దీనికి నేర్పరితనమే కాదు యోగం కూడా కావాలి వాణికి రాణీయోగం వుండటంలో ఆశ్చర్యంలేదు పై రికార్డులో అయిదు భజనలున్నవి రచన లెవరివో కంపెనీవారు తెల్పరైరి సంగీతం రఘునాథ్ సేఠ్ కవరుపై నున్న వాణీ వర్ణ చిత్రం, వెనుకనున్న మీరాదేవి రేఖాచిత్రం కన్నులు పండుగలు

ఇంకా కొత్త రికార్డులు

పాలిడార్ వారివి

"దిల్ దీవానా" రెండు యి పి లు. భేషు "హో మైనహి" ఒక యి పి. బాగు అజిత్‌సింగ్ ఆంగ్ల గీతాలు యి పి పరవాలేదు "రాజనాగం" తమిళం యి.పి గుడ్ మీనూ పురుషోత్తం గజల్స్ యి పి. ఓ కే 'గోరాకుంబార్', "శ్రీనివాస కల్యాణం" కన్నడ చిత్రాల ఎస్ పి లు అరుదైన అందాల ప్రోవులు అసమాన నటుడు రాజకుమార్-జానకి పాడిన (శ్రీ క.) 'హనే బాగ్యవతి' ఎంత బాగుందో! "ఢిల్లీ మభాన్" ఎస్ డి తమిళం పెళ్ళి పాట బాగుంది బటుల్‌నంది గిటార్‌పై హిందీ చిత్రగీతాల వరసలు యి పి బాగాలేదు


హెచ్చెంవి, కొలంబియా

"భూమికోసం", "అమ్మ మనసు", "తాతమ్మ కల" (భానుమతి రెండు పాటలు భలే!) "దొరబాబు" నవతరానికి బ్రహ్మాండం ఇందులో కొన్ని వివరంగా వ లోకనం వచ్చేనెల! ★

జ్యోతి సరాగమాల 21 దీర్ఘసుమంగళి పోటీ విజేతలు

నగదు బహుమతి రూ 102-00 లు సోమంచి మహాలక్ష్మి, ఆచంట స్లోగన్ "అతిగా క్రమశిక్షణ ఆత్మీయులను దూరం చేస్తుంది" తదుపరి బహుమతులు 1 జి టి వి ఎస్ కృష్ణమాచార్యులు, హైదరాబాదు 2 పి పద్మావతమ్మ, విడవలూరు 3, ఎ రామలక్ష్మి, కడింపాడు 4 ఎస్ రవీంద్రనాధ్, విజయవాడ 5 కె రామకృష్ణ, రాజమండ్రి 6 డి సన్యాసిరావు, హైద్రాబాదు 7 ఎస్ కౌసల్య, విజయవాడ 8 పి రామకృష్ణ, రాజమండ్రి 9 ఐ. పి ఎస్ శాతకర్ణి, సామర్లకోట 10. ఎమ్ శ్రీరామమూర్తి, విజయవాడ 11 వి లత, హైద్రాబాదు

స్లోగన్లు బాగా వుండటంలేదు కాస్త బుర్రకు పనిచెపితే భేషుగ్గా వుండగలవని నా నమ్మకం పిన్‌కోడ్ నంబరు విధిగా వ్రాయాలి లేకపోతే కార్డులు పరిశీలింపబడవు



ఐటమ్'గా ఆంటిక్స్ డీలర్స్‌కి మంచి లాభాల్ని చేకూర్చిపెడుతున్నాయి మలయా, బర్మా, జావా దేశాలలో పూర్వం జపానీయులు యుద్ధసమయంలో తిరిగి వెళ్ళిపోతూ తమ ఆయుధాల్ని అక్కడే పారవేశారు కనిపించినవారి చేతుల్లో పెట్టి తిరిగి వెళ్ళిపోయారు అలాంటి కత్తుల్ని ఈ వ్యాపారస్తులు తక్కువ వెలకు కొనుక్కోవటం వాటిని జపాన్‌లో ఆ సిపాయిల సంతతికి చెందినవారికి ఎక్కువ లాభాలకు అమ్మడం జరుగుతోంది


న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియం _ ఒకానొక సమూరాయ్ కత్తిని ఎనిమిదిలక్షల రూపాయలకు కొనుక్కొందట కారణం ఆ కత్తిమీద 'ఇది సెకనుకు ఎనిమిది మందిని చంపగలదు' అని చెక్కబడటమే!

రెండుసంవత్సరాల క్రితమే 16వ శతాబ్దానికి చెందిన ఒకానొక సమూరాయ్ కత్తి లండన్‌లో లక్షా పదివేల రూపాయలకు అమ్ముడుపోయింది

గత సంవత్సరం ఫిబ్రవరిలో టోకియోలోనే ఒకానొక పురాతనమయిన సమూరాయ్ కత్తి లక్షా ఇరవైవేల రూపాయలకు అమ్ముడుపోయింది

ఇప్పుడు సమూరాయ్ కత్తుల్ని సేకరించడమే అమెరికాలో ఒక పెద్ద క్రేజ్‌గా తయారైంది ఒక్క కత్తి వుంటే చాలు మీరూ లక్షాధికారి అయిపోవచ్చు అందుకే మీ ఇళ్లల్లో ఎక్కడైనా అటకల్లోనో, పాతవస్తువులు పనికిరావని అనుకొని పారవేసిన వాటిల్లోనో ఈ సమూరాయ్ కత్తులు ఉన్నాయేమో వెదుక్కోండి ఎందుకంటే ఆ కత్తులు మన భారతదేశంలోకి కూడా విరివిగా తీసుకురాబడ్డాయనీ_దగ్గర దగ్గరగా ఆరు వేల కత్తులు మనదేశంలో ఉండాలనీ జపాన్ ప్రభుత్వం ఈ మధ్యనే ఒక ప్రకటన జారీచేసింది

అయితే ఇదే ఛాన్స్ అనుకొని నకిలీలు తయారుచేయడానికి ప్రయత్నించకండి నకిలీకత్తులు తయారుచేసి, ఇవే సమూరాయ్ కత్తులు అని అమ్మజూపిన 800 మంది వ్యాపారస్తుల్ని గత సంవత్సరం అమెరికా ప్రభుత్వం ఖైదుచేసి పారేసిందట! తస్మాత్ జాగ్రత్త! *


స్వాతి నవలానుబంధం
తొణికిన స్వప్నం
వాసిరెడ్డి సీతాదేవి

రెండవ భాగము

"సిస్టర్!"

"ఏం రాధా?"

"సిస్టర్ తెల్లవారడానికి ఇంకెంత సమయం వుంది?"

"ఎందుకమ్మా?" గ్రేస్ కంఠం వణికింది

"పక్షి గూడు వదిలి వెళ్ళిపోవడానికి ఇంకెంత టైం వుందో తెలుసుకుందామని!"

సిస్టర్ రాధను రెండు చేతులతో పొదివి పట్టుకుంది

రాధ కళ్ళు సంతృప్తితో మెరిశాయి

"సిస్టర్ నువ్వు నన్ను అలా రెండు చేతులతో పొదివి పట్టుకుంటే నాకెంతో సంతోషంగా వుంది ప్రాణం వదలలేక, వదలలేక, శరీరాన్ని వదిలి వెళ్ళిపోతున్నప్పుడు, ఆ శరీరాన్ని రెండు చేతలు ఆప్యాయంగా పొదివి పట్టుకోవాలని ప్రతిప్రాణీ కోరుతుంది ఆటువంటి ఆదృష్టం నాకు లేదనుకొనేదాన్ని కాని సిస్టర్ నీ చేతుల్లో ఇలాగే నిశ్చింతగా "

"రాధా! ఇప్పుడు నీకేమయిందమ్మా? నువ్వు తప్పక బ్రతుకుతావు డాక్టరు గారు చెప్పారు" గ్రేస్ కంఠంలో జీవపలికింది

రాధ పాలిపోయిన పెదవులమీద హాసరేఖ నీలగా ఓక్షణం కదిలింది

"సిసర్ ఫోన్ మ్రోగుతుంది ఎవరూ ఎత్తడం లేదు"

"సిస్టర్ ఫోన్ మ్రోగినప్పుడల్లా నాకు ఎక్కడో చదివిన ఒక భావం మనస్సులో తళుక్కుమంటుంది నా జీవితాన్ని టెలిఫోన్‌తో పోల్చుకుంటూ వుంటాను"

గ్రేస్ మౌనంగా కూర్చుంది

"టెలిఫోన్‌కూ మన హృదయానికీ ఏదోసామ్యం వున్నట్టు అనిపిస్తుంది నీకూ అనిపిస్తుందా సిస్టర్"

"లేదు" అన్నట్టు తల ఊపింది సిస్టర్

"సిస్టర్ మనం గదిలో కూర్చుని మన టెలిఫోన్ నంబరే మనం కలిపితే ఎలాంటి శబ్దం వస్తుంది?

"తెలియదమ్మా! నేను ఎప్పుడూ ఆపని చెయ్యలేదు"

"మీరు అదృష్టవంతులు సిస్టర్ ఫోన్ వుండేది వేరే నంబర్స్ కలపడానికే దాని నంబరు దానికే కలపడానికి కాదు నాలాంటి పిచ్చివాళ్ళు చేసేపని అది"

"కాసేపు కళ్ళుమూసుకొని పడుకో రాధా!"

"జీవితమంతా కళ్ళుమూసుకొని వున్నాను సిస్టర్ మరి కాసేపటికి చెయ్యబోయే పనికూడా అదే ఈ కాసేపయినా నన్ను కళ్ళుతెరిచి వాస్తవాన్ని చూడనివ్వండి!"

గ్రేస్ మాట్లాడలేదు. రాధ చేతిని తన చేతిలోకి తీసుకొని నిమరసాగింది.

''వినాలని లేదా సిస్టర్?''

''ఏమిటి?''

''అదే టెలిఫోన్‌కూ మన జీవితానికి ఉన్న సామ్యం గురించి ''

''చెప్పు!''

''మన నంబరే మనం కలిపినప్పుడు ఎంగేజ్‌డ్ సౌండ్ వస్తుంది అర్థరహితమైన శబ్దం-మూలుగులాంటి శబ్దం అది ఎవరి కంఠం నుంచీ వచ్చేశబ్దం కాదు ఎవరి కంఠమైనా వినాలంటే మనం వేరే నంబరు డయిల్ చెయ్యాలి అలాగే హృదయం కూడా మరో హృదయం తెలుసుకోవాలన్నా, ఆ హృదయాన్ని పొందాలన్నా, మనం వేరే హృదయంతో మన హృదయాన్ని కలపాలి కాని నేను నేను ఏం చేశానో తెలుసా? ఒంటరితనపు గుహలో కూర్చుని నా హృదయంతో నా హృదయాన్ని కలపడానికి ప్రయత్నించాను నా హృదయంనుంచి ఏమి పలకలేదు కేవలం ఒక మూలుగు మూగవాధ మాత్రమే వినిపించింది'' రాధ ఓక్షణం కళ్లుమూసుకుంది

''మనమే మరో నంబర్లో కలపక్కర్లేదు అటునుంచికూడా కాల్స్ వస్తాయి గదా!'' గ్రేస్ అర్థయుక్తంగా ప్రశ్నించింది

''అవును వస్తాయి. ఫోన్ మ్రోగుతుంది, దాన్నిఎత్తి రెస్పాన్స్ ఇవ్వాలిగా! అప్పుడే అవతలి కంఠం చెప్పేదేదో తెలుస్తుంది అసలు ఫోన్ ఎత్తకపోతే? తమాషాగా మ్రోగుతున్న ఫోన్ చూస్తూ కూర్చుంటే, ఏమౌతుంది? కొంతసేపు మ్రోగి ఆగిపోతుంది అప్పుడు ఏదో సంతృప్తి అంతలోనే లీలగా ఏదోబాధ అయ్యో ఎవరు చేశారో? ఆకంఠం ఎలాంటిదో, ఒక్కసారి వింటే బాగుండేది! ఇలాంటి ఆలోచనలు కూడా వస్తాయి ''

''ఎప్పుడూ ఫోన్ ఎత్తనే లేదా? నీ గుండెలో అంత కాఠిన్యం వుందా రాధా!''

రాధ పేలవంగా నవ్వింది

''ఎత్తాను కుతూహలంకొద్దీ ఒకటి రెండు సార్లు ఎత్తాను అతని కంఠం మాత్రం విన్నాను నేను రెస్పాన్స్ ఇవ్వలేదు ఏకంఠమూ నాకు నచ్చలేదు.''

''ఒక్క కాల్‌కుకూడా రెస్పాన్స్ ఇవ్వలేదా!' ఆశ్చర్యంగా అడిగింది గ్రేస్

''ఇచ్చాను సిస్టర్ ఒకే ఒక్కసారి! అవతలి కంఠంలో ఏదో నిర్లక్ష్యం కన్పించింది ఆ నిర్లక్ష్యాన్ని సహించలేకపోయాను నా అహం దెబ్బతిన్నది ఏమైనా ఆకంఠంలోని నిర్లక్ష్యాన్ని నిర్మూలించాలనే ఉద్దేశంతో రెస్పాన్స్ ఇచ్చాను. కాని అది రాంగ్ నంబర్ ఆకంఠానికి నాస్వరం వినాలనే ఆరాటంలేదు'' గట్టిగా ఊపిరి పీల్చుకుంది రాధ

''ఆఁ తర్వాత?''

"ఆ తర్వాత ఏముంటుంది? అది రాంగ్ నంబరని చెప్పాగా? అంతటితో నాఆట ఆగిపోయింది నాకల కరిగిపోయింది టెలిఫోన్‌మీదే కోపం వచ్చింది ఆయంత్రాన్ని ముక్కలు ముక్కలు చేశాను కసిగా"

"ఏమిటో రాధా! నాకు సరిగా అర్థంకావడం లేదు నీ కథ వివరంగా చెప్పు."

రాధ తన కథ మళ్ళీ ప్రారంభించింది

* * *

ఓణీలు ఇచ్చినప్పటినుంచీ పెద్దవాళ్ళు రాధను మరీ కట్టడిలో పెట్టసాగారు ఆమె చుట్టూ గిరులు గీస్తున్నారు ఆ గిరుల మధ్యలో రాధకాళ్ళు ఆగడంలేదు ఆ గిరులను కసిగా కాలితో చెరిపెయ్యాలని వుంది కాని చేతకావడం లేదు మనసులో కసి అమ్మమీద కసి మామయ్య మీద కసి తనతో చిన్నప్పటినుంచీ ఆడుకొని ఇప్పుడు దూరంగా నిల్చుని దొంగచూపులు చూసే మగపిల్లల మీద కసి మగపిల్లల్ని చూసి సిగ్గుతో మెలికలు తిరిగిపోయే ఆడపిల్లలమీద కసి కసి కసి

ఒకరోజు రాధ స్కూలునుంచి వస్తూ, గోపీ, రామం, సూర్యం రోడ్డుమీద గోలీలు ఆడుతూవుంటే యాంత్రికంగా ఆగిపోయి చూస్తూ నిలబడింది

రామం, గోపీ, రాధను చూసీ చూడనట్టే వుండిపోయారు రాధ మనస్సు చివుక్కుమంది ఒకప్పుడు తను కన్పిస్తే చాలు సంతోషంగా ఆడుకోవడానికి పిల్చే వాళ్ళు ఇప్పుడేం కొంప మునిగిపోయిందని వీళ్ళంతా ఇంత మొహంగా వుంటు న్నారు? తనతో మాట్లాడినంత మాత్రాన ఏమైపోతుంది? తను వాళ్ళతో ఆడుకొంటే తప్పేమిటి?

"గోపీ నేనుకూడా ఆడనా?" రాధ, తను మునుపటి రాధనేనని తెలియజెప్పా లనే ఆరాటంకొద్దీ అడిగింది

గోపీ, రామం కళ్ళు పెద్దవిచేసుకొని చూశారు సూర్యం వాళ్ళ ఈడువాడుకాదు. పాతికేళ్ళుంటాయి ఈ మధ్యనే పెళ్ళికూడా అయింది అదోలా నవ్వుతూ రాధ కళ్ళ లోకి చూశాడు

"ఆడనిస్తాం! మరి నాకో ముద్దు ఇస్తావా?" అన్నాడు సూర్యం కొంటెగా నవ్వుతూ

రాధ చేతిలో పుస్తకాలు ఒక్కసారిగా సూర్యం ముఖంమీదికి విసిరింది కోపంతో నిలువెల్లా వణికిపోసాగింది పెదవులు అదురుతున్నాయి మనసు అవ మానంతో దహించుకుపోసాగింది సూర్యం కళ్లు పీకాలనిపించింది ముఖం రక్కాలని పించింది పళ్ళు రాలగొట్టాలనిపించింది

గోపీ, రామం భయంతో బిగుసుకుపోయి నిల్చున్నారు.

సూర్యం వంగి పుస్తకాలు తీసి నవ్వుతూ రాధకు అందించాడు. రాధ విసురుగా

పుస్తకాలు లాక్కుని ఇంటికి వచ్చింది మనసు తుమ్మముల్లు గుచ్చుకున్నట్లు సలుపుతుంది

ఎందుకు సూర్యం అలా అన్నాడు? ఎన్ని గుండెలు వాడికి? అమ్మతో చెబితే? ఛీ! ఆ మాట నోటిమీదకు తెచ్చుకోవాలంటేనే అసహ్యంగా వుంది చిన్నప్పుడు ఒళ్లో కూర్చోబెట్టుకొని బలవంతంగా ముద్దుపెట్టుకున్న తెలుగు మాస్టారు గుర్తొచ్చాడు రాధకు కడుపులో కెలికినట్టయింది

ఆ రోజునుంచి రాధ మగపిల్లలు కన్పిస్తే దూరంగా వెళ్ళిపోయేది ఆడపిల్లలతోకూడా పెద్దగా మాట్లాడేదికాదు వాళ్లాటలన్నా, మాటలన్నా ఎప్పుడూ వళ్ళుమంటే,

ఆ రోజు ఆదివారం రాధకు ఏమీ తోచడం లేదు మనసుకో ఏదో దిగులు ఎందుకో తెలియదు

దొడ్లో బాదంచెట్టు కింద, రాధ మేనమామ కూతురు కాంతం, స్నేహితురాలు సరళతో ఆడుకుంటూ వుంది రాధ అప్రయత్నంగానే వాళ్ల దగ్గరకెళ్ళి నిలబడింది

''నువ్వుకూడా ఆడతావా?'' సరళ రాధను అడిగింది

''ఏమాడుతున్నారూ?'' రాధ ప్రశ్నించింది

''మొగుడూ పెళ్ళాం ఆట!'' కాంతం కళ్లు తిప్పుతూ చెప్పింది

''ఏడవలేకపోయారూ?'' అనాలనిపించినా ''మీరు ఆడండి నేను చూస్తాను'' అంది

''నేను పెళ్ళాంగా వుంటాను'' అన్నది కాంతం

''ఊహూ! నేనే పెళ్ళాంగా వుంటాను'' అన్నది సరళ

''కాదు నేనే పెళ్ళాం!''

''ఊహూ! నేనే!''

''నీ కంటే నేను చిన్నదాన్ని. చిన్న వాళ్లెక్కడన్నా మెగుళ్లుగా వుంటారా ఏం?''

''ఎందుకుండకూడదూ? ఒట్టొట్టి మొగుడుగానేగా! నేనే పెళ్ళాంగా వుంటాను ''

''రాధా! నువ్వే చెప్పు! నేను చిన్నదాన్ని నేనే పెళ్లాంగా వుండాలి కదూ?'' రాధను సరళ అడిగింది

''మీరిద్దరూ పెళ్లాలుగానె ఏడవండి నేను మొగుడుగా వుంటాను ''

''ఇద్దరు పెళ్లాలా? ఎట్లా?'' ఇద్దరూ ఒకేసారి ఆలోచనలోపడి అడిగారు

''ఏం ఎందుకు కాకూడదూ? మనూళ్లో రామయ్యగారికి ఇద్దరు పెళ్లాలేగా?''

''వాళ్లెప్పుడూ పోట్లాడుకుంటూ వుంటారు'' అన్నది కాంతం సాలోచనగా

''అయితే సరే! మే మిద్దరం నీకు పెళ్లాలం అంట!మరేమో మేమిద్దరం ఎప్పుడూ పోట్లాడుకుంటూ వుంటామంట!''

''నేనేమో ఎంచక్కా మీ ఇద్దరి మక్కెలు విరగతంతానంట! వెధవ ఆటలూ మీరూ నేను ఆడను '' అంటూ రాధ గిర్రున వెనక్కు తిరిగింది

''ఆటల్లోకూడా వీళ్ల పెళ్ళాంగా వుండాలనే తన్నుకు చస్తున్నారు

*   *   *

''సిస్టర్ దాహం!''

గ్రేస్ గ్లూకోజ్ వాటర్ తాగించి మూతి తుడిచింది

5

''సిస్టర్!''

''ఏమ్మా!''

''ఏదైనా కావాలనుకున్నప్పుడు, అది లభిస్తే ఎట్లా వుంటుంది?''

''కావాలనుకున్నది సాధించినప్పుడు సంతోషం కలుగుతుంది?''

రాధ ఓ క్షణం ఆలోచనలో పడింది

''అవును సిస్టర్! సాధారణంగా జరిగేది అదే కాని అందరి విషయంలో కాదేమో? లేక నా భ్రమో!''

సిస్టర్ మాట్లాడలేదు

''సాధించిన విజయం నిన్నటి జ్ఞాపకం అయిపోతుంది సిస్టర్ విజయం సాధించాక పక్షి ఎగిరిపోయిన గూడులా అవుతుంది హృదయం రేపటి కోర్కెలో వున్న బలం, వుత్సాహం నిన్న సాధించిన విజయంలో వుండదు పొందాలనే కోర్కె, పొందిన సంతృప్తికంటే ఎక్కువ ఆకర్షణనూ, జీవితంలో ప్రోత్సాహాన్నీ ఇస్తుంది. అందుకే నేను విజయం అందుబాటులోకి వచ్చినప్పుడు దానినుంచి ప్రతిసారి పారి పోయాను ''

ఓ క్షణం ఆగి గ్రేస్ ముఖంలోకి చూసింది

''ఏం సిస్టర్ విసుగ్గా వుందా? ఏదేదో వాగుతున్నాను కదూ?''

''లేదమ్మా! నీ కథ చెప్పు!''

''చెబుతాను సిస్టర్, నా మనసును పుస్తకంలా మీ ముందు తెరుస్తాను ''

*   *   *

మధ్యాహ్నం భోజనంచేసి రాధ స్కూలుకు బయలుదేరింది

''రాధా!'' వెనకనుంచి తల్లి కేకపెట్టింది ఆ పిలుపు కొత్తగా వినిపించింది రాధకు ఆగిపోయి వెనక్కు తిరిగి చూసింది

''ఇట్లారా!''

రాధకు చిర్రెత్తుకొచ్చింది ''ఎందుకూ? స్కూలుకు టైం అయిపోయింది '' అన్నది విసుగ్గా

"ఇట్లా రమ్మంటుంటే? నీక్కాదూ చెప్పేది?"

"అబ్బబ్బ! ఏమిటే అమ్మా! స్కూలుకు వెళ్లేటప్పుడు కొంప మునిగిపోయినట్టు " అంటూ రాధ తల్లి దగ్గరకువచ్చి నిలబడింది

"దొడ్లోకిరా!" అంటూ తల్లి దొడ్డివైపుకు దారి తీసింది

రాధకు ఆశ్చర్యం వేసింది అమ్మ తనతో రహస్యం మాట్లాడబోతుందా? ఏం చెప్పబోతుంది? అత్తయ్య ఏమైనా అన్నదా?

ఆలోచిస్తూ రాధ తల్లి వెనకే దొడ్లోకి వెళ్ళింది

"వెనక్కు తిరుగు!"

"ఏమిటే నీ గొడవ!"

"తిరగమంటుంటే తిరగవేమే?"

రాధ తల్లి చెప్పినట్టుచేసి, మళ్లీ తల్లివైపుకు తిరిగింది విసుగ్గా

"వదినా! వదినా!" అంటూ తల్లి అత్తయ్యను పిలుస్తూవుంటే రాధ అయోమయంగా తల్లి ముఖంలోకి చూసింది

"ఏం కొంప మునిగిపోయిందమ్మా! అంతగా అరుస్తున్నావ్?" అంటూ సూరమ్మ విసురుగా వచ్చింది

"కొంపే మునిగింది వదినా ఇంకా పన్నెండేళ్ళు కూడా నిండలేదు రెండేళ్ళ పాటు దిగులు లేదనుకున్నాను" భూమిలోకి కృంగిపోతున్నట్టు అన్నది రాధ తల్లి

సూరమ్మ రాధను ఎగా దిగా చూసింది. ఎప్పుడు, ఎట్లా, ఏ కొంప మునిగిందో తను. అర్థం కాని రాధ విస్తుబోయి చూసింది తల్లినీ, అత్తనూ మార్చి మార్చి

"నేను అంటూనే వున్నాగా? పిల్ల ఏపుగా తోటకూర కాడలా పెరిగిపోతుందని? కరువులో అధికమాసంలా ఇప్పుడు ఇదో ఖర్చు!" అన్నది సూరమ్మ మూతి తిప్పుతూ.

రాధ తల్లి ముఖం ముడుచుకుంది

"పొలం కబురుపెట్టాలి ఆయనకు, తాటాకులు కొట్టించుకురమ్మని" అన్నది సూరమ్మ

"ఆ పుస్తకాలు ఇక్కడపెట్టి ఆ మూల కూర్చోవే" అన్నది సూరమ్మ రాధతో

రాధకు లీలగా అర్థం అయింది గుండె దడదడ లాడింది కాళ్ళలో వణుకు ప్రారంభం అయింది ఏదో దిగులు మనసును చుట్టేసింది దుఃఖం పొర్లు కొచ్చింది

ఏమైంది? తనకేమైంది? ఇక ఇల్లు కదలకూడదు. స్కూలుకు కూడా పంపించరేమో? వాకిట్లో కూడా నిల్చోకూడదు మామయ్య పెద్ద కూతురిలా మగవాళ్ళు కన్పిస్తే ఇంట్లోకి పారిపోవాలి

రాధ ఒక్కసారిగా భోరుమంది.

తల్లి పైట కొంగుతో కళ్ళు వత్తుకుంది "ఆయనేవుంటే ఎంత వైభవంగా జరిపించేవారో!" అనుకుంది

"ఏం చోద్యమమ్మా! ఎందుకా ఏడ్పులు? ఆడపుటక పుట్టాక సరే పద, పద! కూతురి కెదురుగా కళ్లొత్తుకుంటూ నిల్చుంటే పన్లెలా జరుగుతాయ్!'' అంటూ సూరమ్మ ఆదరాబాదరాగా బయటికి వెళ్లింది

దొడ్లో ఓ మూల, మోకాళ్ళ మధ్య తల ఇరికించుకొని ఏడుస్తూ కూర్చున్న రాధను ఇరుగు పొరుగు అమ్మలక్కలువచ్చి చూసిపోతున్నారు

''రాధ వదినా, ఏడుస్తున్నావెందుకూ! ఎంచక్కా చీరకట్టుకొని ''

మామయ్య రెండో కూతురు కాంతం మాటలకు రాధ చివ్వున తలెత్తి చూసింది.

''ఛీ! ఫో ఇక్కడనుంచి '' కసురు కుంది

''చూడవే అమ్మా!'' అంటూ కాంతం అక్కడినుంచి పరుగుతీసింది

మరో గంటకు రాధచేత కొత్త చీరకట్టించి తాటాకులమీద కూర్చోబెట్టారు. ముందు కొత్తచీర కట్టుకోననీ, తాటాకులమీద చూర్చోననీ మొరాయించింది

అందరూ తిట్టారు తల్లి కొట్టడానికి కూడా సిద్ధ పడింది పక్కింటి రాజమ్మ రాధ తల్లి చేతిలో కర్ర లాక్కుంది

''ఏమిటమ్మా! నీకు మతి పోయిందా? ఏదో చిన్న పిల్ల? నర్ది చెప్పుకోవాలి కాని ఇట్లాంటప్పుడు కొట్టుకుంటారా?'' మందలించింది రాజమ్మ

''ఏమిటోనమ్మా' ఇదంతా నా దురదృష్టం! ఇది అందరి ఆడపిల్లల్లా వుండ కూడదూ?'' తల్లి భోరున ఏడ్చింది

చివరికి రాధకు కొత్త చీర కట్టుకుని పచ్చి తాటాకుల మీద కూర్చోకుండా తప్పలేదు అవమానం, సిగ్గూ కృంగదీస్తున్నాయి తల వంచుకొని కన్నీరు కారుస్తూ కూర్చుంది ప్రతివాళ్లూ ఏడవకూడదంటూ మందలిస్తున్నారు

ఒక్కొక్కరే పేరంటాళ్ళు వస్తున్నారు పట్టు చీరెలు బరబర లాడుతున్నాయి వాళ్లలో వాళ్లు మొరటు సరసాలు ఆడుకుంటున్నారు

ముత్తైదువులు పాటలు పాడుతూ చిమ్మిడి తొక్కుతున్నారు మధ్య మధ్య వాకిలి ముందు సన్నాయి మేళం వినిపిస్తూ వుంది

రాధకు ఆ రోకళ్ళు లాక్కుని తిరగేసి ఒక్కొక్కళ్లనూ బాదాలనిపిస్తోంది సన్నాయి గొట్టాలు విరిచి పొయిలో పెట్టాలనిపిస్తోంది

రాధ అనుకోకుండా ఉబ్బి బరువుగా వున్న కనురెప్పల్ని ఎత్తి చూసింది ఎదురుగా మామయ్య కొడుకు రాధను చూస్తూ నిల్చున్నాడు రాధకు భూదేవి ఒడిలో తల దాచుకోవాలనిపించింది

వాడు తనకంటే రెండేళ్ళు పెద్దవాడు వాడు పెద్దవాడవుతున్నట్టు ఎలాంటి ఆర్భాటం చెయ్యడం లేదు మూతి మీద సారల్లా మీసాలు కూడా కన్పిస్తున్నాయి అయినా వాడిలో వస్తున్న మార్పును ఎవరూ ప్రత్యేకంగా ఎత్తి చూపడం లేదు

కాని ఆడపిల్ల విషయంలో అంత ఆర్భాటం ఎందుకు చేస్తారు? ఇందుకో ఇంత అల్లరి చెయ్యాల్సింది, మేళాలు వాయించి పది మందికి చెప్పాల్సింది ఏముందని? ఈ రోజు నుంచి ఆడదాన్ని హద్దుల్లో వుంచాలని చెప్పడానికి పెట్టిన ఆచారమా? మరి ఆడ వాళ్లు బాధ పడరేం? పైగా పాటలు పాడుతున్నారు పాటలు! ఎంత ఉత్సాహంగా వున్నారో! వాళ్లందరికెందుకో ఇంత సరదా?

ఆ క్షణంలో రాధ మనసులో మరో ప్రపంచపు తెరలు లేచాయి ఆ ప్రపంచంలో-సంఘర్షణ, పోరాటం ప్రారంభం అయాయి రాధ మనసులోని కసి పెరిగి పెరిగి మనసంతా ఆక్రమించుకుంది.

కసి కసి ఎవరి మీద? ప్రపంచం మీద, సృష్టి మీద, సృష్టి కర్తమీద, ప్రతి నిముషం ఆడదాని ప్రత్యేకతను ఎత్తి చూపే సాంఘిక ఆచారాలమీద, తనమీద, ఆ చిన్న హృదయంలో ఒక మహా సాగరం ఘోష పెడ్తూంది

పోరాడటం, ముఖ్యంగా తనతో తనే పోరాడటం సామాన్య విషయం కాదు సాహసం, ఆత్మబలం, క్రియాశీలమైన కల్పనా శక్తి వున్న వ్యక్తే పోరాడగలడు. బాహ్య ప్రపంచంతో పోరాడ లేనప్పుడు తనతో తనే పోరాటం సాగిస్తాడు తన సంకల్ప సిద్ధికోసం ముందుకు పయనిస్తాడు అంతఃకరణ అంగీకరించకపోయినా, అతని బుద్ధికి ఓ చిత్రమైన సంతృప్తి లభిస్తుంది భూమి మీద బతకడం మానేసి గగన విహారిగా మారి పోతాడు, జీవితంలోని వాస్తవాన్ని అంగీకరించడు భ్రమల్ని వాస్తవాలుగా చూడటానికి ప్రయత్నిస్తూ, తనదే అయిన మరో ప్రపంచాన్ని కల్పనా బలంతో సృష్టించు కుంటాడు అలాంటి వ్యక్తి సాధారణ వ్యక్తుల దృష్టిలో ఓ వింత జీవిగా భావించ బడతాడు

రాధను స్కూలు మాన్పించడానికి చేసిన ప్రయత్నాలన్నీ వృధా అయినై ఏమైనా సరే చదివి తీరతానని పట్టు పట్టింది అన్నం తినడం మానేసింది చివరకు మేన మామ చదివించడానికి నిశ్చయించుకున్నాడు

ఇప్పుడు రాధ స్కూలు ఫైనల్ చదువుతోంది ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడేది కాదు ముభావంగా, ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ కూర్చునేది రాధ తత్వం చూస్తూంటే తల్లికి భయం పట్టుకుంది

రాధకు సంబంధాలు వస్తున్నాయి పెళ్ళి చేసుకోననీ, అలా చేస్తే వావిలో పడి చస్తాననీ బెదిరించేది

"పెళ్ళి చేసుకోక ఏం చేస్తావే" ఒకరోజు రాధ మేనమామ అడిగాడు

తల్లి దిగులుగా గోడకు చేరబడి కూర్చుంది

"ఉద్యోగం చేస్తాను" రక్కున జవాబిచ్చింది రాధ

"ఇంకేం వదినా! దిగులెందుకూ? నీ కూతురు ఊళ్లేల బోతుంటేనూ?" వ్యంగ్యంగా అన్నది సూరమ్మ

"చూస్తూ వుండు ఊళ్లు ఏల్తానో లేదో?"

"ఆ తర్వాతైనా చేసుకోవాలిగా?" మేనమామ అడిగాడు

"ఆ తర్వాత సంగతి నేను చూసుకుంటాను. చదువు పూర్తి కాగానే ఉద్యోగంలో చేర్తాను" అన్నది రాధ.

"పోనియ్‌లే అన్నయ్యా! దాని ఇష్టప్రకారమే కానియ్!" అంది రాధ తల్లి

ఆ రోజు మొదటి సారిగా రాధ మనసులో తల్లి అంటే ఎనలేని గౌరవం ఏర్పడింది

రాధ ఒంటరిగా కూర్చుని గంటలకొద్దీ ఆలోచించేది

జీవితం అంటే ఏమిటి? ఈ జీవితానికి పరమార్థం ఏమిటి? పెళ్ళి చేసుకొని పిల్లల్ని కనడం, వాళ్ళను పెంచడం, భర్తకు సేవలుచేసి నలుగురిచేతా పతివ్రతగా సర్టిఫికెట్ పుచ్చుకోవడమేనా? పెళ్ళిచేసుకోవడం పిల్లల్ని కనడం ఆ పిల్లలకు పిల్లలు-వాళ్ళను పెంచడం మళ్ళీ వాళ్ళకు పెళ్ళిళ్లు పిల్లలు ఇదేనా జీవితం?

మొగవాడు అదే భర్త పెత్తనం చేస్తాడు ఆడది-భార్య-మొగుడిచేత దెబ్బలు తింటూ "ఆడబ్రతుకే మధురం" అంటూ పాటలు పాడుకుంటూ బ్రతుకుతుంది

తను అలా బ్రతకలేదు తను అమ్మా, అమ్మమ్మల జీవితం గడపలేదు పొద్దస్తమానం ఇంటిచాకిరి చేస్తూ అత్తఆరళ్ళూ, ఆడబిడ్డ దెప్పిళ్లూ భర్త సతాయింపు భరించలేదు

ఇంతకంటే స్త్రీకి సమాజంలో వేరే స్థానంలేదా? ఇంకేమీ చెయ్యలేదా? ఈపనులన్నీ తన అమ్మమ్మా, అమ్మా, నూటికి తొంభయ్ తొమ్మిదిమంది ఆడవాళ్లు చేస్తూనే వున్నారు

తను ఏదో చెయ్యాలి ఏదో కావాలి ఏదో ప్రత్యేకతను పొందాలి

తన మనసు ఎప్పుడూ ఎందుకు దిగులుగా వుంటుంది? ఈ దిగులూ, బాధా, తనలో ఎప్పుడు ప్రవేశించాయి? తనకు ఊహ తెలిసినప్పటినుంచీ కాదు తన జన్మనుంచీ కాదు తన తల్లి జన్మనుంచీ కాదు కాదు ఆడది జన్మించినప్పటినుంచీ

ఇలాంటి ఆలోచనలతో సతమతమైపోతూ మనస్సు మరీ భారంగా వున్నప్పుడు రెండు చేతుల్తో ముఖం కప్పుకొని ఏడ్చేది రాధ.

"సిస్టర్?

"ఏం రాధా?"

"నా ఆలోచనలూ, ప్రవర్తనా మీకు చిత్రంగా తోస్తున్నాయ్ కదూ?"

"లేదమ్మా!"

"చలేస్తుంది సిస్టర్ "
గ్రేస్ లేచివెళ్లి ఫాన్ తగ్గించింది రాధపైన దుప్పటి సర్దింది.

6

"రాధా!" గ్రేస్ రాధచేతి నాడిచూస్తూ పిల్చింది
రాధ అతి బలవంతంగా కళ్లు తెరిచింది
"ఎలా వుందమ్మా!".
"బాగానే వుంది సిస్టర్ నిద్ర వస్తోంది ఇంతవరకూ నిద్రతో పెనుగులాడాను కాని ఇక శక్తి లేదేమో అనిపిస్తుంది "
"నిద్రపో రాధా! కాస్త విశ్రాంతి తీసుకుంటే మళ్ళీ కొంచెం శక్తివస్తుంది "
గడియారంలో గంటలు వినిపిస్తున్నాయి రాధ లెక్కపెట్టింది
"మూడు అయింది ఇక నిద్రపోను సమయంలేదు నాకథ పూర్తిగా నీకు వినిపిస్తేగాని హాయిగా పక్షి గూడు వదల్లేదు "
గ్రేస్ రాధ నుదురుమీద తన అరచెయ్యి ఆనించింది.
"ఎంత చల్లగా వుంది సిస్టర్ మీచెయ్యి మీ మనసులాగే!" అన్నది రాధ
"ఒకరోజు ఏం జరిగిందో తెలుసా "

..

రాధ స్కూలునుంచి వస్తోంది సుబ్బారాయుడి ఇంటి ముందు జనం మూగి వున్నారు ఒక స్త్రీ గుండెలు అవిసిపోయేలా ఏడుస్తోంది.
రాధ ముందుకు అడుగు వెయ్యలేక పోయింది.
స్థాణువులా నిలబడి పోయింది
"ఫో పాడుముండా! నీముఖం నాకు చూపించకు! మళ్ళీ ఈ దరిదాపుల్లో కన్పించావా తవ్వి పాతేస్తాను ఫో లంజా !" సుబ్బారాయుడు భార్యజుట్టు పట్టుకొని బరబరా నడిరోడ్డుమీద ఈడుస్తూ తిడుతున్నాడు
"యావండీ! నామాట నమ్మండీ' నా బిడ్డలమీద ప్రమాణం చేసి చెబుతున్నానండీ!" సుబ్బారాయుడి భార్య భర్త కాళ్లకు చుట్టుకుంది
కాళ్లు వదిలించి ఎడంకాలితో డొక్కలో తన్నాడు సుబ్బారాయుడు
ఈ ఆడవాళ్లకు బుద్ధిలేదు తంతున్నా మగవాడి కాళ్లకు చుట్టుకుంటారు అందుకే వాళ్లు తంతారు! నీలాంటి మగవాడితో భార్యను అనుమానించేవాడితో ఆడదాన్ని గౌరవించడం చేతగానివాడితో నేను కాపురం చెయ్యనని ఆవిడే వెళ్లిపోతే ఎంత బాగుంటుంది? ఆడవాళ్లు తిరగబడిన రోజు మగవాడి ఆటలు కట్టవూ?
కాని ఎక్కడకు వెళ్తుంది? వెళ్లి ఎలా బ్రతుకుతుంది? ఈ సమాజం ఆడదాని కోసం ఏం రక్షణలు కల్పించింది ? ఆలోచిస్తూ నిలబడిపోయింది రాధ

జనంలో ఎక్కువమంది వింతచూస్తూ ఆనందిస్తున్నారు. కొందరు గుసగుస లాడుతున్నారు. కాని ఒక్కరూ ఆ నిస్సహాయురాలిమీద సానుభూతి చూపటంలేదు.

సుబ్బారాయుడు జారిపోతున్న పంచను పట్టుకుంటూ లోపలకు వెళ్లి తలుపులు మూసుకున్నాడు.

సుబ్బారాయుడి భార్య "యావండీ! యావండీ!" అంటూ తలుపుకు తల బాదు కుంటూ ఏడుస్తూంది.

కొందరు వెళ్ళిపోయారు. కొందరు ఆ వింత చూస్తూ ఇంకా నిలబడే వున్నారు.

రాధ ముందుకు కదిలింది దిగులుగా. ఆ ఊళ్లో అలాంటి దృశ్యాలు చిన్నప్పటి నుంచీ ఎన్నో చూసింది.

ఎప్పుడూ మగవాడు ఆడదాన్ని కొట్టి బయటికి నెట్టి తలుపులు మూసుకోవడమే చూసింది తను కాని ఆడది మగవాణ్ణి బయటికి నెట్టి తలుపులు వేసుకోవడం ఎప్పుడూ చూళ్ళేదు. ఎందువల్ల? కారణం ఏమిటి? కారణం ఇల్లు మగవాడిది కావడమే ఆడ దానికి తనదంటూ ఇల్లు లేకపోవడమే! ఆడదానికి కూడా ఇల్లు వుండాలనీ, ఆ ఇంటి మీద హక్కు వుండాలనీ ఎప్పుడూ ఎవరూ ఆలోచించకపోవడమే. చిన్నతనంలో తండ్రి ఇంటిని తన ఇల్లు అనుకుంటుంది కాని అది వట్టి భ్రమేనని కొంతకాలం తర్వాత తెలుసుకుంటుంది తల్లి దండ్రులు పెళ్లిచేసి తమ ఇంటినుంచి మరో ఇంటికి పంపించి రిలీఫ్‌గా నిట్టూర్పు విడుస్తారు తనది కాని ఆ పరాయి ఇంటిని, కాలుపెట్టిన మరుక్షణం నుంచి తన ఇల్లేనని భ్రమపడుతుంది ఎన్నో మమతల్నీ, మమకారాల్నీ పెంచు కుంటుంది. ఆ ఇంటి యజమానికి ఆమె నచ్చకపోతే ఆమెను బయటికి పంపించి మరో ఆడదాన్ని తెచ్చుకుంటాడు- భార్య ప్రవర్తనమీద అనుమానం కలిగితే బయటికి నెట్టి తలుపులు మూసుకుంటాడు. భర్త ప్రవర్తన బాగా లేదని రూఢిగా తెలిసినా భార్య ఏమీ చెయ్యలేదు బయటికి నెట్టలేదు, ఏడుస్తుంది తనకు అన్యాయం చెయ్యవద్దని కాళ్ళు పట్టుకుంటుంది చివరకు "కర్మ!" అనుకొని నోరు మూసుకొని పడివుంటుంది

రాధ కళ్ళలో ఎన్నో జన్మల కన్నీరు వుబికింది.

•

"సిస్టర్ నాలుక పిడచకట్టుకుపోతుంది ఎందుకో ఇంత దాహం!"

గ్రేస్ గ్లూకోజ్‌వాటర్ స్పూన్‌తో పోసింది ఈ సారి రాధ సరిగా మింగలేక పోయింది అతికష్టంమీద ఒక స్పూన్‌నీళ్ళు గొంతులోకి పోయాయి.

7

"విసుగ్గావుందా సిస్టర్?"
"లేదమ్మా!"

''మీ నిద్రకూడా చెడగొడుతున్నాను కదూ?''

''లేదు లేదు నీ కిలావుంటే నాకు నిద్ర ఎలా వస్తుంది అయినా మాకు అలవాటే గదా?''

''అయితే వినండి సిస్టర్ ''

రాధ తనలో నిరంతరం చెలరేగుతున్న అశాంతిని భరించలేక పిచ్చిగా పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంది

ఎదురింట్లో వుంటే నాయుళ్ల అబ్బాయి రంగారావు లైబ్రరీనుండి పుస్తకాలు తెచ్చి రాధకు ఇస్తూ వుండేవాడు. చిన్నప్పటినుంచి రంగారావు ఆ ఇంట్లో అరమరికలు లేకుండా తిరుగుతూ వుండేవాడు. రాధ అతన్ని ఇంట్లో వ్యక్తిగానే చూసేది అతనితో మాట్లాడుతూవుంటే ఎవరూ అడ్డు చెప్పలేదు

ఆ రోజు రంగారావు శరత్ బడదీదీతోపాటు ఒక ఎక్సర్‌సైజు పుస్తకం కూడా ఇచ్చాడు ఆ పుస్తకాలు అందిస్తున్నప్పుడు రంగారావు చేతులు వణకడం రాధ గమనించింది.

రాధ ఆశ్చర్యంగా రంగారావు ముఖంలోకి చూసింది ముఖంలో గాబరా. కళ్ళలో బెదురు, కన్పించాయి

''ఇదేమిటి?'' అడిగింది ఎక్సర్‌సైజు పుస్తకం చూపిస్తూ

''చదువు!'' అంటూ గిర్రున తిరిగి వెళ్ళిపోయాడు.

రంగారావు ప్రవర్తన వింతగా తోచింది రాధకు. అతనువెళ్ళిన వైపే ఆశ్చర్యంగా చూస్తూ నిల్చుంది.

రాధ పుస్తకం తెరిచింది. అక్షరాలు ముత్యాల్లా గుండ్రంగా అందంగా వున్నాయి. పద్యాలు వ్రాసివున్నాయి రంగారావు కవిత్వం రాస్తాడని తెలియని రాధ ఓ క్షణం ఆశ్చర్యంగా పద్యాలకేసి చూస్తూవుండిపోయింది

పాపం! అందుకే కాబోలు అంత గాభరాపడిపోయాడు. పిచ్చివాడు చెప్పొచ్చుగా పద్యాలు రాశాను చదివి అభిప్రాయం చెప్పమని?

రాధ కుతూహలంగా పద్యాలు చదవసాగింది కొన్ని పద్యాలలో ఒక అమ్మాయి అందచందాల వర్ణన ఆ తర్వాత ఆత్మనివేదన .. కౌగిలింతలు ముద్దులు ఏమేమో రాధకు ఏదో అనుమానం కలిగింది పుస్తకం పూర్తిచేసేప్పటికి అనుమానం ధృఢపడింది

ఆ పద్యాలు తనను గురించే వ్రాశాడు తనను ప్రేమిస్తున్నాడట. తన కళ్ళనూ పెదవుల్నీ, ఇంకా ఏమేమో వర్ణించాడు.

రాధ మనసంతా జుగుప్సతో నిండిపోయింది శరీరం కోపంతో వణికిపోయింది. మరోవైపు దుఃఖం వస్తోంది. తనను అతను అవమానించినట్టు బాధపడుతోంది

ఛీ! ఎంత అసహ్యం? ఎంతధైర్యం? బండ వెధవ. ఆ రూపం వాడూ తనను ప్రేమిస్తున్నాడట. తను ప్రేమ స్వీకరించకపోతే ఆత్మహత్యే శరణ్యమట. బెదిరిస్తున్నాడు. కవిత్వంలో ఏడ్చాడు వయసులో వున్న ఆడపిల్ల కొంచెం చనువుగా వుంటే చాలు ప్రేమించెయ్యడమే? పైగా అతడి ప్రేమను తను తిరస్కరించదనే ఆశిస్తున్నాడట! ఎందుకనో! ఆ మాత్రం మొగవాడు తనకు మరొకడు దొరకడనా? తను అటువంటి భావం ఎప్పుడైనా వ్యక్తం చేసిందా?

చేతిలోని పుస్తకం అడ్డంగా, నిలువుగా కసిగా చింపింది.

తల్లి వంట చేస్తూవుంటే ఆ కాగితాలు తీసుకెళ్ళి పొయిలో వేసింది.

రాధ తల్లి అనుమానంగా కూతురి ముఖంలోకి చూసింది. రాధ మనస్సు చివుక్కుమంది

"ఏమిటే ఆ కాగితాలూ? ఎందుకు పొయిలో వేశావ్?" తల్లి కంఠంలో ఏదో అనుమానం పలికింది

రాధ మనస్సు కలుక్కుమంది వయసువచ్చిన ఆడపిల్ల ఏ పని చేసినా అనుమానంగానే చూస్తారు చివరకు కన్నతల్లి కూడా అదే మగపిల్లవాడైతే పట్టించుకోరు.

తల్లి ప్రశ్నకు జవాబివ్వకుండా రాధ గిర్రున వెనక్కు తిరిగి వెళ్ళిపోయింది. ఆ రాత్రంతా రాధ కలత నిద్రతోనే గడిపింది తన ఆడతనాన్ని తనే ఏవగించుకో సాగింది తనే మగవాడై పుట్టివుంటే ఇంత వ్యధకు గురి కావాల్సి వచ్చేదా?

రెండో రోజు రాధ వసారాలో అరుగుమీద కూర్చొని పుస్తకం చదువుకుంటూ వుంది. రంగారావువచ్చినట్లు గమనించలేదు.

"రాధా!" ఎన్నడూలేని చనువు ఆ కంఠంలో మ్రోగింది.

రాధ చివ్వున తలెత్తిచూసింది రంగారావును చూడగానే తోకతొక్కిన నాగినిలా చివ్వున లేచి నిల్చుంది,

"ఏం? ఎందుకొచ్చావ్?" దాదాపు అరచినట్టే అడిగింది

రంగారావు రాధ రూపంచూసి తడబడ్డాడు "ఆ అదే నా కవిత్వం . చదివావా?"

"ఆ చదివాను నీ ముఖంలాగే వుంది పొయిలో పడేశాను మళ్ళీ అటువంటి పిచ్చిరాతలు రాశావంటే చూడు ఏం చేస్తానో! మళ్ళీ నాతో మాట్లాడకు" అని విసురుగా రాధ లోపలకు వెళ్ళిపోయింది.

ఆనాటి నుంచీ రాధ రంగారావు నీడను కూడా భరించలేక పోయేది. అతని రూపాన్నిగురించి ఏనాడూ ఆలోచించని రాధకు, ఒకసారి గున్న ఏనుగులా, మరోసారి ముళ్ళపందిలా, ఇంకా ఎలాగో ఎలాగో కన్పించే వాడు అతనంటే అసహ్యం తన మీద తనకే అసహ్యం.

రాధ స్కూలు నుంచి ఆలోచిస్తూ వస్తోంది సుబ్బారాయుడు అరక తోలుకుని పొలం నుంచి వస్తూ ఎదురైనాడు

"ఏమే రాధీ! మాటాట్టం మానేశావ్! పెద్దదాని వయావ్! నన్ను పెళ్ళి చేసుకుంటావా?" సరదాగా అడిగాడు సుబ్బారాయుడు

రాధ కోపంగా ముందుకు నడిచింది ఒక ఎద్దును వదిలి, దానికి బదులుగా సుబ్బారాయుణ్ణి ఆ అరకకు కట్టి చెర్నాకోలతో కొట్టాలనీ, ముళ్ళ కర్రతో పొడవాలనీ అనిపించింది

ఈ పల్లెటూరి వాళ్ళకు ఇదో జబ్బు! వయసులో వున్న ఆడపిల్లలు కన్పిస్తే చాలు మొరటు సరసాలు ప్రారంభిస్తారు ఆ సరసాలుకు ఆడపిల్లలు సిగ్గుతో మెలికలు తిరిగి పోతూంటే చూసి సరదా పడ్తారు అటువంటి మాటలు వింటూంటే తనకు సిగ్గు వెయ్యదు అసహ్యం వేస్తుంది ఎంతసేపూ, ఆడా, మగా, పెళ్ళీ, పిల్లలూ వేరే ఆలోచనలే రావు వీళ్ళకు

"ఏమే పిల్లా పప్పన్నం ఎప్పుడు పెడ్తావ్?"

"ఒసేయ్ రాధీ ఎక్కడికైనా లేచి పోదామా? నా పెళ్లాం ముసల్ది అయిపోయింది "

"ఎందుకే అంత కోపం! నాకంటే మంచి మొగుడు ఎవడొస్తాడో చూస్తాగా?"

రకరకాల మాటలు. రోజూ ఎవరో ఒకరు అంటూనే వుంటారు పెద్దవాళ్ళు ముందు కూడా అంటారు వాళ్లు ప్రత్యేకంగా ఏదో ఉద్దేశ్యంతో అనరు అదో సరదా!

"నీకంటే మంచి మొగుడు ఎక్కడ దొరుకుతాడు? నీకు పెళ్ళయి పోయింది. లేకపోతే నీకే ఇచ్చేదాన్ని " అంటుంది అమ్మ ఆ సరసాలకు సరదా పడుతూ

రాధకు ఆ మనుష్యుల మధ్య ఊపిరి సలపడం లేదు ఎక్కడికైనా, ఇలాంటి మనుష్యులు లేని చోటుకు, ఆడదాని ఆడతనాన్ని ప్రతినిత్యం ఎత్తి చూపించని మనుష్యుల మధ్యకు పారిపోవాలని పించేది అలా చెయ్యలేదు కనకా అటువంటి మనుష్యులు ఎక్కడ వుంటారో తెలియకా అసలు వుంటారో లేదో ననే సందేహంతో రాధ తనకు కావాల్సిన ప్రపంచాన్ని తనలోనే నిర్మించుకుంది

ఆ ప్రపంచంలో మనుష్యులు ఇంత మొరటుగా వుండరు ప్రతి నిమిషం తనను 'ఆడది' అంటూ ప్రత్యేకంగా చూడరు అందరూ కలిసిమెలిసి వుంటారు వాళ్ళు ఎప్పుడూ పెద్దది కావడం పెళ్లీ ప్రేమా పిల్లలుగురించి మాత్రమే ఆలోచించరు

ఒక రోజు రాధ కమల ఇంటికి వెళ్లి ఇంగ్లీషు నోట్స్ తీసుకొని వస్తూవుంది. రోడ్డు మీద ఊళ్లో పెద్దలు నలుగురు వస్తున్నారు వాళ్ళను చూసి రాధకు కొంచెం ముందుగా నడుస్తున్న రత్తమ్మ, ఏభై యేళ్ళు పడి నడుస్తున్న వింతంతువు రత్తమ్మ మనమల్నీ మనమ రాళ్లనూ ఎత్తుకున్న రత్తమ్మ ఒక్క సారిగా రోడ్డు దిగి గోడకు ఆనుకొని ముఖం గోడ వైపుకు తిప్పుకొని నిల్చుంది.

అది చూసిన రాధకు వళ్ళు మండిపోయింది. తను మాత్రం మామూలుగా రోడ్డుమీద వాళ్లు ఎదురుపడినా తొణక్కుండా దాటిపోయింది

మగవాళ్లు దాటిపోగానే రత్తమ్మ సుడిగాలిలా రోడ్డుమీదకు వచ్చి రాధను పిల్చింది.

రాధ నిలబడింది రత్తమ్మ దగ్గరకు వచ్చిన రాధను ఎగాదిగా చూసింది

''ఏమేః వయసొచ్చిన పిల్లవు మగవాళ్లు వస్తుంటే వాళ్ళకు ఎదురుగా బడేతలా పడిరోడ్డుమీద నడుస్తావాః బొత్తిగా భయం భక్తీ లేకుండా బరితెగించావ్ పద మీ అమ్మకు చెప్తాను బొత్తిగా సిగ్గు లేకుండానాః ఆడదానివి కాదూః''

రాధకు వళ్ళు మండిపోయింది

''సిగ్గెందుకూః నేనేం తప్పు చేసానని సిగ్గు పడాలిః ఆడదాన్నయితేః మగ వాళ్ళను చూసి ఎందుకు గోడలమీద పడిపోవాలిః ఆడది రోడ్డుమీద తనదారిన తను పోకూడదాః మగవాడికి మాత్రమే తలెత్తుకు నడిచే అధికారం వుందాః ఆడది ఎందుకు తలవంచుకొని నడవాలి?'' ఆవేశంగా అన్నది రాధ

రత్తమ్మ నోరుతెరిచి రాధను చూస్తూ వుండిపోయింది

రాధకు వెనకనుంచి ''పిదపకాలం పిదప బుద్ధులుః బొత్తిగా బరితెగించిందిః'' రత్తమ్మ మాటలు విన్పించాయి

రాధ మనసు రోషంతో భగభగ లాడిపోయింది

8

రాధ ఉలిక్కిపడింది

గ్రేస్ ఆమెను పొదివి పట్టుకుంది

''భయపడ్డావా రాధాః'' జాలిగా అడిగింది గ్రేస్

''ఆ శబ్దం ఏమిటి సిస్టర్?'' నీరసంగా అడిగింది రాధ

''వర్షం పడుతోంది దూరంగా ఎక్కడో పిడుగు పడ్డట్టుంది.''

అంతలో కళ్ళు జిగేల్మనేలా మెరుపు మెరిసింది రాధ కళ్లు మూసుకుంది

''సిస్టర్ నా ప్రశ్నకు సమాధానం దొరికింది '' అన్నది రాధ కళ్లు మూసుకునే.

''ఏమిటమ్మా అది?''

''జీవితం అంటే ఏమిటిః అనే ప్రశ్న నాకు ఊహ తెలిసినప్పటినుంచీ నన్ను వేధించింది ఎంతో ఆలోచించాను, కాని నాకు సరైన సమాధానం దొరకలేదు. ఇప్పుడు దొరికింది ఆ మెరుపు నాకు సమాధానం ఇచ్చింది. ఎన్నోసార్లు మెరవడం చూశాను, కాని ఇవ్వాళే నాకు సమాధానం దొరికింది ''

గ్రేస్ రాధ ముఖంలోకిచూస్తూ వుండిపోయింది.

"వినాలని లేదా సిస్టర్?" బరువుగావున్న రెప్పల్ని బలవంతంగా తెరుస్తూ అడిగింది రాధ.

"చెప్పు రాధా! వింటాను."

"జీవితం, అనంతమూ, స్థిరమూ, జడమూ అయిన మహామృత్యువునుంచి విడిపడిన, క్షణికమూ, చంచలమూ అయిన ఒక మెరుపులాంటి చైతన్యం మాత్రమే జీవితాన్ని మళ్ళీ అదే జడత్వం చుట్టివేస్తుంది"

గ్రేస్ రాధ చేతిని గట్టిగా పట్టుకుంది

"ఏం సిస్టర్? ఈ భావన చాలా భయంకరంగా వుందా?"

గ్రేస్ సమాధానం ఇవ్వలేదు.

"అదే సత్యం! సత్యంనుంచి పారిపోవడానికి ప్రయత్నించడం కేవలం మూర్ఖత్వం మాత్రమే సిస్టర్!"

"ప్లీజ్ రాధా! అట్లా మాట్లాడకు!" గ్రేస్ కంఠం వణికింది.

"భయం వేస్తుందా సిస్టర్?"

"నీకు భయంగా లేదా రాధా?"

"లేదు సిస్టర్? జీవితంలో నేను ఒకేఒక భావనకు భయపడ్డాను"

"ఏమిటది?"

"ప్రేమ భావన!"

"ఎందుకని?"

"ఆడదాన్ని బలహీనురాల్నిగా చేసేది ప్రేమభావన అది ఆమెకు దుఃఖాన్నే ఇస్తుంది అందుకే నన్ను నేను ఆ దుఃఖంనుంచి దూరంగా వుంచుకోవడానికి ప్రయత్నించాను"

"నీ అభిప్రాయాలు చాలా చిత్రంగా వున్నాయి" అన్నది గ్రేస్.

"అవును సిస్టర్! చాలా చిత్రంగానే వుంటాయి నా స్వభావమే చాలా చిత్రంగా తయారైంది చిన్నప్పటినుంచి 'ఆడది' అనే పదాన్ని అసహ్యించుకున్నాను. కారణం 'ఆడది' అంటూ సమాజం ఆమెను ప్రత్యేకంగా చూడటమే నేను మామూలు ఆడదాన్ని కాకూడదనుకున్నాను ప్రేమించడం మామూలు ఆడవాళ్ళలో వుండే బలహీనత అని భావించాను దానికి దూరంగావుండి అంటే అలాంటి బలహీనతను నాలో చొరకుండా జాగ్రత్త పడి, నేను నా ప్రత్యేకతను నిలబెట్టుకోవాలనుకున్నాను" రాధ ఓక్షణం మౌనంగా వుండిపోయింది

గ్రేస్ రాధ ముఖంలోకి చూస్తూ "నువ్వు ఆ బలహీనతకు గురికాలేదా జీవితంలో?" ఆశ్చర్యంగా అడిగింది

రాధ విషాదంగా నవ్వింది

"ఒకప్పుడు దాన్ని బలహీనతగానే భావించాను. ఆ బలహీనతే ఆడదానికి

శాపంగా పరిణమిస్తుందనుకున్నాను కాని అది సహజమైన భావన. ఆరోగ్యకరమైన మనస్సులో ప్రవేశించే భావన అని ఆలస్యంగా అర్థం చేసుకున్నాను'' అంటూ ఆగి సన్నగా నిట్టూర్చింది రాధ.

గ్రేస్ రాధ చేతిని గోముగా నిమిరింది

''సజల మేఘమాలను చూసి మయూరం నృత్యం చేస్తుంది వసంతగమన వేళ కోకిల కంఠం విచ్చుకుంటుంది దినకరుని అరుణ కిరణ స్పర్శకు కమలం తన హృదయాన్ని విప్పుతుంది వీణా మధురగానం విని కురంగం తనకు తానై మృత్యు దేవతను కౌగలించుకుంటుంది శలభం తన హృదయావేదనను వినిపించుకొనే శక్తి లేక మౌనంగా దీపకళికకు తనకు తానై ఆహుతి అవుతుంది ఎందుకు సిస్టర్?'' రాధ మాటలు తనకు తనేచెప్పుకుంటున్నట్లు వున్నాయి.

గ్రేస్ సమాధానం చెప్పలేదు

''ఈ సమస్త సృష్టి ప్రేమ సూత్రంలో బంధించబడి వుంది ఈ సృష్టిలో నేను ఒక మనిషిని మనసున్న మనిషిని అందుకే ఒకనాడు నేనూ ఈ సృష్టి నియమానికి లోబడి పోయాను ''

''నువ్వు కవయిత్రివా రాధా?''

''ఏం సిస్టర్ అలా అడిగారు?''

''నీ మాటలు వింటూంటే కవిత్వం వింటున్నట్టే వుంది నువ్వు కళాకారిణివి అయినా అయివుండాలి లేకపోతే ఇటువంటి భావాలు రావు'' అన్నది గ్రేస్

రాధ నీరసంగా నవ్వింది.

''నేను కవయిత్రిని కాదు నేనెప్పుడూ కవిత్వం రాయలేదు కాని జీవితాన్ని లోతుగా చూసి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను జీవితమే కళకు ఉద్గమ స్థానం. ఆది సరస్సు జీవితమూ, కళా, ఆదినుంచీ ఒకదాన్ని ఒకటి పెనవేసుకుంటూనే వచ్చాయి మన భావనల వాహ్యా అభివ్యక్తే కళ, మన స్వప్నాల సజీవ చిత్రణమే కావ్యం ఈ సూక్ష్మ తంతువును ఆధారం చేసుకుని మనం ఆత్మ యొక్క లోతులను చూడగలిగినప్పుడే ఈ సృష్టిలోని అపార సౌందర్యాన్ని చూడ గలుగుతాం! ఆ మధుర సింధు యొక్క రసపానం చెయ్య గలుగుతాం!''

''మరి ఈ విషాదం ఎందుకు రాధా? ఆ వ్యక్తి నీ ప్రేమను అంగీకరించలేదా?''

''అంగీకరించడం, అంగీకరించక పోవడం అనేది అంతవరకూ నేను రానిస్తే గదా?''

''అదేమిటి?''

''అవును సిస్టర్! నా హృదయంలో ఎవరికీ స్థానం వుండకూడ దనుకున్నాను కాని మన హృదయం గురించి మనకే సరిగా తెలియదు ఎందరో నా జీవితంలో ప్రవేశించారు లోపలనుంచి గడియపెట్టివున్న ఇంటి ముందుకువచ్చిన వ్యక్తి ఏం చేస్తాడు?''

''తలుపులు తడతాడు.''

''తలుపులు ఎంతకూ తెరుచుకోకపోతే?''

''తిరిగి వెళ్ళిపోతాడు ''

''అంతే జరిగింది సిస్టర్!''

''ఒక్కసారి కూడా నువ్వు తలుపు తెరవలేదా? ఎవరి పిలుపూ నిన్ను కదిలించ లేదా''' ఆశ్చర్యంగా అడిగింది గ్రేస్

రాధ కొంచెం సేపు మౌనంగా ఆలోచిస్తూ వుండిపోయింది గ్రేస్ ఆమె సమాధానం కోసం, రాధ ముఖంలోకి ఆత్రంగా చూస్తూ కూర్చుంది

''రాధా! నిన్ను వంటరి తనం బాధించేది కాదా?'' గ్రేస్ ప్రశ్నించింది

''అప్పుడప్పుడు మాత్రం! శీతాకాలపు చల్లగాలి శరీరాన్ని కుదిపినట్టు, ఏదో ఆవేదన నా హృదయాన్ని కుదిపేది అప్పుడు ఎవరిదో అస్థిత్వం లీలగా నన్ను తాకుతున్నట్టనిపించేది అది ఒక పురుషుని అస్థిత్వం అని కొంత కాలానికి తెలుసుకున్నాను ఆ అస్థిత్వాన్ని దూరంగా నెట్టి వెయ్యడానికి ప్రయత్నించే దాన్ని కాని ఒకరోజు అనుకోకుండా, అకస్మాత్తుగా ఆ అస్థిత్వం, రక్త మాంసాలలో వచ్చి ఎదురుగా నిల్చింది.'' రాధ చెప్పడం ఆపింది

''ఆ తర్వాత?''

''ఇంటరెస్టింగ్‌గా వుందా! సిస్టర్?'' అదోలా నవ్వుతూ అడిగింది రాధ

గ్రేస్ సమాధానం చెప్పలేక పోయింది

''ఒక రోజు, అకస్మాత్తుగా, అనుకోకుండా ఎవరో నా హృదయ కవాటం మీద సున్నితంగా చెయ్యి వేశారు నేను ఉలిక్కి పడ్డాను ఆ వచ్చిన వ్యక్తి తలుపు తట్టి 'పిలవాలా' 'లేదా' అనే సందేహంతో నిల్చుండి పోయాడు నేను ఆత్రంగా ఒక్క పరుగుతో వచ్చి గడియ మీద చెయ్యి వేశాను

''ఆగు'' నా వ్యక్తిత్వం నన్ను భయపెట్టింది

''ఆగకు. ఆలస్యం అయితే అతను వెళ్ళి పోతాడు '' హృదయం హెచ్చరించింది

''నువ్వు మామూలు ఆడదానివే సుమా?'' నా వ్యక్తిత్వం నన్ను ఎగతాళి చేసింది.

''కాదు ..నేను మామూలు ఆడదాన్ని కాదు నా బలహీనతను నేను చూపించాను ఇంతవరకూ వచ్చినవాడు తలుపు తట్టకుండా ఎలా వెళ్తాడు? పిలవకుండా ఎలా వుండగలడు? పిలవనీయ్. అప్పుడే తలుపు తెరుస్తాను అనుకున్నాను'' రాధ ఓక్షణం మౌనం వహించింది

గ్రేస్ ఆదుర్దాగా ఆమె ముఖంలోకి చూస్తూ కూర్చుంది.

రాధ మళ్ళీ చిన్నగా తనకు తనే చెప్పుకుంటున్నట్లు చెప్పసాగింది.

"అంతే ఆగిపోయాను గడియమీద చెయ్యి వేసే వుంచాను పిలుపుకోసం నిరీక్షిస్తూ నిల్చున్నాను అలా ఎంతసేపు కాదు ఎంతకాలం, ఆ పిలుపు కోసం ఆ కంఠం వినాలని చెవులు రిక్కించి నిల్చున్నానో నాకే తెలియదు. అయినా అతను పిలవ లేదు నేను తలుపు తియ్యలేదు ఏదో నల్లటి నీడ మా ఇద్దరి మధ్య వచ్చి నిల్చింది. అతను వెళ్ళిపోతున్నట్టు తెలిసింది నా చెయ్యి గడియను గట్టిగా పట్టుకుంది అతను వెళ్ళి పోయాడు మూసిన తలుపుల వెనక నేను భూగోళమంత వంటరి తనంలో నిలబడి పోయాను "

"అసలు ఏం జరిగిందో సరిగా చెప్పమ్మా!" అడిగింది గ్రేస్ జాలిగా

"అసలు విషయం చెప్పకుండా ఏదో పిచ్చివాగుడు వాగుతున్నాను కదూ సిస్టర్?"

"లేదమ్మా!"

"వినండి సిస్టర్

* * *

ఆ రోజు స్కూలు ఫైనల్ పరీక్ష ఫలితాలు వచ్చాయి రాధ పాసయింది ఉత్సాహంగా పేపరు తీసుకొని మెల్లా ఇంట్లోకి వచ్చింది.

తల్లీ, మేనమామ సుబ్బారాయుడూ, అత్త సూరమ్మా కూర్చుని వున్నారు. రాధ తల్లి ముఖంలోకి చూసింది ఆమె దిగులుగా కన్పించింది మేనమామ కేసి చూసింది. కనుబొమలు ముడిచి ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు అత్త వైపు చూసింది. ఆమె టైం బాంబులా కన్పించింది అక్కడి వాతావరణం పురిపెట్టిన తాడులా వుంది.

"మామయ్యా నేను పరీక్ష పాసయ్యాను " నీరు కారిపోతూ అన్నది రాధ

"చదువయిపోయిందిగా? ఇప్పుడైనా పెళ్ళి చేసుకుంటావా?" మేనత్త అడిగింది

"చేసుకోను " రక్కున జవాబిచ్చింది రాధ

"పెళ్లి చేసుకోక ఏం చేస్తావే? మరీ పెచ్చరిల్లి పోతున్నావే?" సూరమ్మ వాల్యూం పెంచింది

"ఉద్యోగం చేస్తాను "

"ఆడ పిల్లవి ఉద్యోగం చెయ్యడం ఏమిటే? మన వంశంలో ఎప్పుడైనా ఆడది గడప దాటిందా? ఘోషా పద్ధతిని కూడా లక్ష్య పెట్టకుండా, అమ్మా కూతుళ్ళ పోరు పడలేక బడికి పంపించాను " అన్నాడు సుబ్బారాయుడు

"అసలు దాన్ని బడికి పంపించడమే తప్పు ఊళ్లేలు తుందట? ఊళ్లు!" సూరమ్మ ఈసడించింది

"అవును ఊళ్ళే ఏల్తాను ఏం రేపు నీ కొడుకు ఉద్యోగం చెయ్యడూ?"

"వాడు మగ బిడ్డ! నువ్వు ఆడముండవు "

''ఆడముండా గీడముండా అనొద్దు చెప్తున్నాను నేను ఉద్యోగం చేస్తాను మగవాడు చేస్తే లేని తప్పు ఆడది ఉద్యోగం చేస్తే వస్తుందా? ఏమిటా తప్పు?''

'ఏవమ్మా వదినా? కూతురికి నచ్చచెప్ప కూడదూ? చూస్తూంటే కూతురి చేత నీకే ఊళ్లేలించాలని వున్నట్టుంది ఆడపిల్ల చెడిపోతుంది జాగ్రత్త ఆ తర్వాత తలెత్తుకు బతకలేం!'' అన్నది సూరమ్మ.

''ఏమిటి చెడిపోయేది? ఉద్యోగం చేస్తే, గడప దాటితే ఆడది చెడిపోతుందా? మగవాడు చెడిపోడా? ఏం ఆడది, కాయకూరలా లేక మిరాయా చెడిపోవడానికీ, బూజు పట్టటానికి?'' రాధ గట్టిగా అన్నది

''రాధా!'' తల్లి రాధను కసిరింది

''ఇది ఇప్పుడే ఇట్లా తయారైంది ఇంకా నాలుగు రోజులు పోతే మన మాట వింటుందా? కాళ్లు విరగ్గొట్టి మూల పడేసి ఆ మూడు ముళ్ళూ వేయిస్తే గాని అదుపు లోకి రాదు '' సుబ్బారాయుడు కోపంగా అన్నాడు

''మంచి సంబంధం చూడు అన్నయ్యా! చిన్న పిల్ల! ఏదేదో వాగుతుంది! దాని మాటలకేంలే?'' అన్నది రాధ తల్లి

''బసవయ్య కబురు పెట్టాడు కొట్టుకు పోయినంత ఆస్థి వుంది పిల్ల సుఖ పడుతుంది ''

రాధ చివ్వున తలెత్తి అత్త ముఖంలోకి చూసింది

రాధ తల్లి ఉలిక్కి పడింది

''అవునమ్మా' అతను రోజూ కబురు చేస్తున్నాడు ఏ విషయం తేల్చి చెప్పమంటున్నాడు '' చుట్ట పొగ గుప్పు గుప్పున వదులుతూ అన్నాడు సుబ్బారాయుడు చెల్లెలితో

''అన్నయ్యా' మూడో పెళ్ళివాడికి రాధ నివ్వమంటావా?''

రాధ కోపంతో బుసలు కొడుతుంది కళ్ల ముందు బసవయ్య రూపం కదిలింది బట్ట తలా, నల్లగా పోతపోసిన నట్టుండే విగ్రహం, మోకాళ్ళ మీదకు మడిచి బొడ్డు కిందకు కట్టిన ధోవతి, పైన చొక్కా లేకుండా ఉత్తరీయం కిందగా కన్పించే పెద్ద బొజ్జ

''ఎన్నో పెళ్ళయితేనేం? రెండో పెళ్ళాం ఏడాది తిరక్కుండానే చచ్చిపోయింది. ఏమంత వయసు మీరిపోయిందని?''

రాధ కళ్ళకు మేనత్త పెద్ద కొండశిలవలాగ కన్పించింది

''వయసు లేకపోవడం ఏమిటి వదినా? నాకంటే చాలా పెద్దవాడు'' అన్నది రాధ తల్లి దిగులుగా

''నీది మరీ చోద్యమమ్మా మగవాడికి వయస్సేమిటి?'' అన్నది సూరమ్మ

"మగవాడు మగవాడు " కసిగా మనసులోనే అనుకుంది రాధ.

"అదికాదు వదినా! రెండో భార్య హైమవతి భర్తపెట్టే బాధలు పడలేక, గన్నేరుపప్పు తిని చచ్చిపోయిందని ఊరంతా ఆగుబ్బుగా చెప్పుకున్నారు గదా! అటు వంటి దుర్మార్గుడికి రాధను " ఆపైన రాధ తల్లి మాట్లాడలేకపోయింది.

పిచ్చి అమ్మ! అప్పుడే తన పెళ్లి ఆ బసవయ్యతో జరిగిపోయినట్టే బాధ పడు తోంది తన సంగతి అమ్మకు ఇంకా బాగా తెలియదు. రాధకు తల్లిమీద జాలి వేసింది

"లోకులు కాకులు! దానికి అనుభవించే గీత లేక మట్టి కొట్టుకుపోయింది. దాని బుద్ధి మంచిది కాదంట మొగుడు పసికట్టాడని తెలిసి చచ్చింది " రాగం తీసింది సూరమ్మ

"అదేమిటొదినా? నువ్వేగా చెప్పావ్? ఆ పిల్ల చాలా మంచిదనీ మొగుడు పెట్టే బాధలు పడలేక "

"సరేలే అప్పుడు అట్టాగే విన్నాను ఆ తర్వాత అసలు గుట్టు బయట పడింది " విసురుగా అన్నది సూరమ్మ

"రావయ్యా భద్రయ్యా?"

అప్పుడే లోపలకు వచ్చిన భద్రయ్యను ఆహ్వానించాడు సుబ్బారాయుడు

"ఏమే రాధీ! పెళ్ళెప్పుడే?" అంటూ భద్రయ్య రాధ నెత్తిమీద చిన్నగా కొట్టాడు

రాధకు వళ్లు మండిపోయింది "ఇదుగో భద్రయ్యా! చెబుతున్నా జ్ఞాపకం వుంచుకో మళ్లీ నన్ను ముట్టుకున్నావా లేక పెళ్లీ గిళ్లీ అన్నావా నీ మర్యాద దక్కదు " కయ్యిన లేచింది రాధ

భద్రయ్యతోపాటు అక్కడవున్న ముగ్గురూ బిత్తరపోయారు రాధ మాటలకు

"ఏమిటే ఆ మాటలు పెద్దంతరం చిన్నంతరం లేకుండా?" తల్లి రాధ చెంప మీద ఛెళ్లున కొట్టింది

"కొట్టకమ్మా! ఏదో చిన్నపిల్ల " భద్రయ్యకు మనసులో బాధగా వున్నా పైకి అన్నాడు

"కొట్టాలా చంపాలా? మరీ బరి తెగించిపోతుంది ఆడ ముండవు అంత పెద్ద మగవాణ్ణి పట్టుకొని అంతమాట అంటావుఔ?" అంటూ కోపంగా లేచి నిలబడ్డాడు సుబ్బారాయుడు

భద్రయ్య సుబ్బారాయుణ్ణి చెయ్యి పట్టుకొని కూర్చోపెట్టాడు

"మామయ్యా! మీరెవరూ నా పెళ్ళిగురించి మాట్లాడ నక్కర్లేదు నేను పెళ్ళి చేసుకోను మాటకు ముందు 'ఆడది ఆడది' అనడం ప్రతివాడూ వెధవ సరసాలు ఆడటం ఏదో సాకుతో ముట్టుకోవడం నా కిష్టంలేదు నేను ఉద్యోగం చేస్తాను మగవాడిలాగే బతుకుతాను టీచర్ ట్రైనింగ్‌కు అప్లై చేస్తున్నాను సీటు రాగానే

హైదరాబాద్ వెళ్ళిపోతున్నాను నా కాళ్ళమీద నేను నిలబడతాను. అమ్మను బతికించు కుంటాను నా గురించి మీరెవరూ ఏమీ పట్టించుకోకండి ఈ క్షణంనుంచి '' అంటూ రాధ విసురుగా లోపలకు వెళ్ళిపోతుంటే అందరూ నోళ్ళు తెరుచుకుని చూస్తూ వుండి పోయారు

* * *

''సిస్టర్?''

''ఏమ్మా?''

''టైం ఎంతయింది?''

''మూడున్నర'' అన్నది గ్రేస్ చేతిగడియారం చూస్తూ

''నిద్ర రావడం లేదా?''

''లేదమ్మా!''

''దాహం వేస్తుంది సిస్టర్ ''

గ్రేస్ స్పూన్‌తో నీళ్ల తాగించి, నోటి చివర్లనుంచి కారిన నీటి తడిని తుడిచింది.

9

''సిస్టర్!''

''ఏమ్మా!''

''ఈ టైంలో ఎక్కడినుంచి సిస్టర్ పాట విన్పిస్తుంది?''

''ఎవరింట్లోనో పెళ్లి అయివుంటుంది ఇదో న్యూసెన్స్ అర్ధరాత్రిదాకా రికార్డులు వేస్తారు మళ్లీ తెల్లవారుఝామునే మొదలుపెడ్తారు పైగా మైకులుపెట్టి ఊరంతా విన్పించేలా పెడ్తారు '' గ్రేస్ విసుగ్గా అన్నది

రాధ పాట ఆలకిస్తూంది గ్రేస్ మాటలు పూర్తిగా వినిపించుకోలేదు

''ఈ వీణకు శృతి లేదు ఎందరికో హృదయం లేదు ఈ బ్రతుకెందులకో అర్థం కాదు ''

''ఎవరు రాశారో గాని ఆ పాట ఎంత బాగుంది సిస్టర్?''

''వీణను శృతి చెయ్యాలి. అది మన చేతిలో వున్న పనేగా?''

రాధ ఆశ్చర్యంగా గ్రేస్ ముఖంలోకి చూసింది.

''చాలా చక్కగా చెప్పారు సిస్టర్ శృతి చేస్తేగాని అపశృతులు లేకుండా రాగాలు పలకవ్ శృతి చెయ్యాలంటే వీణ తీగల్ని బిగించాలి కాని నేను చేసిన తప్పు తెగిందాకా బిగించడమే ''

''రాధా !'' జాలిగా పలికింది గ్రేస్ కంఠం

''నన్ను చూస్తుంటే జాలేస్తుందా సిస్టర్ నన్ను చూసి జాలిపడటం నా కిష్టం వుండదు సిసర్, ఈ జీవితాన్ని నేను కోరి వరించాను అందువల్ల నేను బాధపడటం

లేదు కేవలం వెళ్ళిపోబోయే ముందు ఒకసారి నా జీవితాన్ని మననం చేసుకుంటు న్నాను మీకు వినిపిస్తున్నాను నేను చనిపోయాక నన్ను తల్చుకుని ఎటూ మీరు జాలిపడ్తారు ఇప్పుడు మాత్రం జాలిపడొద్దు ''

''లేదమ్మా ఆఁ ఆ తర్వాత ఏం జరిగిందో చెప్పు నీకు ట్రైనింగుకు సీటు వచ్చిందా?''

''ఆ వచ్చింది ''

రాధకు టీచర్ ట్రైనింగ్‌కు సీటు వచ్చింది. ఎంతమంది చెప్పినా వినకుండా రాధ హైదరాబాద్ బయలుదేరింది సుబ్బారాయుడు డబ్బివ్వనన్నాడు. రాధ చేతి బంగారు గాజులు రంగారావుద్వారా అమ్మించి బయలుదేరింది.

రాధ ప్రయాణం అవుతూవుంటే తల్లి కళ్ళు ఒత్తుకుంటూ నిల్చుంది

''ఎందుకమ్మా దిగులుపడ్తావ్? నన్ను సంతోషంగా దీవించి పంపించు'' అన్నది రాధ పెట్టె సర్దుకుంటూ

''ఆడపిల్లవు ఒక్కదానివీ ''

''అబ్బబ్బ ఈ ఆడా ఆడా అనేమాట అనకుండా వుండరు గదా? నాకేం భయంలేదు ఇక్కడ బస్సెక్కుతాను. విజయవాడనుంచి ట్రైన్‌లో వెళ్తాను ''

''ఎందుకైనా మంచిది రంగారావును తోడు తీసుకెళ్ళకూడదూ?'' తల్లి జంకు తూనే అన్నది

రాధ గయ్యిన లేచింది

''నాకేం భయం అమ్మా! నేను వెళ్తానుగా?''

''దానికేం మగరాయుడు! ఎక్కడికైనా వెళ్ళగలదు ఎంతకైనా తెగించింది. ఊళ్లో అంతా మేనకోడలు ఉద్యోగం అంటూ పట్నం వెళ్తుందంట గదా అని అడుగు తుంటే చెప్పలేక తల వంచుకుంటున్నాను '' సూరమ్మ సాధింపు మొదలుపెట్టింది

''అత్తయ్యా! ఎప్పుడూ తలెత్తుకొనే వుండటంకంటే అప్పుడప్పుడు తల వంచడం మంచిదే నేను మగరాయుణ్ణే అబ్బ! ఎంత కాలానికి ఆ మాట నీ నోటితో ఒక మంచిమాట విన్నాను? నాకు చాలా సంతోషంగా వుంది '' అన్నది రాధ వ్యంగ్యంగా అత్తకేసి చూడకుండానే

''సిగ్గు లేకపోతే సరి '' రుసరుసలాడుతూ సూరమ్మ లోపలకు వెళ్ళి పోయింది

రాధ నవ్వుకుంటూ పెట్టె మూసి తాళం వేసింది

''జాగ్రత్త తల్లీ! నాకు భయంగా వుంది ''

''ఎందుకమ్మా భయం? వెళ్లగానే ఉత్తరం రాస్తాను '' అంటూ రాధ బయలు దేరింది పెట్టె బెడ్డింగూ పట్టుకొని

[illegible]

రాధ ఒకచేత్తో పెట్టే, మరోచేత్తో బెడ్డింగూ పట్టుకొని రోడ్డుమీద బస్టాప్‌కు నడుస్తూంటే అందరూ వింతగా చూస్తూ వుండిపోయారు

"ఇలా ఇవ్వు రాధా! నేను పట్టుకొస్తాను "

రాధ చివ్వున తలెత్తి చూసింది రంగారావు నిల్చుని వున్నాడు.

అతను దిగులుగా కన్పించాడు రాధ ముఖంలోకి బాధగా చూశాడు

మధ్య అతనికెందుకో అంత దిగులు? వెధవ పోజు దేవదాసు పోజు పెట్టాడు!

"అక్కర్లేదు నేను మొయ్యగలను " అంటూ ముందుకు కదిలిన రాధకు రంగారావు దీర్ఘంగా నిట్టూర్పు విడవడం విన్పించింది

'జబ్బు ముదిరినట్టే వుంది! పాపం! చాలా పొడవు నిట్టూర్పులే విడుస్తున్నాడు.' కసిగా అనుకుంది రాధ

రాధ హైదరాబాద్ స్టేషన్‌లో దిగగానే అంతవరకూ వున్న బింకం సడలిపోయింది బితుకు బితుకుమంటూ నలువైపులా చూసింది మొదటిసారి పట్నం వాతావరణంలో కాలుపెట్టిన రాధకు దిగులు దిగులుగా అనిపించింది

"ఏమ్మా నీ కోసం ఎవరూ రాలేదా?" రాధతోపాటు ప్రయాణంచేసిన యువతి రాధను అడిగింది

"లేదండీ! ఈ ఊళ్లో నాకు తెలిసినవాళ్ళెవరూ లేరు " అన్నది రాధ

"బేగంపేట ట్రైనింగ్ కాలేజీకి వెళ్ళాలన్నావు గదూ? మేము అమీర్‌పేట వెళ్ళాలి. అటునుంచే వెళ్ళాలి నిన్ను దించేసి వెళ్తాం. మాతో రా!" అన్నది ఆ యువతి

రాధకు ప్రాణం లేచివచ్చింది

ఆ యువతి మరచెంబూ, పిల్లవాణ్ణీ ఎత్తుకొని భర్తవెనకే నడుస్తోంది ఆమె భర్త ముందునడుస్తూనే మధ్య మధ్య వెనక్కు తిరిగి రాధను చూస్తున్నాడు

టాక్సీ ఎక్కాకకూడా అతను రాధను దొంగచూపులు చూడసాగాడు

మనుషులంతా పట్నంలో వున్నా, పల్లెల్లో వున్నా ఒకేలా వుంటారన్నమాట! పట్నంలోవాళ్ళు కొంచెం పాలిష్డ్‌గా వుంటారు పల్లెల్లోవాళ్ళు కొంచెం మొరటుగా వుంటారు అంతే తేడా? లేకపోతే అంత అందమైన భార్య పక్కన వుండగా, ఏమిటీ మనిషి తనకేసి అంత ఆకలిగా చూస్తాడు? పైగా పెళ్ళాం ఎక్కడ పసి కడ్తుందోనని దొంగ చూపులు

టాక్సీ ఆగింది రాధ ఆలోచనలనుంచి బయటపడింది

రాధ టాక్సీ దిగి ఆ యువతికి థాంక్స్ చెప్పింది అతనికేసి చూడకుండా నిల్చుంది టాక్సీ కదిలి వెళ్లిపోయింది

రాధ బెరుకు బెరుగ్గా ముందుకు నడిచింది

రాధ జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభం అయింది. (సశేషం)

దీపావళి ప్రత్యేక సంచిక 1974

ప్రఖ్యాత రచయిత (త్రు)ల రచనలతో—

వైవిధ్యమున్న ఎన్నో శీర్షికలతో—

ప్రముఖ చిత్రకారుడు 'బాపు' చిత్రించిన రంగుల ముఖ చిత్రంతో—

అత్యంతాకర్షణీయంగా

మామూలు 'జ్యోతి'కి రెట్టింపు సైజులో

వెలుగు పండుగ దీపావళికి ముందుగానే

విడుదలవుతుంది

జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక

వెల 5 రూపాయలు

ఇంతవరకూ జ్యోతి పట్ల పాఠకులూ, ప్రకటన కర్తలూ, ఏజంట్లూ చూపుతున్న ఆదరణకు మా కృతజ్ఞతలు. ఎప్పటిలానే యీసారీ దీపావళి ప్రత్యేక సంచికకు పాఠకుల ఆదరణ లభించ గలదని ఆశిస్తున్నాము

—మేనేజింగ్ ఎడిటర్, జ్యోతి.

Edited and Published by V. Leelavathy Raghavaiah
7-A, Sivaji Street, Madras-600 017 and Printed by
D. Hanumantha Rao, at Kranti Press,
12, Francis Joseph Street, Madras-600 001.